ప్రతీకారము

(చరిత్రాత్మక నవల)

★

గ్రంథకర్త
మహాకవి, సరస్వతీపుత్ర,
పుట్టపర్తి నారాయణాచార్యులు

★

ప్రకాశకులు
రాజశేఖర బుక్ డిపో
కర్నూల్

డిశంబరు 1963

సాదాప్రతి రూ 5—00

మేలుప్రతి ,, 6 00

ప్రింటర్సు

నాగభూషణ ప్రెస్, కర్నూలు

అది పుష్యమాసము వృక్షము లప్పుడే చిగురుపెట్టు చున్నవి భూమి సస్యరమ్యముగ నుండెను పరిణతోన్ముఖము లైన శాలిక్షేత్రములు – మనోహరముగ తల లూపుచున్నవి పద్మములపైనున్న హిమబిందువులు – ప్రియాధరముల పైని మందహాసము ననుకరించు చున్నవి ప్రాతర్వేళల మంచు దట్టముగ నిండుకొని యున్నది ఆమంచునకు జనులు భయపడు చున్నను దాని యందమును మాత్రము వలచు చుందురు ప్రకృతిదేవి గప్పికొనిన వెలిపట్టువలె – దిగంగనా తారహారముల వలె – యొక్కసారిగా గుప్పికొన్న యనేకాప్సరసల పడిపడి నవ్వూటలవలె యామంచు యెంతో హృదయంగమమై యున్నది

'శృంగేరి' లో జనుల యొత్తిడి తక్కువగా నున్నది శీత బాధతో యాత్రికు లెక్కువగా వచ్చుటలేదు ప్రాతః కాలమున నిశ్శబ్దముగా నున్నది అపుడపుడు దేవాలయము నుండి వినవచ్చు ఘంటా నాదము మాత్రమా నిశ్శబ్దమును చీల్చుచున్నది ఒక్కొక్కసారి గురుకులము నందలి విద్యార్థు లందరును కలిసి యేక కంఠమున

"ఓం! సహనావవతు సహనౌభునక్తు సహావీర్యం కరవావహై తేజస్వి నావధీతమస్తు మావిద్విషావహై ఓం శాంతి శ్శాంతి శ్శాంతి"

అని ఎల్కొను వచనములు — ఆకాశమునను గేన్సు
యముగ నొనర్చుచున్నవి

తుంగానది పరమపావని ఆమె శృంగారక [illegible]
గమనములతో — వినయాభిరామముగ [illegible]
తక్కిన మాసములలో — జనఘోషములతో వంతయా [illegible]
సముగ నుండెడు నాస్నాన ఘట్టము లానాళ్ళలో [illegible]
యిన వీణలవలె — పాడని పాటవలె — [illegible]
మారమువలె మౌనముగ నున్నవి గోరిమగ [illegible]
ములలో మేయు — పశువుల మెడలలో [illegible]
ముప్పొడప్పుడు — పదవర్ణములోని జతిస్వరములవలె మ్రోగు
చుండెను తుంగలో చేపలు [illegible] సమున [illegible]
గుంపులుగ — విశకలితములుగ [illegible] నున్నవి [illegible]
సవ్వడులు — నిదురించుచున్న ప్రకృతిని లేపు [illegible] లుండెను
అటనట నెవ్వరో — అపురూపముగ ఆ స్తిక మహాజనులు — ప్రియాం
గనా హేమంత దృఢబాహు కదుష్ణా పరిష్వంగి సుఖాక్రాంతి
దూరులు స్నానమాడు నపుడు

గంగే! చ యమునే! చైవ గోదావరి! సరస్వతి!
నర్మదే! సింధు! కావేరి! జలేஉస్మిన్ సన్నిధింకురు!

అనిపఠించెడు మంత్రఘోషలు — వినఁబడెను — వింబ
డునట్లే లేదు నారాయణశాస్త్రి లింకను బ్రహ్మగారి
గార్హస్థ్యధర్మ మెఱుఁగడు ఆతఁడు చలిని లెక్క
పెట్టలేదు ఆతని దృష్టిప్రాతరు పాస్తవ్య గాయత్రీ
పున పునరుచ్చారణా పులక పరిష్కృతె సుఖము పై

నుండెను నారాయణశాస్త్రి శ్రీమఠమున కరణిక మొనర్చు
చుండెను అతని తలిదండ్రులు బాల్యముననే గతించిరి నాటి
నుండి యన్నయే వానికి దండ్రియయ్యెను వదినయే తల్లి ఆమె
తల్లి వలెనే వానిని పెంచినది నారాయణశాస్త్రి తండ్రి
సుబ్బారాయశాస్త్రి అతడు గొప్ప శ్రోత్రియుడు జటాంతము
వేదము వల్లించినవాఁడు ప్రాతిశాఖ్యలోఁ గూడఁ బేరుమోసిన
వాడని యనుచుండిరి సుబ్బరాయశాస్త్రి మొదట శృంగేరి
దగ్గరనున్న "విద్యారణ్య పురమున" వసించుచుండెను వైదిక
వృత్తియే యతని జీవితము అగ్రహారములోని వారందరికిని —
సుబ్బరాయశాస్త్రి గారిపై గొప్ప యభిమానము గౌరవ
మును శ్రీమఠమునగూడ నాతనికి పలుకుబడి యుండెడిది
అప్పటి శృంగేరి పీఠాధిపతులు — నృసింహ భారతీస్వామి
వారికి సుబ్బరాయశాస్త్రి గారన్నచో — గొప్ప వాత్సల్యము
శాస్త్రిగారిలో విద్యాసక్తి — సదాచారము — అనుకూల దాంప
త్యమువలె — పరస్పరము పెనవైచికొని యుండెను శ్రీమఠ
ములోగాని, శారదాదేవి యాలయములోగాని — విశేషపూ
జలు, ఉత్సవములు — నడచినచో శాస్త్రిగారి కాహ్వానము
వెళ్ళెడిది వారి కిర్వురు కుమారులు పెద్దవాడు శ్రీకంఠశాస్త్రి
నారాయణశాస్త్రి రెండవవాడు వీరిర్వురును శృంగేరి గురు
కులము నందే చదివిరి అందే కరణీకవృత్తి నొనర్చుకొను
చున్నారు

తండ్రి గతించునాటికి — నారాయణశాస్త్రికి పండ్రెం

డేండ్ల వయస్సు అతడు పుట్టిన వెంటనే మాతృమారణ కారకుడయ్యెను నేడు తండ్రియు మరణించినాడు వ్యాధితో మంచము పట్టిన సుబ్బాశాస్త్రికి — రెండవ కొడుకు చింత పెద్దదై కూర్చున్నది వాడు బాల్యమునుండి యదుష్టుడె పెద్దల శిక్షకు లోగలేదు వాని యిష్టమువచ్చినట్లు పెరిగెను ఏవిద్యలోను వానికాసక్తిలేదు వానికె నాల్గుముక్కలు చెప్పుట కెంతయో ప్రియత్నించెను, ఆ ప్రియత్నములు సాగిరాలేదు తల్లిలేని పిల్లవాడని తండ్రికిగూడ వాని నెక్కువగ దండించుటకుభయము 'ఈ భయముతో వానిని చెడగొట్టుకొన్నానే యని తండ్రి తరువాత పశ్చాత్తాప పడెను ఆసమయమున — నృసింహభారతులు సుబ్బాశాస్త్రి కండగా నిలిచిరి

ఒకసారి శాస్త్రిలుగారు నృసింహ భారతులతో — మాటాడు చుండిరి పరస్పర యోగక్షేమములు విచారించుట హైనది శాస్త్రిగారి ముఖమేలకో చిన్నవోయినది కారణమేమని స్వామిగారు ప్రశ్నించిరి "ఏమని చెప్పను? శ్రీ శారదాదేవి దయవలన నాకేకొఱతయు జీవితమున గలుగలేదు, కాని నా చిన్న కొడుకు చెడి చెటాకు లగుచున్నాడు దేవి దయవలన వాడొక త్రోవకు వచ్చినచో — నాకదియే పదివేలు"

సుబ్బాశాస్త్రి నిటూర్పు విడిచెను

"ఏమి? వానికేమైనది?" స్వామి యాతురతతో ప్రశ్నించిరి

"గురుదేవా! వాడు నాపెద్ద కొడుకువంటివాడు కాదు

తల్లిలేని కొడుకని వానిని ముద్దుగా పెంచితిని అదే వాని కపకారమైనది వానికెవ్వరి లక్ష్యమును లేదు ఏవిద్యపై గూడ నాసక్తి లేదు ఆటలేవాని కన్నము — నీరును దుర్మార్గులతోడి సహవాసము వేళకింటికిరాడు ఒక్కొక్కసారి ప్రాణగొడ్డములైన పనులొనర్చు చుండును వాని దుర్మార్గములను — వారు వీరునాతో విప్పిచెప్పి నపుడు మనసున బల్లెములు గ్రుచ్చుకొనును గట్టిగా దండించినచో — నదిలోబడి పోదునని బెదరించును ఊరువదలి పోదుననును చిన్నప్పటినుండి వాని స్వభావమేదిపట్టిననదియే తీవ్రమైన హఠము చెప్పినంతయు చేసి తీరును వాని గుండె దేనికిని భయపడదు వానిని దారికి తెచ్చు మార్గమే నాకగుపించలేదు ఇదే పెద్దచింతయైనది” శాస్త్రి నిటలముపై గ్రమ్మిన చెమటను అంగవస్త్రముతో దుడుచుకొన్నాడు

భారతీ స్వాములు నవ్వుచునే

“ఇంతేనా! సంగతి దీనికి మీరు చింతింప వలసిన పని లేదు వానిని శ్రీమఠమునకు బంపుడు మేమే వానిని చక్కబెట్టుకొందుము” అన్నారు

శాస్త్రిగారేదో వెనుక ముందాడు చున్నట్లున్నది

“ఏమి మీ యోచన?” స్వామి ప్రశ్నించిరి

“గురుదేవా! నన్ను మీరన్యథాభావించరాదు వాడు మీవంటి వారియెదుట బడుట కనర్హుడు మీవంటి మహాత్ముల దయకు పాత్రుడగు అర్హత వానికి లేదు”

స్వామి మరియొకసారి నవ్వెను

"అనగా?"

"వాడు అవివేకి హఠశీలి చిన్న – పెద్దయను భేదమే లేనివాడు వానివలన – తమ (శ్రీ)పాదములకే దైన యపచారము జరిగినచో

మీరు దానికి చింతించ వలసినది లేదు వానిని సన్మార్గమునకు దెచ్చు పద్ధతిని మేమాలోచింతుము మాకు గావలసినది గూడ వానివంటి శిష్యుడె మీరు వానిని మాకడ కంపి వేయుడు వానిని మాగురుకులములో జేర్చు కొందుము"

ఈమాటలతో శాస్త్రిగారి తలపై కామధేనువే పాలను వర్షించి నట్లైనది

రెండు మూడు దినముల తర్వాత – స్వామి నారాయణ శాస్త్రిని తమ సన్నిధానమునకు బిలిపించి కొన్నారు వానివైపు తీక్షణముగ జూచినారు ఆ మొగముపై తేజస్సు కొట్టవచ్చినటు లున్నది కన్నులలో నేదో గాంభీర్య మున్నది ఫాలమున్నతము విశాలమును ముక్కు కొనదేరి యుండెను అది వాని సూక్ష్మబుద్ధికి జయపతాక వాడు నిలిచిన పద్ధతి – ఆడిన మాటలు – హావభావములు వాడు సమాన్య బాలుడు గాడని – యేదో మహాకార్యమునకై పుట్టిన యొక వీరపురుషుడనియు యెలుగెత్తి చాటినటు లున్నది వానిలో బీజరూపముగ నణగియున్న స్వాభిమానము – ఆత్మగౌరవము తీక్షణ బుద్ధి – దుడుకుతనము – హఠము – మొదలైన వానిని స్వామి గమనించిరి ఆ దినములలో – బ్రదుకుట కట్టి గుణములే

మనుష్యునకు గావలెనని — నృసింహ భారతుల యభిప్రాయము వారు వానివైపు సకరుణముగ జూచిరి చిఱునగవుతో దగ్గరకుం బిలిచి — శరీరమును దడవినారు ఆ తడవుట — వానికి విద్యుత్సంచార మయ్యెను స్వామి — తన యెడ జూపిన దయకు చకితుడైనాడు, నృసింహ భరతులు దరహాస మేదురముగా ననిరి

“బిడ్డా! నీవు భయపడ వలసిన పనిలేదు నీ విషయమున మాకు సంపూర్ణ విశ్వాసమున్నది నేటినుండి నీవు మాగురుకులమందే వసింప వలెను ఇందు నేకొఱతయు నుండదు ఆ యేర్పాటు లన్నియు మేము చేయుదుము నీపై మేమే నిర్బంధమును విధించుట లేదు నీయిష్టము వచ్చినట్లుండుము”

నాటినుండి నారాయణశాస్త్రికి గురుకుల వాసమారంభమయ్యెను మొదట కొన్ని దినములు వానికిఁ బిచ్చియెత్తినటులున్నది, క్రమక్రమముగా వాడు మరములోని జివనమున కలవాటు పడినవాడు వానికి తెలియకయే — మరములోని జీవనము — వాని స్వేచ్ఛా ప్రవృత్తి కొక సంకెలగా తయారైనది ఒకటి రెండు సారులు మర నియమములకు తాళలేక — ఉన్నట్లుండి ఊరికి వచ్చివేసినాడు నృసంహ భారతులు వానిపై కోపగింపలేదు ” పాపము! తండ్రిని చూడవలెనని పోయి యుండును ” అని సమాధాన పడినారు మనుష్యులను బంపి వానిని మరల మరమునకు బిలిపించి కొన్నారు ఇట్లు కొన్ని సారులు జరిగెను తరువాత వాడు (శ్రీ)మరపు జీవనమున

కొదిగి పోయెను వాడు మఠములోనే నిలిచి నృసింహ భారతులకు బ్రియ శిష్యుడైనాడు వేద వేదాంగములు నేర్చెను వ్యాకర్ణము నెరిగెను ఛందస్సును బరిశోధించెను సంగీత సాహిత్యములలో నధికారము సంపాదించెను స్వామి దివ్యానుగ్రహమునకు బాత్రుడై శ్రీ మఠము నందే శరణీక వృత్తిం చేయ దొడగెను

ఈ యభివృద్ధిని చూచు పుణ్యమునకు మాతృము తండ్రి నోచుకొనలేదు, నారాయణశాస్త్రి గురుకుల వాసమునకు బోయిన సంవత్సరమే - తండ్రి మరల మంచము పట్టినాడు పత్నీ వియోగమూ తనిని తినివేసినది మంచముపై నుండి మరల లేవనేలేదు కాని యట్టిస్థితిలోగూడ తనపూజా పునస్కారములను వదలలేదు కఠోరవ్రత నియమములను వదలలేదు, ఆతనికి విషశీత జ్వరము నెలల తరబడి గాచెను, ఆ జ్వరములో నాతడు తన భార్యనుగూర్చియే పనవెడువాడు

"అది నాకొఱకై గాచుకొన్నది స్వర్గమునకు బోక - నాకొఱకై యెదురు చూచుచున్నది నేనిక తొందరగా బోవలెను"

హఠాత్తుగా సుబ్బాశాస్త్రి లేచి కూర్చున్నాడు
వాడేడీ! - - - - - కనపడనే లేదు
శ్రీమఠమున జేర్చిన సంగతి యాతనికి జ్ఞాపకమేలేదు,
"శృంగేరిలో నున్నాడు పిలిపింతునా! శ్రీకంఠశాస్త్రి ప్రశ్నించెను.

"అక్కరలేదు వాడక్కడనే ఉండనీ ఎక్కడనో ఒకచోట శాంతముగ నున్నచో జాలును వాడు నల్లురివంటె వాడుగాడు బిడ్డా! శ్రీకంఠా! దగ్గరకురా! తల్లీ పార్వతీ! నీవు నాకోడలవు గాదు మా యింటికి భాగ్యదేవతవు, ఇకముందు వానికి మీరే తల్లి దండ్రులు వానిని మీ యొడిలోవేసి పోవుచున్నాను వాడు దుష్టుడు కాని మేధాశాలి అదృష్టశాలి స్వేచ్ఛాచారి వాని నంకెకు దెచ్చుటకు నాచేత కాలేదు భారతీ స్వాములే పైన వేసికొన్నారు వానినుండి మనవంశమునకుఁ గాని భారతి స్వాముల శ్రీపాదములకు గాని యే యపకీర్తియు రాకుండు నట్లు — మీరు జాగ్రత్త పడవలెను వాడింకను చిన్నవాడు తాకు తప్పు తెలియదు కనుక మీరిద్దరును వానిని జాగ్రత్తగ విచారించు చుండవలెను వానిని త్రోవకు దెచ్చుట చిన్న పనిగాదు కాని — నాకంతకంటె వేరుమార్గము దోపలేదు మీరు నాకు మాటయిచ్చినచో నిశ్చింతగ కన్నులు మూసి కొందును"

శాస్త్రిగారి నిటూర్పులతో — మంచము వేడెక్కినది వాని కన్నులలో నీరు తళతళ లాడినది

"నాయనగారూ! మీరా విషయమై యేమియుచింతించ వలదు, నాకడుపున బుట్టిన కొడుకును వలెనే నేను వానిని జూచుకొందును ఈ మాటకు తిరుగులేదు "శ్రీకంఠశాస్త్రి గంభీరుడై అన్నాడు శాస్త్రిగారికీ మాటతోఁ గొంత మనశ్శాంతి చేకూరినది వెంటనే వారు కోడలివైపు జూచిరి ఆమె యింగిత

ష్టురాలు ఆమె యిట్లు పలికెనది

"మామగారూ! నేటినుండి-నారాయణుడు మా సంతానము మీ కొడుకుగాను వానినిగూర్చిన యే చింతయు మీరుంచుకొనవలసిన పనలేదు వానినుండి మీ వంశమునకే కళంకమును రానివ్వక మాచుకొను బాధ్యత నాది"

శాస్త్రిగారి ముఖమున చిఱునవ్వు చిందులాడెను వారియాత్మ తృప్తిపడెను మరి కొంతసేపటికే వారు జీవములు చాలించిరి వాడబడిన పాటవలె - వీచిపోయిన గాలివలె - శాస్త్రిగారి జీవము - పత్నీ జీవముతో నైక్యమయ్యెను

౨

తండ్రికిచ్చినమాట శ్రీకంఠశాస్త్రి తప్పలేదు అతను "విద్యారణ్యపురము"నుండి కాపురము శృంగేరికి మార్చెను ఒకపేయూరిలోనున్నచో తమ్మునిపై నెక్కువదృష్టి నుంచికొనవచ్చునని యాతనియూహ ఈమార్పునకు మరియొక కారణముగూడనుండెను "విద్యారణ్యపురము" చాలచిన్నయూరు దానినిండ విద్వాంసులేయుండిరి వారిలో కొందరికి భూమి-పుత్రయున్నది తక్కినవారికి వైదికవృత్తియేజీవనము వారిలో కొందరికి ప్రక్కరాబడిగూడ నుండినది దేవాలయములలోని పూజలు మొదలైనవి ఇవేవియును లేనివాడుసుబ్బశాస్త్రి యొక్కడే అతడుబ్రదికినపుడుగూడ జీవనము కష్టముగనే సాగుచుండెను తండ్రిమరణానంతరము శ్రీకంఠశాస్త్రికి-జీవనము

ాముయ్యేను అందుల కొంతడు శృంగేరికి వలసరాక
ను

్రాయశాస్త్రి మరణవార్త విని-నృసింహ భారతులు
చ్ఛాప పడిరి ఆ సంసారమునకు జీవనమును జరుపు
తో — వారు శ్రీ మఠము నందలి కరణీక వృత్తిని-
స్త్రికి ప్రసాదించినారు శృంగేరి మఠమునకు విస్తా
ాగీరు లుండెడివి వాని విచారణ — ఆదాయ వ్యయ
ర్వహించుట మొదలైన పనుల కెంతయో సిబ్బంది
నరసింహశాస్త్రి శృంగేరి మఠమున సర్వాధికారిగా
ను మఠవిషయములపై నాతనిదే యధికారము
స్త్రి యాతనికిరింద కర్ణముగా జేరినాడు నారా
ురి గురుకుల వాసము ముగిసినది వాని బుద్ధిశక్తి
చతురత — స్వామిదృష్టి నాకర్షించినవి నారాయణ
ు శ్రీ మఠమునందే కరణీక వృత్తిలో చేరు

రాయణశాస్త్రికి ప్రతిదినమును తుంగభద్రిలోనే
అతడు మూడు వేళల స్నానమొనర్చెడువాడు
ుద్దునే సంధ్యావందనాదులను ముగించుకొని
ోవుట వాడుక భోజనమైనంత నే కొంతసేపు విశ్రాంతి
దైనందిన కార్యముల నారంభించును
ననుసరించి నేడుగూడ నతడు తుంగగట్టునకు
పై వస్త్రములను పిండుకొని గట్టుపైనుంచి-సూర్యున

కర్షుని మొనర్చుటకై—అతడు నీటిలో దిగెను కాని—మనస్సు అక్కడలేదు వదినతో తనకైన సంభాషణమును భావించి కొనుచున్నాడు వాని కామెపై మాతృభక్తి ఆమె తనతో నన్న విషయములను—నారాయణశాస్త్రి మాటిమాటికి—నెమరు వేసికొనుచుండెను

పార్వతీదేవి జ్ఞానవృద్ధురాలు ఆమెదొడ్డమనసు—కుటుంబమునకు రక్షగానుండెను ఆమె నారాయణశాస్త్రితో నిట్లన్నది

"ఏమోయి మఱదీ! ఈనడుము నీ వ్రద్ధతియొక తీరుగానున్నది ఏదేదో యోచించు కొను చుందువు స్నానము నకు నదిక పోయినచో తిరిగి వచ్చుటకు కొన్ని గంటలగును అసలింటి కథయే నీకు జ్ఞాపకముండదు నది దగ్గర ఎవరైనా మత్స్య కన్యక దొరికిందా ఏమిటి?"

"వదినా! నీవన్నది నిజమే నేనాస్నాన ఘట్టమునకు పోవుట—అచ్చట నున్న మత్స్య కన్యలను చూచుటకే ఆనదిలోని చేపలు—యెంత అందముగానున్నవి? ఆ అందమును చూచుటకె వేయికండ్లు కావలయును ఆ ఆనందములో—యింటికథయే జ్ఞాపకమునకురాదు నారాయణశాస్త్రి నవ్వుచు నన్నాడు అతడన్నది నిజము కూడ

శృంగేరి సమీపము నందు తుంగానది ప్రశాంతరమణీయముగా ప్రవహించు చున్నది, అక్కడి ప్రకృతి కూడ తనయందములన్నిటిని కుప్పబోసి కొన్నది నదికి సమీపముననే "ఋష్య

శృంగ పర్వతమున్నది దానిదగ్గరనే మల్లికార్జున గుట్ట అది
ధ్యానస్థితి యందున్న శివుని ననుకరించు చుండును పరమశి
వుని జటా జూటము వలెనే—ఆగుట్టపై నల్లగా మూగి కొన్న
మేఘమాల జటా జూటము నందలి కుటజ పుష్పముల ననుక
రించు వర్ష బిందువులు కొప్ప మనెడు సీమలో కెర యనెడు
గ్రామము దాని సమీపమున నొకగుట్టలో తుంగానది—జన్మిం
చును ఆశైలమున వరాహస్వామి నిలచియున్నాడు అతని దం
ష్ట్రి నుండి నీటి బొట్లు సదా జారు చుండును ఆ వరాహస్వామి
దంష్ట్రికటాహమే—తుంగాదేవి జన్మస్థలము అక్కడ జన్మించి
యామె పచ్చని పైర భూములలో ప్రయాణ మొనర్చును
కూడలి క్షేత్రమున తన కభిన్న సఖియైన "భద్రానది"తో
నామె కూడు కొనును అచ్చటి నుండి శ్రీశైలమల్లికార్జునుని
దర్శింప వలెనని యామె కొకటే తొందర కాని—శృంగేరి
సమీపించు వేళ కామె తొందరపాటు తగ్గును కన్నులు మురి
పించు తన వాలకములను మరచి—ఆమె యాస్తికశిరోమణిగా
మారి శ్రీవిద్యా శంకరులకు—శారదా దేవికి తలవంచి నడుచు
చున్న దానివలె మహా వినయమున బారును కొంత దూరము
త్తర దిశగాసాగి మరల పూర్వవాహిని యగును శృంగేరి స
మీపించినపుడామె మందగమనము భక్తి రసప్రబోధితము
శృంగేరి సమీపమునందు ఆతుంగలో నెవ్వరును చేపలను పట్ట
కూడదని నృసింహ భారతుల యాదేశము ఆయాదేశము నెవ్వ
రుకూడ నుల్లంఘించుట లేదు ఆనీటిలో నొక్కొక్క చేప

రెట్ట లావుండును ఆస్తికజనులు, వానిలో నొక్కొక్క చేపను బట్టికొని-దాని ముక్కు చెవులకు చిన్న చిన్న తోడవులను దొడిగి వదలుచుండిరి ఆసామ్ములతోనవి నవవివాహితలగు వధువుల వలెనే యుండెడివి ఆమత్స్య సుందరులతో నాడుకొనుచున్న నారాయణ శాస్త్రికిప్రొద్దు యానే తెలియదు

నేడుకూడ నాపనియే జరిగినది ఆతడు స్నాన మొనర్చుచుండెను ఒక మత్స్యాంగన — యొయ్యారపు నడకలతో — వాని చెంతకు వచ్చినది దాని నేత్రము లనిమెషములు అది యప్సర సుందరివలె నుండెను రతీదేవి చెక్కుమునుండి తప్పించికొని వచ్చిన — శఫరీ విలాసినివలె నుండెను అతడనిమేషుడై — దానివైపల్లే చూచుచుండెను, వాడింటికి వచ్చు వేళకు బారెడు ప్రొద్దెక్కినది, మఱిదిని చూచి వదినె నవ్వెను వాడును ప్రతి నవ్వెను

"వదినా! నీ వెప్పుడు నన్నిట్లే యనుచుందువు నీవన్నట్లే యొకానొకనాడు — ఒక మత్స్య సుందరినే పెండ్లి చేసికొందును అపుడు నాకేగాదు దానికి గూడ, నీవు వండిపెట్ట వలసి వచ్చును"

"ఏమీ! స్వచ్ఛమగు శ్రోత్రియ వంశమున బుట్టిన నేను మత్స్య సుందరుల వంటకత్తెనా? బాగుగనే యున్నది" మీ యిర్వురకు నేనే వండిపెట్టెదను"

"నీవు మాత్రము మత్స్యసుందరి నెట్లు పెండ్లియాడెదవు? నీకుమాత్రము — జాతి — నీతులు లేవా? ఏమి? "ఆనాడు

శంతనునకు గూడ - జాతి స్త్రీ కలుండెను" "ఇంతక—వివాహ ముపై బుద్ధి పోనిచ్చి నావన్న మాట! దాంకే సంతోషము నీవు మత్స్యగంధిని వివాహ మాడినను, మత్స్యనేత్రిని వివాహ మాడినను మాయింటి కొక కోడెకోడలును తెచ్చినచో మా కదే పదివేలు"

"వదినా! నీకు రాత్రి-పగలు నా పెండ్లి చింతయే యై పోయినది ఆ మాటననది - అన్నము పెట్టవు నీరు పోయవు నీవే యేదైన యొక పెండ్లికూతురును చూచి - వివాహము చేసివేయుము దానితో నీసమస్య తీరిపోవును"

"నేనెవరినైన యెన్ని కొన్నచో—నీవు దానికి—ముక్కు— బాగులేదని—ముగము బాగులేదని పేరులు పెట్టినచో"

"పెట్టను లెమ్ము నీ వెన్ని కొనుకన్న బాగుగనే యుండును" నారాయణశాస్త్రి నవ్వుచు నే యనెను

"బ్రదికించినావు ఇక తక్కిన విషయమంతయు నేను చూచుకొందును రేపే నీవివాహమునకు తొలిమాట లారంభింతును"

"పెండ్లి కూతురు నెక్కడ చూచినావు?"

నారాయణశాస్త్రి ప్రశ్నించెను

"నీకు సరిపోవు పిల్లనే చూచినాను దానిపేరు భారతి నా తమ్ముని మామబిడ్డ దానికి పండ్రెండేండ్ల వయస్సు చేయి కడిగికొని ముట్టవలసి నంత యందము దానితల్లిపోలిక నీవు ఒప్పుకొన్నచో—రేపే ఆపిల్ల తల్లి తండ్రిలను పిలిపించి మాటా

డుదును"

"వారి యూరేది?"

"తెలిసి తెలియనట్లు మాటాడు చున్నావు వారి యూరు "కిగ్గ"

ఇక్కడికి మూడు నాలుగు మైళ్లుండును ఆవిడ నావలెనే శ్రోత్రియుల యింటి బిడ్డ నీకేమి ఆక్షేపణ లేదుగదా!"

"నీవు మెచ్చినచో— నాకేమి యాక్షేపణ?"

నారాయణ శాస్త్రి యింటినుండి బయటకు వచ్చినాడు అతడు (శ్రీ) మఠము వైపునకు నడచెను, త్రోవ పొడుగున నిదేచింత తాను వివాహమాడబోవు "భారతి" యెట్లుండ వచ్చును? తన స్వప్నలోకములోని మత్స్యసుందరి యంతటి యందగత్తె యగునా? వారి తల్లి శారదాంబ పోలికయట! అయినచో బాగుగనే యుండును ఒకనారి యావిడను చూచి ఎచో! తానే వారి యూరికిఁ బోవలెనా? వారినే వదినె— యిక్కడికి పిలిపించిన నెంత బాగుండును? వదినె బాగున్నదని చెప్పినది బాగుగనే యుండును" వానికి మధ్యాహ్నమంతయు నిదేచింత ఆ చింతతోనే— వాడు సాయం సంధ్యకై తుంగభద్రలో దిగెను వాని కెచ్చరిక గల్గినది ఒకానొక మత్స్యగంధి సవిలాసముగ వాని లలిత కపోలముల చుంబించి—యెద పైనిఁ బారాడినపుడే"

3

శృంగేరి ప్రాచీన కాలమునుండి ప్రసిద్ధ యాత్రాస్థలము లలో నొకటి త్రేతాయుగమందు నిది "రుద్రపాదక్షేత్ర"మను పేరుతో ప్రసిద్ధమైయుండెననియందురు, అచట విభాండకముని తపమొనర్చుచుండెను అతని ఇష్టదైవము మల్లికార్జునస్వామి ఒకానొకనాడాతడు తుంగానదిలో స్నానమొనర్చుచుండెను అచటి కూర్వసియను యప్సరస వచ్చినది దాని దేహకాంతి తో నది యంతయు మాంజిష్ఠ వర్ణమయ్యెను, ఆనవ్వాలు—ప్రాంత వృక్షములలో—పూవులై పూచెను ఒక మహాప్రయోజనమునకై దేవతలు దానినంపిరి దానినిచూచి విభాండకుని మనస్సు చలించినది అతనికి రేతస్సు స్ఖలించెను దానినొక కృష్ణమృగము త్రావినది దానికిగర్భమయ్యెను కొన్ని దినములకు దానిగర్భమున నొక బాలకుడు జన్మించెను, వానితల పై జింకకొమ్ముల వంటికొమ్ములు అతడు ఋష్యశృంగుడను పేరట ప్రసిద్ధుడయ్యెను ఋష్యశృంగుని మహిమతో నీప్రదేశమునకు క్షామము దేశోపద్రవము లేకపోయెను

ఆ సమయమున వంగదేశమును — రోమపాదుడు పాలించుచుండెను వాడు శతక్రతువను యజ్ఞమును చేయ దలచినాడు ఇంద్రునకి ప్రయత్నముతో భయమైనది అతని ప్రయత్నము ఫలించినచో తన యింద్రపదవి పోవునేమోనని యాతని బెడద రోమపాదుని దేశమున నింద్రుడు క్షామము వచ్చునట్లొనర్చెను ఈ సమాచారము రోమపాదుడు నారదుని వల్ల

తెలిసి కొనెను తనరాష్ట్రము నందలి క్షామము పోవుట
కాతడు తుంగాతీరమున తపమొనర్చు చున్న ఋష్యశృంగుని
తన దేశమునకు గొని రాదలచెను తన బిడ్డయైన శాంతాదేవి
నాతనికై వినియోగించినాడు అదివరకు స్త్రీలముఖమే యెఱు
గని ఋష్యశృంగుడు శాంతాదేవిపై మరులుగొని – ఆమె
వెంట నంగ దేశమునకు వచ్చెను వాని యాగమనముతో
నంగ దేశమున క్షామములు పోయినవి తన యభ్యుదయము
నకు కారణమైన ఋష్యశృంగునకు రోమపాదుడు – తన కూతు
రునొసగి వివాహ మొనర్చెను

త్రేతాయుగమున దశరథు డుండెను అతడు పుత్రుల
కొఱకై "పుత్రకామేష్టి యాగమునకు దొరకొన్నాడు ఆ
యాగమునకు ఋష్యశృంగుడు పురోహితు డయ్యెను అది
నిర్విఘ్నముగా సాగి దశరథునకు నలుగురు కొడుకులు పుట్టిరి
ఇట్లా క్షేత్రము ఋష్యశృంగుని కాలము నుండియు ప్రసిద్ధ
మయ్యెను ఆ మహర్షి వసించిన చోటు ఋష్యశృంగ పుర"
మైనది తరువాత నది "శృంగపురి" యయ్యెను 'ఋష్యశృంగ
మహాముని' దేహమువదలినచోటని' యొక ప్రదేశమును నేటికి
నక్కడి వారుచూపు చుందురు ఆ ప్రదేశమొక యూరైనది
అదే "కెగ్గ" ఋష్యశృంగుడు దేహము వదలినచోటు – ఒక
దేవాలయము కట్టబడినది ఇది శృంగేరి కారుమైళ్ళ దూర
ములో నున్నది అచట శాంతాదేవి–ఋష్యశృంగుల దేవా
లయము లున్నవి రోమపాదుల రాజ్యమునకు ఋష్యశృంగుడు

ప్రయాణమై పోవుచున్నప్పటి దృశ్యము ఒక శిలపై చిత్రింప బడినది అందులో వానిపల్లకిని జింకలు మోసికొని పోవుచున్నట్లు చిత్రింప బడినది

అద్వైత మతస్థాప నాచార్యుడైన ఆది శంకరులు—అపౌరుషేయములగు వేదధర్మము లుద్ధరించుటకై దేశాటనమును గైకొని — అన్యమత ఖండన మొనర్చుచు 'వారణాసి'కి వచ్చెను వేదవ్యాసుల యనుజ్ఞతో వారు కాశిలో 'మండన మిశ్రుడ' నెడి మహాపండితుని జయించిరి మండన మిశ్రుడు బ్రహ్మదేవుని యవతారమని ప్రసిద్ధి ఇతడు కాశ్మీరి మండన మిశ్రుడు శంకరుల శిష్యుడయ్యెను శంకరు లాతనికి—'సురేశ్వరాచార్యులని' వేరుపేరు పెట్టిరి ఆది శంకరులు తమ యద్వైత మత ప్రచారమునకు — ధర్మ పీఠమును స్థాపించుటకు — తగిన ప్రదేశమును వెదకుకొనుచు వచ్చుచుండిరి, రోమపాద క్షేత్రమని ప్రసిద్ధికెక్కిన ఋష్యశృంగ పురమున నపుడొక చిత్రమైన సంఘటన జరిగెను

పరమ పావనమైన తుంగానదిలో స్నానమొనర్చి — వారను స్థానమొనర్చుకొనుటకై — తగిన ప్రదేశము కొఱకు నాల్గువైపుల చూపు సారించిరి నదిగట్టున నొక చెట్టుక్రింది ప్రసవవేదన ననుభవించుచున్నయొక కప్పవారికంట బడినది దాని తలపై ప్రచండ సూర్యకిరణములు పడి బాధించుచుండెను ఆ మండూకము ప్రసవ వేదనతో — అచటనుండి — కదలుటకు శక్తిలేక — ఎండతో బాధపడుచుండినది అప్పు

డొక చిత్రముజరిగెను ఆకప్పనొకపాముజూచినది ఆకప్పపైనది జాలిగొనెను కప్పతినకాహారమను విషయమెయది మరచినది అది తనపడగవిప్పి ఎండకడ్డముగా–కప్పపై గొడుగు పట్టెను ఈ సన్నివేశమునుచూచినయాదిశంకరు లాశ్చర్యపడిరి ఇది ఆక్షేత్ర మహిమయని శంకరులుతలచినారు తమపీఠమునుస్థాపించుటకు– యోగ్యముగా శృంగేరిని నిశ్చయించికొని – వారచట నొక మఠమును స్థాపించిరి ఆమఠమున సురేశ్వరా చార్యునికి పట్టము గట్టిరి అది శారదా పీఠము వేరొక పీఠమును ద్వారకలో స్థాపించిరి అది 'హస్తామలకా చార్యుల' చేతిలో నుండి నది బదరి కాశ్రమములోని పీఠమునకు 'తోటకాచార్యులు' ధర్మగురువులు పురుషోత్తమ క్షేత్రమైన జగన్నాధ మఠము 'పద్మనాభా చార్యుల' స్వాధీనము శృంగేరి పీఠమునకు దేవతలు – ఆదివరాహ – శారదాదేవులు, ద్వారకా పీఠమునకు సిద్ధేశ్వర భద్రకాళికలు దైవములు బదరి కాశ్రమము నందలి పీఠమునకు శ్రీనారాయణ పూర్ణగిరి దేవులు ప్రధాన దేవతలు జగన్నాధ క్షేత్రమున శ్రీ జగన్నాధ విమలా దేవులు పీఠమున కారాధ్యములు ఈనాల్గు పీఠములను శంకరులు ధర్మ ప్రచారమునకై యని యోగించిరి

శారదాదేవి శృంగేరి పీఠమున కభిమాన దేవతగ నిలిచిన దాని కొక కథ యున్నది శంకరులు మండన మిశ్రులను వాదమున గెల్చిరి అతని భార్యను గూడ వాదమున గెల్చినారు వారిరువు రాతని శిష్యులైరి శృంగేరిలో మండన మిశ్రు

నను పట్టము గట్టిన శంకరులు ఆ స్థలమున కభిమాన దేవతగా వెలయవలెనని శారదా దేవిని ప్రార్థించిరట! మండన మిశ్రుని భార్య శారదాదేవి యవతారమని ప్రతీతి శంకరుల మాట కామె యంగీకరింపలేదు తానచట నున్నచో – తనతో పాటు సత్యలోకము గూడ నచ్చటికే వచ్చునని యామె తెలిపెనట! ఆమె శంకరుల యనుజ్ఞతో బ్రహ్మలోకమునకు వెడలి పోయి నది కాని ప్రతి నవరాత్రము నందును – దినమున కొక్క కళగా ప్రతీకమున బ్రవేశించి – మహానవమినాడు– పదునారు కళలతో నొప్పుచు భక్తులను రక్షింప వలెనను ప్రార్థన కామె సమ్మతించినది, నవరాత్ర్యుత్సవములలో శారదాదేవి తన సంపూర్ణ కళలతో – నచ్చట నివసించునని నేటికిని భక్తుల నమ్మిక

సురేశ్వరాచార్యుల యనంతరము – పదునొకండవ గురువుగా నున్న విద్యాతీర్థులు – ద్రావిడ సంప్రదాయముతో శారదాదేవి కొక చక్కని యాలయమును నిర్మించిరి వారు ప్రతిష్ఠించిన శారదాదేవి నేటికని యున్నది ఆమెయొక చేతిలో నక్షమాల, మరియొక చేత నమృత కలశము ఒకచేత పుస్తకము మఱియొక చేత నభయముద్ర

విద్యాతీర్థుల శిష్యులే విద్యాశంకరులు వారు తపోనిష్ఠులు తమకాల మాసన్నమైనదని తెలిసికొన్న విద్యాశంకరులు – తమ యధికారమును భారతీకృష్ణ తీర్థుల కిచ్చి – లంబికా యోగమును బట్టి తపస్సున కూర్చుండిరి వారు

కోరినట్లుగనే – వారు తపస్సునకు కూర్చున్న గుహను నాల్గు వైపుల కప్పించి వేసినారు పండ్రెండు సంవత్సరముల వరకును తనగుహను తెరువగూడదని వారియాజ్ఞ కాని వారిశిష్యుల కుతూహలము విద్యాశంకరుల యాజ్ఞను చెల్లనివ్వలేదు వారు తపస్సున కూర్చున్న నాల్గవ వసంతముననే శిష్యులాగుహ ద్వారమును దెరచిరి ఏమాశ్చర్యము! విద్యాశంకరులు లేరు లంబికా యోగముతో వారులింగైక్యతను బొందిరి, వారి దేహము పంచభూతములలో జీర్ణమగుట కారంభించినది పండ్రెండు వర్షములు పూర్తిగాఁ జెల్లియున్నచో – వారే లింగ రూపమున దర్శన మొసగి యుందురో యేమో! వారియాజ్ఞ చెల్లలేదు ఆ యోగనిద కు భంగము గల్గెను విద్యాశంకరు లొకనాడు భారతి కృష్ణుల స్వప్నమున నగుపడి – తాముతప మొనర్చిన గుహపైనొక లింగమును స్థాపించి దేవాలయమును గట్టింప ఎతెలసిరి భారతీ తీర్థులట్లే యొనర్చిరి నాటినుండి యది విద్యాశంకర లింగమను పేర ప్రసిద్ధియొంది శారదాదేవి – విద్యాశంకరుల దేవాలయములు – హొయిసల – వాస్తు శిల్పమునకు చేరినవి కాని బయటికి చూచుటకు బౌద్ధుల చైత్యాలయములవలెఁ గనుపించును అవి యెనిమిదవ శతాబ్దమున నిర్మింప బడిన అజంతా – కన్హారీ – ఎల్లోరా దేవాలయములఁబోలియున్నవి పశ్చిమ భాగములు అర్ధవృత్తాకారముతో నున్నవి మధ్య భాగము వర్తులము కాని గోపురము మాత్రి ముచాల దూరము వరకగు పించును

ఆదిశంకరులు శారదా పీఠమును నిర్మించినపుడు దాని రక్షణకై — పూర్వ దిక్కున కాలభైరవుని, దక్షిణమునదుర్గని, పశ్చిమమున హనుమంతుని, ఉత్తరమున కాళికాదేవిని ద్వారపాలకులుగా ప్రతిష్ఠించిరి తాము దేశసంచారం మొనర్చినపుడు తమకు సహాయము మొనర్చిన మళయాళ బ్రాహ్మణునకు కూడ నొక గుడికట్టించి — ఈ దేవాలయముల పూజలకు — తగిన వ్యవస్థలు కల్పించినారు

నారాయణశాస్త్రి తుంగానదిలో స్నానాహ్నిక ములను తీర్చుకొని యింటిదారి పట్టినపుడు దారిలోనున్న మళయాళ బ్రాహ్మణుని గుడిముందు జనులు గుంపుచేరి యుండిరి దానిని చూచి యితడాశ్చర్య మొందెను వృత్తాంత మేమి యని విచారించినాడు ఎవరో అన్నారు

"పూజారయ్యపైకి బ్రహ్మపిశాచం వచ్చింది"

"ఏమి? పూజారిపైకి శ్రీరంగ భట్టావేశించినాడా?

నారాయణశాస్త్రి గట్టిగా నరచెను అతడా జనములోనికి దూరినాడు పూజారి సాంబయ్య భూతావిష్టుని పగిది నావేశముతో గంతులు వేయుచుండెను ఎనొక నల్గురు పట్టుకొన్నారు కాని యానల్గురిని కూడ వాడిడ్చి తన్నుచు గట్టిగా నిట్టరచు చుండెను

'నీచులారా! నన్నుకూడు లేక చంపుచున్నారు నేనుపవాసముతో నానా యాతనలు పడుచుండగా—మీరు సుష్టుగా తిని బొజ్జలు పెంచికొను చున్నారా? నే నెవరనో తెలియునా?

శ్రీరంగ భట్టును, బ్రాహ్మణపిశాచిని నన్నుపేక్ష యొనర్చి నందులకు — ఈనాఁడి మీకు చక్కఁగా బుద్ధిచెప్పెదను ఈనాఁడి మిమ్మందరిని ఆపోశనము పట్టకున్నచో—నాపేరు శ్రీరంగభట్టు కాదు నాకాది శంకరుల యనుజ్ఞ యున్నది ఈసారి నే నెవ్వరికని భయపడను జనులలో నన్యాయములు అనాచారములు పెరిగి పోవుచున్నవి ఎక్కడ చూచినను మోసము, వంచన, నాకన్నుల యెదుటనే ధర్మగ్లాని నాగిపోవు చున్నది నేనిట్టి సమయమునకే కాచికొని యున్నాను ఈచోటి కధికారి నేనే నన్నాపుట కెవ్వరికిని శక్తిలేదు నాపొట్టనిండు వరకీ సారి నరబలులు తీసి కొందును నన్నుపవాసముండ జేసిన నీచుల రక్తమును తృప్తిగా త్రాగెదను ఈనాఁడి గురువుల యాజ్ఞ యైనది అనేక వర్షముల మాకలినీయాఁకుతో తీర్చుకొనెదను"

పూజారి సాంబయ్య మొగము చామ నలుపు అది యిప్పుడు కాలిన పెనమువలె నుండెను వాని నుదుటినిండ పసుపు — కుంకుమములు పూయఁబడి యుండెను సాంబయ్య సుడిగాలి వలె నూఁగుచున్నాడు వాఁడు నడుమ నడుమ తన నెత్తి వెంట్రుకలు పీకి కొనుచుండెను

నారాయణశాస్త్రికి శ్రీరంగభట్టు యెవరో తెలియును అందుచే నాతఁడు వినయమున నిట్లు ప్రశ్నించెను

"స్వామీ! మేమే యపరాధ మొనర్చినాము? మాపై నెందులకు పగతీర్చుకొన యత్నించు చున్నారు?

శ్రీరంగభట్టు పకపక నవ్వెను " మీరు చేసిన యప

రాధములా? ఎన్నని చెప్పుదును? నూరారు వర్షముల నుండి ధర్మము పేరిట మీరు చేయుచున్న యన్యాయములను చూచుచునేయున్నాను ధర్మమన్న మాట మీ యన్యాయముల కొక్క ముసుగు నాకు మిమ్ముజూచి వేసరిక యైనది ఇక నోర్చుకొనుటకు సాధ్యముగాదు మీ యన్యాయములే శ్రీగిరి భట్టయినాడు ధర్మము పేరిట వంచన, మతము పేరిట మోసము నాకు గురువుల యాజ్ఞయైనది నాచేత నైనంత మందిని బలిగాఁ దీసికొందును ”

పూజారి సాంబయ్య గారు కేకలు వేయు చున్నాడు ఆ కేకలు తుంగానదిలో ప్రతిధ్వనించు చుండెను

“స్వామీ! తెలియక మేము చేసిన యపరాధములను క్షమింప వలయును చెప్పుడు అన్నదానములు చేయుదుము వస్త్రదానములిత్తుము ఇంకేమి చేయవలెనో చెప్పుడు మీ కోర్కెలు తుచ తప్పక చెల్లింతుము ఈయొక్కనారి మాతప్పులను మన్నింప వలయును భారతీస్వాముల కీవిషయములన్నియు నివేదించి వారియనుమతి సంపాదింతుము, తమరు శాంతింప వలెను ”

“ఈమాట తప్పమని ప్రతిజ్ఞ చేతురా?” బ్రహ్మరాక్షసి హుంకరించెను

“తప్పక చేతుము ”

“రేపు పున్నమ లోపల పదివేల మంది కన్నదానము కావలెను వస్త్రదానములు జరుగ వలెను తెలిసినదా!”

“తెలిసినది ”

"ఈమాట తప్పినచో – దాని పరిణామము ఘోరమై తీరును జ్ఞాపక ముంచి కొనుడు"

పూజారి సాంబయ్య శరీరమునుండి బ్రహ్మరాక్షసి తొలగి పోయెను ఆతొలఁగి పోవునప్పుడు – వాడు చేయు హాహాకారములు – గర్భ నిర్భేదకములుగ నుండినవి వాడఱచుచు, పెద్దచెట్టువలె నేలఁ గూలెను దగ్గర నున్నవారు వానిపై నీరు తెచ్చి పోసిరి కొంత సేపటికి వాడు లేచి కూర్చున్నాడు అంతకన్నముందు జరిగిన వృత్తాంతము వానికి జ్ఞాపకమే లేదు వాడేదో నిద్రనుండి నట్లుండెను జరిగిన సంగతి వానికి తెలిసినపుడు – తక్కిన వారి వలెనే వాడుగూడ నాశ్చర్య పడెను భయపడెను

ఆ ప్రాంతములలో మళయాళ బ్రహ్మరాక్షసి కథ తెలియని వారు లేరు అతని నిజమైన పేరు శ్రీరంగభట్టు కాని సామాన్య జనుల నోళ్ళలో నాతడు మళయాళ బ్రహ్మరాక్షసి యైయుండెను అతనిది పెద్దకథ

ఒకసారి భగవత్పాదులు సంచరించు చున్నపుడు సింగిరి భట్టు, బ్రహ్మపిశాచము కనపడెను అతనిని సింగిరిభట్టనియు, శ్రీరంగభట్టనియు పిలిచెదరు త్రేతాయుగమున వాడేదో గొప్ప పాపమొనర్చెనట! ద్వాపర యుగము గడచి కలియుగము వచ్చినగూడ నా పాపము తీరలేదట! అతడు పిశాచియై యొక చెట్టు నాశ్రయించి యుండెను ఆ మార్గమున వచ్చుపోవు వారిని పీడించు చుండెడివాడు

ఆదారిలో సంచరించుచున్న శంకర భగవత్పాదుల కాపిశాచ వృత్తాంతము తెలిసినది వానిపై వారికి దయగల్గినది కాని వాని నోటనే వాని వృత్తాంతము వినవలయునని భగవత్పాదులు తలచిరి

"ఎవరది? ఎందుకక్కడ గూర్చున్నారు?

భగవత్పాదులు ప్రశ్నించినారు

"నేనేప్రభూ! శ్రీరంగభట్టును నాపాపఫలముగా పిశాచత్వము వచ్చినది దానిని దీర్చుకొను చున్నాను"

"నీకీ పాడుజన్మ మెందుకు వచ్చినది? అంతటి మహాపరాధమేమి చేసితివి?

ఆది శంకరు లనుకంపతో నడిగెను

"భగవన్ ఇది పెద్దకథ సంకుచితముగా చెప్పెదను నేనొక దరిద్ర బ్రాహ్మణుడను కృతయుగమున శ్రీరామచంద్రుడు — తులాపురుష దానమొనర్ప నుద్యోగించినపుడు — నేనులోభి తనమున దానిని ప్రతిగ్రహించితిని దాని ఫలమే నాయీ అనుభవము"

"ఆపాపము రెండు యుగములు గడచినను తీరలేదా?

"లేదుప్రభూ! నేనాకలి దప్పల కలమటించు చున్నాను నాయాకలి బాధను తమరు తీర్పవలయునని నాయాశ"

"పరిహరించినచో — నాకేమి సాయమొనర్తువు?

"స్వామీ! మీరు సర్వజ్ఞులు మీకు తెలియని విషయము లేదు కాని — మీరేదో నన్ను పూతాత్ముని జేయుటకు —

యీపెద్ద తనమును నాకారోపించు చున్నారు లేనిచో — శంకరావతారులగు మీకు నేనే సాయమొనర్తును? అయినను నన్ను మీరడుగుచున్నారు గనుక చెప్పెదను తమరు వేదవ్యాసుల దరిసెనము నిచ్ఛగించుచున్నారు వారున్న స్థలము నే నెఱుగుదును వారు కలియుగమున గూఢముగ సంచరించు చున్నారు గుఱుతించుటకష్టము ఈ కార్యమున మీకు నేను సాయమొనర్తును ”

నేను నీయాకలి దప్పులను దీర్చెదను వ్యాసభగవానుడు యెక్కడ నున్నాడో చెప్పుము

“వారు కాశీయందున్నారు మధ్యాహ్న వేళలో — మనుజు లెవ్వరు లేని యపుడు — హరిశ్చంద్ర ఘట్టమునకు స్నానమునకు వత్తురు చూచుటకు శ్వపచులవలె నగుపింతురు వారిని తెలియుట కొక్కటే మార్గము వరపోటును వారు దాటరు అది పడిన మార్గమున సంచరింపరు ”

ఆది శంకరులు వాని యాకలి దప్పులను దీర్చి కాశికి నడచెను వ్యాసభగవానులను గుర్తించి వారి పాదములను బట్టుకొన్నాడు వ్యాసులు తొలుత కసురుకొనిరి మరికొంత సేపటికి నీకేమి కావలయునని యడిగినారు

“నన్ను తమరు శిష్యునిగా గ్రహింప వలయును ”
“నిన్ను శిష్యునిగా గ్రహించుటకు మేమెవ్వరము”?
“మీరు జగద్వంద్యులు వ్యాస భగవానులు కారా?”
“ఈసంగతి నీకెవ్వరు తెలిపిరి?”

"శ్రీరంగ భట్టు తెలిపెను"

"ఓహో! ఓహో! భట్టా! నారహస్యమును బయట పరచిన నీవు—కలియుగము ముగియువరకు పిశాచముగనే పడియుండుము ?

వ్యాసులు ఘోర శాప మొసంగిరి

వేద వ్యాసులు శంకరులవైపు సందేహాశ్చర్యములతో చూచుచుండిరి

వెంటనే యాది శంకరులు—"శంకరశ్శంకరస్సాక్షాత్ వ్యాసో నారాయణోఽవ్యయః తయోర్వివాదే సంప్రాప్తే కింకరశ్శంకరో భవేత్" అన్నారు

వేద వ్యాసులప్పుడు గుర్తించిరి వ్యాసుల యనుజ్ఞతోనే శంకరులు మండన మిశ్రుని గెలిచెను వారు ధర్మ పీఠ స్థాపనకై స్థలమును—వెదకుకొనుచు—వచ్చుచుండిరి శృంగేరికి వచ్చు వేళకు శ్రీరంగ భట్టు జ్ఞాపకము నకు వచ్చెను అతడొనర్చిన-సాయము జ్ఞాపకమునకు వచ్చినది వాని యాకలి దప్పులను దీర్చుటకు—సంతర్పణ కేర్పాటు చేసి శంకరులు—శ్రీరంగ భట్టున కొక గుడికట్టించిరి వారొనర్చిన — కట్టడననుసరించి — ప్రతి నవరాత్రి యందును శారదా విద్యాశంకర దేవతలకు — హోమపూజలు నడచినపుడు — శ్రీరంగభట్టున కే మొదట నైవేద్యమును పూజయు నడచు చుండెను ఈ సారి నవరాత్రి వఱకు కాచుకొను ఓర్పాతనికిలేదు అందుకని ముందుగనే ఆహారమును వేడెను ఈ దృశ్యమును జూచిన నారాయణ

శాస్త్రి ఆశ్చర్యమున కు మితి లేదు ఈవృత్తాంతమును భారతీయ స్వాములకు తెలుపుట కతడు—వెంటనే శ్రీమఠము నకు నడిచెను

౪

నృసింహ భారతులు—పూజలో నుండిరి పూజ ముగియు వఱకును కాచుకొను నోర్పు నారాయణశాస్త్రికి లేదు ఒకవేళ స్వాములకీ వృత్తాంత మంతయు దెలిపినను వీరేమి చేయుదురు? శ్రీమఠపు సర్వాధి కారియైన మల్లిపండిత నరసింహ శాస్త్రులను పిలిపించి మాటలాడుదురు వారు భారతీస్వాముల ప్రియ శిష్యులు వారి సలహాలేనిదే స్వామి యేపనియు చేయరు, నారాయణశాస్త్రి మనస్సున శాంతిలేదు లేకున్నచో — పూజను జూచుచు గూర్చుండెడి వాడే, నేడక్కడ గూర్చుండుటకు—ఆతనికి విసుగనిపించెను తాను నరసింహశాస్త్రి కడకే యేల పోరాదు? అతడు శీఘ్రముగా నాతని యింటివైపు నడచినాడు

నరసింహశాస్త్రి కప్పుడే భోజనము ముగిసినది అతడు మేడపై విశ్రాంతి తీసికొను చుండెను తాంబూలమును సేవించుచు యేదో ఒ హాస్య పత్రికములు జూచుకొను చున్నాడు నారాయణశాస్త్రిని జూచినవెంటనే సర్వాధికారి కుమారుడు చంద్రశేఖరుడు - అతనిని మేడపైకి పిలుచుకొని పోయెను

అది ప్రాతకాలపుమిద్దె స్తంభములు బృహదాకారములు వానిపై దారుశిల్పములు ప్రతి స్తంభమునకు చక్కనిబోదెలు. చక్కని

శిల్పము ఉన్ననూ బోదెల్పైననే, నేలపైనొక రత్నకంబళము, పరువ బడినది, అదియు ప్రాతదై అగుటచే దానిరంగు కొంత మాసినది నృసింహ భారతులకు ముందున్న స్వాముల వారు దానిని — సర్వాధి కారుల కొసంగి యుండిరి ఆమేడలో రెండు వాతాయనములు వానికిఁగూడ చెక్కడపు పనులు ఆశిల్పి చేతిలో — శిలా దారువులు పిండివలె వంగినట్లగుపించు నంతటి చాతుర్యమూ చెక్కడపు పనిలో నున్నది ఆగవాక్షములలో నుండి — తుంగ భద్రా సముత్తుంగ వీచీఘటా శీతల శీకర పరి ష్యక్తమైన గాలి వీచుచుండెను ఆగవాక్షములకు తెరలున్నవి కాని వాని నప్పుడు వాడలేదు గదిలో నొకవైపున తాటి ఆకుల గ్రంథములున్నవి వానిలో నెక్కువ గీర్వాణ గ్రంథ ములే కొన్ని కన్నడ పుస్తకములు గోడలపై సర్వాధికారి తండ్రి భావ చిత్రమొక్కటి యుండెను నృసింహ భారతుల చిత్రము గూడ నుండెను, ఒక మూలగో ప్రాతగిల్లిన వీణ తంబూర మృదంగము మొదలైన వాద్యవిశేషము లుండెను తమ వయస్సులో నరసింహ శాస్త్రులు చక్కని రసికుడై — యుండెనని చెప్పు చుండెను ఇప్పుడు వానిని పల్కరించువారు లేరు కుమారుడు చంద్రశేఖరుఁడు శాస్త్రి కర్కశుడు నాగా యణశాస్త్రిక వీణకొంత వచ్చును అతడా వాద్యములను జూచి "అయ్యో" అనుకొన్నాడు ఇప్పుడు నరసింహ శాస్త్రి లకు సుమారరువదికి పైన వయస్సు కాని శరీరమేమియు సడల లేదు కన్నడ సంస్కృత ములలో నాతడుద్దండ పండితుడు

నిష్ఠావంతుడు వ్యవహారజ్ఞానమున నాతనిని మించిన వారా ప్రాంతములలో – లేరు, ఈ విద్య యాతనిసొమ్ము ఎన్నో సారులు మఠము తరపున నతడు రాజధానియగు శ్రీరంగపట్టణమున నున్న టిప్పుసుల్తాన్ కడకు రాయబారము వెళ్ళి యుండెను అతడు చేతఁబట్టిన ప్రతికార్యము నందును విజయమే అందుకై స్వామికి వానిపై ప్రత్యేకాభి మానము ఆతడు సర్వాధికారి పదవిని స్వీకరించిన తర్వాత దానిగౌరవ ప్రతిష్ఠలు పెరిగిన। ఆదాయముగూడ హెచ్చయ్యెను అంతటికీర్తి ప్రతిష్ఠలు మఠమున కంతకుముందు లేవు

నరసింహశాస్త్రి సర్వాధికారి పదవిని స్వీకరించి నప్పుడు– మఠపరిస్థితి సామాన్యముగ నుండెను అంతకుముందు నరసింహశాస్త్రిల యన్న సర్వాధికారిగ నుండెను అతని పర్యవేక్షణ యంతతృప్తి కరముగ నుండలేదు మఠమునకు వరమానము తగ్గి యుండెను రావలసిన రాబడులు బాకీలు నిలిచిపోయినవి మఠమప్పులోబడి పోయినది, జాగీరులను రైతులే యనుభవించు చుండిరి శృంగేరికి వచ్చు – యాత్రికులలో గాని – భక్తులలోగాని మఠముపై నంతభక్తి శ్రద్ధలులేవు శారదా పీఠము కొంత హీనస్థితిలో నే యుండెను ఈపరిస్థితుల నన్నిటిని చక్కజేసి మఠము నభివృద్ధి పరచుటకు – నరసింహశాస్త్రి రాత్రింబవళ్లు కృషిచేసినాడు అతని విచారణ, నీతి, వ్యవహార కుశలత కార్యదీక్షత, ఋజువర్తనము – స్వామినిష్ఠ దీని మూలమున – శారదాపీఠము అభివృద్ధికి వచ్చినది దాని

కీర్తి చాల దూరము వ్యాపించెను ఏయుత్సవమైనను వేలాది జనము చేరుచుండిరి నవరాత్రులు వచ్చినచో నిక చెప్పవలసి నదిలేదు మహారాష్ట్ర పీష్వాలుగూడ శ్రీమఠమునకు గౌరవము చూపించి కానుకలంపు చుండిరి అంతమాత్రమే గాదు విధర్మి యైన టిప్పుసులతాను గూడ సచ్చిదానంద నరసింహ భారతీ స్వాములపై గౌరవము జూపుచుండెను అతనికి శారదా పీఠ మన్నచో ప్రత్యేకాభి మానము ఈపరిస్థితులన్నియు — నరసింహశాస్త్రి కల్పించినదే! అతని త్యాగము, స్తుత్యర్హమై యుండెను

శంకర భగవత్పాదులు శారదాపీఠమును స్థాపించిన వెంటనే — అది సంస్థానమగు పరిస్థితికి రాలేదు

అది 'దక్షిణదిశి గామిక్షేత్రం'' "ఆది వరాహో దేవతా శారదా దేవచ తుంగభద్రా తీర్థం శృంగేరీ మఠం భూరివాళ సంప్రదాయ తత్త్వ ప్రవర్తక సన్యాసి నామాని సురేశ్వరా చార్యః'' అనెడి ప్రసిద్ధి నందికొనినను — దాని ప్రభ గొప్పగా వెలిగినది విద్యారణ్యుల కాలమందే! ఆకాలము న — దానికి రాజమర్యాదలు దక్కినవి విద్యారణ్యులను పేరిట — అధికారమునకు వచ్చిన మాధవా చార్యులు — అద్వైత పీఠమైన శృంగేరిని ప్రముఖ ధార్మిక పీఠముగా మార్చెను విద్యారణ్యులకు ముందున్న గురువులందరును, తమ సరళ జీవనములతో — పూజాధ్యాన వ్యాసంగములతో —గ్రంధ రచనా తాత్త్విక చింతనలతో — జనసామాన్యమందు ధర్మ

శ్రద్ధను వ్యాపింప జేసిరి ప్రజలలో ధర్మ దృష్టితగ్గి నపుడు – తమ ఆదర్శ జీవితముతో–వారిలో ధర్మదృష్టి కలిగించుచుండిరి వారిజీవితము ఆకు క్రిందికాయవలె, హిందూధర్మ సంస్కృతుల రక్షణకు పరోక్షముగ తోడ్పడు చుండినది

విద్యారణ్యులు సన్యాసమును స్వీకరించుటతో శ్రీమఠ ముయొక్క స్వరూపమె మారినది మాధవాచార్యులు చాల కాలము హరిహర రాయ బుక్క రాయలకు మహామాత్యులుగా నుండిరి విజయ నగర సామ్రాజ్యమునకు ప్రబలమైన అస్తి భారమును వేసినదివారే వారు తమతపశ్శక్తిచే ధర్మశక్తిచే నాటి ధర్మగ్లానినే దొలగించి వేసిరి యవనులనుండి ప్రాప్తించిన గండముల వలన – హిందూ ధర్మము ను సంస్కృతి ని రక్షించిరి శ్రీమఠము నకు రాజాదరణము లభించెను గురు పీఠము సామాజిక, రాజకీయ ధార్మిక రంగములో – ఆశ్చర్య కరమైన పనియొనర్చి ప్రజాజీవనములో – నవోదయమును గల్గించెను ఆశ్రీమఠము విజయనగరసామ్రాట్టులను–ఉదాత్త ధ్యేయములకై ఆదర్శములకై నడిపించు మహాజ్యోతిగ దయా రైనది విజయనగర సామ్రాజ్యము పోయిన తరువాత – "కెళది" రాజులు–మైసూరు రాజులు–శ్రీమఠమునకు మర్యా దలు చెల్లించు చునే యుండిరి "కెళది" వెంకటప్ప నాయకుడు– అభినవ నరసింహ భారతులను – తనయాస్థానమునకు బిలిపిం చుకొని – మర్యాద సలిపి యుండెను మఠమున కొక పచ్చని ధ్వజమును సమర్పించెను స్వాములు తాము రచించిన "శివ

గీత"ను ఆస్థానమున పఠించి — విద్వజ్జనుల మన్ననలకు — పాత్రులై యుండిరి వారి తర్వాత పట్టమునకు వచ్చిన—సచ్చిదానంద భారతులు దేశ సంచారములకు బయలుదేరి ప్రసిద్ధ దేవియైన — మూకాంబను సందర్శించి — యామె యనుగ్రహమును సంపాదించికొని వచ్చియుండిరి

వీరభద్ర నాయకుడు — శివప్పనాయకుడు—వీరి కాలములలో శృంగేరి పేరు యింకను ప్రసిద్ధికి వచ్చినది శివప్ప నాయకుడు "భవాంబికా" దేవాలయమును గట్టించెను రాణి చిన్నమ్మ కోర్కెతో నృసింహ భారతులు సహస్ర కుంభాభిషేకము నడపించి—దేశమునకు వచ్చిన యరిష్టమును దొలగించిరి బసప్ప నాయకుని కాలమున సచ్చిదానంద భారతులు దేశయాత్రకు బయలుదేరి ధర్మాభివృద్ధి నొనర్చి వచ్చియుండిరి "చెరికె పురము" "తరికెరె" మొదలయిన పాళెగాండ్రు వారిని సందర్శించి సన్మానించిరి సచ్చిదానంద భారతులకు ప్రజలలో గొప్ప పలుకుబడి యుండెను రాజులకును వారిపైన గొప్పగౌరవము వారీరెండాను కూల్యములను — ధర్మశ్రద్ధకై వెచ్చించిరి పండితులను గౌరవించిరి కళాకారుల కాశ్రయ మొసఁగిరి నాటి ధార్మిక జీవనమున వారు వహించిన పాత్ర సామాన్యమైనది గాదు ఇంతయైనను శ్రీమఠమునకు మాత్రము— వృద్ధిక్షయములు దప్పలేదు వెంకటప్ప నాయకుని కాలమున శ్రీమఠము జీర్ణస్థితికి వచ్చెను శివప్ప నాయకుఁడు దానిని జీర్ణోద్ధారము మొనర్చెను అందుకై మూతెఁగు "శృంగేరీ

పునరుత్థాపనాచార్య" అను బిరుదమును వహించినాఁడు ఇమ్మడి హరిహర రాయలును—మరికొందరు పూర్వరాజులును —మఠమునకు కొన్ని జాగీరులనిచ్చి యుండిరి వానిని స్వార్థపరులైన పాళెగాండ్లు సంగ్రహించిరి శివప్ప నాయకుని తరువాత వెంకటప్పనాయకుఁడా భూములను వారినుండి రాబట్టుటకై కృషి చేసెను కొందరితో మంతనములాడెను కొందరిని బెదరించెను కొందఱికి పరలోక భయమును జూపెను, అతని ప్రయత్నములకు శృంగేరీస్వాముల యాశీర్వచనములు నిండుగా నుండెను వెంకటప్ప నాయకుడు మఠమునకు రావలసిన ప్రాత బాకీలను గూడ వసూలుచేయించెను "ఇక్కేరి" దొరలు శృంగేరి మఠరక్షణము — తమ పరిపాలనము లోని భాగమని భావించి యుండిరి దాని ఖర్చు—వెచ్చములకై—వారెన్నియో జాగీరు లిచ్చిరి అంతమాత్రమే గాదు 'చాలకూరు' 'హోబళిసీమ' అరవట్టి యగ్రహారము కుంభశిము, బట్కల్, గెరసొప్ప, సిరాని, చందావరము 'బెళతంగళి' మొ॥ ప్రదేశములపై ధార్మికమైన సుంకములను విధించి దానిని శ్రీమఠమునకు చేరునట్లేర్పాటు చేయించిరి వారి యనంతరము ప్రసిద్ధిక వచ్చిన మైసూరురాజు లక్కడ యిదే రీతిను సరించిరి కంఠీరవ నరసరాజ యొడయరు — అనర్ఘమైన వజ్రములతో — వేణుగోపాలస్వామి విగ్రహమును — శ్రీమఠమున కొసగెను అంతమాత్రమేగాదు ఉత్సవములకు పనికి వచ్చు సామానులను గూడ నిచ్చెను ఇట్లు రాజులు మొదలు

రాతుల వరకును శృంగేరి పీఠముపై నభిమాన గౌరవములు పుంజుకొనియుండెను వానికేమాత్రము లోటోనర్పక రక్షించు కొని వచ్చుబాధ్యత నృసింహశాస్త్రిపై బడినది మైసూరు రాజ్యము హైదరాలీ — అనంతరము — టిప్పు సుల్తానుచేతికి చిక్కినపుడు వారినుండి శ్రీమఠమునకే నష్టమును కలుగక యుండునట్లు చూచుకొనవలసిన బాధ్యతస్వామిపై బడెను వ్యవహార చతురుడు — లోకజ్ఞుఁడు — అయిన నరసింహశాస్త్రి టిప్పుసుల్తానుతో ఆర్థికమైన సంబంధమునే యుంచికొనెను నృసింహ భారతులకును—టిప్పుసుల్తానునకు గూడ—మధురమైన సంబంధమే యుండెను

ఈ నాఁడు టిప్పుసుల్తాను నుండి భారతీస్వాముల కొక పత్రిము వచ్చినది దానిని సర్వాధికారి చూచుచుండెను టిప్పుసుల్తానుపై యిగ్లీషువారు యుద్ధమును ప్రకటించియుండిరి వారికిమహారాష్ట్రులతోడు వారితో నిజాము చేరియుండిరి 'కాప్టన్ టిల్, అనువాని యాధిపత్యమున బొంబాయి నుండి యింగ్లీషు సైన్యములు బయలు దేరినవి,' పరశురామ భావే సేనాధిపతియై— మహారాష్ట్ర సైన్యమును నడపినాఁడు, ఇవి రెండు ఉత్తర దిక్కునుండి—మైసూరు గడిదేశములపై బడు టకు ప్రయాణమైనవి ఈవిషయము లన్నియు టిప్పుసులతాను పత్రిమున వ్రాయబడి యుండినవి ఈ సైన్యములతో శ్రీమఠ మునకు తొందర కలుగకుండ జాగ్రత్త పడవలెనని—సులతాను తెలిపి యుండెను హఠాత్తుగా వచ్చిన యీ పత్రిమును చదు

వుకొని — 'యేమి చేయవలెనా?' యని యాలోచించు నపుడు నారాయణశాస్త్రి యింతకంటెను భయంకరమైన వార్తను తీసికొని వచ్చినాడు

"నారాయణా! ఏమి సమాచారము? నీముఖమును చూచిన నేదో యాలోచనలలో సదమదమై నట్లున్నది విషయమేమి?"

నృసింహశాస్త్రి నారాయణశాస్త్రి మొగము చూచు చునే యనెను వారు నారాయణశాస్త్రి నేకవచనముతో సంబోధించుట యలవాటు నారాయణశాస్త్రి తండ్రియు — నరసింహశాస్త్రియు స్నేహితులు నరసింహశాస్త్రి యాగర్భ శ్రీమంతుడు సుబ్బాశాస్త్రి దరిద్రుడు ఈ భేదము వారి స్నేహమున కడ్డురాలేదు ఇద్దరును శాస్త్రమున నద్వితీయులగు పండితులు వారిద్దరి విద్యాభ్యాసముకూడ నొక చోటనే జరిగి నది ఒక్కొక్కరే జీవనరంగమున బ్రవేశించిరి కాని నరసిం హశాస్త్రి శృంగేరి మఠమునకు స్వాధికారి యయ్యెను అతడు కిరీటము లేని చక్రవర్తి మరియొకనికి వైదికవృత్తితో జీవనము గడుపుకొనవలసి వచ్చినది సుబ్బారాయశాస్త్రి మరణించిన తరువాత వారిద్దరి కుమారులకును, నరసింహశాస్త్రి శ్రీమ ఠము నందే యుద్యోగమును చూచిపెట్టెను, నరసింహశాస్త్రి కుమారుడు చంద్రశేఖరుడు— నారాయణశాస్త్రియు సమవయ స్కులు—సహాధ్యాయులు వారిద్దరికి అన్నదమ్ములకున్నంత మైత్రి చంద్రశేఖరున కీనడుమనే వివాహమైనది ఒక బిడ్డ

తండ్రిగూడ నారాయణశాస్త్రి మాత్రము వివాహమ్మువైపు తన మాపె త్రిప్పలేదు ఈ విషయమున వాని వదిన వలెనే - చంద్రశేఖర శాస్త్రియు హాస్యము చేయుచుండెను

"నీవిట్లే ఘోటక బ్రహ్మచారివై పోదువా యేమి?"

"నేనందరి వలెనే పెండ్లి చేసికొనను చేసికొన్నచో - నారాయణమూర్తివలె నిద్దరు భార్యలను గట్టుకొందును" నారాయణశాస్త్రి వినోదమునకై యనెడివాడు

కాని నేడు వారిద్దరి నడుమ - యీహాస్యము లేవియు జరుగలేదు అతడు నేరుగా సర్వాధికారి దగ్గరకు వచ్చెను చెమట బట్టిన వానిముఖము - అన్నమునకై - ఆకలి గొన్నట్లున్న వానికడుపు - చంచలముగా పైకెగురుచున్న వానికను బొమ్మలు - చూచి నరసింహశాస్త్రికి సందేహమైనది అతడు మరల నడిగెను,

"నారాయణా మిట్ట మధ్యాహ్నము ఎండలో పరుగెత్తుకొని వచ్చినావు? ఏమి సమాచారము? ఇంటిలో నందరు నారోగ్యమే కదా!"

"మీ యాశీర్వాదముతో నందరారోగ్యమే నేనిక్కడకు వచ్చినది తమకొక అత్యావసరమైన విషయమును తెల్పుటకు ఆజ్ఞయైనచో"

"ఏమది? సంకోచ మెందుకు?"

"స్వామీ! నేనింటికి వచ్చునపుడు, మళయాళ బ్రహ్మపిశాచి గుడిముందు - జనముచేరి యుండిరి విషయ మేమో

తెలిసికొందమని నేనుగూడ దూరితిని పూజారి సాంబయ్యకు–ఒడలిపైకి వచ్చినది వాడొక భయంకరమైన భవిష్యత్తును చెప్పెను దానిని విని యేమియు తోచక యిట్లు వచ్చితిని"

"ఏమన్నాడు?"

జరిగిన సంగతి యంతయు నారాయణశాస్త్రి వినిపించినాడు

"స్వామీ! ఆతడు కోరినట్లు వచ్చు పున్నమ లోపల పదివేల మంది బ్రాహ్మణులకు సంతర్పణ చేయకున్నచో – శృంగేరి నివాసులపై నాతడుపగ తీర్చుకొనునట"

"అంతేగదా! తీర్చుకొననీ" ఈ సాంబయ్యకేదో మతి చెడినట్లున్నది మళయాళ బ్రహ్మరాక్షసి పేరు పెట్టుకొని –యేదో యెత్తుగడ వేసినాడు ఈ యెత్తుగడలకు మనము భయపడినచో – నిర్వాహమే కష్టమగును"

"మీరు పెద్దలు సర్వము తెలిసినవారు ఈ పిశాచి సామాన్యమైనది గాదు దీనినిక్కడ స్థాపించి – అందరి కన్నను ముందు – నైవేద్యము – పూజ జరుగవలెనని నిర్ణయించినవారు ఆది శంకరులు దీనికి స్థలపురాణమున్నది దాని ననుసరించి యే ప్రతి నవరాత్రి యందును బ్రాహ్మణ భోజనమునకు ముందు దానికి నైవేద్యము చెల్లుచున్నది ఈ నియమము నుపేక్షించినచో – తొందర గల్గునని జనులకందరకును దెలియును. ఇపుడుకూడ దానిభవిష్యత్తును మన ముపేక్షించినచో మనకేదైన కష్టము గలుగ వచ్చును"

“నారాయణా! నీకంత వయసు వచ్చినను నీవమాయకుడవు ఇది మళయాళ బ్రహ్మ పిశాచి మాటగాదు మరి పూజారి సాంబయ్య ఆట వానికి మనమిచ్చుచున్న నెల బత్తెము చాలదట! దేవస్థానముకొసంగిన భూములు గూడ తక్కువయే ఈనగుమ భక్తులు తెచ్చియిచ్చు దక్షిణలు గూడ తగ్గిపోయినవి అని వాని ఏడ్పు తనజీవనము భద్రపరచి కొనుటకై—వాడీ యెత్తు వేసినాడు”

“అవును వాడొక సారి నాతోగూడ తన కష్టములు చెప్పికొన్నాడు సర్వాధికారులతో చెప్పి యేమైన—సహాయము చేయించ వలెనని పలికి యుండెను”

“నీకు వాని కథ తెలియదు వాడొక సంవత్సరము నుండి తనకుబత్తెముఎక్కువ చేయవలయునని గోణుగుచున్నాడు నిజముగా చాల కున్నచో—నేమైన నుపాయము చేయవచ్చును కానీ వాడొకటికి పది ఖర్చుపెట్టును ఇంటిలో నెవరెవరినో చేర్చుకొన్నాడు చాలని దానికి యిర్వురు భార్యలు ఇంతమాత్రమే యైనచో—బాగుండెడిది చాలనిదానికి మూడవయామె నెవరితోనో సంబంధ మేర్పరచు కొన్నాడట! ఆమె కోసము వాడప్పును చేసెను వానిని తీర్చుకొనుటకు బాధపడుచున్నాడు తప్ప—తన కుటుంబమునకై గాదు నేనిదంతయు జాగ్రత్తగ విచారించి కొన్నాను వానిని సన్మార్గమునకు ద్రిప్పుటకై—ప్రయత్నించితిని విన్నాడుగాడు తన యింటికి సంబంధించిన విషయములలో—నితరులు జోక్యము కల్పించి కొనరాదని

క్రొత్త ధర్మ సూత్రమును వల్లించెను వారి సర్వాధికారిత్వ ము —మఠమునకే గాని —మాయింటికి గాదని—అక్కడక్కడపలు కుచున్నాడట! ఇప్పుడు తన కోర్కెలు నెరవేర్చు కొనుటకే యెత్తులవేసినాడు మనము వీనికి భయపడరాదు వాడుచెప్పిన భవిష్యత్తు—పిశాచి చెప్పిన భవిష్యత్తు గాదు సాంబయ్య చెప్పి నది ఉత్సవము జరిగినచో సంతర్పణ జరిగినచో—తనకు గూడ నాలుగు కాసులు చిక్కును దానితో నప్పులు తీర్చికొన వచ్చును వాడు మనకు కనపడునంత రెండింతలు లోపల నున్నాడు ”

నారాయణశాస్త్రి యీమాటలు శాంతముగానే వినెను అతని కేమియు బదులు తోచలేదు కడకు

“ఇది యంతయు సాంబయ్య కపట నాటకమా” అన్నాడు

“అవునవును, పదివేలమందికి సంతర్పణ చేయుటకు వీరి తండ్రి ముల్లెతెచ్చి పెట్టినాడా? అర్థములేని మాట! వానికి రుచిరుచిగా తింద మనిపించినది ఆకోర్కె యున్నచో మాయిం టికి భోజనమునకు రమ్మనుము వాని కడుపు నిండ తిండిపెట్టె దము అంతేగాని వీని మాటలు విని—ఊరికంతయు భోజనము పెట్టుటకెట్లు సాధ్యమగును? వాని మాటలన్నియు చెవిలో వేసి కొన్నచో — మనము దివాలా తీయవలసినదే!”

నారాయణశాస్త్రి కేమిచేయుటకును తోచలేదు తాను వచ్చినపని ముగిసినట్లు తోచినది మెల్లగా నింటి ముఖము

పట్టెను పోవుచు కడమాటగా నిట్లనెను

"అది యతియు మళయాళ పిశాచము పేరిట నాంబయ్య కట్టిన నాటకమన్న మాట"

"అందుకు సందేహమా యేమి? నీవు వాని మాటలు లెక్క పెట్టకుము, కావలసినదో నీవు పూజారి నాంబయ్యను కచేరి కంపుము నేనా సంగతులేమో విచారించి కొందును"

నారాయణ శాస్త్రి యింటికి వచ్చెను వాని కెందుకో అన్నము దిగలేదు నాలుగు మెతుకులు తిని లేచినాడు

"ఏమి మఱదీ! అన్నము కాబట్టలేదా! ఇంటికి పెండ్లాము వచ్చునని సంబరమా యేమి?" వదిన పార్వతి తమాష చేసినది

"పెండ్లాము వచ్చునను సంతోషముతో నెవరైన నన్నము తగ్గింతురా యేమి? ఇంకను నాలుగింతలైతే తీరును"

"మరి తెల్లవారి కూడ నేమియు తినవైతివి ఇప్పుడు కూడ సరిగా భుజింప లేదు కారణము!"

"వదినా! మళయాళ బ్రహ్మ పిశాచి చెప్పిన సంగతి నీకు తెలుపనే లేదు ఆ విషయమును తెలుపుటకు సర్వాధికారి యింటికి వెళ్ళి యుంటిని ఆ బ్రహ్మ పిశాచి భవిష్యత్తును విన్నప్పటినుండి—ఏమో అన్నము సహింప లేదు"

మళయాళ పిశాచి చెప్పిన వృత్తాంతము నాతడు వదినకు వివరముగ వినిపించెను సర్వాధికారి పలికిన మాటలు కూడ చెప్పినాడు

"వదినా! సర్వాధికారి యెంతసర్ది చెప్పినప్పటికిని — నాకేమో వారిమాటపై నమ్మకము లేదు ఇదంతయు పూజారి సాంబయ్య చేసిన నాటకమని తోచుటలేదు ఎంత యోచించినను రానున్న మహా విపత్తునకిది యేదో — సూచనగనే కన్పడు చున్నది ఏమి రానున్నదో — ఆ చంద్రమౌళీశ్వరునకే తెలియవలెను"

అతడు నిట్టూర్చెను అన్నము తిని పడుకొన్న శ్రీకంఠ శాస్త్రిగూడ లేచి వచ్చినాడు నారాయణశాస్త్రి నడచిన వృ— – ––యు నన్నకు మరియొకసారి విన్నవించినాడు

"అన్నా! మీకేమి తోచుచున్నది? నాకేమో శృంగేరికి చెడుకాలము దాపురించ బోవుచున్నట్లు గనుపించును పది వేల మందికి — అన్న సంతర్పణము జరుగ వలెనని పూజారి సాంబయ్య యెత్తు వేయవలసిన యావశ్యకత యేమి? ఎంత యోచించినను నాకేది వానిమోసముగ గన్పడుటలేదు వాని మాటలలో నేదోసత్యాంశ మున్నదనినా నిశ్చయము"

"నాకుగూడ నట్లె యనిపించు చున్నది స్వభావముగ పూజారి కంత ధైర్యములేదు కల్పించి చెప్పునంతటి బుద్ధిగూడ లేదు ఈమాటలు పిశాచియే యని యుండవలెను నూరారు జనులముందు — ఇంతటి యసబద్ధమును సాంబయ్య చెప్పలేడు"

కొన్ని కాలము మౌనముగ గడిపిరి

శ్రీకంఠ శాస్త్రియిటు

"నాకిది యంతయును జూచినచో — ఇంతకు ముందు

జరిగిన యొక్క-కథ జ్ఞాపకము వచ్చుచున్నది అప్పుడుగూడ - జనులు బ్రహ్మపిశాచి మాటల నుపేక్ష చేసిరి తరువాత పశ్చాత్తాప పడిరి మనతాతగారు యీకథ చెప్పుచుండిరి”

“ఆ విషయమేమి?”

శ్రీకంఠశాస్త్రి యేదో గతించిన స్వప్నమును-జ్ఞాపక మొనర్చుకొనుచున్నట్లు-క్షణకాలము మౌనముగ గడిపెను అత డిట్లారంభించెను

౨

సుమారు నూరు సంవత్సరముల క్రిందటిమాట అప్పు ‘డిక్కెరిని’ వీరభద్ర నాయకుడు పరిపాలించు చుండెను అప్పటికె శృంగేరి పీఠముపై సచ్చిదానంద భారతీస్వాముల వారధి వసించి వైరాగ్య సామ్రాజ్యమును బాలించు చుండిరి నేటి వలెనే నాడుగూడ బ్రహ్మపిశాచి పూజను సాంబయ్య ఇంటి వారే చేయు చుండిరి అప్పుడు సాంబయ్య పెద్దతాత యుండె నట! అతడు నిండు వయసులో నుండెను అప్పుడు బ్రహ్మ పిశాచిని పూజించు చున్నప్పుడు-ఆపిశాచి యొడలి పైకివచ్చి యెట్టిదో యొక భయంకర భవిష్యత్తును చెప్పినది ఆమాట లను సచ్చిదానంద భారతులుగూడ నుపెక్షించిరి సర్వాధి కారియు నుపేక్షించెను కాని ఆ బ్రహ్మపిశాచి చెప్పిన మాట లేమాత్ర మబద్ధము కాలేదు ‘కళిసమ’ను బ్రదేశమును పాలించు భైరవ నాయకుడు వీరభద్ర నాయకుని సమకా

చున్న, గొప్ప బలపరాక్రమము గలవాడు అతడు ఇక్కేరికి
... శివప్పై దండెత్తి సుమారు ఇరువదిమైళ్ల ప్రదేశ
ము ... మొనర్చుకొని సంపద్భరితమైన శృంగేరి జహా
... బెట్టెను, సచ్చిదానంద స్వామియు నీవార్తను
... శృంగేరి పొలికి వచ్చినచో నీకు క్షేమము
... స్వామి భైరవ నాయకునికి చెప్పి పంపెను
... లను గౌరవింపు స్థితిలోలేరు దూతలను పంపిన
... స్వాముల నింతను క్రూరముగా నవ
... పంతులని ... సకల రాజమర్యాదలతో తన్ను
... శృంగేరి ఖజానా బీగపుచెవుల నొప్పించి" తన్నభిమాన
ముతో ... "అని ప్రార్థించి — తనకు రాజాశీర్వాదము
... బదులు చెప్పి పంపినాడు చాలదినముల
... రాజుల భిమాన పాత్రులుగ ... వచ్చిన
స్వామి ... కీమాటలతో ... దనమైనది వారి కీమాటలు
... నీ ... నీకుపోగాలము వచ్చినది నెకు
... అనిస్వామిగ ... ంచెను ఆమాట
... నికి జెప్పపంపిరి "నీవుసర్వనాశమును త
... గర్వమును వదలిపెట్టి కెళది రాజుల
... స్వామి వానికొసగినయాజ్ఞ భైరవనాయ
కు ... స్థితిలోలేడు శృంగేరిపై దాడిపెట్టవలసి
... సైన్యమునాజ్ఞాపించెను వారినెవ్వరడ్డగింప
... రవుని సైన్యము నిలచినది స్వాములు

వచ్చి తన్ను శరణు గోరకున్నచో శృంగేరిని సర్వనాశ మొన
గ్తునని వాడు దూతలతో చెప్పిపుచ్చెను స్వామికి తనదగ్గరికి వ
చ్చు ధైర్యముండదని వాడెంచెను, వాడు మద్యపానమున నిమ
గ్నుడై యుండెను అప్పుడు స్వామి యొక్కరే వచ్చి వానితో
గలసికొన్నారు వారియొకచేతదండము మరియొకచేతకమండల
మునునుండెను వేఱు ఆయుధమేదియును లేదు ఇకతక్కనవస్తు
వులు జపమాల, కావిగుడ్డలు అవిరక్షణమునకు బనికిరావు ది
నమును వెంటనుండు—పరిమితమైన అంగరక్షకులుగూడ—నాడు
వారితో లేరు, కత్తిఝుళిపించి తమ్మాక్రమించుటకు వచ్చిన శ
త్రువుల శిబిరమునకు—స్వామి వారొక్కరే వచ్చియుండిరి వా
రికున్న బలమంతయు నాత్మశక్తియే

స్వాముల వారిట్లు వత్తురని భైరవనాయకుకు కలలో
నైననూహింపలేదు వానికిగంభీరమైన స్వామిముఖమును—
శాంతమైనకన్నులనుచూచి భయమయ్యెను తానుదండెత్తి వ
చ్చినాననను సంగతి మరచిపోయి వారిపాదములపై పడుదమను
కొన్నాడు కాని స్వాభిమాన మడ్డువచ్చినది వాడిట్లనెను
"స్వాముల వారు చాల కష్టము కోర్చి—యింతదూరము వ
చ్చినారు మాహృదయమున నీమాత్రమైనను చోటు దొరి
నందులకు చాలసంతోషము ఇప్పటికైనను—మాసైన్య బల
మెంతటిదో మీతల పునకు వచ్చినది ఆ కెళది, నాయకులను
నిష్టతో మీరు కొలిచి నందుల కేమి ప్రయోజనము కల్గినది?
మీకు సహాయ మొనర్చుకొనుటకే వీరభద్రనాయకునకు

ధైర్యమున్నదా? ఇట్టివారిని మీరు ప్రభువులని నమ్ముకొని యున్నారు ఇంతవరకు నడచినది ఇప్పటికైనను మమ్ము ప్రభువులుగా నెంచి కొనుడు మీ యపరాధములను — అవును — అపరాధములను మన్నించి -యేలుకొందుము"

"నీచా! నిన్ను క్షమింపుమని వేడుకొనుటకు మేము రాలేదు హెచ్చరించి పోవుటకు వచ్చినాము నీవు పాపమార్గమున చాలదూరము నడచితివి ఇకనైనను మేలుకొమ్ము నీయాత్మ కల్యాణమునకై మేమింత దూరము నడచి వచ్చితిమి ఈ దుష్టములైన కోరికలను వదలిపెట్టుము శృంగేరి జోలికి రాకుము వచ్చితివా సర్వనాశము తప్పదు"

భైరవనాయకునికి నవ్వు—కొట్టవచ్చినట్లుండెను వాఁడనెను

"మీ బెదరింపులకు మేము భయపడు వారము కాము అట్లైనచో నింతదూరము వచ్చియే యుండము"

"బెదరింపు కాదు నీవే చూతువు శృంగేరిపైకి దాడి వెడలినచో నీవును, నీ సైన్యములును ప్రాణములతో తిరిగి పోలేవు"

వాఁడు మరల నవ్వి "మా ప్రాణములెట్లైనను మానె, ముందు మీ ప్రాణముల సంగతి యోచించుకొనుడు మీ రిప్పుడు మా ఖైదీయనుట మరచిపోరాదు మాకిష్టమైనచో మిమ్మిప్పుడే చెఱ నుంచుదుము"

స్వామి నవ్వెను నీకంత ధైర్యమున్నచో నన్ను ముట్టు

కొనుము నేను నీకు భయపడియే యున్నచో ఈ సమయమున
నొంటిగా నిక్కడికి వచ్చియుండను నన్ను పై దీచేయు ధైర్యము
న్నచో చేయుము",

భారతస్వామి — నఖశిఖ పర్యంత మొక్కసారి
కంపించెను

ఈ మాటలతో భైరవ నాయకునికి భయమైనది
వాడు స్వామివైపే చూచుచు విగ్రహము వలె
నైపోయెను తాము వచ్చిన పని మైపోయినదను
కొని స్వామి వెనుదిరిగిరి వారు వెనుదిరిగి నప్పుడు—చెర
బొట్టు టుటుండగా—వారివైపు చూచుటకుగూడ భైరవ నాయ
కునికి ధైర్య మాగ లేదు నిలువుడని చెప్పుటకును నోరాడినది
గాదు ఆదిన మేమేమోవానికిభయంకర స్వప్నములు వచ్చెను,
భద్రకాళివచ్చి వాని యెదుటనిలిచి పట్లమ్యెను భూతగణములు
తమసైన్యముల పైబడి పీకుకొని తినుచున్న ట్లగుపడెను వాడు
భయపడి గట్టిగా నరచినాడు, నేలపైబడెను పడి లేచు వేళకె
దేహమున జ్వరము క్రమ్ముకొని వచ్చినది వాడిక నచట
నిలువలేకపోయి నాడు వెనుకకు పోవలసినదని తన సైన్యమున
కానవెట్టెను ఇట్లు వచ్చిన యాయాపద తాత్కాలికముగా
పరిహృతమైనది ఇదంతయు భారతీస్వాముల మాహాత్మ్యమని
జనులాడి కొన్నారు

భైరవ నాయకు డంతటితో నూరకుండ లేదు మరు
సంవత్సరము వాడు మరల నెత్తి వచ్చెను ఈసారి వానివెంట

గొప్పసైన్యముం గలది వాడొకసారి శ్రీమఠమునుకూడ దోచి యందున్న బంగారు వెండి పాత్రల నపహరించినాడు, తన్నె దిరించిన వారిని క్రూరముగ హింసించెను దేవుని సొమ్ము నువాఁడు హరించెను కొందరిని చెఱసాల యందుంచెను ఊరి పైఁబడి జనులను దోచుకొనెను, కాదన్న వారిని నరకెను, స్త్రీల మానభంగములకు లెక్కలేదు, శృంగేరిలో పిశాచములు — సశరీరముగఁ దిరుగుచున్నట్లుండెను ఈ దృశ్యములు భారతిస్వాములు చూడక పోయిరి వారు 'కెళది' వీరభద్ర నాయకునకుఁ దెలిపినారు వారాతని సాయమును వేడిరి వీరభద్ర నాయకుఁడు మనస్వి భారతీ స్వాములకు వచ్చిన యాపదకు వాడెంతయో దుఃఖించెను ఆ యవమానమును తనదిగా నెంచికొన్నాఁడు

ధర్మహీనుడైన భైరవ నాయకుని శిక్షించుటకై యాతడు సైన్యముతో బయలుదేరెను వానిపట్టణమైన "కళసము" పై నాతడు పడెను వాని నెదిరించుటకు భైరవనాయకునికి సాధ్యము కాలేదు యుద్ధమున వాడోడెను శరణు జొచ్చినాడు వీరభద్ర నాయకుడు వానిని నుదారముగా క్షమించెను వాడు దోచికొన్న పదార్థములను మాత్రము వెనుక కిప్పించుకొన్నాడు ఈవిపత్పరంపరల కన్నిటికి కారణము మేము బ్రహ్మపిశాచిమూలముపేక్షించుట యేయని స్వాములు గుర్తించిరి వారు భైరవనాయకుని క్షమించిరి

ఈ రాక్షసి చెప్పిన మాటలను ఈ రాజు గూడ మన ము

పేక్షించినచో నేదో యొకకీడు రావచ్చును దీనిని మనము స్వాముల వారి చెవులో వేయుట మంచిది, శ్రీకంఠుడు తన సంభాషణమును ముగించి నాడు

"నేను గూడ నట్లేయను కొనుచున్నాను ఈవిషయము న సర్వాధి కారులకు నమ్మకము లేదు కాని వారి యుపేక్ష యితరుల శాంతికి భంగ కరమైనచో దాని నుపేక్షింపరాదు ఈవిషయమున నుదాసీనముగా నున్నచో నిరపరాధులైన ప్రజలు కష్టపడుదురు కనుక స్వాముల కీవార్త తెలిపి వారి యభిప్రాయము ననుసరించుట మంచిది" నారాయణశాస్త్రి యభిప్రాయము—శ్రీకంఠుని మాటలకు ప్రతిధ్వని వలె నున్నది

అన్నదమ్ము లిద్దరును—ఈవిషయమై సర్వాధి కారితో మరి యొకసారి మాటాడుట మంచిదను కొన్నారు వారిద్దరును మధ్యాహ్నము కచ్చేరికి వచ్చిరి వారి రాకనే యెదురు చూచుచున్న సర్వాధికారి నరసింహశాస్త్రి వారితో నిట్లనెను

"నేను మీకొరకే కాచుకొన్నాను మీరు తెల్పిన వార్త యబద్ధమని తేలిపోయినది కాని ఆ భవిష్యద్వాణిని విన్నవారెందరో మీవలెనే నాదగ్గరకువచ్చి, [illegible] పోయిరి ఈ సమాచారము సరిగా తెలిసి కొనుటకు నేను పూజారి సాంబయ్యకు చెప్పి పంపినాను, వారింతలో రావచ్చును"

ఈ మాటలనుచుండగనే—యొక సేవకుడు వచ్చెను

"నమస్కారము పూజారి సాంబయ్య వచ్చినారు"

"వాని నిక్కడ పిలుచుకొనిరా" నరసింహశాస్త్రి గర్జించెను

పూజారి నాంబయ్య యెదుట నిలచినాడు సర్వాధికారి తన్ను పిలుచుచున్నాడన్నంతనే వాని కెక్కడలేని భయమైనదను విషయమును — నిటలము పై గ్రమ్ముకొన్న చెమట బందువులే చెప్పుచుండెను ముఖమంతయు నెఱ్ఱగానైనది వాడు పరుగెత్తికొని వచ్చినాడు రొట్టలావు బుస వచ్చినది అదింకను తగ్గలేదు దగబోసికొనుచుండెను తన్ను సర్వాధికారి ఎందుకు బిలిపించెనో తెలియనే తెలియదు మళయాళ బ్రహ్మపిశాచి చెప్పిన భవిష్యత్తు విషయమై వారు ప్రశ్నింతురా? తానేమి బదులు చెప్పవలెను? తనమాటలు సర్వాధికారి నమ్మునా? నమ్మకపోయినచో? తన్ను శిక్షింతురు, ఇంతకుముందే సర్వాధికారికి తనపై ద్వేషమున్నది ఈనాడు తనకొంటిలో రాయిపడుట తప్పదని వాడు భయపడుచుండెను తాను చెప్పిన మాటలు తనవి కావనియు, బ్రహ్మపిశాచి వనియు, సర్వాధికారి నమ్మునట్లు చేయుట యెట్లు? ఇదే వాని యాలోచన వాడు తలగోక్కికొనుచు నిలబడినాడు

నరసింహశాస్త్రి వానివైపు తీక్ష్ణముగా చూచెను ఆ చూపునకు వాడు నఖశిఖ పర్యంత మదిరిపడినాడు నరసింహశాస్త్రి దృష్టి వాని హృదయమును భేదించునంత పదునుగా నున్నది వాడా చూపునకు తట్టుకొనలేక పోయెను

"-ంబయ్యా నిన్న నీయొడలి పైకి వచ్చిన మళయాళ

బ్రహ్మరాక్షసి యేమో పలికినదట! నిజమేనా?" సర్వాధికారి ప్రశ్న-ప్రశ్న కంటెను గద్దింపు వలె నున్నది

"స్వామీ! అది నిజమని జనులను చున్నారు" ఆయుత్తరమును విన్న శాస్త్రి చకితుడాయెను

"ఏమి పిశాచి వచ్చినది నీయొంటిపైకే గదా! అది చెప్పిన మాటలు నీకే తెలియ లేదా?",

"స్వామీ! నేనసత్యమాడుటలేదు ఆదినము నేను-ప్రతిదినము చేయునట్లే పూజచేసి కొంటిని నాకేదో యావేశము వచ్చినట్లయ్యెను, ఆతర్వాత నేమియినదో నాకు తెలియదు తెలివివచ్చు వేళకు నేలపై పడుకొని యున్నాను కొందరు మనుష్యులు నాపై చల్లని నీరు పోయుచుండిరి నాపైకి బ్రహ్మపిశాచి వచ్చినదట! అదియన్న మాటలు తర్వాత వారిని అడిగి తెలుసుకొన్నాను, ఆవిషయమును తెలిసికొన్నది- మొదలు నేను గూడ నితరుల వలెనే భయపడు చున్నాను"

"అయినచో నీవేమంటివో నీకు తెలియదన్న మాట"

"లేదు తర్వాత తెలిసినది"

"పోనిమ్ము భూతము నీనోటి నుండి యేమేమి పలికించినదో అదియైన చెప్పుము"

ఈ ప్రశ్నలో రాజకీయ మున్నది ఈవక్రభాషణములు-ఛలోక్తులు, పూజారి సాంబయ్యకు దెలియవు వాడవి నేర్వలేదు వాడు తరతరాలుగా వచ్చిన, పూజ నేర్చెను జీవించుటకు నేర్చెను వానికి జీవనమున కాధారము పూజ వానికిc

తెలిసినదంతే వాడితెరులనుండి విన్న మాటలన్నియు సర్వాధికారులకు వల్లించి వేసెను

"అట్లైనచో నీవు పలికిన మాటలు నిజమేనా"

"కావచ్చును కాకపోవచ్చును"

వాడు నవ్వెను వానియక్షినములో మెరపువలె మెఱసిన యొక ప్రతిభా రేఖయది

దానిప్రభ యచిరద్యుతి వలెనే యుండెను ఆవెల్గునకు, సర్వాధికారియు — చకితుడుగాక తప్పలేదు

"అయినచో నామాటలన్న దెవరు?"

"బ్రహ్మశాచి"

"అందులకు ప్రమాణము?"

"తమరిట్లడిగినచో నేనేమి చెప్పవలెను? తరతరాల విశ్వాసమే ప్రమాణము"

'ఇదిగో ఖండితముగా చెప్పుచున్నాను ఇదంతయు నీస్వార్థమును సాధించుటకు కట్టివేసినది జనులను నీవైపే త్రిప్పుకొనుటకు నీ యెత్తు వారు భయపడినచో, నీదేవునకు పూజా పునస్కారము లెక్కువగా జరుగును నీకు చిల్లర కాసులెక్కువగా వచ్చును అంతేనా?,

ఈమాటలు వానికి—దుర్గాకశాఘాతము వలెదగిలినవి వాని, కాలినత వంతెయు, నీవాకులు కెదికంచి వేసెను రాంబయ్యకు పట్టరాని కోపము వచ్చినది కాని యాకోప మేమి చేయును? వాని మాటలోని నేడి వానిహృదయము నేగాల్చు

మన్నట్లుండెను వాడిట్లనినాడు

"స్వామీ! నేను పూజకు గూర్చుంటిని నాతల తిరి
గినట్లైనది వేడిరక్తము తలలోకెగ బ్రాకినది ఆపైనేమైనదో
నాకుఁ దెలియదు తెలివి వచ్చు వేళకు—నేలపైఁబడియుంటిని
నాచుట్టును జనులుండిరి ఈమాట లసత్యమైనచో నాయనా
శాస్త్రి గారి నడుగ వచ్చును నామాటలసత్యమైనచో నా
నాల్కను చీల్చివేసి కొందును

వాని ప్రతిజ్ఞలో నాత్మ విశ్వాస ముండెను, ఆవిశ్వాస
ము—రాక్షసులు—తపస్సు చేయునప్పటి వంటిది

"అంతయు—నీకల్పనమని మాయాహా—నీవేమందువు?,

"కాదు, కాదనుటకు మరియొక కారణమును గూడ
చెప్పుదును మూడు దినముల నుండి నాకొక కల వచ్చుచున్న
ది కలలో నెవరో వచ్చి "నేను వచ్చెదను" "నేను వచ్చెద"
నని ముమ్మారు పలికి పోవుచుండిరి వారెవరో నాకు దెలియలే
దు రమ్మంటిని నాయెదుట నొకనల్లని మాకారము నిలచెను
ఆఘ్నిలోని క్రౌర్యము, ఆముఖములోని వికారము—రెండు
దంష్ట్రలు—నేనా దృశ్యమును చూచి చావక బ్రతికినది గొప్ప
విషయము అది నాయెదుట నూరక నిలువబడి యుండెను హా
వుధైర్యమును తెచ్చుకొని నీకేమి కావలయునని ప్రశ్నించితిని

"చాల ఆకలిగా నున్నది కడుపునిండ నన్నము గావలె
నని యది పలికినది

"నేను వీడనాడను ఇంటిలోని తిండిగింజలు తెచ్చి [illegible] "[illegible]

"[illegible]మైనవో నేను రేపు నీమూలమున నాకు కావల [illegible] సంపాదించు [illegible]ందు" నని దయ్యము నెను

"[illegible] తెర మిచ్చునంతలో నాకు మెలకువ వచ్చెను [illegible] ముచప్పుక విధి వారందరికు చెప్పినాను నేటి [illegible] నాయొడలి పైకి వచ్చెను ఆమాటలే చెప్పి [illegible]

[illegible] నరసింహశాస్త్రి నవ్వెను ఆనవ్వులో [illegible] నెదుటివారి మాటలోని రహస్య [illegible] నమ్మను భావమన్న మాట

"[illegible] కథ నేమో బాగనల్లినావు అందుకె [illegible] మింపఁ చేసితివి కాని — నాయెదుట [illegible] నీకల్పనయని నాకు — స్పష్ట [illegible] నీవు పగటి కలలు కనుచు [illegible] మాటలు — మనస్ఫూర్తిగా [illegible] మైనను — చెడియుండ వలెను, పెత్తోదేక [illegible] నాంబయ్యా! ఇన్నిమాట [illegible] ఇంకొక నాలుగు తవ్వలుగింజ [illegible] ఈ మాటలతో నన్ను నీవు వంచిం [illegible]"

"[illegible] వదులు చెప్పలేను మిమ్ము మోస

గింప వలసిన యక్కర నాకులేదు"

"లేకేమి? కావలసినంత యున్నది నీకింటిలో నీనడుమ ఖర్చెక్కువైనది తిండిగింజలు చాలుటలేదు నీకొకపూట అన్నము గడచినను లాభమే అవునా! కాదా!"

సాంబయ్యకేమి చెప్పుటకును తోచలేదు సర్వాధికారి యాడెడు ప్రతిమాటయు వానితలపై సుత్తిపోటు పొడుచు చున్నది వాడుధ్వనిని — బొంగునుండి — కూడ దీసికొనెను,

వాడిట్లనెను" శృంగేరి వంటి పుణ్యక్షేత్రమున — నెవ్వడును అబద్ధమాడడు నామాట — అసత్యమైనచో — చంద్రమౌళీశ్వరునిపై —యొట్టు

"మఱి యిది పుష్యమాసము, పండుగలు, పర్వములు లేవు ఇట్టి సమయమున నీవన్నట్లు పదివేలమంది బ్రాహ్మణులకు — అన్నవస్త్ర దానము లొనర్చుటకు — అవసరమేమి యుండును?"

"దీనిని మీరు నమ్మినను నమ్మకున్నను నాకొకటే దైవవాక్యమును నమ్ముటయో వదలుటయో మీవంతు జరిగిన కథ చెప్పినాను"

"నీవు జనుల మనస్సులలో నింతటి భయోత్పాతము — సందేహము మొదలగు వాటిని కలిగించి — యేమియు నెరుగని వానివలె తప్పించుకొనుటకు వీలులేదు నీయపరాధము సామాన్యమైనది కాదు నీ స్వార్థమునకై దేవునిపేరు వాడుకొన్నావు దీనికి శిక్ష తక్కువగా నుండదు"

"నేను నిరపరాధిని, నాకేమియు తెలియదు"

"అయినచో స్త్రీవేషమంతేయు నెందుకు కట్టితివి"

"వేషము నేను కట్టినది కాదు"

"మరి యీమాట లన్నదెవరు"

"బ్రహ్మపిశాచి"

నీవే బ్రతికిన బ్రహ్మపిశాచివి ఇకవాలు ఇంటికిపొమ్ము ఇకపై నిటువంటి మాటలాడినచో నీయుద్యోగమును దొలగింతుము జాగ్రత్త"

పూజారి సాంబయ్య బదులు పలుకలేదు వాని కనుల నిండ చీకటి, మహానిష్ఠతో నొకడనుష్ఠాన మొనర్చి నపుడు-దైవము మోసగించి నపుడు - సాధకుని కన్నులలో గన్పించు చీకటివంటి చీకటి సాంబయ్య, వెనుదిరిగి చూడలేదు, తోచిన దారిఁ బట్టిపోయినట్లు పోయెను శ్రీకంఠ నారాయణ శాస్త్రి లోకరి మొగమొకరు చూచుకొనిరి

౬

నారాయణశాస్త్రి కొక్క విషయము స్పష్టమయినది పూజారి సాంబయ్యలో మోసములేదు అతడు తన పొట్టకై యట్టివేషమును కట్టలేదు పిశాచి భవిష్యద్వాణి వానిమూలమున స్పష్టమయ్యెను అది కోరినట్లు చెయ్యకున్నచో శృంగేరి నివాసుల కెంతో విపత్తు కాచుకొని యున్నదని మాటి మాటికి నారాయణశాస్త్రి యంతరాత్మ చెప్పచుండినది ఆ విపత్తు

యెట్టిది? ఎట్లువచ్చును? ఎవరినుండివచ్చును? ఎప్పుడు వచ్చును? ఈ ప్రశ్నల కాతనిలో సమాధానము లేదు కాని బ్రహ్మపిశాచిమాటలను తిరస్కరించిన చో నాపద తప్పదను మాట వాస్తవము ఆవ్యక్తికి భీతి కలిగెను ఆభీతి వాని హృదయాంతరాళమును కలవర పరచినది అన్నాహారములపై గూడ సరిగా మనసు పోలేదు తాను పూజారి సాంబయ్యకు మాట యిచ్చినందువల్ల నిట్లగుచున్నదా ఏమి?, ఇది వాని హేతువాదము దీని కతీతముగ — నేదో యొకభాగ "కాదు"ను చుండెను, మానవుని హేతువాదము—కఠోరమైనది విశ్వాసమునది కాలదన్నును, కాని — మానవుని కదియావశ్యకమును, మరి — సాంబయ్యకు — మాటనివ్వకున్నచో నేమి? శ్మంగేరి కషాయము మూడునపుడు - దానిని తొలగింప వలసిన బాధ్యత తనకు లేదా? కూరకున్నచో—తాను కర్తవ్యమును మఱచినట్లుగాదా? కర్తవ్యమును గ్రహింపఁబూని, తానుచేసిన దేమున్నది? తనమాటలు - సత్యాధికారి — హాస్యమునకు విషయములయ్యెను పూజారి సాంబయ్య సత్యము — సత్యాధికారి హేతువాదము నెదుట దూది పింజవలె నెగిరిపోయినది ఓహో! మానవస్వభావ మెంత సంశయాత్మవు! ఎదుటివారు — పేగులు విప్పి చూపినను గాని కొందరు శుష్క సత్యమునే వాఁడెక్కువ ప్రేమించును నారాయణశాస్త్రి మనస్సేదో చీకటి గుహలో దూరి—వెలుగునకై వెదకు చున్నట్లుండెను వాని మనస్సు నాటి దేశస్థితి వలెనే యుండెను నాఁగు దేశమున

కేదేదో యశాంతి మనస్సులలో—కలవర పాటు ఇంగ్లీషు వారు టిప్పుసుల్తానునకు శత్రువులు, వారెప్పుడు తమపై బడుదురో యనుభయము చాలని దానికి-యొకవైపు—కత్తి ఝళిపించు చున్న మహారాష్ట్రులు వారికండగా నిలచిన—హైదరాబాదు నవాబు వీరేనిమేషమందైనను దమపై బడ వచ్చు నన్నభీతి కానీ-యాయింతలో నే మోహము, రానున్న సంవత్సరమున కెత్తి పెట్టు కొన్న-విత్తనాల గింజలు-పెండ్లామునకు క్రొత్తగా (జేయించిన బంగారు కంటె యౌవన మెదురుపొంగుల నోవు చు—అత్తి గారింటికి (బోవుచున్న కొమార్తె పైమరులు—ఆహా! మానవుని హృదయ పుస్తకములోని రసముల నేయాలంకారి కుడు వింగడింప గలడు చాలని దానికి నిమునమున కొక సారి విచిత్ర వార్తలు వచ్చుచుండెను ఇదిగో! ఇంగ్లీషువారు దండెత్తి వచ్చుచున్నారని యొకవార్త రాలేదని ప్రతివాదము, సగము దూరము వచ్చి — మరలి పోయిరని సవరింపు, దేశములోని వారికి — దిన మొక నూరేండ్లుగ నుండెను”

టిప్పుసుల్తానుపై పగ దీర్చు కొనవలెనను దృఢ శంక సంకల్పము గల యింగ్లీషు వారు మహారాష్ట్రులు దేశముపై బడి నానాయాతనల పాలొనర్చు చుండిరి దొరికిన వారిని నిష్కారణముగ నరకుచుండిరి, ఆనరుకుటలో ఇంగ్లీషువారికంటె మహారాష్ట్రులు నాలు గాకు లెక్కువ చదివిన వారు పల్లెలు పల్లెలే స్మశానము లగు చుండెను నగరములు—సైనికుల గుడారములుగ మారుచుండెను, రైతుల యిండ్ల పై బడి—

సైనికులు దోచుచుండిరి ఇంటి ఖామందు కండ్లయెదుటనే — యింటిలో నిస్త్రీల మాన భంగములు సాగుచుండెను ఆరైతు యెదుటనే వాని పశువుల వధించు చుండిరి ఆచనిపోవు—నీపుత్రి నిస్సై శేషములకు పశువుల నీరునిండిన కన్నులను చూచి రైతు కుప గూలెడివాడు, దేశమున కఱవు, కాటకములు, విజృంభించినవి చాలనిదానికి టిప్పుసుల్తా నప్పుడప్పుడు దేశముపై బడి దోచికొను చుండెను, ఇంగ్లీషు వారితో వాడు చేసికొన్నసంధి ననుసరించి వారికి కొంత ఋణపడినాడు యుద్ధమునకు వెచ్చమెక్కువైనది ఈరెంటిని సరిదిద్దుకొనుటకు—వానికి తోచినమార్గమొక్కటే దోపిడి, వానికీ విషయమున ధనిక దరిద్ర భేదము లేదు కావలసినది కార్యసాధనము ఆనాఁడు పదియూళ్ళ కొక పాళెగాఁడు టిప్పుసుల్తాను — ఆసరా చూచి కొనివాడొక్కొక్క సారి ప్రజలపై విజృంభించును కంటఁబడినది దోచుకొనును ఈ బాధలతో కొంత తెప్పరిల్లుకొను వేళకు—మహారాష్ట్రులో నిజాము — యెవడో యొకడు నెత్తిన పడును అందులోను 'శృంగెరి' మైసూరు రాజ్యపు ఎల్లలో నున్నది దానిపైకి శత్రువులు దూకుటంత పెద్ద కష్టముగాదు పూజారి సాంబయ్య మాటలు — శత్రువుల రాకను సూచించుచున్నవా? యేమి? ఈ యాలోచన నారాయణశాస్త్రి మనస్సులోఁ దిరిగిపోయెను హైదరాలీ కాలము నుండియు — మహారాష్ట్రులకు — ఆంగ్లేయులకు — మైసూరు రాజ్యము నెట్లైనను గబళించ వలెనను నాశయున్నది దక్షిణ దేశమున నాకాలమున నదియే — పెద్ద

రాజ్యము, ఇటుపైపు దాని ప్రాబల్యము నణచినచో — యిక సేతువు వరకును దమకడ్డుండదు, వారిద్దరును — మైసూరు రాజుల యధికారము తగ్గించుటకు — శతవిధముల బ్రయత్నించుచుండిరి హైదరాలి కాలమున నది సాధ్యపడలేదు అతడు గొప్ప రాజకీయ ధురంధరుడు ఆ వ్యవహార దక్షత — యసామాన్యము — శత్రువులతో యుద్ధమున కంటెను—కూటనీతియే యుక్తమని వాడెంచెను అతని యెత్తులకు — వైరులాగ లేకుండిరి వారితో తగవుల నాతడు — వెన్నలో వెంట్రుకను దీసనట్లు — చాతుర్యముతో పరిష్కరించు కొనుచుండెను, యుద్ధమని వార్యమై నపుడు — ఆంగ్లేయులు — మహారాష్ట్రులు—వీరిద్దరి నడుమ — హైదరాలి భేదోపాయము నుపయోగించెడి వాడు వానియెదుట శత్రువులు దిగ్భ్రాంతులు గావలసినదే అతని రహస్య గోపన మద్భుతమైనది వాని మనస్సులోనే యొక పొరలోని మాట మరియొక పొరకు దెలియదు మైసూరు హిందూ రాజ్యమనియు — దానిపై దండెత్తుట హిందువులైన మహారాష్ట్రులకు న్యాయము గాదనియు — వాడు వారితో ననెను తాను మహమ్మదీయుడైనను — హిందువు వలెనే యున్నాననియు — తన రాజ్యమున మతభేదములు — కలహములు లేవనియు వానివాదము ఈ పన్నాగము —ఉత్కృష్టమైన, మతావేశముగల మహారాష్ట్రులపై పనిచేసినది పైగా వారు ధర్మభీరువులు ఇంతమాత్రమేగాదు హిందూ ధర్మ సంరక్షణము—తమ జన్మహక్కు యనుట వారికొక యహ

మహామిక హైందవుల నందరినొకచోట సంఘటితత మొనర్ప వలెనను–ఉబలాటము, వేయియేండ్ల చరిత్రము వారికి గుణపాఠము నేర్ప లేదు హైదరాలీకి వారి దౌర్బల్యము తెలియును పేష్వాలు బ్రాహ్మణులు వారి స్నేహ సౌహార్దములను సంపాదించుకొనుటకు హైదరాలీ నాటి శృంగేరి పీఠాధీశ్వరులైన సచ్చిదానంద భారతీ స్వాములను వినియోగించుటకు ప్రయత్నించెను పేష్వాల యాస్థానములలో భారతీస్వామికున్న గౌరవ మెంతయో హైదరాలీకి దెలియును సచ్చిదానంద భారతుల సహకారముతో మహారాష్ట్రులతో సంఘర్షణ రాకుండ నల్లు హైదరాలి యత్నించు చున్నాడు మాటిమాటికి నిస్వామికి పత్రములువ్రాయుచు తమవైపున రాయబారులై పూనావరకును పదార్పణ మొనర్పవలెనని వాడెన్నిసారులో యాచించి యుండెను అతడు సచ్చిదానందులకు వ్రాసిన పత్రములు చూచినచో శృంగేరి–శ్రీమఠముపై రాజకీయ కారణములలో నైనను – వానికెంత గౌరవముండెనో– తెలియును

తాను మరణించుటకు కొద్దిమాసములకు ముందు హాయిదరాలీ స్వామికి వ్రాసిన పత్రమిది

శృంగేరి స్వామి పాదపద్మములకు,

హాకీకత్ మారిఫత్ మాంజీలక్ నవాబు హాయిదరల్లీ ఖాన్ బహదూర్ చేయుసల్లాములు,

చైత్ర బహుళ అష్టమి వరకు మేము క్షేమంగాఉన్నాము మా సామ్రాజ్య వైభవాతి శయాలు అభివృద్ధి నొందవలెనని

తామప్పుడప్పుడు ఆశీర్వాదాలు పంపుచుండవలెను

పత్రికృతం

బాలాజి పంతులుగారు వెంకట రమణయ్య ద్వారా చెప్పి పంపిన అభిప్రాయం దెలిసికొన్నాము అన్నింటికీ పెద్ద వారు మీరున్నారు అందరికీ తమదర్శనం చేసుకోవలెననే అపేక్ష ఉండడము సహజమె సాహేబు రఘునాథు లుంగారు శృంగేరి స్వాములవారిని దయచేసి పంపవలెనని మాకుచెప్పి పంపి యున్నందువల్ల తమరు దయచేసి వారికి దర్శనమిచ్చి రావలెనని మాప్రార్థన తక్కిన వివరాలన్నీ బాలాజీపంతులు వెంకట రమణయ్యగార్లతో మాటాడి పరామర్శ చేయవలెను తమ ప్రయాణము కోసం ఏనుగు ఒకటి, గుఱ్ఱాలు ఐదు, పాలకి ఒకటి, దేవర వారికి సారకట్టు యొకటి, నైవేద్యానికి మెళాలు రెండు, ఖర్చుకు పదివేల రూపాయలు పంపించు కొన్నాను వానిని పరామర్శించవలసిందని మాప్రార్థన దోవతుల జోళ్లు రెండు పంపించినాను దయచేసి స్వీకరించవలెను" అని యొక పత్రమునందు వ్రాసియుండిరి మరియొక పత్రిమిట్లుండెను" మఠానికి నడువవలసిన ఇనాం, తక్కువ ఆదాయాలు సరిగా ముట్టచెప్ప వలయునని జాగ్రత్తచేసినాము చిత్తగింపవల యును ఏలోపము జరిగినా దయచేసి తెల్పవలసినదని ప్రార్థి స్తున్నాము"

శృంగేరి శ్రీమఠమునకు సంబంధించినంతవరకు రాజ్యాధి కారులు గౌరవప్రపత్తులతో నడచుకొనవలెనని హాయిదరాలీ

ఖిల్లీ దార్లకు, పారు పత్యదారులకు, తాకీదులు పంపియుండెను శృంగేరి మఠమునకు చెందవలసిన శ్రీచరణ కానికలు, అగ్రి తాంబూలము, ఆచార వ్యవహారములు మొదలైనవి మొదటి నుండి వచ్చినట్లే నేడుగూడ జరుపవలెనని—హాయిదరాలీ చేసి నకట్టడ,

ఇట్టి యభిమాన గౌరవములనే "పైగంబర్ అని చెప్పుకొన్న టిప్పుసులతాను గూడ శృంగేరి మఠముపై నిల్పికొని యుండెను ఈ విషయమున కీతడు తండ్రినే యనుసరించెను ఆనాశోక ముఖ్యమైన జాబు టిప్పుసులతాను నుండి శ్రీమఠమునకువచ్చి యుండెను దానినే నరసింహశాస్త్రి చేతపట్టుకొని యుండెను దానిలో టిప్పు తనకు స్వామిపై గలభక్తి గౌరవములను వ్యక్తీకరించి యుండెను

శ్రీమత్పరమ హంస పరివ్రాజకాచార్యులైన శృంగేరి సచ్చిదానంద భారతీస్వాముల దివ్యసన్నిధికి,

టిప్పుసులతాను చేయుసలాములు ఈ నడుమ శతృసైన్యాలు మాసీమలలో ప్రవేశించి ప్రజల మాన ధనములకు నుపద్రవం చేస్తూ వున్నదానివలన వారికి తగిన శిక్షవిధించే ప్రయత్నములో నున్నాము మీరు పెద్దవారు, తపస్వులు బహుజన క్షేమమును చింతింప వలసినది, మీకు విహితధర్మమైన దానివల్లః శతృవులు పరాజితులై — పలాయనము చిత్తగించేటట్లున్నూ మీరు, మీమఠములోని బ్రాహ్మణులు ఈశ్వర ప్రార్థనము చేసి అందరూ సురక్షితముగా నుండు

నట్లు ఆశీర్వాదములు చేయవలెనని సలాములు

'మైసూరు పులి' యని ప్రఖ్యాతిగాంచిన టిప్పుసులతానే స్వామి కిట్లు జాబు వ్రాసినపుడు ఆనాడు దేశమునకు రానున్న ఆపద యెంతటిదో యూహించుకొనవచ్చును శత్రువులు తమపై దాడిపెట్టినపుడు – దాని నెదురించుటకు తామెకాక దేశమంతయు తయారుగా నుండవలెనని సులతాను భావించెను ఈ విషయములనుబట్టి చూచినపుడు – బ్రహ్మరాక్షసి చెప్పినమాటలు నారాయణశాస్త్రికి అతి ముఖ్యమైనవిగా తోచెను, ఇంతటి విషయమును – సర్వాధికారిక దెలుపకుంకుట – దోషముగ నాతడు భావించెను, వారి తీరికెలు గమనించికొని వచ్చెను కాని తనమాట లాతని మనస్సుపై పని చేసినట్లు లేదు శాస్త్రిమనస్సు – చివుక్కుమన్నది కాని, యేమి చేయును?

సులతాను కడనుండి వచ్చిన జాబునకు – నరసింహశాస్త్రి యుత్తరమువ్రాసి ముగించెను అతడు నారాయణశాస్త్రివైపు జూచినాడు శాస్త్రి వయస్సున చిన్నవాడైనను బుద్ధిమంతుడని – నరసింహశాస్త్రుల యూహ సర్వాధికారి యిట్లనెను

"టిప్పుసులతాను గారిక మనమెంతయో కృతజ్ఞులముగా నుండవలెను శత్రువుల దాడి నిరోధించి, వారు మనకుముందే, హెచ్చరిక పంపినారు కాని నారాయణా! ఈజనముచూడుము సుల్తాను గారికి, మంచి మానము హెచ్చని కొందరందురు అతి

గర్వి యని యొక వాదము హిందువుల జూచిన—సరిపోదనియు —ఆధర్మమును నాశము చేయ వలయునని వారి సంకల్పమనియు మరికొందరి విశ్వాసము అతడు హిందూ స్త్రీలను—జనానాలో జేర్చుకొన్న సంగతిని వా రుదాహరింతురు స్త్రీ పురుష సంసర్గము— వారి యైచ్ఛిక విషయము పైగా వ్యక్తిగత విషయములను—రాష్ట్ర విషయములలో ముడి పెట్టుట న్యాయము కాదు గదా! ఎవరి చాపల్యములు వారికుండును మన శ్రీమరము పై సుల్తానుల కెంత గౌరవమున్నది, వారు వ్రాయు—ప్రతి లేఖయు నెంతయో యుదారముగా నుండును, ప్రతి పంక్తి యందును పరమత సహనము—వస్త్రముల గాచిక కస్తూరి వలె పరిమళించుచునే యుండును అతడొక మహాపురుషుడని నా భావము"

సర్వాధికారి — యుత్తరమునకై నారాయణశాస్త్రి మొగమువైపునకు జూచెను తనమాట కతి "తెవ్వని" వలెనున — యాతని పూర్వ అధికారములో నున్న యొక విచిత్ర యోగమది కాని నారాయణశాస్త్రి పలుకలేదు సర్వాధికారి మరల నిట్లందికొనెను

"మహారాష్ట్రులుగాని, ఆంగ్లేయులుగాని—దండెత్తివచ్చినవో మొట్టమొదట మారణ హోమము మనమే యగుదుము మనది గడిదేశము ఈ యపాయమునుండి తప్పించుకొనుటకేదైన నుపాయము నాలోచింప వలెను"

ఉపాయమేమున్నది? శస్త్రధారణ మవశ్యమగునేమో

యని యనుమానము స్వదేశమును — స్వధర్మమును-రక్షించి కొనుటకు బ్రాహ్మణుడైనను - ఆయుధమువట్ట వలసినదె ఈ విషయమును స్పష్టముగా చాణుక్యుడు చెప్పనే చెప్పెను విద్యారణ్యులాధర్మమును 'తామొనరించి చూపిరి' బ్రహ్మ క్షత్రియ జాతిని ప్రచారమునకు దెచ్చిరి తామమాత్య పదవి నంగీకరించిరి యోగదండమును వదలి—రాజకీయపు టెత్తులో బుద్ధిని జొనిపిరి మహానుభావులు! వారి వలననే—శృంగేరి మఠము వర్ధిల్లు చున్నది మనము గూడ—ఆయుధములను ధరించి మనము నిజమైన పురుషులమని చాటుకొన వలెను"

ఈమాటలతో సర్వాధి కారి పగులఁబడి నవ్వినాడు అతని శరీర మంతయు నుత్సాహ మయ మైనది అప్పుడే యుద్ధ మైనట్లు -తాము కొందరిని నఱికినట్లు

శాస్త్రి యాకారమున చలనమే లేదు సర్వాధికారి మాటలు వదలలేదు అట్టి సమయము రావలె ననియే నాయూహ గూడ, చలితేంధనమై యగ్ని జ్వలించును ప్రకృత మైన పన్నగము-ఫణా మండలమును విప్పును క్షోభ కలిగినప్పడే-మనుష్యుఁడు-తన స్వశక్తినా విష్కరించును మన మీవిషయమును ప్రతి యొకరికిని బోధింప వలసినది లేదు ఆపరిస్థితియే—వానికా సాహసమును నేర్పును ఈత నేర్చి కొనుట కీదుటయేదారి ఏమనుష్యుడు స్వాతంత్ర్యమును గోరడు? తన భార్యాపుత్రాదులను రక్షించి కొనవలె నను నాశ యెవ్వరికిఁ నుండదు? తప్పక యుండి తీరును

అతని యీవాగ్ధాటి లౌకిక విషయములో గనుపరమన

ట్టిది సాధారణముగా దివానులట్టి వారే యగుదురు ఎదుటి వారికి మాటాడు నవకాశమివ్వక-సంబద్ధా సంబద్ధములను-అతి వేగముగా నల్లుకొనుచు బోవుట వారి యలవాటు

"ఇంతకును భార మంతయు చంద్రమౌళీశ్వరునిది అట్లని మనము చేతులు ముడిచికొని కూర్చుండ వచ్చునా?"

శాస్త్రి తన స్వరమును చేర్చినాడు

"కూర్చుండ రాదు అది యధర్మము అందుకే చెప్పు చున్నాను, ఈదృష్టితో చూచినప్పుడు-మళయాళ బ్రహ్మ పిశాచి మాటలు — మనము మరి కొంత గంభీరముగ నర్థము జేసి కొన వలెను, నామాటలు మీరన్యథా భావింప రాదు ఆపిశాచి కోర్కెను-మనము తీర్చినచో-బాగుండు నేమొ యది నాయూహ ఆపై తమ చిత్తము"

ఈకడపటి పూరణము-శాస్త్రి లోని సేవక బావమునకు సంబంధించినది వారి మనస్సులుండును తమ యసమ్మతము నెక్కడో ధ్వనింప జేయుట-సందు దొరకినచో జారిపోవుటయు వారి కలవాటు.

నారాయణశాస్త్రి మాట యశ్రద్ధతో విన్న-సర్వాధి కారి పెదవులు వికసించినవి శాస్త్రి యభిప్రాయము సరికా దని యానవ్వున కర్థము తమకు దప్ప-బుద్ధిమికి యొకరి కున్న దని విశ్వసించుట-అధికారులు నేర్చిన విద్య

"నారాయణా! నీమాటలు నిజము కావచ్చును, కాని నాకు పూజారి సాంబయ్య స్వభావము బాగుగా దెలియును

వాడు తనస్వార్థ సాధనమునకై యీవేషము కట్టినాడని విశ్వాసము ఇదిపుష్య మాసము కాదా! ఇంతకు ముందెన్నడును యీమాసమున—ఆబ్రహ్మ పిశాచి యిల్లు గోరినది లేదు, మరి మీయలవాటు క్రొత్తగా నేడేల వచ్చినది? ఈ తతంగ మంతయు—సాంబయ్య కాపట్య మనుటలో సందేహము లేదు

"తమ యభిప్రాయము కాదను ధైర్యము నాకు లేదు పూజారి సాంబయ్య తన కూటి కొరకై యీవేషమును గట్టి యున్నచో—యీసత్యము నేడు గాకున్న రేపైన గడ్డకు వచ్చి తీరును అప్పుడు వానికి ప్రజలు విధించు ప్రాయశ్చిత్తము—తక్కువదిగా నుండదు ఆవిషయమట్లుండ నిండు కాని యిప్పటి పరిశుద్ధ వాతావరణమును జూచినచో—సాంబయ్య మాటలను— అంత సులభముగా త్రోసి వేయరాదని నాయల్ప బుద్ధి కిదోచు చున్నది సుల్తాను గారు పంపిన యుత్తరము నింతకు ముందే గదా తమరు జదివితిరి బ్రహ్మ పిశాచి మాటలు—రాబోవు నీపీడలకు సూచనముగా నుండు నేమో యని తమ కేల తోచ లేదు? కనుక—బ్రహ్మ పిశాచి విషయమును—మనము స్వాముల వారికి నివేదించుట మంచిది వారి యాజ్ఞానుసారము నడచ కొన్నచో మనకే బాధయు నుండదని తోచును ఆపై తమ చిత్తము"

"నీవీయల్ప విషయమున కింత ప్రాతి నిధ్య మొసగినచో స్వామితో నీవిషయమును జెప్పి వింటకు—నాకాక్షేపణము లేదు కాని యొక విషయమున నీవు మరచిపోయినట్లున్నది

భారతీ స్వాముల వారికాలము చాల అమూల్యమైనది దానిని మనమిట్టి చిన్న విషయములు వారిచెవిని వేసి—వ్యర్థము చేయుట అంత మంచిది గాదని నాయూహ”

నరసింహశాస్త్రి అక్కడనుండి లేచిపోవు సన్నాహమును గనుపరచెను ఈ విషయమున వారికున్న యయిష్టమున కది గుఱుతు అధికారులు, ధ్వనికవులు తమ యభిప్రాయములను—వ్యంగ్యవైభవముతో సూచింతురు

వారి యభిప్రాయమును గమనించిన శాస్త్రి, తాను గూడ పోవుటకు సంసిద్ధతను దెల్పెను అవిమర్యాద అయిష్టమును బ్రకటించి చేయుటేమున్నది గనుక! సర్వాధికారి లేచిపోయెను

అన్నదమ్ములు—పరస్పరము ఒకరిమొగమొకరు చూచుకొనిరి

శ్రీకంఠశాస్త్రి పలికెను

“ప్రయత్నము మనది ఫలితము దైవేచ్ఛ“

౮

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య పదవాక్య ప్రమాణ పారావార పారీణ, యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధ్యష్టాంగ యోగానుష్ఠాన నిష్ఠిత, శ్రీ శంకర గురుపరంపరాప్రాప్త షడ్దర్శన స్థాపనాచార్య, వ్యాఖ్యాన సింహాసనాధీశ్వర, సర్వతంత్ర స్వతంత్ర, విద్యానగర రాజధానీ కర్ణాటక సింహాసన ప్రతిష్ఠాపనాచార్య,

శ్రీ మద్రాజాధిరాజ, ఋష్యశృంగ పురవరాధీశ్వర, తుంగభద్రాతీర వాస శ్రీ మద్విద్యా శంకర పాదపద్మారాధక, శ్రీమన్నృసింహ భారతీస్వామిగురు కమల సంజాత, శ్రీమత్సచ్చిదానంద భారతీస్వాములు తుంగానది యొడ్డున నిర్మింపఁబడిన యాశ్రమమున నివసించు చుండిరి

వారు బ్రాహ్మముహూర్తముననే లేచి—నిత్యకర్మానుష్ఠానములను ముగింతురు జనసంచార మారంభ మగుటకు ముందే తుంగానదిలో స్నానాహ్నికములను తీర్చికొని, తమ కుటీరమునకు వచ్చి చంద్రమౌళీశ్వరుని ప్రాతఃకాల పూజకై కూర్చొనెడివారు

ప్రాత కాలపూజ సూర్యోదయమునకు సరిగా ముగియును ఆపై — విద్యాశంకర, శారదా దేవులకు — పూజనాఁగెడిది, తరువాత మల్లికార్జునపూజ, ప్రసాద స్వీకరణము ఫలహారానంతరము—స్వామి కొంచెముసేపు విశ్రమించుట మామూలు ఆసమయమున వారు — శిష్యులకు — పాఠము చెప్పెదరు లేక, తామెద్దైనను గ్రంథము నవలోకింతురు అవలోకన యనఁగా — తెలియనిది తెలిసికొనుట గాదు, మరి తెలిసినదే — స్మృతికి దెచ్చికొనుట సాయంకాలములలో తమ దర్శనమునకు — వచ్చువారితో సంభాషింతురు ఆసమయముననే శిష్యులలో పరస్పరము — శాస్త్రవాదము నాగెడిది అది యొక వేడుక శిష్యుల వాగ్మిత్వమును — సమయస్ఫూర్తియు నేర్పఁగటకిది యొకదారి స్వామికి సంగీత సాహిత్యములన్నచో

ఆసక్తిమెండు ఆకళలలో — నెవరితో నైనను — పాడించికొని వినెడివాడు ఈ కాలక్షేపమొక రెండుమూడు గంటలు స్వామికి వీణెలోని — మెలకువలును దెలియునని ప్రసిద్ధి ఒక సారి సర్వాధికారి వీణావాదనమును—సవరించిరట! సాయంకాల గోష్ఠి తరువాత — మరల పూజనాగును అప్పుడుస్వామి యెవరితోను పలుకరు పూజ ముగిసినంత — వ్యాఘ్రాజినముపై శయనింతురు అందరును నిదురించిన పిదప — వారి యోగాభ్యాసము — ప్రారంభమగును యోగాభ్యాసములో రాత్రి యెంతయో నడచును ఒక్కొక్కసారి— రేయియంతయు నట్లే కూర్చొనియుందురు కాని—వారి శరీరమున బడలిక యుండదు యోగులకంతే నట!

సర్వాధి కారి మధ్యాహ్నమున దర్శనమునకై వచ్చెను అతనితో నారాయణ శాస్త్రియు నుండెను స్వామివా రప్పుడేదో గ్రంథ పఠనమున నుండిరి

సచ్చిదానంద భారతులు వ్యాఘ్రాజినముపై కూర్చొన్నారు వారియెదుట నొక వ్యాసపీఠము దానిపైనొక పురాతన తాళ పత్ర గ్రంథము ఆపుస్తకము పేరు "భామతి" స్వామి దాని నేకాగ్రముగఁ బరికించు చుండెను ఆగ్రంథ పాఠములో సంపూర్ణ ముగ మునిగి యుండెను—సచ్చి దానందులు పరిసరములను గమనించు చున్నట్లే లేదు గాంభీర్యమే రూపమెత్తి నట్లుండెను వారు కట్టిన దొక కావి పంచె అట్టిదే యొక కాషాయోత్తరీయము దానినే తలపై చెరగు వలె కప్పుకొన్నారు

మెడలో రుద్రాక్షమాల, వారి సమీపమున నొక కమండల మ్ముండెను యోగ దండము వ్యాఘ్రాసనముపైననే యున్నది పాదుకలు కొంత దూరమున నున్నవి సచ్చిదానందుల వయసు-సుమారేబదేండ్లకు దాటినది కాని, వారి ముఖము కంద లేదు గాజు వార లేదు అది వారి తప ఫలము నియమ బద్ధ జీవితమునకు గుఱుతు ఆముఖమునిండ శాంతియే నిబడీకృత మైయున్నది ఎట్టివారికైనను - వారియొక గంభీర మందహాసము - యేలని బంటులనుగా - లోబరచికొను చుండెను, వారివాగ్ధాటి యపూర్వమైనది, మాటమాటలో వివేకము గర కట్టుకొని యుండెడిది, నెమ్మదిగా మాటాడుట వారికలవాటు వారి మాటలు - అఱయొక సాహితీ గ్రంథరచనమువలె నుండెడివి టిప్పుసుల్తానువంటి వాడుగూడ - వారి సంభాషణమునకు దాసోహ మనెడివాడు అతనికి, వారిపై నపారగౌరవాభిమానములు తక్కినవారి దృష్టిలో స్వామిరూపాంతరము ననున్న - విద్యాశంకరులు

సర్వాధికారి స్వామికంటెను - కొంచెము పెద్దవాడు, పీఠాధిపతుల యెదుట-వయస్తార తమ్యముపనికిరాదు పైగా సచ్చిదానందులు మహాతపస్వి సర్వాధికారి, వారిని నాక్షాచ్ఛంకరుని వలెనే - మాచికొను చుండెను సర్వాధికారి స్వామికి సాష్టాంగ పడి వారుమాపిన కృష్ణాజినముపై కూర్చుండెను నారాయణశాస్త్రియు నమస్కరించెను, వారాసనమును జూపించిరి కాని యతడు కూర్చొనలేదు దానినిసభక్తికముగా

చేతితోఁ దాకి నేలపైననే గూర్చొనెను తాను చెప్పవచ్చినది — చాలతుల్లకమైన సంగతి దీనిని స్వామికి నివేదించుటెట్లని సర్వాధికారి మథనపడు చుండెను నారాయణశాస్త్రి ముఖముపై గూడ నాభావమే యున్నది, సచ్చిదానందులు వారిద్దరి ముఖములనుజూచి, యేదోవిషయము జెప్పుటకు సంకోచించుచున్నారని — వారే సంభాషణము నారంభించిరి

"సర్వాధికారు లేదో పనిపై వచ్చినట్లున్నది అది తొందరఏనియేనా?" నరసింహశాస్త్రి మారు బలుకలేదు అతడు నారాయణ శాస్త్రి వైపు జుచెను నీవే విస్తావింపు మని దాని యభిప్రాయము

నారాయణ శాస్త్రి

"గురుదేవా! పని యేమంత దొడ్డది గాదు తమ దర్శనము ముఖ్యము కార్య మానుషంగికము వీలున్నచో మనవి

పై మాటల నతడు భయపడుచునే యన్నాడు స్వామి ప్రసన్నముగా నవ్వుచుండెను

"ఏమది?" వారు నరసింహ శాస్త్రి వైపు దిరిగిరి

"ఈమాట విని? తాముసవ్వుదు రేమో యని భయముగా నున్నది కాని ఈవృత్తాంతము విన్నప్పటి నుండియు శృంగేరిలోని జనము కలవర పాటుజెందు చున్నారు అందుచే తమ కాలము యొక్క వెలను గమనించియు—తమ కీవిషయము మనవి సేయక తప్పుట లేదు"

"నిస్సంశయముగ తెలుప వచ్చును"

జరిగిన సంతి యంతయు నారాయణ శాస్త్రి విన్న విం

టను స్వామివారేమియు మాటాడుట లేదు, ఊరక విను చుం

డి ఒక సారి మాత్రము "ఏమీ?" అన్నారు ఆవాక్యములు

నారాయణ శాస్త్రి మరిలచప్పను నారాయణ శాస్త్రి యం

తయు జెప్పిన తర్వాత సచ్చిదానందు లిట్లన్నారు

"నారాయణ శాస్త్రి గారూ! ఈవిషయమున మీ కేమని

తోచు చున్నది?"

"స్వామీ ఇదంతయు పొట్ట కూటికై పూజారి నాం

... కల్పించిన నాటకమని నాయూహ, రాబోవు మహాపదకేది

... సూచకమని పలుకువారు కూడనున్నారు నేను సాం

మ్యను పిలిచి విచారించితిని తన కేసంగతియు తెలియదనియు

... మొదటిసారి కనబడిన బ్రహ్మపిశాచియే పలికినదనియు వాడ

... చెప్పినాడు మావితిని వాడు సత్యము నంగీకరింప లేదు

... పొట్టకు లేనపుడు — ఆకలి హెచ్చి, యావేశము వచ్చి

... నోమో ఏమో నోటికి వచ్చిన నాల్గుమాటలని యూరి

... న భయభ్రాంతులనుగాఁ జేసి వైచినాడు ప్రజల

... మూర్ఖతయేమి! ఇదిగో! నక్కయన్న — లోకతొంబది

... నాకెప్పటికి బూడ నింతే ఏవిషయమును తీవ్ర

... చెప్పినది నమ్మెదరు శృంగేరివారుగూడ

... మా ... మేమటకే సాంబయ్యను బిలిచి, యొకసారి

... చవలెను

"ఇంతకుముందు గూడ — యెవరో యీవిషయమును మాచెవిలో వేసిరి ఇంతలో మరల వీరుచు బ్రస్తావించు చున్నారు ఇది — కూటికొరకు—సాంబయ్య కట్టిన వేషమైయుండునో— జనులంతగా భయపడి యుండరు జనులు — మీరనుకొనునంతటి యమాయకులుగారు, వారుగూడ ఒకవిషయము ప్రసక్తమైనచో — మనవలెనే యాలోచింతురు, నేటి పొద్దుటనుండి— యెక్కడ జూచినను — ఈ విషయమే గుంపులుగట్టి — మాటాడుకొను చున్నారట! మరి మనమీ విషయమునంత సులభముగా — తోసిపుచ్చుట క్షేమకరముగాదు కాలంకషముగా విచారించుట మంచిది"

"పూజారి సాంబయ్యను పిలిపింతునా?"

"నేనుగూడ నదేయనుకొను చున్నాను"

"సాంబయ్యను"గొని వచ్చుటకై సర్వాధికారి యొకరిని బంపెను సాంబయ్య వచ్చెను వాడు వణకుచు — స్వామియెదుట నిలుచుండెను వానిమొగమున పేలవకళయున్నది, తన "భృతి" కేమిచేటు మూడునోయను విచారముతో — వాని యొడలంతయు చెమటపట్టు చుండెను వాడు దైవమును నమ్మును సర్వాత్మనా నమ్మడు బాధలేనంత వరకు నమ్మును ఇది సామాన్యుల స్వభావము, సాంబయ్య స్వామికి సాష్టాంగ పడెను బెదురుచూపులతో సర్వాధికారికి సాష్టాంగ నమస్కారమొనర్చెను నారాయణశాస్త్రికి నిల్చియే దండము పెట్టెను, వానినమస్కారము — ముప్పేరి విషయమునను — మూడు

రకములుగా నున్నది వానినిఁజూచి చిరునవ్వు నవ్వుచు స్వామి యిట్లనెను

"నాంబయ్యా! నీవు భయపడ వలసినదిలేదు నీపైకి బ్రహ్మపిశాచి వచ్చియుండెనట! ఆ విషయమేమో జరిగినది జరిగినట్లు చెప్పుము మేమునిన్ను విచారించి శిక్షించుటకు పిలిపింపలేదు సత్యమును దెలిసికొనుటకు మాత్రమే పిలిపించితిమి"

"స్వామీ! చంద్రమౌళీశ్వరుని తోడు నేనే కపటము నెఱుగను అబద్ధమాడినచో నానాల్క—వేయిగా చీలిపోవును, నేను నిలిచియున్న భూమియట్లే క్రిందికక్రుంగి — నన్ను పాతాళమునకుఁ జేర్చికొనును" పూజారి నాంబయ్య నడచిన కథ యంతయు తు చ తప్పక వినిపించెను అంతయువిని — స్వామి యొక్కసారి నవ్వెను

"అయినచో నీమొదలిపైకి బ్రహ్మరాక్షసి వచ్చినది నిజమన్నమాట"

"ముమ్మాటికి నిజము"

"ఇకనీవు పోవచ్చును"

ఈమాట పూజారి నాంబయ్య కర్థముగాలేదు తన మాట స్వామి నమ్మినట్లా? లేనట్లా? ఏమో! వాఁడపైన నాలోచింపలేదు అక్కడనుండి దాటుకొని పోయినచో చాలనుకొన్నాడు

వాడు పోయిన తరువాత స్వామి యిట్లు పలికెను

"నరసింహశాస్త్రీ! ఇంకను మీరా విషయమును నమ్ముట లేదా?"

ఈమాటలకు సర్వాధికారి వెంటనే సమాధాన మివ్వలేదు, తార్కికులంత త్వరగా బదులుపల్కరు నేరుగా బదులివ్వరు

"తమ కేమని పించుచున్నది?"

"వాడు సత్యమే చెప్పుచున్నాడు, ఇది మా యభిప్రాయము"

"అనగా తమరీ భవిష్యద్వాణిని నమ్ముచున్నారన్న మాట"

నరసింహశాస్త్రి కండ్లు రెండును పెద్దవైనవి అవి యాశ్చర్యము దెల్పుచుండెను

"అవును! ఒకడొకదానిని విశ్వసించును మరియొకరు విశ్వసింపరు అది వారి సంస్కారములోని భేదము ఇంతకును- విశ్వాసము - యీశ్వర సాక్షాత్కారమున కంగము"

"నాకేమో నమ్మకము గుదురుట లేదు కానితమయాజ్ఞ కడ్డమాడుట నాకిష్టములేదు ఒకవేళ పూజారి మాటలు నిజమె యైనను - బ్రహ్మపిశాచి యొకక్షుద్ర దేవత, ఈవిషయమున నాయధికారము చాలస్వల్పము "అదిక్షుద్ర దేవతయైనను- శంకర భగవత్పాదుల వంటి వారే - దానికి మరియాదలు జెల్లించిరి దానినిక్కడ బ్రతిష్ఠించిరి వారియభిమానమునకు పాత్రమైనదానిని - మేమును గౌరవముతో చూతుముగాక -

ఈ భవిష్యద్వాణిని విని శృంగేరి జనులు—తల్లడిల్లు చున్నారు కాని వారిభయమున కిదియొకటియే కారణముగాదు ఈనడుమ మైసూరు రాజ్యముపైక — మహారాష్ట్రులు — ఇంగ్లీషువారు దండెత్తి వత్తురన్న వార్తలు సవసవగా వ్యాపించినవి వారిక్కడ శత్రురాజ్యములలో నొనర్చిన దారుణ కృత్యములు — కొమ్మలు రెమ్మలుగా వ్యాపించి కొనియున్నవి ఆగాబోవునా యాపదలను — తలంచికొని ప్రజలు కుప్పగూలి పోవుచున్నారు ఈమానసిక స్థితులలో — నీభవిష్యద్వాణి—వారిపై తీవ్రముగ పనిచేసినది వారి కలవరపాటును — సాధ్యమగునంత వరకు దొలంగింప వలసిన బాధ్యత మనపైనున్నది, పైగా రాష్ట్రోపప్లవము లేర్పడినపుడు — దేవతా పూజాదికములు చేయవలెను చేయింపవలెనను వచనము లున్నవిగదా! టిప్పుసుల్తాను విజయముగూడ మనకు సమ్మతముగదా! ఆదృష్టితోఁ జూచినను — బ్రహ్మపిశాచిని తృప్తిపరచు నెపమున — భూతతృప్తి సేయుట మంచిదే కనుక యీపుష్యమాసము గడచిన వెంటనే బ్రహ్మపిశాచి కోరినట్లు పదివేలమందికి గాకున్నను—సాధ్యమైనంతమందికి — అన్నతృప్తి చేసి, వాసోదానము లొనర్తము దేవతలకు విశేషపూజలు — ఉత్సవములు యేర్పాటు చేయింతము, మేమున్నయీ ధర్మోద్ధారమునకే గదా? జనులు మనకు కానుకలర్పించు చున్నారు సింహాసనాధిష్ఠాత్రి శారదాదేవి — మనభూములలో బంగారు పండించు చున్నది, మేమామె సాహాయ్యమును లోకకల్యాణమునకు—ధర్మశ్రద్ధకు

వినియోగించు సేవకులము, ధనములు మిగిల్చికొని మేమేమి చేయవలెను? మాకు లోకమే కుటుంబము అంతమాత్రమే గాదు ప్రజల యభిప్రాయములకును మేమును కింకరులమే. అందుకే మేమీధర్మాసనముపై నున్నది సన్యాసమును స్వీకరించి నదియు, కనుక మీరిప్పటినుండి—అన్న సంతర్పణమునకుఁ గావలసిన యేర్పాటులకు బూనుకొనవలసి యుండును ఇది మా యంతిమ తీర్మానము

సచ్చిదానందుల తీర్మానమును విన్నతర్వాత నరసింహశాస్త్రి కేమనుటకును నోరాడలేదు వారు "సరే" యని వెల వ్రగ్గికొనిరి నారాయణశాస్త్రి హృదయమునందు - స్వామి మాటలు క్షీరమువర్షించి నట్లుయుండెను "ప్రాణాధికారి గాంబయ్యకు తానొసగినమాట చెల్లించుకొన్నానుగదా! "యని యాతడానందముతో మిన్నంటినాఁడు ఆతఁడు దానికిఁ బైపుల—చిఱునవ్వులు విసరుకొనుచు — నింటికి వచ్చెను ఇంటిలో నంతకంటె యానందకరమైన విషయ మొకటి కాచికొనియున్నది ఈనాఁడు సంతోషదేవత — నారాయణశాస్త్రి యింటనిలచి — యాతని మెడలో జయమాల వేయుచున్నది

శ్రీకంఠశాస్త్రి — తమ్మునకొక పత్రమందించెను దాని నందుకొనుచునే నారాయణశాస్త్రి

"ఎవరు వ్రాసినారు?"

"చదివి చూడుము నీకే తెలియును" నవ్వులతో పరిమితమైనమాట, నారాయణుఁడు తలయెత్తి చూచెను ఎదుట నిలిచి

నది వదినె ఆమె మూర్తిమంతమైన తృప్తి

నారాయణశాస్త్రి త్వరత్వరగా దానిని చదువుకొన్నాడు వానిముఖము వానికి తెలియకయే వికసించినది, అది పార్వతి తనమామకు వ్రాసిన యుత్తరమునకు వచ్చిన జవాబు ఇపుడు పుష్యమాసమనియు — శుభకార్యములకు మంచిదినములు లేవనియు — మాఘమాసము వచ్చిన వెంటనే అవశ్యము — తమ బిడ్డభారతిని తీసికొనివచ్చి చూపింతుననియు, వారొప్పుకొన్నచో మాఘమాసమునందే వివాహము, జేసియిత్తుననియు — వధువుతండ్రి వ్రాసియుండెను

"వదినా! ఈపని నాకేమియు నర్థమగుట లేదు"

అవునవును! ఇప్పుడేమియు నర్థము గాదులే రేపు పెండ్లాము ప్రక్కన నిల్చి కొన్నపుడంతయు నర్థమగును ఆమె నవ్వు—మరిదిని దీవించు చున్నట్లే యుండెను

"అన్నంతపనియు జేసినావన్నమాట నేనొంటిగా — సుఖముగా బ్రతుకుటకు నీకిష్టము లేనట్లున్నది," ఈమాటలు వాడు నవ్వుచు నన్నాడు అవగా నామాటలకు వ్యతిరేకధ్వని

"అందరు నిట్లేయుందురులే మీయన్నగారు గూడ నిట్లేయన్నారట! ఇప్పుడు జూడుము! ఇంతకు నీగోడవయంతయు నాకెందుకు? నీయిష్టము నీకుకాబోవు మామగారియిష్టము, మామాశ యంతయు నాలుకకు తీపుతగులు నంతవరకే"

పిదప నారాయణశాస్త్రి మొగమెత్తడాయెను మాఘముమువచ్చిన భారతిని పిలుచుకొని — యామె తండ్రిగారు

వచ్చిరి వధువును పార్వతి మఱదిముందు నిలిపెను భారతీదేవి దంతపుబొమ్మవలె నున్నది మంగళగౌరి వంటి యందము, ఆమెను చూచినదే తడవు నారాయణుని మనసు — వివాహమునకై తొందరపడ సాగెను

వాడు తిన్నగ వదినెవైపుతిరిగి నవ్వెను అదే వానిసమ్మతి ఒకనారము తిరుగులోపల వారితలపై నక్షతలుపడి నారాయణ శాస్త్రి, భారతికి భర్తయైనాడు తానింతకు ముందు మేనమామ కిచ్చిన మాటను నిలిపి కొన్నానని పార్వతి పకపక నవ్వినది

నారాయణశాస్త్రి మన లోకములో లేడు తన వివాహమంత త్వరగా నగునని వాడను కొన లేదు భారతి విచ్చిన తామర వలె నుండెను, ఆమె స్వప్న లోకము నందలి మర్త్య గంధిని రూప సంపదతో నవ హేళన మొనర్చు చున్నది వాని హృదయము-ఒక్కని మెప్పునైన నాగక భారతి మోమును పరిభ్రమించు చున్నది, వాని హృదయమున నేడు—భారతీదేవి కాని దొక యణువు లేదు వాని స్వప్నముల నిండ భారతీదేవి, జాగ్రదవస్థలో భారతి, వానికప్పుడప్పుడు—బాహ్య స్మృతి వచ్చునది—వదినె తన్ను హాస్యము చేసినప్పుడు, భారతి యత్త వారింటి కెప్పుడు వచ్చును? తానామెతో మాటాడున దెప్పుడు ఇవే వానిని చుట్టు కొన్న చింతా తంతువులు, వాని శరీరము రోమాంచక కంచు కితమైనప్పుడు—వదినె చూచునేమో యని సంకోచము కాని, యామె చూడనే చూచెడిది భారతి యింకను వ్యక్తురాలు గాలేదు అగుటకు కొంత కాలము పట్టును

ఈదినము లెల్లు గడుప వలెననియే నారాయణశాస్త్రి చింత
క్రీస్తు శకము 1791 ఏప్రిల్ 23వ తేది శృంగేరి యితిహాసమం
దొకదుర్దినము ఆదినమున శృంగేరిలో ఘోరమైన సంఘట
నము జరిగినది దీనికి మళయాళ బ్రహ్మరాక్షసిశాపమే కారణ
మని—చాల మంది యను కొన్నారు అది టిప్పు సుల్తాను ముం
దటి గాథ ముఖ్య ఇట్టి సన్నివేశమొకటి జరుగ నుండెను
ఆదురదృష్ట మేర్పడ గూడ దని శృంగేరి స్వాముల వారు
సర్వాధి కారి, నారాయణశాస్త్రి యెంతయో వాంఛించిరి,
కాని యది జరుగనే జరిగెను

ఇంగ్లీషు వారితో హైదరాలి కాలము నుండియు
ద్వేషముండనే యున్నది ఇంగ్లీషువారితో ద్వేషము రాకుండు
టకై—హైదరాలీ తన రాజకీయ చాతుర్యము నంతయు
వెచ్చించెను కాని ద్వేషము తప్పలేదు టిప్పూ—ఆ వైమనస్య
మును ముందుకు సాగించెను అతనిది కొంతతీవ్ర ప్రకృతి,
ఫ్రెంచివారు సుల్తానుకు బాసటగా నిలచిరి వారివత్తాసిలో
టిప్పూ—ఆంగ్లేయులను జయించెను ఇంతలో నొక దురదృష్ట
కరమైన సంఘటనము జరిగినది యూరోపులో—ఫ్రెంచివా
రును ఆంగ్లేయులును—రాజీపడిరి ఆ షరతుల ననుసరించి—
భారతదేశము నందును—రాజీపడవలెను ధర్మము, సత్యము,
అనునవి, రాజకీయములలో—పాతిమాటలు ఇండియాలో—
ఆంగ్లేయులును—ఫ్రెంచివారును సంధిచేసి కొన్నారు ఈ సంధి
సుల్తానునకు వెనుకపాటయ్యెను విధిలేక యాతడు—మంగళూరు'

సంధి కంగీకరించెను ఆ సంధిననుసరించి – కొంత భూభాగము– వానిచేతినుండి వదలి పోయినది దానిని మరల సాధించు కొనవలెనని టిప్పు ఆశ అందుచే నాతఁడాంగ్లేయులపై యుద్ధము ప్రకటింపలేదు గాని, యుద్ధసన్నాహములను మాత్రము జేసెకొనుచునే యుండెను, అప్పటి యాంగ్లగవర్నరు జనరలు లార్డ్ కారన్ వాలిస్సు అతడు సులతాను ప్రయత్నములను గమనించెను, టిప్పు ప్రబలుఁడగుటకుముందే లొంగదీసి కొనవలెనని – యాతఁడు నిశ్చయించి కొన్నాఁడు అతడు సులతానుపై యుద్ధము ప్రకటించెను వారికి తోడుగా మహారాష్ట్రులు నడచిరి సులతానుపై వారికి ప్రబలద్వేషము, హిందువులదైన మైసూరు సింహాసనమును నాఁడాక్రమించు కొనుటచే–టిప్పు హిందూమత విధ్వంసియని వారెంచిరి , కారాగారమున నున్న హిందువులను – క్రిస్టియనులను – వాఁడతి క్రూరముగ హింసించెడు వాఁడు ఇది యాంగ్లేయులకును – మహారాష్ట్రులకును– సమానమైన కోపకారణము, మహారాష్ట్రులకు కోపమువచ్చుటకు – మరియొక హేతువుగూడనుండినది, బీజాపురమును తనకొప్పించవలెనని – టిప్పు– నిజామును నిర్బంధించెను అదియొకప్పుడు మైసూరు రాజ్యమునకుఁ జెందినది, బీజాపురమును వెన్కకిచ్చుటకు – నైజామంగీకరింపలేదు సులతాను యుద్ధమునకు కాలుద్రొక్కెను నిజాముడు మహారాష్ట్రులను సాయము వేఁడినాఁడు , బీజాపురముపైన మహారాష్ట్రులకును – కన్నుండినది అందుచే – యీయుద్ధమున సాయమొనర్చిన వో – తర్వాత

దానిని రాబట్టుకొనుట కానుకూల్యమేర్పడ నిచ్చునన్న యభిప్రాయము — వారికి గాఢముగ నుండెను ఇట్లు — టిప్పుసులతానుకు మహారాష్ట్రులతో యుద్ధముతప్పని సరియైనది, టిప్పు పిడుగునకు తమ్మునివంటి వాఁడు వాఁడొక నిర్ణయమునకు వచ్చుటయేజాగు, నిర్ణయించికొనెనా — యిక వెనుకముందుఁ జూచుటయుండదు వాఁడు సైన్యములతో — మహారాష్ట్రులపైఁబడెను కానిజయేందిర పరాఙ్ముఖియైనది ఓటమికి ఫలితముగ—'బాదామి' 'నెరసంద' మొదలైనవి, వానిచేయి వదలి పోయినవి, వానిని వెన్కకేచ్చుటకు—మహారాష్ట్రులతో టిప్పు బేరములాడెను ఎలువదియైదు లక్షలు పరిహారధనమొసఁగినచో — వానిని వదలుకొందుమని పిష్వాలనిరి టిప్పు పైకమును చెల్లించెను మహారాష్ట్రులతో తన యోటమిక "హర్పణహళ్లి" పాళెగాఁడు కారణమని, యెవరో చెవిలోనూదిరి సులతాను వానిపై నెత్తెను వానిని చంపి పగదీర్చికొన్నాఁడు

ఇంతలో నాగినచో నాంగ్లేయులు టిప్పుపైకి వచ్చెను వారు కారు వాఁడు మైసూరు రాణియైన లక్ష్మీదేవిని, ప్రబల దారిద్ర్యావస్థకు దింపెను మైసూరు కోటను నాశమొనర్చెను అంత పురమును బాడు విశువక — దానికెట్టి సంపత్తు నంతయు దోచికొనెను ఆమె యాంగ్లేయులను న్యాయము యాచించినది ఆమెకైన యవమానముఁ కాంగ్లేయులు ప్రతీకారము చేయ నెంచిరి ఈసారి యింగ్లీషువారిని — భారత దేశము నుంచియే తరిమి వేయవలెనని సుల్తాను పట్టుపట్టినాఁడు వాఁడు "కాన్

స్టాంటి నోపుల్" పారిస్సులకు "రాయబారముంప వారిరాయ
ము నర్థించెను వారిసాయమునే నమ్మి యింగ్లీషువారలకు
మిత్రుడైన—తిరువాన్కూర్ రాజుపై దండెత్తినాడు, అక్కడ
వానిని పరాజయమే యెదురుకొన్నది ప్రాణముల దక్కించు
కొనుటయే కష్టమైనది రెండువేల రౌతులు మరణించిరి
ముద్రాంగుళీయకము శత్రువశమయ్యెను మరి కొన్ని వెలగల
పదార్థములును — తిరువాన్కూరు రాజునకు జిక్కినవి
స్వాభిమానమున కింతటిదెబ్బ వానికింతకుముందెన్నడును దగు
లలేదు, నేడు చావుదెబ్బ తగిలినది, తానింక బ్రతికి ప్రయో
జనము లేదని వాడెంచెను ముందు వెన్కలరయని మీయావే
శమున జనించిన దే—యాంగ్లేయులపై దండెత్తునాహ

"కారన్ వాలీస్" టిప్పుసులతానుపై దండెత్తవలసి
నదని జనరల్ 'మెడోస్'న కాజ్ఞయొసగిరి అతడు పదునైదు
వేలసైన్యముతో తిరువాన్కూర్ రాజునకు తోడువచ్చెను
పూనాలో రెసిడెంటుగ నున్న 'మాలెట్' దొరకును, పీష్వా
యైన నానాఫర్నవీసునకు సంధికుదిరినది వారిలో నిజాము
సైన్యములును జేరెను

మహారాష్ట్ర సైన్యములు" పరశురామ బావే, పట్టవర్ధ
నుల నేతృత్వమున బయలుదేరి, కృష్ణానదిని దాటి, యింగ్లీషు
వారిసైన్యముతో చేరికొనెను మరయొకవైపునుండి 'కాప్టన్
లిటిల్ అనువాడు' సంపద్భరితమైన 'బిదునూరు' గెల్చికొను
టకు శివమొగ్గపై బడెను మద్రాసులోని సైన్యము "కరూరు,"

"భస్మనరము" 'దిండిగల్లు' మొదలైనవానిని వశపరచుకొని బెంగుళూరువైపు నడచినది ఇట్లు శత్రుసైన్యములు అన్నివైపు లనుండియు ముసురుకొన్నవి, ఇట్టి సమయమున మళయాళ బ్రహ్మపిశాచి శృంగేరి జనుల హృదయములలో నేదోమహా భీతిని విత్తెను అది మహారాష్ట్రులదాడి మూలమున ఫలించు నని యెవ్వరు నూహింపలేదు, ఆరాత్రి స్వామికొక చిత్రమైన కలవచ్చినది

తెల్లవారుటకొక జాముండెను అప్పుడు నడచిన దాకల స్వామి లెప్పటివలె శారదా పూజకు తొడగిరి కాని ఆశ్చర్యము! జగజ్జనని యైన యామె మొగము ముడిచికొని యుండెను ఆమె పెడమొగముగ కూర్చుండియున్నది ఆదృశ్యము స్వామికి భయమయ్యెను

"ఏమి తల్లీ! నానుండి యేమపరాధమైనదా? నీ వెందుకు మూతిముడుచుకొన్నావు?" అని పసిబిడ్డవలె నాతడు దీనముగ ప్రార్థించెను

ఆమాటలకు తల్లి యిట్లనెను

"వత్సా నీపై నాకాగ్రహము లేదు కాని నాపైననే నాకు వేసటకల్గినది నాసంతానము ఎంత భయంకర కార్యములకు తొడనదని దుఃఖముగు చున్నది ఇట్టి వారినా నేను రక్షించవలసినది?"

తల్లీ! అంతటి మహాపచారము నీసంతాన మేమి చేసినది?"

"ఇంకేమి కావలయును? నాసంతాన మనిపించుకొన్న వారి చేష్టలు చూడుము నాసమస్త సంపద లను మూం గొన్నారు వారికి తృప్తి లేదు బంగారుపై పిచ్చితో నామాంగల్యము కూడ చేయి చేసికొను చున్నారు నీవైన నన్ను రక్షింప లేవా? వారికి బుద్ధి చెప్పలేవా? అయ్యో! ఈదురదృష్టము నన్ను గూడ వదలుట లేదు నాసంతానమేనా నన్నింత యవమాన పరుప వలసినది? నేనిక-యిక్కడేల నుండ వలయును? నాకిక్కడ చోటు లేదు నేనిక పోవలెను" ఆమె తుంగానది వైపు నడచెను

"వలదు తల్లి! నీసంతాన మొనర్చిన యపరాధములను క్షమింపుము ఇక మీద నట్టి యప రాధము జరుగ కుండ చూచి కొందును, తెలియక చేసిన తప్పును దయతో మన్నింపుము కాపాడుము నీవే చేయివదలినచో ఇక వారి నెవరు రక్షింతురు? మమ్ము ఎడచి పోవలదు నిన్ను ఎదలి నేనొక నిమేషమైనా జీవింప లేను" స్వామి గట్టిగా అరచు కొనుచు నామె వెంట బడినాడు, స్వామి వెనువెంటను చెంతలోనే భారతీదేవి తుంగలో దిరికినది ఆమె మరల అగపడలేదు ఈభయంకర స్వప్నముతో సచ్చిదానందులు మేల్కొనిరి అప్పుడప్పుడే సూర్యుడుదయించు చున్నాడు తమకగుపించినది కలయో నిజమో, యూహించుకొనుస్థితిలోలేరు స్వామి తల్లినిగోల్పోయిన కొడుకువలె నేడ్చుచున్నాడు తిన్నగా లేచి - స్నానాహ్నికముల - నతిమనస్సుతోనే దీర్చికొనెను సర్వాధికారికి

చెప్పి పంపినాడు నరసింహశాస్త్రి భయపడి పరుగెత్తుకొని వచ్చెను స్వామి యాతనికి—జరిగిన కథయంతయు వినిపించెను సర్వాధికారి యిట్లనెను

"అట్లైనచో మనపీఠమున కేదియో యాపద కాచియున్న దన్నమాట"

సచ్చిదానందులు మూగగా నున్నారు

సర్వాధికారి మరల ననెను

"ఈదినమే వార్తలువచ్చినవి, మైసూరిపై దండెత్తిన పరశురామభావే సైన్యము — లీవైపుగ వచ్చుచున్నవట! శృంగేరిని దోచుకొనవలెనని వారి యూహయైనట్లు వార్తలు వచ్చినవి"

ఈవార్తవిని స్వామికంపించెను

"దేవిపలికిన యాపద యిదియేనని వారియూహ వారికి పిచ్చిపట్టినట్లుండెను ఏపనిపైగూడ మనసు నిలుచుటలేదు పూజా, ధ్యానాదులలోగూడ—హృదయమునకు శాంతి చిక్కనదిగాదు "జగన్మాత శారద మూతిముడిచికొని కూర్చున్నది గురుపీఠమునకు హానితప్పదు" ఏదోఅవ్యక్తవాణిమాటిమాటికిని పలుకుచుండెను

"మేమేమి యపచార మొనర్చితిమి? తల్లి మొగమేల చిన్నబోయినది? ఈమె యెట్లు పరసన్నురాలగును? ఏమిచేసిన నో—రానున్న యాపద తప్పిపోవును? ఈవిషయములే యాలోచించుకొనుచున్న స్వామికి, సాయంకాల మెప్పుడైనదియు

దెలియనేలేదు, ఎవరో సాయంకాలానుష్ఠానమున కేచ్చరించిరి హృదయములోని కల్లోలము తగ్గుటకు స్వామి, శారదముందు పద్మాసనమునఁ గూర్చొనిరి

"తల్లి! నీవుజగన్మాతవు, నీవేమాపై కోపగించుకొన్నచో నికమాకు దిక్కెవరు? "వారికంఠము గద్గదమైనది కన్నులలో ధారావాహికముగ నీరు దూకుచుండెను వారు శిశువువలె నేడ్చుటకు మొదలుపెట్టిరి కొంతసేపైన తరువాత-హృదయ భారమేమో – కొంత తగ్గినట్లైనది జగదీశ్వరి మాయ విచిత్రమైనది ఆమె మాయాజాలము ముందు మూర్ఖుడొకటే పండితుడొకటే జ్ఞానియొకటే అజ్ఞానియొకటే స్వామి సమీపముననే ధ్యానములో మునిగిరి రాత్రియంతయు సమాధి లోనే గడిచినది తెల్లవారు వేళకు – వారిమనస్సు ప్రసన్న ముగ నుండెను అంతకుముం దేవిశేషమును జరుగనట్లు స్వామి పరమశాంతులుగ నున్నారు యథాప్రకారము నిత్యానుష్ఠా ముసాగెను, ఇంతలో నేమనుకొన్నారో – తుంగానది గట్టున నున్న – చెన్నమల్లి కార్జునుని గుడికి బయలుదేరిరి వెంటపరి వార మేదియులేదు వారెవ్వరికిని దెలుపలేదు సచ్చిదానందులు ఆలయము జేరుసరికి బాగుగాఁ దెల్లవారినది భూమియంతయు– బంగారునీరు దాపినట్లు – రక్తస్నాత మైనట్లున్నది ఆలయ ములోని ప్రశాంత వాతావరణము–స్వామి హృదయమునకు మరికొంత నెమ్మదినిచ్చెను, చాలసేపువారు – మల్లికార్జునుని యెదుట – మౌనముగఁ గూర్చొని యుండిరి కనులు తెరచు

[illegible]ప్పటి పేదలు – పర్యాధికారి, నారాయణశాస్త్రి, నిలిచిరా [illegible]

వారి మొగములు మ్లానములై యుండెను స్వామి వారిపైపు తదేకముగాఁ జూచి

“ఏమి వచ్చితిరి ”రన్నారు

“గురుదేవా! తాము హఠాత్తుగా మాయమైన విషయ ముచే మాకుండెలు బగిలినవి వెదకికొని వచ్చితిమి ఇక్కడ [illegible]తో మనస్సునకు సమాధానమైనది మానుండి తమకు [illegible]ము భగ్నమైనదో క్షమింపవలెను ఇకమీదట మీరు [illegible] తెలుపక యిట్లొంటిగా తిరుగరాదని మనవి”

“ఎందుకు” స్వామి నవ్విరి

“మాకు పైపైన దుశ్శకునములగు చున్నవి ఒకవైపున [illegible] భవిష్యత్తు, మరియొకవైపు తమకువచ్చినకల, [illegible]పించినదో – శ్రీమఠమున కేదియో యాపద మూడ [illegible] సమానము, ఇట్టిసమయమున తమరొంటిగ తిరుగ [illegible] సపాయము కలుగవచ్చును కనుక తామిక [illegible] ముదిది యెక్కడికి పోరాదు”

‘[illegible]ము మీరంత వ్యాకులత చెందరాదు [illegible] – [illegible]డ జరుగనేరదు కనుక మనభార [illegible] భగవంతునిపైవేసి నిర్విచారముగ నుందము దైవము [illegible] పన్నాడు, మనము బయపడరాదు ఏవి [illegible] ధైర్యముచ నెదురింతము మనక్షేమమును

చూచుకొనుటకు జగన్మాత యున్నది"

"శారదాదేవి గూడ మనపై కోపగించుకొన్నట్లున్నది తల్లియే సంతానమును దండింప బూనుకొన్నచో నిక రక్షించు వారెవరు?

"శారదాదేవి, నాకలలో కోపగించుకొన్నట్లు కన్పించి నది నిజమే కాని యీమెది హారము పట్టిన బిడ్డపై–తన తల్లి చేసికొన్న కోపము శిశువు దోష మొనర్చినచో క్షమా రూపిణి యగు మాతృదేవత యొక దెబ్బ వేయ వచ్చును కాని బిడ్డ ఏడ్చినపుడు మరల దేవియే యెత్తికొని లాలిం చును జగజ్జనని మన యవివేకమునకు కోపగించుకొని యుం డవచ్చును మనలను శిక్షించుటకు రణచండివలె రావచ్చును నేడు శస్త్రాయుధమును ధరించిన హస్తమే, రేపు–అభయ హస్తమగును మనమందుకై చింతింప పనిలేదు తల్లి తన బిడ్డల క్షేమమును చూచుకొనును నిశ్చింతగ నుండుడు"

ఇంతలో నక్కడి రాతి కంబము కానుకొని యున్న నారాయణశాస్త్రి "గురుదేవా! ఇదే మాశ్చర్యము, ఈకంబ మున గణపతి విగ్రహము బయటికి రొచ్చి కొని వచ్చినది" అన్నాడు

"ఏదీ! ఏదీ!" అని స్వామి దృష్టి యా వైపు మర ల్చెను

నాగాయణ శాస్త్రి యాదృశ్యమును జూచినాడు స్వామి నిశ్చేష్టులై చూచిరి అది యొక పెద్ద రాతి కంబము,

దానిపై భాగమంతయు గట్టిగా నుండెను నడిమి భాగము
మాత్రము బోలు గణపతి విగ్రహ ముబ్బుకొని వచ్చినది
ఆవిగ్రహము, స్తంభము పైభాగమున నొక శిల్పి మలచి నట్లు
న్నది దానిని చూచినంతనే స్వామికన్నులు బైరులు గ్రమ్మెను
తలచుట్టుకొని వచ్చినట్లైనది వారు నేలపై నొరిగిరి
నారాయణశాస్త్రి పరుగెత్తికొని పోయి నీరు తెచ్చి వారి
ముఖముపై జల్లెను స్వామికెచ్చరిక అయ్యెను వారట్లేమౌన
ముగ గణపతి విగ్రహము వంక చూచుచు కూర్చొనియున్నారు

ఆ కంబములోని గణపతిదొకకథ ఆవిగ్రహము క్రీ॥శ॥
1599లో గురుపీఠము నలంకరించిన యభినవ నృసింహా భారతీ
స్వాములు చిత్రించి యుండిరి వారొకసారి మల్లికార్జున దేవా
లయమునకు వచ్చిరి ఈవిచిత్రస్తంభమును చూచినారు వార
ప్పుడు దానిపై బోలుగానున్న భాగమున బొగ్గుతోనొక గణపతి
ప్రతిరూపమును వ్రాసిరి శిష్యులతో నన్నారు

"ఈగణపతి చైతన్యమునంది కంబమునుండి గడ్డకువచ్చి
నపుడు ప్రళయము వంటి యాపద మూడును" ఇది భవిష్య
ద్వాణి ఈ విషయము పరంపరాగతముగ నందరు స్వాముల
కును తెలిసినదే అభినవ నృసింహ భారతీ స్వాములు చెప్పిన
టులే ఆ యాకారము క్రమముగా పైకుబుకుచు వచ్చినది
నేటికాయుబుకుట పూర్తియైనది బొగ్గుతో చిత్రింపబడినం
యాకృతి, యొక విగ్రహము వలెనైనది ఆగణపతి కన్నులలో
నగ్నిశిఖలు వెలుగుచున్నట్లుండెను తనకేదో యాకలి యగుచు

మన్నట్లు — ఆహారమాహార "మని పోరుదెఱచు చున్నట్లు, శృంగేరి కిక ప్రళయము దప్పదని సచ్చిదానందులు నిశ్చయించి కొనిరి ఈవిషయమును స్వామి వివరించినపుడు — నరసింహ, నారాయణశాస్త్రిలు నిశ్చేష్టులైనారు వారి మానసికావస్థను గమనించిన స్వామి యిట్లనిరి

"నరసింహశాస్త్రీ! శృంగేరి యనాదికాలమునుండి పుణ్య క్షేత్రము ఇది శంకర భగవత్పాదుల పదార్పణ మొనర్చిన నేల ఇక్కడ నద్వైత సింహాసనమున్నది విభండకముని, ఋష్యశృంగుడు, విద్యారణ్యులు, మొదలగు మహర్షుల ప్రభావమీ క్షేత్రమునకురక్ష, ఈ స్థలమున నేయపాయమును కలుగకుండుటకై నాల్గుదిక్కులయందును భద్రకాళి, కాలభైరవుడు, దుర్గ, ఆంజనేయులు నిల్చికొన్నారు, నమ్మినభక్తుల నుద్ధరించుటకు — కై దండనొసంగి కాపాడుటకు — చంద్రమౌళీశ్వరుడు సన్నిధి చేసినాడు ఇంతయైనను,మనోజ్ఞానము, అవివేకము మొదలగు వానితో ధర్మక్షయ మేర్పడినప్పుడు దుష్టశిక్షణార్థము, శిష్ట రక్షణార్థము, పరమశివు డేరూపమున నవతరించునో చెప్పుట కష్టము విధిలిఖితము నెవ్వరును తప్పించుకొనలేరు ఉన్న రక్షణోపాయ మొకటే జగదంబకు శరణాగతుల మగుట రాబోవునాపత్తు నెదురించుటకు సాధ్యమైన ప్రయత్నమొనర్తము ఫలాఫలములను దైవేచ్ఛకువదలి నిశ్చింతముగా నుందము చింతింపవలసినదిలేదు ధర్మశ్రద్ధను భక్తిని పరీక్షించుటకు చంద్రమౌళీశ్వరు డొనర్చుచున్న యగ్నిపరీక్షయిది దీనిలో

మనమోడిపోరాదు దానిని ధైర్యముతో నెదిరింతము"

స్వామి వారిట్లోదార్చెను

"అదేదినము స్వామి శృంగేరి సంస్థానమునందలి యన్ని దేవాలయములందును విశేషపూజలు నడుపుట కాజ్ఞపెట్టెను అహోరాత్రములు, అన్నదాన వస్త్రదానములు నడుపవలెనని వారియానతి, ఒకవేళ శత్రువుల నెదురించు నవసరము గలిగిన చో — జనము సిద్ధముగ నుండవలెనని తెప్పెట వేయించిరి శృంగేరి పురమున, అపాయము గల్గినచో దానిని రక్షించుటకు సైన్యము నంపవలెనని — సులతానునకు శ్రీముఖ మానాడే వెళ్లినది

౮

మరాటాదండు పరశురామభావు నేతృత్వమున మైసూరు పైకెత్తి వచ్చెను త్రోవ పాడగును, జరిగిన దోపిడులకు లెక్క లేదు సంపద్భరితమైన మైసూరు సీమ—పాండవబీడైనది మైసూరు కొల్లగొట్టినారు అంతలో నూరకుండ లేదు బిదనూరుపై ఎత్తెను, ఒకప్పుడది "బిజాపురము" నకుం జేరి యుండెను నేడు బిజాపురము—మహారాష్ట్రులదైనది అగుటచే బిదనూరు కూడ వారిది కావలెనని పట్టుదల ఈ యుద్ధమునకు గల కారణములలో నిదియు నొకటి

మహారాష్ట్రుల ప్రధానోద్దేశము—టిప్పు నోడించుట గాదు మైసూరు రాజ్యము యొక్క—ప్రాశస్త్యమును దగ్గించుటయు గాదు మిత్రులగు ఆంగ్లేయులకు తోడుపడు చున్నా

మనుట—వారు కట్టిన వేషము ఒకప్పుడు—చేయి విడచి పోయిన హిందూ రాజ్యములను మగిడి రాబట్టు కొనుటయును గాదు ఇవన్నియు నానుషంగికము లైన కారణములు వారి ప్రధానోద్దేశము దోపిడి ఈప్రయత్నముతో వారిక—అయిన వారు కాని వారను—వింగడింపు లేదు చేతికి దొరకిన దంతయు దోచి కొందురు ఈవిషయమున వారి ద్వైతులు మైసూరు పైకి వచ్చు నప్పుడు వారు త్రోవలో కంటబడిన పల్లె నంతయు—నాశము చేసినారు ఇష్టము వచ్చి నట్లు దోచిరి సాధ్యముకాని వారికి నిప్పంటించిరి "ఇది యేమి, యన్న వారి నెల్ల చంపిరి వారి యమానుష వర్తనము లను కథలుగా విన్న జనులు మహా రాష్ట్రులు—దైత్యులనియే భావించు చుండిరి వారిని జూచిన వెంటనే,—వారికి చెల్లింప వలసిన దంతయు నొసగి తమ్ము రక్షింపుడని బ్రతి మాలు చుండిరి మహా రాష్ట్రులొక్కొక్కప్పుడు వారి ఖడ్గము లకు రక్త దాహ మెత్తి కొన్నప్పుడు—వీరి బ్రతి మాలుట లను లెక్క చేయరు అట్టి యెడ జనులు పరుగెత్తి కొని పోవు చుండిరి తప్పించు కొన్న వారు తప్పించు కొందురు సాధ్యము కాని వారు—మృత్యుదేవి యంక పాళిపై నిదురింతురు

అప్పటి పరిస్థితియు నట్లే యుండెను మహా రాష్ట్రులు—హిందూ రాజ్య స్థాపనకై—హిందూ ధర్మ సంరక్షణకై యొకటిగా గూడు కొనిరి తమ రక్షణకై శస్త్రమును పట్టిరి కాని కాల క్రమమున నాభావము పోయినది ఇప్పుడు వారి

పరిపాలకు లధికారోన్మతులు దురాచారమే వారి ధర్మము కామోప భోగమే వారి యాశలకు పరాకాష్ఠ శివాజీ మహారాజు పట్టిన యాధర్మము కడీకృతమైనది అధికారము లకై వారొకరితో నొకరు కలహించికొనుచుండిరి మదిరా పానము నిత్యకృత్యమైనది, దుర్వ్యసనముల కలవాటుపడిన వారికి—దండిగా డబ్బుకావలెను అందులో రాచవులాయెను! డబ్బెట్లు వచ్చును? ధనమును వారేమార్గముచేతనైనను-సంపాదింప జూచుచుండిరి ఈరీతిగ వారి యంతస్సత్వమెన్నడో మంటగలసినది

శివరాజు కాలమున, హిందూధర్మ సంరక్షణమునకై కంకణమును కట్టుకొని స్వరాజ్య, స్వధర్మములని కలవరించుచు మహాత్యాగముల నొనర్చినజాతి — నేడు హింసావాదమునకు లాలసతకు — స్వేచ్ఛాచారమునకు ప్రతీకమైనది వారిసైన్యములలో ననేకులు పర్వతభూములలో నివసించుచుండిరి మావళేలు — పిండారీలు—ధగ్గులు—సామాన్యులుగారు వారు చిచ్చఱపిడుగులు కాని లాభమేమి? వారిశౌర్యము లపమార్గమును బట్టినవి వీరికనాయకుడు — రఘునాథరావ్ కరండవాడ్కర్, వానికి స్త్రీయంగాంగ సౌందర్యమే ధ్యేయము కామసంతృప్తియే యనుష్ఠానము వాడనుసరింపని నీచమార్గము లేదు ఆదరింపని దురాచారములేదు వానికంటెను—వాని యనుయాయులావిద్యలలో సింకను ఘనులు వారూళ్లపై బడి కొల్లగొట్టుచుండిరి ఆధనముతో — దళపతులను-దండనాయకులకు భాగ

ములు పేష్వాలును భాగస్వాములే ఇక వీరిని దండించుటకు వారికి నోరేది? అంతమాత్రమేగాదు యీ నీచకార్యములకు పరోక్షముగ – పేష్వాల యంగీకారమే కనచము

ఇప్పుడు వీరి దృష్టిని "శృంగేరి" యాకర్షించినది శృంగేరిపైక శతృవులు దాడిచేత్తురని యెవ్వరును భావింపలేదు, మహారాష్ట్రులు హిందువులు గదా! శృంగేరి హిందువులకు ధార్మిక క్షేత్రము సాంస్కృతిక క్షేత్రముగూడ దానికి "దక్షిణ కాశి"యని పేరు ఆ శారదా పీఠమునకు–మైసూరు లోనే కాక–మహారాష్ట్ర దేశమునను–శిష్యులుండిరి శిష్యుల ధార్మిక జీవనముపై–స్వామి కధికారముండెను బ్రాహ్మణులలో తక్కిన రెండు మతములవారును – శారదా పీఠమును గౌరవించుచుండిరి, ఆదిశంకరులు స్థాపించిన పీఠములో నిది యగుటచే–దానికి భారత దేశమంతయు గౌరవముండెను ఆమఠమునకు భూములు–దక్షిణ దేశమంతయుఁ గలవు మహారాష్ట్ర దేశమునగూడ నుండెను ఆ పొలములను సంరక్షించి–వాని యాదాయమును మఠమునకు వచ్చునట్లు జేయుట–మహారాష్ట్రుల ధార్మికమైన బాధ్యత ఇన్నిరీతుల – హిమాలయము నుండి–రామసేతువు వఱకును–పేరుప్రతిష్ఠలు కలిగిన మఠము పైని హిందువులేయైన మహారాష్ట్రులు దండెత్తి వత్తురని కలలోగూడ నెవ్వరు భావింపలేదు

ఆనాడు స్వామి చంద్రమౌళీశ్వరుని పూజకు సిద్ధమగుచుండెను శిష్యుడొకడు పరుగెత్తికొనివచ్చి యిట్లనెను

"గురుదేవా! అన్యాయమైనది అనాహూతమైనది మరాటాదండు నదినిదాటి శృంగేరిపైబడ వచ్చుచున్నది పిండారులు, ధగ్గులుగూడ శారదాపీఠమును దోచుటకు తయారై యున్నారట! ఇప్పుడు మనలను—ఆ చంద్రమౌళీశ్వరుడే కాపాడవలెను"

"ఎవరు చెప్పిరి?"

"కెగ్గ"నుండి వచ్చిన జనులు చెప్పిరి దానిని మహారాష్ట్రులు నాశమొనర్చిరట! కంటబడిన వానిని దోచికొన్నారట ఎదురించినవారిని ఘోరముగ జంపినారట! శారదాపీఠముపై బడవలెనని యుఅకలు వేసికొనుచు వచ్చుచున్నారట"

"ఈమాటలువిని స్వామి యాలోచనా నిమగ్నుడయ్యెను" కొంతసేపైన తర్వాత నరసింహశాస్త్రిలను పిలిచికొని రమ్మన్నాడు

సర్వాధికారి నారాయణశాస్త్రితోసాటు వచ్చెను "కెగ్గ"లో నడచిన దురాగతమును వారుగూడ విన్నారు ఆవిషయములనే మరల స్వామి తెలుపుట—చర్విత చర్వణమై యుండెను ఇంతలో "విద్యారణ్యపురము" నాశమైనదన్న వార్తయు వచ్చెను మహారాష్ట్రులు శృంగేరి దరిదాపులకు వచ్చినట్లే

"ఇప్పుడేమి చేయవలెను?" అను ప్రశ్న యందఱి హృదయముల నాక్రమించినది ఎంతయోచించినను వారికే పరిహార

మును తోచ లేదు తమ యసహాయతకు లోలోన దుఃఖించుచు
మౌనముగ గూర్చున్నారు స్వామి యున్నట్లుండి యిట్లనెను

“శివా! ఇదంతయు నీలీల నీవిశిక్షయొసగుటకు మే మొనర్చిన యపరాధమేమి? తల్లీ! శాంకరీ! నీ సంతానము చేసిన తప్పునకు వారిని రక్షింపవలసిన నీవే శిక్షించుటకు బూనుకొన్నావా? భవతారిణీ! ఇదియు నీలీలయే జగత్తున ధర్మక్షయమైనదా? గ్లానియేర్పడినదా? నీయవతారమునకిదే సమయమా! తల్లీ! భ్రాంతి! యెవరో కడు జాల్ములైన రాక్షసులపై బ్రయోగింప వలసిన యీ యుగ్రములను—మాపై నేల యెత్తితివి తల్లీ! మానవుడు నీ సృష్టిలోనియణువు వానిశక్తి యెంత? వాడు నీ సృష్టికొనర్చు—నీకుగావించు నుపకారాపకారము లేపాటివి? నలుగురు స్త్రీలను జెఱచును, నాలుగు కాసులెక్కువ సంపాదించి కొనును ఆపాటికే నీకింతకోపమా? అవి చలితమైన నీ భక్తి నిమ్ము సుఖమునందు దుఃఖమందు నిన్ను మఱువని నీతలపునకు భిన్నమైన తలపు లేని—మనస్సునిమ్ము నీవు భక్తవశంవదవు మమ్మునీభక్తులుగా నొనర్చికొనుము ఇంతకు తీవ్రముగ విచారించికొన్నచో ననెవ్వడను? నేనునీవే! జననీ! నాకు పాపపుణ్యముల సంబంధము లేదు దుఃఖము లేదు అసుఖము లేదు ప్రకృతిలేదు జీవభావము లేదు ఈ సత్యమును వ్యాఖ్యానించుటకే యీ సన్నివేశమును గల్పించి యున్నచో—నేనందుకు సిద్ధము ఆత్మబలదానమునకు జంకను జగన్మాతా! నీయిచ్ఛయేమి? అందుకు నేను—సర్వాత్మనా సిద్ధము

సచ్చిదానందుల కన్నులనించి—ప్రాతర్వికసిత తామరస సంసక్త హిమబిందువులు నీరునిల్చినవి ఇదంతయుఁజూచుచున్న సర్వాధికారియిట్లన్నారు "గురుదేవా! ఇది శోకించుచు గూర్చుండుటకు సమయముగాదు కార్యోన్ముఖులము గావలెను ఇదంతయు జగన్మాతయొక్క దివ్యలీలయేయైనను-మానవునకు ప్రత్యేకముగ నహంతమున్నది పురుషకారమున్నది అయినచో నేనిప్పుడేమి చేయవలెను"

"భైరవనాయకుని శిక్షించుటకు పూజ్యులైన నృసింహభారతులు దండ కమండలుమాత్రధారులై తపస్సు బాసటగా వారి శిబిరమునకె వెళ్లిరి" నేనట్లు పరశురాము భావేకడకు పోవుదునా? ధర్మద్రోహియైన యీ మహారాష్ట్రుని ముఖమును జూచునంతటిశాంతి నాకులేదు నృసింహభారతులు మహనీయులు నాతప ఫలమును ధారబోసి యీ పురమును రక్షింతునా? అమాయకులైన ప్రజలను-శత్రు ముఖమునుండి రక్షించుటకై తపస్సును వెచ్చింతునా? ఎన్నిపనులు చేయుదును?"

"స్వామీ! నేను మీకేమిక ర్తవ్య ముపదేశింపగలను? మీరు మహాతపస్వులు ఆశక్తితో నేమైనను చేయఁగలరు కాని ఈ యల్ప కార్యమునకై మీ తపస్సును వ్యయించుట న్యాయముగాదు పూజ్యులైన నృసింహభారతులు గూడ "యిక్కేరి" సదాశివనాయకునితోఁజెప్పి దుష్టులైన భైరవనాయకుని తమకు పాదాక్రాంతునిగాఁ జేసికొన్నారు అట్లే

మీరును సుల్తాను సాయముతో మహారాష్ట్రులకు బుద్ధివచ్చు నట్లు జేయవలెను"

"అంతలో మహారాష్ట్రులదండు శృంగేరిని ముట్టడించి యున్న సంపదయంతయు దోచి క్షేత్రము నపవిత్రము జేసె నవో నేమిచేయవలెను?" నారాయణశాస్త్రి యడిగెను

"అవును, అతడన్నదియునిజమే సులతాను సైన్యము వచ్చునంతవరకు మనలను మనము రక్షించుకొనవలయును?"

"ఏమిచేయుదము! వారు శస్త్రధారులు మనము వారి నెదురించుటెట్లు? మనదగ్గర-ఆయుధములేవీ? ఉన్నను-మనకు శస్త్రధారణ సమర్థత యేదీ? ఒకవేళ మొండెగా నెదురించినను మనలనందరిని వారు గడియలపైన జంపవేయుదురు" నారాయణశాస్త్రి, సర్వాధికారికిచ్చిన యుత్తరమిది

"ఈ విచిత్ర పరిస్థితులలో నేమి చేయవలెనో గోస్వామి యోచించుమంచెరి సర్వాధికారి యడుగ నారెను"

"స్వామీ! నామాటలు మీరన్యథా భావింపరాదు ఇప్పటిలో మనము శత్రువుల నెదిరించి ప్రయోజనములేదు వారు శస్త్రప్రాణులు అనేకులు ధర్మమునకును, దైవమునకును భయపడనివారు, ఇక్కడనుండి మనము తప్పించుకొనిపోయి యటిప్పుసులతానుసాయమున వారిని జయింపవలెను, అదియొక్కటే సరియైన మార్గముగా దోచుచున్నది"

"ఆపత్కాలమున నింతమందిని నిరాశ్రయులనుగాచేసి

మనము మాత్రము తప్పించుకొని పోవుటలో నాకు ధర్మము కనపించుటలేదు"

"గురుదేవా! ఈ సమయమున ధర్మాధర్మ మీమాంస చాల హానిము, శత్రువులకు మనముచిక్కినచో వృధా మాన హానికి పాల్పడవలసి వచ్చును ఇచట నుండి తప్పించుకొని నచో బయట నుండి కొంతకార్యమును సాధించ వచ్చును శ్రీమర క్షేమమునకై, లోకక్షేమమునకై, మనమిప్పుడు తప్పించుకొనుటయే నీతి పరిస్థితు లనుకూలముగ నున్నపుడు మరల లరావచ్చును"

స్వామి యోచించుచుండెను

గురుదేవా! సర్వాధికారులన్న మాట నిజము, మీరొక్కరు సజీవులుగ నున్నచో మేమందరము మరణించినను బాధలేదు మీరు వారి చేతికి చిక్కి యవమాన మొందరాదు ఇప్పుడు తామదృశ్యులగుటయే కర్తవ్యము"

"నారాయణ శాస్త్రియు నామాటకు బల మొసగెను

ఈమటలతో స్వామికి బాధకలిగినది వారనిరి "మీసూచన మంచిదే కాని ఈపరిస్థితులలో నన్ను నమ్మిన మిమ్మందరి విడచి నేనొక్కడనే బయటపడుటధర్మముగా కన్పించుటలేదు మీకై సగతియే నాకునగునుగాక, ఆశిక్ష నేనుగూడ యనుభవింతును" "అమాటలనుచు, నారుమరములోనుండి బయటకు వచ్చి సింహశాస్త్రి నారాయణతోననెను

"నారాయణా! స్వామి యీవిషయమున హఠముపట్టి

నెల్లున్నది వారికనేనునచ్చజెప్పి వారిరక్షణకుదగినయేర్పాటులు జేయింతును నీవు వెంటనేపోయిపరిస్థితినివివరించుము, సుల్తానుల కుజాబువ్రాయుము తరువాత వెలగల వస్తువులన్నిటిని—ఒక సురక్షితమైన రహస్యస్థలములకుజేర్పుము వచ్చినవిపత్తినుండె లిపి—జాగ్రత్తగనుండవలెనని యూరిలో చాటింపుము శృంగేరి గురు పీఠమునకు—ఆధూర్తులతో నేమియునపచారము గల్గ కుండునట్లు—ఊరిలోనున్న బలిష్ఠమైన యువకులనందరిని జేర్చి మఠమున కావలిపెట్టుము ఇంతలో నేను స్వామిని సురక్షితస్థల మున వదలి, మరలనిన్ను గలిసికొందును ”

ఈ మాటలకు నారాయణశాస్త్రి సమ్మతించెను ఎవరి పనులలోవారు నిమగ్నులైరి — ఇంతలో నూరిలో గగ్గోలు మొదలైనది జనులు చిక్కినదిక్కు పట్టుకొని పరువెత్తిరి నారాయణశాస్త్రి “సమాచారమేమి”న విచారించెను శత్రు సైన్యములు శృంగేరిని ముట్టడించెనని తెలిసినది ఊరిలో దోపిడులు సాగుచుండెను కనబడినవారిని—కత్తికి కండగా నరుకుచుండిరి నారాయణశాస్త్రికి భయమైనది అతడు శ్రీమ ఠముపైపు బర్వెత్తెను, అది నిర్మానుష్యమైనది స్వామిగాని వారి పరివారముగాని కన్పింపలేదు సర్వాధికారి యింటివైపు బరువిడెను అతడు లేడు వీరందరేమైరి? ఈ ప్రశ్న కుత్తర మెవ్వరు చెప్పెదరు?

ఊరిలో నొకటే హాహాకారము రోదనధ్వానము “చంపు” “నరుకు”, “దోచుకో” అనుధ్వానులాకసము నంటు

చుండెను ఒక్కొక్క సైనికుడొక పిశాచివలెనుండెను స్త్రీలు విధులంబడినారు తోచినట్లు పరుగెత్తుచుండిరి, మహారాష్ట్రులా స్త్రీలను వెన్నాడుచుండిరి కొప్పులు పట్టుకొనియీడ్చి వది కుచుండిరి అందమైన స్త్రీల నెత్తుకొని పోవుచుండిరి ఈదృశ్యమును నారాయణశాస్త్రి చూడలేకపోయెను ఆతడు ఖడ్గమునుగైకొని, దేవాలయమువైపు పరువిడెను అప్పటికే యాలయము చుట్టును, క్రిమ్మికొన్న సైనికులు వారు లోపల దూరి దేవునికి ధరింపజేసిన యాభరణములను దోచుచుండిరి దేవికట్టిన పుట్టములనుగూడ మిగుల్పరేదు గుడిలోనున్న పురాతనమైన విగ్రహమునెత్తి నదిలోం బారవైచిరి

మహారాష్ట్ర సైన్యమునకు — యొక నాయకుడుగూడ నుండెను అతనిపేరు దాదాగాపే బు, ఉతని యధికారమున సైన్యములు ప్రతియింటిని — గుడిసెనుగూడ వదలక — ముట్టడించుచుండిరి ఇంటిలోని వారినందరిని యీడ్చుకొని వచ్చి— వరుసగా నఱకుచుండిరి చిన్న శిశువులనుగూడ వదలుటలేదు, జనులు ప్రాణభీతితో — యింటిలోని వస్తువులను వదలి—ఉన్నదున్నట్లే పరుగెత్తుచుండిరి వస్తువులేమి? తల్లిలేదు చెల్లలేదు, భర్తలేదు ఎవరికి ప్రాణము వారిదై యుండెను మానహాని నోర్వని వనితాజనములు — తుంగానదిలోంబడి ప్రాణములను వదలుచుండిరి నీచులైన మహారాష్ట్రులొక యాలయమును గూడ వదలలేదు అన్నిటిని నిష్కర్షముగ దోచిరి ఏరము పై బడి — వెండి బంగారు దోచుకొన్నారు వెండిదీసికొని

పోవుటకు - సాధ్యముగాని ఒడ్డాణముల కగ్గిపెట్టిరి శృంగేరి పీఠాధిపతుల యింటిపై దాడిచేసినారు స్వామి యక్కడలేరు పిట్టయెగిరి పోయిన మహారాష్ట్రుల కోపమునకు మితిలేదు వారాయింటిని నేలమట్టమొనర్చిరి, కంటబడిన కాషాయములను చించిరి దండకమండలములను విరిచిరి శారదాదేవి కిరీటము, కర్ణకుండలములు, ముక్కెర, మాంగల్యము, దోచినది గాక యీమె జలతారు పీతాంబరమును కూడ కొల్లగొన్నారు గుఱ్ఱములను, యేనుగులను, వెంట - తోలుకొని పోయిరి భారతీస్వాములకడ నొక బంగారుపల్లకి యుండెను దానికి రత్నములు జెక్కియుండెను ఉత్సవములలో మాత్రమే దానినివాడెదరు ఆపల్లకిని వశపరచుకొనిరి ఎక్కడం జూచినను పాశవిక నటనములు పాఱుచున్న రక్తములు పేరుకొన్న మాంసములు

సర్వాధికారిని వెదకకొని వారియింటికి వచ్చినప్పుడు, నారాయణశాస్త్రికొక - హృదయవిదారకమైన దృశ్యము గనుపించినది

మహారాష్ట్రులు సర్వాధికారి యింటిపై బడి సంపద సంతయు గొల్లకొని, యాయింటికి కగ్గి పెట్టినారు ఆయింట కోడలిపై నత్యాచారమొనర్పం బూనుకొనిరి వారినడ్డగించుటకు వచ్చిన - చంద్రశేఖరుడు - విచ్చుకత్తికి బలియైనాడు ఆసాధ్వి-యాదృశ్యమును జూడలేక గుండెగుద్దుకొని చచ్చెను నారాయణశాస్త్రి కీసన్నివేశమును గాంచి, కండ్లుతిరిగినవి, అతడతని యింటిదారిం బట్టిపరువిడెను

అక్కడ-అంతకంటెను భయంకరదృశ్యము వానికొఱకు వేచియున్నది తనయన్న శ్రీకంఠశాస్త్రి-కత్తిపోటులతో నేలపై పొరలుచుండెను అతని కన్నులు-రక్తపుకాలువ శ్రీకంఠుని కన్నులయెదుటనే వానిభార్యను చెఱచిరి మానసంగవ్యసన విధ్వంసమైనయా మానసిలోఁబడి ప్రాణము విడచెను ఆదృశ్యము నారాయణశాస్త్రి నచ్చటకుముందే ... కన్నులయెదుటనే-యీఘట్టము జరిగియున్న వా ... యుండుపోవుకొఱ ప్రాణముతోనున్న శ్రీకంఠుడు-తమ్ముని ... యంతయు నతికష్టముతో నెరిగించెను కడకువాడిట్లనెను

"నారాయణా! నీవుమహారాష్ట్రులపై పగదీర్చికొనవలెను ... ములకన్నిటికిని కారణమైనదాదాసాహెబు, పరశురామ ... ములు-యుక్తిశక్తులై-నేలపై పొరలాడిన నా ... ఆత్మశాంతి"

శ్రీకంఠుడు-బాధతో గిలగిలలాడుచుండెను

"అన్నా! నామనసు నూపిరి యున్నంతవఱకు నీకుచేసిన ... తప్పక వారిని నాశముచేసి తీరెదను ఇకమీఁద నాకదే ... దేవితోడు-యీమాటసత్యము"

శ్రీకంఠుడు తృప్తిగా నిట్టూర్చెను ఆనిట్టూర్పులోనే ప్రాణములుపోయినవి

౬

ఇకనేమున్నది వెడ్డసమస్యనిలచికొన్నది శృంగేరిపై ... యేమైనది ... కారి యెట్లుపోయెను?

వారికొఱకాతఁడూరంతయు వెదకెను వారియాచూకయే తెలియలేదు భారతీస్వామిబ్రతికియున్నదియు—చచ్చినదియు దెలియదు కాని,తనమనస్సుమాత్రము — వారు జీవించియున్నారనుచున్నది ఒక్కొక్కప్పుడు మనస్సు—నిక్కచ్చిగా—సత్యమును పలుకును సర్వాధికారి యెచ్చటనైనను రహస్యముగా దాగికొనియుండవచ్చునని—అతని పోలకువల నారయుచు—నారాయణ శాస్త్రి 'శృంగేరి'లోనే యొకటిరెండుదినములుండెను అతని ప్రయత్నము వ్యర్థమైనది సర్వాధికారిగూడ మరణించినాడా? బ్రతికియున్నాడని మనస్సు బదులొసగుచుండెను అతడు సచ్చిదానందస్వాములనే—నీడవలె ననుసరించి యుండును, వారి యదృశ్యము గూడ—హఠాత్తుగా జరిగినది ఎక్కడికి వెళ్ళి యుందురు? ఎంత యోచించినను దీని కుత్తరమే దొరక లేదు మహా రాష్ట్రులు శృంగేరి నుండి—సుమారు అరువది లక్షల రూపాయల వెలచేయు సామానులను దోచికొని పోయిరి వారు పోయిన తర్వాత నైనను స్వామి యూరికి రాలేదు మరి యిట్టిచో—తాను శృంగేరిలో నుండి యేమి చేయ వలెను? మొదట భారతీస్వాములను గూర్చి—విచారింప వలెను అటుపైని—తన యన్న కొసంగినప్రతిజ్ఞ నెరవేర్ప వలెను మానభంగ శతధా విశీర్ణ హృదయ మైన తన వదినె—హృదయమున గాసించి నపుడంతయు నారాయణ శాస్త్రి—కన్నీటి ముద్దయగుచుండెను దాదాసాహేబు పగను రామభావేలను — పేయిరీకుల శపించుచుండెను వారిద్దరికి—

బుద్ధిగజవలెను మహారాష్ట్రులను నాశము చేయనిది — తన
మనస్సుకు శాంతిలేదు ఇంతలో వానిహృదయాకాశమున
తళుక్కున నొక మెఱుపు మెరసినది, ఆమె భారతీదేవి ఆవిడ
[illegible] యున్నదా? ఆయూరిపై గూడ — మహారాష్ట్రులు దాడి
— [illegible] —ంతయు నాశమైనదట! తనమామగారి కథయేమై
నదో [illegible] యింటినిగూడ దోచుకొన్నారా? నారాయణ
శాస్త్రి — యింతటి దుఃఖములోగూడ యొకసారి నవ్వుకొ
న్నాడు [illegible] వచ్చిగాక — ఊరంతటిని దోచుకొన్నప్పుడు
తనమామగారి యింటిని మాత్రము వారేల వదలియుందురు?
మరి తన భారతి యేమైనది? నారాయణశాస్త్రి "కగ్గ" గ్రా
మపు దారి పట్టినాడు ఆయూరిపేరనుకొన్నంతనే అంతటి
[illegible] వాని వొడలు పులకరించెను ఆపేరు వాని
[illegible] తలను, రెచ్చగొట్టువసంతము, భారతి తనభార్య
[illegible] మాసముల దాని తనయింటికి వచ్చును అనా
[illegible] దాని యౌవనమును, తాను యొకసారను
[illegible] ఆమధుర సమాగమమునకై వాడు రేబవళ్లెదురు
[illegible] పంజరము [illegible] పక్షివలె గాచికొని యున్నాడు
[illegible] రెండు సంవత్సరములు గాచుచుండగనే
[illegible] ఆతరువాత తనజీవనమున నవవసంతోదయము
[illegible] స్వప్నము చెల్లాచెదరయ్యెను గ్రామము
[illegible] వినవచ్చెను

నారాయణశాస్త్రి 'కగ్గ'కు వచ్చి చూచినప్పుడు అదిస్మశా

నష్టమై యుండెను ఇండ్లన్నియు నేలమట్టమైనవి కొన్నిపూర్తి గా వాలుపడుచున్నను — నివాసముగాకనర్హములై యుండెను ఊరిలోనొకపిట్ట లేదు, కొందరు మరణించినారు, తక్కినవారు పరువెత్తినారు పడియున్న శవములను గ్రద్దలుపీకికొని తినుచున్నవి మానవుని యహంకారము నవి సవాలు చేయుచున్నట్లుండెను పడినవారిలో కొన్ని స్త్రీశవములు అవి మహారాష్ట్రసైనికుల యత్యాచారములకు బలియైనవి ఆశవములకు మానములేదు అభిమానములేదు అవి — అనేక విశ్వాసములను గాలనిగూటిని వలె నల్లుకొన్న మానవజనితమునే వెక్కిరించు చుండెను కొన్ని స్త్రీశవములు నదిలో తేలియాడుచున్నవి వారందరును మానహానికి భయపడి, నదిపాలైనారు, చచ్చినతరువాత వారికి మానము లేకుండెను

'శాస్త్రి' తిరుమల యజ్ఞనారాయణ దీక్షితుని యింటి ముందు నిల్చికొన్నారు ఇల్లు సంపూర్తిగ నాశమైనది పనికి రాని వస్తువులన్నియు చెల్లాచెదరుగ బడియున్నవి వీధి యంతయు దుర్గంధ భూయిష్టము దారుణముగ నఱచుచున్నకుక్కలు శవములను భక్షించుటకై యవి పరస్పరము పోట్లాడుకొను చుండెను వానికి చచ్చిన శవముల చింతయేమి గాబట్టినది? తాము చావలేదుగదా? అందుకై యవి! చచ్చినవారి శవములలో నెక్కువభాగమును సంపాదించి కొనుటకు — తెగించి పోరుచుండెను? ఓహో! ఎంత చిత్రమైనదీసృష్టి! ఎంత కరుణా జనకము! వారిలో కొందరు ముదుసళ్లు కొందరు శిశువులు

శాత్రవులు వారి నెందుకు చంపిరి? వారు తమ కే యాపదయును గలిగింపలేదు గదా! ఈప్రశ్న కుత్తర మెవ్వరిత్తురు? ఎవరికిఁ గాబట్టినది గనుక! వారు చంపుటకొఱకై చంపిరి అది నిష్కా-మకర్మ మానవుఁడు పశాచియైనప్పుడు — హేతువాద మేముండును? నారాయణుఁడు — తనమామ యింటిముందు నిలిచెను తన్ను పలుకరించువా రందులో నెవరున్నారు? తన భారతి యేమైనదో? ఆమె బ్రతికినచోఁ దనకడకు వచ్చియుండెడిది ఆమె సైనికుల యత్యాచారములకు బలియైయుండును ఈయూహ నంగీకరించుటకు వాని మనసొప్పలేదు అసహాయ స్థితిలోఁగూడ మానవుని యహంకారము "నేనున్నాననును భారతి తనది, అందుచేనామె కట్టిస్థితి రాఁగూడదని వానియాశ రానివ్వఁగాదన్న ధర్మదృష్టి రానివ్వనను సంకల్పము ఈత్రిపుటియే యహంకారము వాఁడాయూరిలో నాలుగువీధులును జుట్టెను ఎంతసేపని చుట్టఁగలఁడు వచ్చినదారిఁ బట్టి మరలిఁ నాఁడు కొంతదూరమేఁగు నప్పటి కెవఁడో యెదురుపడెను శాస్త్రి యిట్లనెను

"యజ్ఞనారాయణ దీక్షితు లేమైనాఁడు?"

"ఏమైనాఁడు? అందరేమైనారు? చచ్చినారు అతఁడు గూడఁ జచ్చెను" వానికెవ్వరేమాట యడిగినను — కోపము వచ్చునట్లున్నది

"అతనిబిడ్డ?"

"అదియే చెప్పుచున్నాను అతనిబిడ్డ భారతిపై సైనికులు

బడిరి అతడు వారినెదిర్చెను ఇంకేమున్నది? సైనికులతనిని పట్టుకొనిరి”

“భారతి బ్రతికిలేదా?” నారాయణశాస్త్రి యేడ్చుచునే యడిగెను

ఆకొత్తవాడేడ్చుట లేదు వానికన్నీరింకి పోయినది వానిది పెంగు సంసారము, చేతి కెదిగిన నలుగురు కొడుకులు ఆకల్లోలమున నల్గురును జచ్చినారు నాలుగవ కొడుకుకు పెండ్లి కాలేదు ముగ్గురు కోడండ్రి మానములు తన యెదుటనే తీయ బడెనవి వానిక ఇద్దరు కూతుండ్రు వారిలో నొకతే తల చెడినది దానిని తన యెదుటనే నరికెరి ఇన్ని దృశ్యము లను వాడు తన కన్నులతో చూచెను తన్ను పట్టుక వచ్చు నంతలో పరువు పెట్టినాడు అప్పుడు ప్రాణములపై తీపి, అప్పుడు మరణ మన్న భయము సైనికుల నుండి తప్పించుకొని, జరిగిన దృశ్యములను తలచి యేడ్చు కొన్నాడు తాను బ్రతికి నందు లకు—తన్ను తాను నిందించుకొన్నాడు తన కిపుడు మరణము కావలెను కాని, చంపువారేరీ? మరణము గావలయునచో— మరల పోయి సైనికుల కంట యేల పడ రాదు? తన్ను చంపు మని యేల బ్రతిమాల గాదు? అంతటి నైరాశ్యము లేదు ఓహో జీవుని గతియే విచిత్ర మైనది

ఆకొత్త వాడనెను “భారతి తప్పించుకొని పోయిన దని కొన్నారు ఆమె వారి చేతిలో చచ్చినదని యొక వార్త ఇంతకు ‘భారతి’ చచ్చినదియు – బ్రతికినదియు— తెలియదు”

నారాయణశాస్త్రి యేమి చేయును, అతడు హా యని యేడ్చు ఆక్రోశిత్త వాడు గూడ నేడ్వ నారంభించెను వాడెందు కేడ్చు చున్నాడు? నాశనమైన తన కొంపను దలచు కొన్నాడా? భారతీదేవిపై దయతో నేడ్చు చున్నాడా? నారాయణశాస్త్రి దుఃఖము నకై దుఃఖము వచ్చినదా! ఈమూటిలో దేనికైనను గావచ్చును మూడింటికైనను గావచ్చును లేక మూడింటికిని సంబంధము లేని కన్నీరైనను గావచ్చును

ఆవృద్ధుండనెను

"బిడ్డా యెందుకేడ్చు చున్నావు? యజ్ఞ నారాయణ దీక్షితులు నీకేమి గావలెను?"

"వారు నామామ గారు"

ఒహో భారతి నీభార్యయే యన్నమాట నీవామెపై నాశ వదలు కొనుట మంచిది ఈజన్మమున నీకామె చిక్కదు ఆమె వారి యత్యాచారములకు బలియై యుండునని నావిశ్వాసము ఇక నీకెంతయిచ్ఛనను—నీవామెను వెన్కకు దెచ్చికొనలేవు, నీలో పౌరుషమున్నచో—ఆదుర్మార్గులపై పగతీర్చుకొమ్ము! ఆదావానాహెబును జంప వారి మాంసమును కుక్కలకును,నక్కలకును వేయనలెను ఆపరశురాముని బ్రతికి యుండగనె వేట కుక్కల చేత కఱపింప వలెను ఇది సాధ్యము గాదందువా? నీవాడుదానవి ఇట్లే రవ్వంత సేపెడ్చికొని యూరికె బొమ్ము నాకు మహారాష్ట్రులపై కసి తీర్చి కొన వలెనని యున్నది కాని, నేను వృద్ధుడను"

ఆవృద్ధుని ఒక్కొక్క మాటయు—ఒక్కొక్క నిప్పురవ్వ వలె నున్నది నారాయణశాస్త్రి తనలో తానిట్లను కొనెను "నేను పరికి వాడను కాను, నావారి కన్యాయ మొనరించి నందులకై ఆమహా రాక్షసుల రక్తముతో—చేతులు కడుగు కొన వలెనని యేనాదీక్ష, ఆపరశురామ భావేను—నిలువున జీల్చి వేసెదను దాగాసాహేబు రక్తము నంజలులతో ద్రావెదను" నారాయణశాస్త్రి యావేశ పరవశుడై—కాలితో నేలను దన్ని నాఁడు కొంత మట్టినెత్తి నెత్తిపై జల్లుకొన్నాడు

ఇప్పుడెక్కడికి పోవుచున్నావు?

"ఎక్కడికి బోవలెను? కాని, యెక్కడికో యొక చోటికి బోవలెను" వానికాళ్లు వానికి దెలియకయే శ్రీరంగ పట్టణమువైపు నడచినవి, వాఁడు పిచ్చివానివలె పరువెత్తి పోవుచుండెను

ముడిపడిన జుట్టు—క్షురముకాని ముఖము, మలినవస్త్రములు, నిద్రాహారములు, లేక కాంతిహీనమైన శరీరము—వాఁడొక పిశాచివలె నున్నాఁడు వానికన్నులు చింతనిప్పులవలె నున్నవి ఎద పడదడ గొట్టుకొనుచుండెను అయ్యో! యేమి మతము! ఏమిజాతి! ఇది యొక హిందువు, మరియొక హిందువున కొనర్చిన మహోపకారము శృంగేరి, హిందువులకు 'మక్కా' వంటిది, దానినే వారు నాశమొనర్చిరి ఇక ధర్మమెమున్నది? మతమేమున్నది? మహమ్మదీయులైనను—స్వార్థమున నిస్సం బ్రవర్తింతురా? ఎందుకు బ్రవర్తింపరు? ఔరంగజేబు మహా

మ్మదీయుడు తానీషా మహామ్మదీయుడు కాని ఔరంగజేబు తానీషాను చంపెను హైదరాబాదు నాక్రమించెను మతమా ధర్మమా విరెక్కడున్నారు. మానవుని స్వార్థమును బట్టి వీరు మారుచున్నారు తనవారికైన యవమానమున కెట్లు ప్రతీకారమొనర్పవలెను. భారతీయమైనది జగద్గురువు లెక్కడికి వెళ్ళినట్లు నేనిప్పుడెవరిని వెదుకవలెను. నారాయణశాస్త్రికి తనకార్యము నేవైపునుండి యారంభింపవలసినదియు, దెలియలేదు కనపడిన యూళ్ళలోనెల్ల దనవారిని గూర్చి యడుగుచుండెను జగద్గురువులను గూర్చి ప్రశ్నించెడువాడు కాని యెవరికేమి తెలియును. వాడట్లడుగుకొనుచునే శ్రీరంగపట్టణమునకు వచ్చెను ఆపట్టణమును చూచినంత వానికి తన కార్యము సిద్ధించినంత సంతోషమైనది ఆయూరిలో నాతనికి దెలిసిన వారెవ్వరును లేరు ఇక టిప్పూ దరిసెనము--తనకెట్లు లభించును. తనమాటల కాతడు వెలనిచ్చునా మరి నారాయణశాస్త్రిక గలిగిన యానందమున కర్థమేమి. అది వాని యాశయొక్క ప్రతిరూపము ఆయూరిపై వాడాశలు పెట్టుకొన్నాడు ఆయూరే తనకేమో సాధించి యిచ్చునట్లు వాడాపట్టణమున ప్రవేశించెను ఊరిక ప్రధానముగ మూడు కోటలు మూడవకోటలో మూలబలము వాడు రెండవకోటలోనికి జొచ్చినాడు ఎక్కడికిబోవును. కనపడిన వీధినంతయు చుట్టెను చుట్టిచుట్టి కావేరీ తీరమునకు వచ్చెను పరమశివుని జటాఝారమును దివిజగంగవలె--కావేరి యాపట్టణమును జుట్టు

కొన్నాళ్ళకి వాడొక స్నానఘట్టమునకు వచ్చెను అదినిర్జనమై యున్నది మరల— వానికాలోచనలు

ఎదుట కావేరి సుందరమనోహరముగ బారుచున్నది ఆమెకు శోకపుజింత కాబట్టినట్లు లేదు తనయందములే తనవిగా—తన నడుపులే తనవిగా—నడచుచున్నది సుఖదుఃఖములామెకు లేవు రాగద్వేషములు లేవు అప్పటికే మధ్యాహ్నమైనది ప్రాతఃకాలమున కిటకిట లాడుచున్న స్నానఘట్టము పతి పరిత్యక్తమైన స్త్రీవలెనైనది దూరమున నెవ్వరో యొకరిద్దరు స్నానమొనర్చుచున్నారు సూర్యుడు ప్రచండ పరాక్రముడుగ నుండెను ఆనదిలోని స్వచ్ఛజలమును జూచి నారాయణశాస్త్రికిగూడ స్నానము చేయ బుద్ధిపుట్టినది మనుష్య స్వభావములు పరమ విచిత్రములంటేమిగదా! ఆ నీటిని జూచినంతనే వానికి పరిశుభ్రత స్ఫురించెను ఉత్తరీయమును విప్పి గట్టుపై నారవేసి నదిలోనికి దిగినాడు ఆచల్లని నీటిలో బ్రవేశించినంతనే అంతటి దుఃఖములో గూడ—వానిహృదయమున కేదో సామాన్యమైనది ఎన్నాళ్ళగనో వేరుచేయబడిన మాతృహృదయమును—శిశువొక్కడు దాకినట్లు ఇంతలో నల్లంతసూరమునుండి యెవరో యిద్దరు యింటికే బోవుచు నాదారినే వచ్చిరి

వారినిజూచి శాస్త్రి నీటిలోనుండి బయటకు వచ్చెను వారినడిగి కొంత విభూతి పుచ్చుకొని నొసట బెట్టుకొన్నాడు మడిపంచె గట్టుకొనెను ఆగంతుకులు నిలిచిరి నారాయణ

శాస్త్రి మరల నాలోచించుచు - నాగట్టుపై గూర్చొనెను అతడాయూరికి గ్రొత్తవాడని వారికి స్పష్టమైనది ఒకడు ప్రశ్నించెను

"స్వామీ! మీరెవరు? ఈయూరికి క్రొత్తవారుగా గనుపించుచున్నారు" ఆప్రశ్నకు శాస్త్రి తలనాడించెను అప్పుడతనికి మాటాడుట కిష్టములేదు పృచ్ఛకు డంతటితో వదలలేదు

"మీకచ్చట పరిచితులును బంధువులును లేకున్నచో బ్రాహ్మణ్య సత్రమునకు బోవ గల్గును ఇది భోజన సమయము, అక్కడ క్రొత్తవారికి మూడుదినములన్నము పెట్టెదరు"

దానికి కూడ శాస్త్రి బదులుచెప్పలేదు వారిరువురును వెడలిపోయిరి నారాయణశాస్త్రి కడుపులో నాకలిమంట ప్రారంభమైనది అతడు వెంటనే లేచి బ్రాహ్మణ్యసత్రమును వెదకుకొనుచు బోవుచుండెను వారిని—వీరినడిగి శాస్త్రి సత్రమునకు వచ్చినాడు ఆ సత్రపు టధికారి యొకడు శాస్త్రి వేషమును జూచి గోత్రము లడుగకయే భోజనమునకు బెట్టి యిచ్చెను శాస్త్రి భుజించి యాసత్రమందె యొకమూల విశ్రాంతి తీసికొనుచున్నాడు ఆసత్రపుటధికారి యిట్లనెను

"మీరు క్రొత్తవారుగ నున్నారు"

"ఔను"

"ఏమిపనిపై యీ యూరికి వచ్చితిరి?"

"దివాను బ్రాహ్మణ్యగారిని గాంచవలెను"

ఈ మాటలతో వాని దేహమున జెమ్మటలు గ్రాకినవి

ఎవరిచావు వారిది, వాడు భయపడుచు నిట్లనెను

"ఏమి భోజనమున నేమైన లోపమున్నదా? మా యాదరమున నేమైన కొఱత యున్నదా?"

ఆమాటకు నారాయణశాస్త్రి ఫక్కుమని నవ్వినాడు ఆస్థితిలో నాతడు నవ్వుటయే వింత

"పూర్ణయ్యగారి దగ్గఱకు మీపై కొండెములు చెప్పుటకు గాదు మీరు భయపడవలసినది లేదు మీరొనర్చిన యుపకారమునకు నేను చాలకృతజ్ఞుడను"

"మరిపూర్ణయ్యగారితో నేమిపని?"

"ఏదో ముఖ్యమైన విషయము మాటాడుటకై వచ్చినాను అది మాకు సంబంధించినదె"

అట్లైనచో మీరువారిని, వారిగృహమున నే చూడవచ్చును"

గుర్తులు తెలిసికొని నారాయణశాస్త్రి పూర్ణయ్య యింటికి బోయెను వారి దర్శనమునకై ముందటి వసారాలో కాచికొనికూర్చున్నాడు, పూర్ణయ్యగారి మూలమున సుల్తానును వధింపవలెనని వాని యాశ మహామంత్రిగూడ దనకు —చే మొనర్చునని వాడునమ్మెను పూర్ణయ్యగారు తలఁచికొన్నచో కార్యమైనట్లే సులతానుకు పూర్ణయ్యమాట వేదవాక్యము ఆవిషయము దేశమునకంతయు దెలియును పూర్ణయ్యగారి యనుగ్రహమునకై శాస్త్రి వారియింటికి వెళ్ళుట

దివాను కచేరీ యధికారి యొకడు వచ్చి "మీరెవ్వరు?

ఏమికావలెన”ని యడిగెను

“పూర్ణయ్యగారి దర్శనమునకై వచ్చితిని,”

“వారిప్పుడు విశ్రమించుచున్నారు సాయంకాలము వరకును వారినిచూచుటకు వీలులేదు”

“అయినచో అంతవరకిచట నేయుందును”

“సాయంకాలమునఁగూడ మీకు వారు దర్శనమిత్తురో లేదో చెప్పలేను వారి కతిముఖ్యమైన పనులున్నవి సుల్తానుగారిని చూచుటకై పోయెదరు”

“రేపైనను దర్శనము సాధ్యమగునా?”

“ఏమి వారిని తప్పక చూడవలెనా? వచ్చిన విషయమేమో తెలిపినచో నేనేవారికి మనవి సేయుదును మీరు వృథా కాచికొనుటెందులకు?

ఈమాటలలో నావిషయము తనతోనేల చెప్పరాదను యహంకారముండెను

“అదిచాల ముఖ్యవిషయము నేనే నేరుగామనవి సేయవలెను”

నారాయణశాస్త్రికి కొంత కోపము కొఱవడినది శాస్త్రియన్నమాటతో నధికారి మొగమెఱ్ఱబారినది అట్లయినచో తానువినుచున్న విషయములన్నియు నముఖ్యములా?

“కావచ్చును ఆపక్షమున మీరు రేపటివరకును కాచికొనవలెను”

“నాపని సాధించుకొనుటకు మూడుదినములైనను కాచుకొందును”

"ఈమాటవిని యాత్రికు శాస్త్రిముఖమును తదేకదృష్టితో జూచెను"

"మీరు బ్రాహ్మణులవలె గన్పించుచున్నారు"

"అవును"

"ఏయూరినుండి వచ్చితిరి"

"మాది శృంగేరి"

"భారతీస్వాముల కడనుండి వచ్చినారా"?

"అవును"

ఈమాటవిని న్యాయధికారి ముఖమున రంగుమారినది

"ఈవిషయమును తమరుముందే తెలుపవలసి యుండెను ఇటుగూర్చొని యుండుడు నేనుపూర్ణయ్య గారికి విన్నవింతును వారుసమ్మతించినచో తమకుదెలిపెదను"

లోపలి ఎసారాలో నారాయణశాస్త్రి గూర్చుండుటకు కొంతయవకాశ మేర్పడినది అతడాభవనపు అందచందములు చూచుచుండెను అదయొక ప్రాతకట్టడము, గోడలకుఢాకామజ్లిను తెరలు వ్రేలాడుచుండెను ఎక్కడజూచినను వెలగలయాసనములు, ఆనుకొనుట కొరగుదిండ్లు ఒకవెలగలతివాసిపై పుష్పకరండకముండెను వచ్చినయాగంతుకుడు, శృంగేరివాడని తెలిపిన తోడనే—పూర్ణయ్యగారు లోనికిదీసికొని రావలసినదిగా నాజ్ఞవెట్టిరి, నారాయణశాస్త్రి లోన ప్రవేశించెను మహామంత్రి యాతని నాపాదమస్తక మొక్కసారి దిలకించి—"కూర్చొను"డని సైగచేసినాడు

"శృంగేరినుండి వచ్చినారా?"

"చిత్తము"

"భారతీ స్వాములవారికి క్షేమమేనా?"

"ఆసంగతి తెలిసికొనుటకే నేనిక్కడకు వచ్చితిని"

"ఏమి? వారికేమైనది?"

"ఇంకేమి కావలెను? సర్వనాశమైనది"

"ఉనగా?"

మహారాష్ట్రులు దండెత్తివచ్చి శృంగేరిపైబడి కొల్ల శ్రీమఠమును దోచుకొనిరి"

"అయ్యో! పాపము!"

శృంగేరిపై — మహారాష్ట్రులు జరిపిన హత్యాకాండను శాస్త్రి వివరముగా వర్ణించినాడు

"ఈవిషయము మాకింతకుముందే కొంత తెలియును ఆ విన్నప్పటినుండియు మామనసు చాల వ్యాకులముగా నున్నది"

పూర్ణయ్యగారి కీవిషయము ముందె తెలియునన్న [illegible] గురుపీఠమును రక్షించుటకై యెందుకు [illegible]లేదు? శాస్త్రి తనలోనే యనుకొనెను

"జగద్గురుస్వాములు అదృశ్యులైనారు"

"[illegible]యు మాకు వచ్చినది"

"[illegible] తెలియును" నారాయణశాస్త్రి [illegible]ముగ [illegible]ను

అంతమాత్రమేగాదు, వారు 'కార్కళము'న రహస్యముగ నివసించుచున్నారనియు వార్త.

స్వామి జీవించి యున్నారన్నమాట నారాయణశాస్త్రి సంతోషముతో కిలకిలనవ్వెను.

జీవించుటయేకాదు సురక్షితముగ నున్నారు. వారిని రాజధానికి దీసికొని రావలెనని దూతలను బంపినాము.

అయినచో పూర్ణయ్యకు శృంగేరి వృత్తాంతము దెలియును. తనకు దెలియని విషయములుకూడ తెలియును. వారికేమి? మహారాజులు. చేతిలో వేలకొలదిగూఢచారులుందురు. నారాయణశాస్త్రి యింక తాను వచ్చినపని-సులభమైనదనుకొన్నాడు.

"మీరు స్వాముల కాపుదలైనట్లున్నారు. శృంగేరి వదలిన తర్వాత మీరు వారిని జూడనేలేదా?"

"స్వామి శృంగేరినుండి హఠాత్తుగ నిర్గమించినారు. వారి స్థితుగతులేమో మాకింతవఱకును దెలియదు."

"వారు క్షేమముగనున్నారు. కాని, వారిచ్చటికి వచ్చువఱకును వారివిషయమేమియు స్పష్టముగ జెప్పలేము."

నారాయణశాస్త్రి యొకవైపాలోచించుకొనుచునిట్లనెను.

"మేమొక మహాకార్యమునకై తమచెంతకేతెంచితిమి. టిప్పుసుల్తానుగారి సాయముతో మహారాష్ట్రులపై పగతీర్చుకొనవలెనని మాయాశయము. శృంగేరిపై నత్యాచారమొన

ర్చిన వారిని క్షమింపరాదు" పూర్ణయ్య చిన్నగా నవ్వెను
"తమరేమో నవ్వుచున్నారు"
"మీమాటలువిని"
"మీనగవును స్పష్టముగ గ్రహించలేకున్నాను ద్రోహులైన మహారాష్ట్రులను
"ఈవిషయము నిదానముగ నాలోచింతిము ఇపుడు మీరు ప్రయాణముతో జాల బడలికచెందియున్నారు విశ్రాంతి తీసుకొనుడు"
సంభాషణమిక చాలింతమనుటకిది సూచన కాని నారాయణశాస్త్రి లేవలేదు అతనికి పూర్ణయ్యావర్తన – ఆ మాటలు విని నిరాశమైనది వారి యభిప్రాయమును పూర్తిగా కనుగొనువరకు వెళ్లరాదని నిశ్చయించెను
"ఇకనేమైన పనియున్నదా"
"నేనిచటికి వచ్చినది మహారాష్ట్రులపై పగదీర్చుకొనుటకు, నేను జీవించిన దెందుకొరకె ఇదియొకటే నాకర్తవ్యము'
"ఇప్పటి రాజకీయ పరిస్థితిలో నిది సాధ్యముగాదు"
"అనగా"

"తమకీ మైసూరురాష్ట్రమును గూర్చి పూర్తిగ తెలిసియున్నట్లులేదు ఇప్పటికె యుద్ధములతో–సుల్తానులు మెత్తపడియున్నారు అందుండి తేరుకొనుటకు యింక గొంత కాలము పట్టును ఇంతలో మరియొక యుద్ధమునకు ప్రయత్నించుట యాత్మనాశమునకు దారి"

"అయినచో నీనకుమ నెవరో సులతానులకు పిరికిమందు పోసినారన్నమాట"

"పౌరుషముగూడ దేశకాలములబట్టి ఫలించును మూర్ఖత్వమునఁ బనులు నెరవేరవు ఇప్పుడు యుద్ధముతో కొంత దుర్బలులమై యున్నాము ఇప్పుడు మాబలమును సేకరించుకొనవలెను కయ్యమునకు కాలుదువ్వుట తగనిపని"

"మీరింతకుముందు యుద్ధమొనర్చినది ఆంగ్లేయులతో నేననుచున్నది మహారాష్ట్రుల విషయము" పూర్ణయ్యగారు నవ్విరి "యుద్ధమెవ్వరితోనైనను కష్టనష్టములొక్కటే మహారాష్ట్రులాంగ్లేయులకు మిత్రులు అందుచే శత్రుని మిత్రుడు మాకు మిత్రుడెట్లగును? ఆంగ్లేయులును—మహారాష్ట్రులును సంధిచేసికొని—మాపైఁ బడుటకుఁ దయారైనారు వారికూటనీతి ప్రచండమైనది గడచినసారి యీ నీతివలననె మేము మోసగింపఁబడితిమి వేఱు యత్నములేక—మా తలలు వంచుకొని సంధికంగీకరించితిమి అదిగూడ గౌరవకరమైన సంధిగాదు ఇంగ్లీషువారి కర్ధరాజ్య మొసగినాము వారికి బాకీపడిన ధనమునకై మనరాజ భాండారము నింగ్లీషువారు కొల్లగొట్టిరి ఇంకను కొంత బాకీ మిగిలినది దానిని తీర్చుటకై సులతానుగారి కొడుకును వారికడఁ గుదవ యుంచినాము ఇంతకన్న మరేమి యవమానము కావలెను ఈస్థితిలో మరొక యుద్ధమునకుఁ జేయివేసినచో నాశమును మనమైకోరి తెచ్చుకొన్నటులుండును కనుకనపుడు ఇంగ్లీషువారికి మిత్రులైన మహా

రాష్ట్రముల పైకెత్తి గట్టి స్థితిలో లేము ”

“అయినచో గురు పీఠము నకు కల్గిన యవమానమును మ్రింగి కొని పిఱికి వారి వలె మెలగుదురా?”

నేనట్లన లేదు ఇపుడు మాత్రము యుద్ధము నకు సిద్ధముగ లేమని యను చున్నాను మనము దుర్బలులమై నపుడు బలిష్ఠు లతోడి పగ వివేకము గాదు ఇపుడు మనకైన యవమానమును చేదు వలె బల వంతముగ మ్రింగి కొనవలెను దీనిని తీర్చు కొనవలసిన సమయము మరి యొక సారి వచ్చును అంత వరకును క్షమయే పరమ సాధనము”

“మహారాష్ట్రుల పైకె యుద్ధము నకు దమరు సిద్ధముగ లేరన్న మాట”

“లేము”

“ఇది మీయంత్య నిర్ణయమా?”

“అవును”

“అయినచో నేను సులతాను గారినే దర్శింతును”

“ఎందుకు”

“వారి యభిప్రాయమును తెలిసి కొనుటకు”

“మాయభిప్రాయమే వారి యభిప్రాయము”

“కావచ్చును. నేను వారిని చూడ వలెను తాము దయ యుంచి వారి దర్శనము చేయించ వలెను”

“మీరు సులతానుగారితో రాజ కీయములను చర్చించ దలచు కొన్నచో—వారి దర్శనము మీకు గలుగదు”

“ఎందుకు”

"అది వృథా కాల హరణము సులతానులుదు ఖమున నున్నారుప్వారు మాచుట సాధ్యము గాదు దర్శనము నకు వారు సమ్మతించుట లేదు"

"నేను వారిని జూచియే తీరవలెను"

"సాధ్యమేగాదు"

"ప్రయత్నింతును"

"నేను బ్రతికి యున్నంతవరకు మైసూరు అకారణముగ యుద్ధమున ప్రవేశింపదు మీరు వెళ్లవచ్చును'

ఈ మాటలనుచునే-పూర్ణయ్యగారిక్కడనుండి లేచిరి నారాయణశాస్త్రిగూడ లేచి నమస్కరించి వెళ్లిపోయెను

నారాయణశాస్త్రి యొక్క విషయమున నిశ్చయమునకు వచ్చెను ఏమైనను తాను టిప్పు సులతానుతో గలియవలెను మహారాష్ట్రులనుండి తమకైన యన్యాయము నాతనికి దెలిపి-యతని సాయముతో వారికి శిక్ష విధించ వలెను ఈకార్యమును తన ధన మాన ప్రాణములను కుదువ బెట్టి యైనను సాధింప వలెనను కొన్నాడు కాని కార్యమున కెట్లుపక్రమింప వలయుననుటయే దెలియ లేదు సాయము సేయునను కొన్న పూర్ణయ్య-విరుద్ధముగ దయార్రైనాడు

దానికి తగినట్లు మైసూరు పరిస్థితి గూడ నిరాశా జనకముగ నుండెను 'మైసూరుపులి' యని ప్రసిద్ధి నందిన టిప్పు సులతాను యింగ్లీషు వారి కోడి పోయి యుండెను తన కవమానకరమైన సంధి కంగీకరించెను. తన దేశకోశము లను వారి

[illegible]ంచినాడు అంతె మాత్రమే గాదు తన కుమారు
[illegible] వారితో పంపె యుండెను రెండు మారులు దనకు సంభ
[illegible] పరాభవము లతో నాతనికి మనస్సు జర్జరితమైనది
[illegible]ము [illegible]ట్టి యుండెను

ఇద[illegible] దన్నెంతయో భక్తితో సేవించిన 'అంచీ
[illegible]ప్య' దివాన్ మహమ్మదాలి, తోషీఖాన్, కృష్ణ రాయ
మొదలైన వారిని సులతాను శిక్షించి యుండెను తన యభి
[illegible] కారులు స్వార్థపరుల మాట లను చెవి బెట్టి
[illegible] యుప కారమును మరచి వారి ప్రాణముల కెసరు
[illegible] అది తన మహాపరాధ మని యంతర్వాణి ప్రబో
[illegible] కృష్ణరాయని భార్య కమలాబాయి యొసంగి
[illegible] చెవులో మారు మ్రోగు చున్నది దాని
[illegible] వారి యర్ధరాజ్యము నింగ్లీషువారు పెటికి
[illegible] యుద్ధ ఖర్చులకని తన కోశమును దోచిరి అన్ని
[illegible] విషయము తన కుమారులను వారి
[illegible] యవమానము ఇవంతయు దేనికి స్వా
[illegible] మాటలు విన్నందుల కిదిఫలము
[illegible] భక్తులను శిక్షించినందుల కిదిఫలము
[illegible] యకృత్యములకై పశ్చాత్తాపము
[illegible] నాతని కాల్చుచున్నది పూర్ణయ్య
[illegible] శాంతి నెలకొల్పుట కెంతయో యత్నించెను
[illegible] గడచినదానికి చింతించి ప్రయో

జనము లేపిని యెన్నోరీతుల ఏవించిరి కాని యీతని మనసు శాంతింపలేదు కాలమొక్కటి దీనిని మాన్పగల దివ్యౌషధ మని బ్రహ్మయ్య గ్రహించినాడు అతడప్పుడప్పు డుపశమన వాక్యములు మాత్రము చెప్పుచుండెను ఇట్టి సమయమున నారాయణశాస్త్రి చెప్పాను మాడ నెంచెను

నారాయణశాస్త్రి ప్రతీకారవాంఛతో పిచ్చివాడై నాడు ఆతడు ఎచ్చివానివలెనే వీధులు చుట్టెను ఎవ్వరుగూడ నాతని గురుతింపలేదు ఆదరింపలేదు బ్రహ్మయ్యను ధిక్క రించి వచ్చినవార్త సత్రములో దెలిసినది తర్వాత నాతని కక్కడ నన్నముగూడ బుట్టలేదు చిక్కినప్పుడు నన్నము దినును, లేనిచో కావేరీ నీరు త్రాగును ఒక్కొక్కనాడు రంగనాథుని గుడిలో ప్రసాదమును సేవించును ఒకనాడు డియు లేదు రాత్రివేళల నెవరియింటిముందో యరుగుపై బండుకొనును లేక రంగడివీధుల నదిరించును అక్కడివారు గూడ దరిమికొట్ట డేచెట్టుక్రిందనో బడిపోయెడువాడు

ఆనాడతని కాయాసమెక్కువగా నుండెను పెద్దమసదు దగ్గర నొక శ్రీమంతుని యింటియరుగుపై బండుకొన్నాడు ఇంటియజమానివచ్చి క్రొత్తవానిని జూచెను గుడ్డలు నల్లగా నున్నవి అన్నపానములు లేమింజేసి ముఖము వికారముగ నుండెను వీడెవడో దొంగయైయుండును ఆయజమాని వానిని 'లేచిపొమ్మనెను' శాస్త్రి రంగని వీధికి వచ్చెను అప్పటికే యూరిలోని భిక్షుకులావోకుల నాక్రమించికొని

యుండిరి వానికక్కడ చోటుచిక్క లేదు రాత్రి యొంటిగంట మీరినది జనముల సద్దు బొత్తిగా తగ్గినది ఆ భయంకర సమయమున వాడు పిశాచివలె యూరు జుట్టుచుండెను

వాఁడున్నస్థితి—వానిరూపము జూచిన యూరి కుక్కలు మొరుగుచు వెంటఁబడనవి అవి వానిని దొంగయనుకొన్నవి గాబోలు! వానిక దిక్కుతోచలేదు పరువెత్తనారంభించెను వాఁడు పరువెత్తనారంభించియు కుక్కల సందేహము బలమైనది అవి వెంటబడి తరుముకొని వచ్చినవి వాడింకను వేగముగా బరువెత్తెను ముందు శాస్త్రి వెనుక కుక్కలగుంపు వాఁడు పెద్దమసీదు దారిబట్టి పరువెత్తినాఁడు త్రోవలో నొకపెద్ద రాయి యడ్డువచ్చెను చీకటిలో వాడు జూడలేదు అదివాని ఎరుగు నడ్డినది దానిని త్రొక్కుకొని వాడుపడెను ఆరాతి మొన నొసట గ్రుచ్చుకొన్నది రక్తము తెరలు తెరలుగా బారుచున్నది శాస్త్రికి బాహ్యజ్ఞానము దప్పినది వానికెచ్చరిక వచ్చునప్పటికి సూర్యోదయమై చాలప్రొద్దయినది వానినెవ్వరో యుపచరించుచున్నట్లున్నది ఆశ్చర్యపడిన నారాయణ శాస్త్రి కన్నుదెఱచి చుట్టును జూచినాడు యెదుట నొక మహమ్మదీయుఁడు తిన్నె మోచి మన్నాడు వయస్సు సుమారేబది వర్షములుండును త్రా నీమహమ్మదీయుని యింటికెక్కొల్లు వచ్చెను వాడు కుతూహలముతో నింటి నలువైపుల చూచెను అదియొక చిన్నయిల్లు ఇంటి నడువలో నొకమంచమున దన్ను బరుకొనబెట్టినారు దానిసమీపముననే యొకహుక్కా

నిష్ఫారిపోయి నిద్రించుచున్నట్లున్నది ఆయింటికి రెండుమూడు కిటికీ లున్నవి వానికడ్డముగ చలువచేసిన రంగు గుడ్డలును కట్టి యుండిరి ఖురానులోనుండి చక్కని వాక్యములను చిత్రించిన చిత్రములు గోడలపై వ్రేలాడదీయబడి యుండెను వేరొక వైపు పెట్టెపై పెద్దఖురాను గ్రంథమున్నది శాస్త్రి కన్ను దెఱచిన వెంటనే యావృద్ధుడిట్లన్నాఁడు

"బేటా! గాయము నొప్పి కొంచెము తగ్గినదా చాల పెద్ద దెబ్బ తగిలినది పాపము"

అతని విచారణలో నెంతయో మృదుత్వ మున్నది మానవత్వ మున్నది తాను కుక్కలకు భయపడి పరువెత్తినపుడీమనుష్యుఁడు తన్ను రక్షించెనను కొనెను సత్యము గూడ నంతే శాస్త్రి భయముతో పెద్ద మసీదు వైపు బరువెత్తెను మౌల్వీ మహమ్మదుల్లా సాహేబు యింటి ముందు రాయి యడ్డు వచ్చి-పడి పోయినాడు కుక్కల శబ్దమును విని మహమ్మదుల్లా బయటికి వచ్చెను ఎవరో తమ యింటి ముందు తెలివి దప్పి పడినాఁడు నొసట-గాయము తగిలినది వీడెవ్వఁడు ఏజాతివాఁడు? అనుతర్కము మౌల్వీక గాబట్టు లేదు అతని హృదయము దయతోఁ దొణికిసలాడినది మౌల్వీ శాస్త్రిని గృహములోనికి గొంపోయి యౌషధోపచారము లొనరించెను తత్ఫలముగనే-శాస్త్రి కన్ను దెఱచినది అతఁడు కన్నులు దెఱచి నపుడా వృద్ధునకు గలిగిన సంతోష మింతంత గాదు దయామయుఁడైన అల్లా దయ వలన బ్రతికె నాడన్న

సంతోషమూతని కన్నులనిండ గన్పడుచున్నది" బేటా ఇప్పుడు నొప్పి యెట్లున్నది? రాత్రి యంతయు నొప్పితో బాధపడితివి? జ్వరముకూడ వచ్చినది ఆతడు శాస్త్రి శరీరమును దడివినాడు, నారాయణశాస్త్రి యేమో చెప్పదలంచెను కాని నాలుక యాడలేదు మాటలాడుటకు గింజుకొనుచున్న శాస్త్రి ముఖమునుమాచి మాల్వీ "ఆపరవర్దిగార్" అల్లాదయవలన యిప్పుడు జ్వరము నిలిచినది నిన్న నీవున్న స్థితినిబట్టి బ్రిదుకవనుకొన్నాను ముఖమునిండ రక్తము నిండుకొన్నది దానినిజూచి చాల భయపడినాను నీపై కనికరించి-లోనికి దెచ్చి యుపచరించితిని అల్లాదయ దొడ్డది నీవు బ్రదికితివి మాల్వీ సంతోషముతో బలికెను శాస్త్రి కామాటలు వినవచ్చుటయే లేదు ఆతని శరీరమలంతతో నీరసించి యుండెను ఆతడు మాల్వీ వైపు కృతజ్ఞతా పూర్వకముగ జూచినాడు కొంతసేపట్లే చూచి ప్రాణశక్తినంతయు నొక్క చోటికి తెచ్చుకొని యిట్లనెను "దాదా! మృత్యుముఖమునుండి తప్పించి నన్ను బ్రదికించినందుకు కృతజ్ఞుడను గాయముతో తెలివితప్పిన నన్ను బ్రదికించితిరి మిమ్ముమాచినచో-దయాహృదయులైన ముసల్మానులనిపించుచున్నది నేను బ్రాహ్మణుడను మిమ్ముమాచినపుడు నాతండ్రిని జూచుచున్నట్లున్నది మీవచనములు నా హృదయము నమృతస్నానము చేయించినట్లున్నవి మీరెవ్వరైనను-దీనదరిద్రులను రక్షించుటకు వచ్చిన మహాత్ములు మీ కరుణతో నేను బ్రదిక

నాను మీశిశువువంటి వాఁడను, మీ ఋణమెట్లు తీర్చవలెనో తెలియదు

"బేటా! యీ విషయమున నేను జేసినది స్వల్పము దేవుఁడేపని నాచేత జేయించినాడు వాఁడులేని చోటులేదు ఆతఁడు దయామయుఁడు మనమందరమును వాని సంతానము రక్తములో మునిగిన నిన్ను వదలిపెట్టినచో — నాపాపమునకు నిష్కృతి యుండదని తోచినది నేను దైవకింకరుఁడనై—వాని యిచ్ఛతో నిన్నిక్కడికి దెచ్చి యుపచారము నొనర్చితిని నే నొనర్చిన పని—ఒకమనుష్యుఁడింకొకనికి దీర్పవలసిన యల్ప కర్తవ్యము మాత్రమే దీనికొక గొప్పయుపకారమనుట దేనికి?"

"మీ యుపకారమును నేనీజన్మలో దీర్చుకొనలేను"

పై జన్మము వఱకును గాచికొనవలసిన పనిలేదు ఈ జన్మమున నే దీర్చికొంటివి నీవు నన్ను తండ్రిగా నెంచి 'దాదా' యని పిలిచితివి అప్పుడే నీవు ఋణవిముక్తుఁడవైనావు ఇక నీ విషయము యోచింపవలసిన పనిలేదు ఎక్కువగా మాటలాడి శ్రమపెట్టుకొనవలదు ఇప్పటింక మాటాడుట చాలును తక్కినది నీ వుపాహారమును ముగించిన తర్వాత మాటలాడుకొందాము"

మౌల్వీసాహేబు లోపలి గదివైపునకు తలద్రిప్పి "అయేషా" మన యతిథికి పాలు పండ్లు తీసికొనిరా! అని యన్నాడు

అయేషా ఇరువది వర్షముల కన్న ప్రాయమెక్కువ

యుండెను లజ్జామధురితముగ నావిడ నడచినది ఆమె యొక
త[illegible] పాలు పండ్లు పెట్టుకొని వచ్చి మాల్వి చేతికిచ్చి వెను
[illegible] 'శాస్త్రి' యామెను గమనించి నట్లు లేదు అతను
[illegible] మండెను

"ఓహో! నీవు చాల ఆకలియై యున్నది ఈపాలు పండ్లు
[illegible]" అన్నాడు

శాస్త్రి యాహార పదార్థములను బ్రక్కన బెట్టి యేదో
[illegible] కొను మండెను దానిని చూచి మాల్వి
[illegible] నిరాశ యయ్యెను

"[illegible]! నీవు హిందువవు, వారిలోను బ్రాహ్మణుడవు
[illegible] చేతినుండి పాలు పండ్లను గ్రహించుటట్లని
[illegible] పడు మన్నది ఉన్నది కాని, నన్ను "తండ్రీ!"
[illegible] నీవు చేయొసగిన పాలను పుచ్చుకొనుటకు
[illegible] పడను కోరెదను"

[illegible] ముఖమున నేదో బాధ గోచరించెను

"బాబా [illegible] యమృతమును నేను సంతోష
ము[illegible] మహమ్మదీయుడవని శంకించుట లేదు
[illegible] నాకుచింత లేదు నీవు నాపాలిట కన్న
[illegible]"

"[illegible] యోచించుచున్నావు?"

"[illegible] బాబా మొదటినుండి నీతో సత్యమును దాచుట
[illegible] పడుచున్న బాధను చూచి నా

యనుభవము జ్ఞాపకము వచ్చినది నన్ను—నావారైన హిందువులు—బ్రాహ్మణుడు పిచ్చివాడని తలచి హాస్యమాడిరి, వెళ్లగొట్టిరి నా వేషమును చూచి దొంగయని కొట్టవచ్చిరి గూఢచారియని బెదరిరి నాకు మంచినీరొసగుటకు వారంగీకరింపలేదు తినుటకు తిండిలేక ఉండుటకు చోటులేక పరదేశివలె తిరుగుచున్న నన్ను—భిన్నజాతివాడవైననీవు కన్న తండ్రివలె నాదరించితివి నావారే నన్ను తిరస్కరించినపుడు నీదయ నాపై శీతలవాయువువలె వీచినది ఈవిషయమునే యాలోచించుకొనుచున్నాను” శాస్త్రి కంఠము గద్గదమైనది

“బేటా! నామాటలు జాగ్రత్తగ వినుము హిందువులైనను, మహమ్మదీయులైనను మనమందరము భగవంతుని సంతానము నీవు హిందువైనంత మాత్రమున కష్టములోనున్ననీకు సహాయము చేయరాదని మాఖురాను చెప్పలేదు దీనులకు, దళితులకు కష్టములలో తోడ్పడుట మానుషధర్మము దీని నేమతధర్మమును తిరస్కరింపలేదు నీవు గాయముతో తెలివితప్పి పడినపుడు హిందువని నిన్ను నేను వదలినచో దయామయుడైన భగవంతుడు నన్ను క్షమించి యుండెడివాడు గాదు అల్లా దృష్టిలో మనమందరమతని సంతానమైనపుడు యీ చిన్న భావములను మనము కల్పించి ఒకరినొకరు దూషించుకొనుట శ్రేయస్కరముగాదు అజ్ఞానులు తమవారు పరులని, భేదబుద్ధిని గల్పించికొందురు జగద్రక్షకుడైన అల్లాకు మనమందర మొక్కటే”

ఈమాటలన్న యీ వృద్ధుడెందుకో నిట్టూర్చినాడు

"దాదా! ఎందుకు నిట్టూర్చుచున్నావు?"

"బేటా! నీదగ్గర సంకోచమేమున్నది? అల్లా యీ ధర్మమునకు నాజీవితమంతే యొరపిడి బెట్టుకొనవలసిన పరిస్థితిని దెచ్చి పెట్టినాడు, వాని పరీక్షకు దాళుదునో—లేదో చూడవలెను"

నారాయణశాస్త్రి ఆవిషయమేమని ప్రశ్నించబోవుచుండెను ఇంతలో బయటనుండి యొకయువకుడు ప్రవేశించెను వాడు సైనికవేషముతో నున్నాడు వయస్సు సుమారు ముప్పది వర్షములుండును వాడొక నిమేషము మంచమువైపు చూచెను ఏదో పలుకబోయెను అంతలో నేమయ్యెనో! మౌనముగ లోనికేగెను మౌలానాసాహేబు కుమారుని వాలకము గమనించి మరల శాస్త్రివైపు చూచెను మౌలానా వదనము—వాడియున్నది ఉత్పలశ్యామలమైన నిట్టూర్పొకటి వాని యెదదన్ని గడ్డకు వచ్చినది అది నాభినాళమునుండి వచ్చినటులుండెను

"దాదా! ఇప్పుడువచ్చిన యువకుడెవ్వడు?"

"వాడు నాకొడుకు ఉస్మాన్ సైన్యమున కొలువులో నున్నాడు కోటకావలి వానిపని రాత్రి పహారాను ముగించుకొని యింటికి వచ్చినాడు"

"ఉస్మాన్ ఖాన్ గుడ్డలు మార్చుకొని కాళ్లు చేతులు కడుగుకొనినాడు ఒకగుడ్డతో ముఖమును తుడుచుకొనినాడు

అతడు ముఖమును దుడుచుకొనుచు నేఁదండ్రి వైపు జూచెను ఆమాఘ్రుయు కించిత్కారిసముగ శాస్త్రి యెవను గ్రిమ్ము చుండెను

"దాదా! ఇతెడెవ్వరు, హిందువువలె నున్నాడు" వాని మాటలోని తిరస్కార ముద్ర కన్నులలోఁ గూడ వ్యక్తమైనది మౌలానా సాహుబు నకు నారాయణశాస్త్రి విషయమును విశదీకరించెను

వాడేమియు మాటాడ లేదు అక్కడే చాపపై కూర్చొని పాలు త్రాగినాడు వాని ముఖముపై ప్రతి దినము నున్న సంతోష ముద్ర నేడు లేదు ఆగంతుకుని విషయమున నేదో యతృప్తి వాని మనస్సు నాక్రమించినది ఈ భావమును గ్రహించి మౌలానా సాహెబు పలికెను

"బేటా! హిందువైననేమి? మహమ్మదీయులైననేమి? కష్టములతో బాధపడుచున్న వారందరొక్క జాతి మనచేతనైన సహాయమును జేయవలసినది ఇది అల్లాకు ప్రీతి"

"ఈయూరికితడు క్రొత్తవాడుగ నున్నాడు ఎక్కడ నుండి వచ్చినాడు?"

ఈమాటకు నారాయణశాస్త్రియే యుత్తర మిచ్చెను "అవును నేనీయూరికి క్రొత్త శృంగేరినుండి వచ్చినాను నా పేరు నారాయణశాస్త్రి"

"ఇక్కడ మీకెవ్వరును దెలిసినవారు లేరా? బ్రాహ్మణుల కంతయు ముప్పూట భోజనములు పంచుచున్న పూర్ణ

[illegible] త్రిముఖ్నదే అక్కడ మీవంటివారు ఆరునెలలున్నను [illegible] వుండవరు" ఉస్మాన్ యీమాటలనుచునే తనలో [illegible] వాడు మరల నారాయణశాస్త్రివైపు [illegible]రముగ చూచెను

"[illegible]డిక వచ్చిన దన్నముకొరకు గాదు ఒక మహా[illegible]—"

"అదెమో తెలిసికొనవచ్చునా?"

సుల్తానుగారిని దర్శించి — మావారికైన యన్యాయ[illegible]కైన మహారాష్ట్రులపై పగదీర్చుకొందమని [illegible]

[illegible] తండ్రి, కొడుకు లొక్కసారిగా నాశ్చర్య[illegible] శాస్త్రి జరిగిన కథనంతయు వారికి తెలిపెను

'[illegible] వాను పూర్ణయ్యగారు మీకు సాయము [illegible]? వారు బ్రాహ్మణులేకదా? ఆశ్చర్యము! ఈ బ్రా[illegible]లవిచిత్రమైనజాతి వారి మనస్సులలో నేముం[illegible]కె [illegible]" ఆమాటలని

"[illegible] వక్ ఖాన్‌తో మాటలాడి వత్తును [illegible] కేదో జబ్బువేసినది మూడుదినములనుండి గడ్డి [illegible] వానికాగుఱ్ఱము ప్రాణముతో సమా[illegible] మూడు దినములనుండి — కూడు, నీరు [illegible]! ఆ గుఱ్ఱమున కేమైనదో తెలిసికొని [illegible]" — [illegible] వాడు వెడలిపోయెను వాడు పోవు

వరకు వానిపైపే జూచుచున్న హాల్సీసాహేబు, చల్లగా శాస్త్రితో ననెను

"బేటా! నీవు మాఉస్మాన్ అన్నమాటలకు వేసరిక పడరాదు వాని మాటకొంచెము కఠినముగ నుండును వాని హృదయము మాత్రము మామసీదు వనములోని దిల్ కుష్ పువులంత మృదువైనది వానికి హిందువులపై ద్వేషము లేదు కాని పూర్ణయ్య గారన్నచో మావానికి గిట్టదు సుల్తాను గారి కండుమ ఏర్పడిన పరాజయముల కన్నిటికిని—పూర్ణయ్యయే కారణమని వాని భావము పొరపాటని దిద్దుట కెన్నియో సారులు ప్రయత్నించితిని నావాదము లన్నియు వాని ముందు న్వ్యర్థము లైనవి, ఎన్ని రీతుల జెప్పినను నమ్మడు వాడవివేకముతో నేమైన యన్నచో నీవు వేసరిక పడరాదు," చాలా నా క్షణ కాల మూగెను ఇంతలో కొంకుపై నాతనికి ప్రేమ తిరుముకొని వచ్చెను సంభాషణ యిల్లు మార్చెను

"అదిమావాని తప్పుగాదు వానికున్న సహవాసమట్టిది వాడు నాకొడుకే యయినను వానియాలోచనలే వేరు వాడు చెడ్డవాడని చెప్పలేను దురభిమాని యనలేము కాని వాడొక తీవ్రమతాభిమాని మాధర్మముపై వానికున్న యంధ భక్తి యితర మతములపై తిరస్కార దృష్టిని గల్గించినది మేమా విషయము నెన్నియోసారులు వాదించుకొన్నాము దిన ముల తరబడి పరస్పరము మాటాడుకొనుటయే లేదు నేను కాఫరుల స్నేహితుడనని వాని యూహ, వాని హిందూ

ద్వేషమును తలచుకొన్నచో నాకు భయమగును ఎదలో శూలము నాటినట్లగును కాని ఏమి చేయనగును? ఆదిలావర్ ఖానుని బోధనలు మావాని మనస్సున సూటిగ నాటుకొని పోవుచున్నవి వానిస్నేహముతో విడు రోజురోజు చెడుచున్నాడు వానిదారి నాదారి వేర్వేరని తెలియుచున్నది ఇదే అల్లా నాకు తెచ్చిన యగ్నిపరీక్ష"

"దిలావర్ ఖానెవరు?" నారాయణశాస్త్రి యడిగెను

"వాడుస్మాక బాల్యస్నేహితుడు వారిరువురి కొకటే ప్రాణమనుట తప్పుగాదు దిలావర్ ఖాన్ తండ్రి సైన్యములో దొడ్డసర్దార్ మావానికి కొలువిప్పించినవాడాతడే ఉస్మాన్ను తమయింటి యల్లునిగా జేసికొనవలెనని వాని యాశ చెల్లెలి పెండ్లియైన తర్వాత తాను వివాహము జేసికొందునని మా వాడన్నాడు మా "అయేషా"ను దిలావర్ ఖానున కివ్వవలెనని మావాని కోరిక అది నాకిష్టములేదు వాడు దుర్మార్గుడు ఈ విషయమును నేను తేల్చి చెప్పలేక ఆమె వివాహ ప్రస్తావన వచ్చుసరికి కాలయాపన చేయుచున్నాను అల్లాయిచ్ఛ యెట్లున్నదో ఎవరికి తెలియును"

ఆవృద్ధుని ముఖమున రక్తము మందగించినది అపరిచితుడైన తాను వృద్ధుని యంతరంగమును దాకు ప్రశ్న వేయుట తప్పయ్యెనని శాస్త్రి తలచెను.

"దాదా! నానుండి దోషమేమైన గల్గియున్న క్షమింపవలెను నేనాగంతుకుడను మీ కుటుంబవిషయముల నింత

లోతుగ విచారింపగూడదు తెలియకపొరపాటైనది "నారా యణశాస్త్రి తన విషాదమును వ్యక్తపరిచెను

"నీదోష మేమియును లేదు బేటా! నాకుమారుని వర్తనమును దలచికొన్నచో మనస్సునకు బాధగల్గినది ఒక ధర్మముపై యభిమానమున్నంత మాత్రమున నితర మతమును ద్వేషింప వలెనని యెవరు చెప్పినారు? మనము ఏ ధర్మమేల నిందింపవలెను? నేనెన్నడట్లు చేయలేదు కాని, నాయీధర్మమునకు నేడగ్ని పరీక్ష వచ్చినది దానిని నిల్పుకొన్నచో నా కుమారు నెదురింపవలెను వాడు చాల మొండివాడు నాకెక్కైక పుత్రుడు వానిపై నాకత్యంత ప్రేమ వానిని మెప్పింప వలెనన్నచో నాయభిప్రాయమును జంపికొనవలెను అది ఆత్మద్రోహము దానికన్నను నేను మరణించుట మంచిది ఈ సందిగ్ధావస్థలో నన్ను భగవంతుడే రక్షింపవలెను"

"దాదా! మీ యుదాత్త విచారములను విన్నచో నాకు శ్రీ సచ్చిదానంద భారతీస్వాములు జ్ఞాపకమునకు వచ్చుచున్నారు వారును సర్వధర్మములను సమాన దృష్టితో చూచుచు గౌరవించుచుండిరి సర్వధర్మ సమన్వయమునకై యత్నించు చుండిరి అంతటి యుదారులకు హిందువులవలననే యెంత బాధగల్గినది! వారి మఠమును దోచిరి దేవియాభరణములను దోచిరి కనపడిన స్త్రీని మానభంగ మొనర్చిరి ఛీ! ఛీ! ఏమి హిందూజాతి!"

"బిడ్డా! ప్రతి ధర్మమునను యిటువంటి దుర్మార్గులుం

డనే యుందురు వారికి స్వార్థ సాధనమే ప్రధాన ధర్మము దైవమును నమ్మినట్లుండి—నమ్మరు కొందరు నమ్మినను—మార్గ మెరుఁగరు కరుణాహీనులు వెఱ్ఱి యావేశమునకు లోఁబడి—కాలమును రక్తపంకిల మొనర్చి పోవుదురు వారి మాపు చాల సంకుచితము వర్తమానమున దమ కార్యములు సాధించుకొనుట వరకే వారి బుద్ధి పనిచేయును దాని కైన యుప మార్గములనే వారను సరింతురు ఒకా నొక మతమునకు—విధర్మలచే ఁగల్గిన యుపకారముల కంటె' యిట్టివారి చేగల్గు నపకారములే ఎక్కువ అట్టి వారిలో నాకుమారుడొక్కడగు నేమో యని నా దుఃఖము”

ఇంతలో నయేషా అక్కడకు వచ్చినది ఆమె ముఖము లజ్జావినమ్రమై ద్విగుణీకృత సౌందర్యముగ నుండెను

“దాదా! స్నానమునకు నీరు కాచినాను వారు స్నానము చేయుదురో ముఖము మాత్రము కడుగు కొందురో యడుగుడు”

మౌలానా సాహేబు బిడ్డవైపును, శాస్త్రి ముఖము వైపును మాపులు మార్చి మార్చి చూచెను

“దాదా! మీలు వృథాగా కష్ట మెందుకు నదిలో స్నానము చేతును”

“ఎలదు నీరు కాగినది ఇక్కడే స్నానము చేయుము నీవిచ్చుట చేనికిని సంకోచపడవలసినది లేదు ఇది మీయిల్లు

నీగాయము పూర్తిగ నయమై నీవు మరల మొదటి మనుష్యు డవగు వరకు తర్వాత నీయిష్టము వచ్చినన్ని దినములు మా యింటిలో నుండవచ్చును ఆవిడ నాబిడ్డ అయేషా" వృద్ధుడు సంతోషముతో నవ్వినాడు

అయేషా తండ్రిమాటలువిని నారాయణశాస్త్రి స్నానమునకు తయారుచేయుటకు పోయినది ఆమె కనుమరుగగు వరకు నావైపే జూచుచున్న మౌలానాసాహేబు యిట్లు పల్కెను

"బేటా! నాకు "ఉస్మాన్" ఒకకన్ను "అయేషా" ఒక కన్ను కాని వీరిరువురిలో నెంత వ్యత్యాస మున్నది! ఒకేతల్లి సంతానము కాని గుణస్వభావాదులలో వీరికి పోలికయే లేదు, ఒక్కొక్కసారి యీవిషయమును తలచినచో నాకే యాశ్చర్యమగును దయామయుడైన భగవంతుడు ఒకకంటి యొక్క కాంతిని మరియొక్క కంటికవ్వలేదు అను ఋవునను సృష్టిలో నెంత వైచిత్రియున్నది? ఉస్మాన్ వానితల్లిని బోలినాడు "అయేషా' నన్ను బోలినది"

"అయినచో నన్నా చెల్లెండ్ర కంతప్రీతి లేదన్నమాట"

"లేకేమి వారిరువురి ప్రకృతిలో నెంతభిన్నత యున్నదో, వారి ప్రేమలలో నంత యైక్యతగలదు చెల్లెలన్న నో నా కుమారునికి ప్రాణము ఆమె ముఖముపై నేదైన చింతచూచి నచో నాదినము వాడన్నమే దినడు చిఱునవ్వు పారాడినచో వానియానందమునకు మేరయే లేదు వారిర్వురి సౌహార్దమే

నా జీవనమున కూతురిని భగవంతుడు వీరిరువురిని చక్కగా రక్షించిన జాలును నేనింతకన్న వానినేమియు కోరుటలేదు”

ఈమాటలు పలికిన ‘మౌలానా’ యేదియో యోచించుచు కూర్చొనెను మరల నయేషావచ్చి పలిచినంత వరకాతని కెచ్చరికయే లేదు

౧౦

మౌలానాసాహేబు అయేషా చేయుచున్న యుపచారములచే నారాయణశాస్త్రికి జబ్బుకొంత గుణముగానున్నది, కాని యాతడు ముందటివలె లేచిపారాడుటకు మరికొన్ని దినములు గావలసి యున్నది మౌలానా నారాయణశాస్త్రిని కన్నకొడుకువలె జూచుకొనుచున్నారు అయేషాకు గూడ శాస్త్రిపైనేదో గొప్ప యాత్మీయత యుండెను ఇపుడామె ముఖముపై ముందటి సంకోచము లేదు ఇంటి కథలు మొదలుకొనినాటి రాష్ట్రీయ రాజకీయముల వరకును విమర్శించుకొనుచుండిరి వేదాంతము మొదలుకొని, పాకశాస్త్రము వరకును మాటలాడుకొనుచుండిరి ధర్మవిషయములు చర్చకు వచ్చినపుడు చాలును మౌలానాసాహేబుకు రెక్కలు మొలచుకొని వచ్చెడివి అతడు గంటలకొలది ధర్మోపన్యాసములో నగుచుండెను మాటలలో భోజనముకూడ కాబట్టదాయెను “అయేషా” భోజనముకు రమ్మనును అతడు లేవడు ఆమె శాస్త్రికి సైగచేయును అతడు మాటలు చాలించును అప్పటికిగాని మౌలానా లేవడు ఒక్కొక్కనాటి చర్చలలో నయేషా

పాల్గొనెడివి ఆవయస్సునకును—ఆమాటలకును సంబంధమే లేదు ఆమె తండ్రి యొద్ద నెన్నియో విషయములు విన్నది ఆమె వాదనము లప్పుడప్పుడు నారాయణశాస్త్రినే నిరుత్తరుని గావించెడివి

ఈమాటలనుజూచి మండి పడు వాడొక్కడే ఉస్మాన్ తండ్రి, చెప్పెను యెవరో కుల గోత్రములు తెలియని యొక కాఫర్‌తో చనువుగా మాటలాడుట సహింప రానిదయ్యెను ఈ సృష్టిలో తాను కల్తి లేని మహమ్మదీయుడు తండ్రి నని వాని గర్వమునకే తోడుపడినది అట్టి తన యింటికా హిందువు—అందులో బ్రాహ్మణుడుండుట—వానికి కంటకముగా నున్నది అందులో దాని చెల్లెలికింకను పెండ్లి కాలేదు నయిప్పటికేమను కొందురు? నారాయణశాస్త్రి తలపై పుండు కొంతమాగు వారింది మొదలు నాడాతని నింటి నుండి వెడలగొట్టుటకు శతథా ప్రయత్నించెను

“దాదా! మీ రీకాఫర్‌లను నమ్మరాదు అందులోను బ్రాహ్మణులు వీరిని దగ్గరకు చేర్చరాదు వీరితోనే టిప్పుసుల్తాను చెడెను ‘మైసూరుపులి’ యనిపించు కొన్న మాతని రెండు నాలుగు యుద్ధమున నోడెను ఒకసారి అంతే నామయ్య చేసిన యుపాయము సుల్తాను గారి పరాజయమునకు గారణము ఈనాటి తోషీఖానా కృష్ణరాయలు మన వీపున గత్తిపోటు పొడిచెను ఆముసలి గువ్వ—మహారాణి లక్ష్మమ్మకు వీరందరును గావలసిన వారు ఇంతేమైనను

మన సుల్తాను ఆ మైసూరు మహారాజని ప్రాణములతో నెందుకుండ నిచ్చినాడో తెలియదు నాకాజ్ఞ యొసఁగినచో నిమిషములపై నామెను పరలోకమున కంపె దను శత్రుశేషము నుపేక్షించుట మంచిది గాదు కాని యేమిచేయవచ్చును? సుల్తాను గొప్పయుదారుఁ డాతని యౌదార్యమే యింత చేటునకుఁ గారణము గడచిన యుద్ధమున టిప్పూ యోటమికిఁ గారణము పూర్ణయ్య అతడింగ్లీషువారితో లాలూచి పడినట్లున్నది ఇంతకును పూర్ణయ్య మంత్రిత్వము—మైసూరు రాజ్యమును నాశము చేయునని యే నాయనుమానము జనులు గూడ నామాటయే యనుచున్నారు ఈకష్టములతో సుల్తాను నల్లాయే కాపాడవలెను ఇట్టి పరిస్థితులలో మనము చాల జాగ్రత్తగ నుండవలెను మనము సుల్తానుగారి యన్నముతిని బ్రతుకుచున్నాము వారికి విద్రోహుల నుండియే కష్టమును రాకుండ మాపుకొనుట మన కర్తవ్యము ఇట్టి వంటిసమయమున మన మొక కాపరును దగ్గర చేర్చుకొన్నా మన్న విషయము బయటికి పొక్కినచో మనలను జనులేమందురో మీరూహించుచున్నట్లు లేదు"

"షాప్రి సాహేబునకు పిచ్చి పట్టినదని యందురు అంతేగదా!"

"అంతమాత్రముతో పోనివ్వరు మనబంధువులు మనలను బహిష్కరింతురు సులతానున కీవిషయము తెలిసినచో నాకొలువు పోవును మనము వీధిలో బడవలసి వచ్చును

అప్పుడు మనల నెవరు రక్షింతురు?

"అందరిని రక్షించు దేవుడే మనలను రక్షించును"

"ఈమాటలకేమిలె! రేపుమన 'అయేషా' నెవ్వరు పెండ్లి చేసికొందురు? మీ పచ్చికోసరము అయేషాను బలి పెట్ట దలచితిరా?"

"అయినచో నీవిప్పుడేమందువు"

"నారాయణశాస్త్రి మనయింటిలో నుండుట నాకిష్టము లేదు అతనిమూలమున మనకు కష్టములు వచ్చును జనులలో నీవాక్యములు వ్యాపించుటకు ముందే మనమాతనిని పంపివేయుట మంచిది"

"కానిమ్ము! అతనికారోగ్యము కుదురనిమ్ము తరువాత పంపించివేయు సంగతిని గూర్చి యాలోచింతము ఇప్పుడాతఁ డున్న స్థితిలో మనము పంపించివేసినచో మనుష్యులెవ్వరును దేవుడు మనలను మెచ్చడు"

"అట్లుకాదు ఇకనొక నాలుగు దినములు మాత్రము అంతలోపల మీరాతనిని పంపించి వేయవలెను లేకున్నచో నేనే బయటకు పోయెదను నిజముగా కోపము వచ్చినను సరే నన్ను దండించినను సరే ఈవిషయమున నేనెవ్వరిని లక్ష్యపెట్టను?"

ఈమాటలనుచునే వారక్కడనుండి వెడలిపోయిరి మౌలానా కేమి చేయుటకును పాలుపోక కూర్చొన్నాడు. ఈమాటలువిన్న నారాయణశాస్త్రి—

"దాదా! నాదొకకోర్కె యున్నది దయవేసి దానిని నెరవేర్చవలెను"

దీనముగ ప్రార్థించెను

"బిడ్డా? ఏమది"

"నాకొరకై మీ కుమారునితో మీరు వాదించకొనుట నాకిష్టములేదు నేను వెడలిపోవుటకనుజ్ఞయియ్యుడు ఏదో నాగతి యెట్లున్న నట్లేయగును అతడు మిమ్మాడువన్న మాటలు నేను వినలేను మీరు నాకొసర్చిన దానము మాత్రము యీ జన్మమున మరువలేను మూడుకాలములందును ధ్యానించుకొనుచుందును"

"ఏమను మన్నావు?"

"అవును దాదాజీ! సుఖసంతోషములు నిండిన మీ కుటుంబమునందు నేనొక యదృష్టమువలె ప్రవేశింపరాదు, తండ్రి, కొడుకు లయిష్టమునకు మూలముగారాదు మీరిదివరకు నాకుఁజేసిన యుపకారమే, నామూడుజన్మముల కృతజ్ఞతకు జాలును మీవంటి దేవతాపురుషుల యింటకాలిడి, యాతిథ్యమునుస్వీకరించి మీకు కళంకమును తెచ్చినచో దేవుడునన్ను మెచ్చడు నేనికపోయివచ్చెను సెలవిండు"

నారాయణశాస్త్రి లేచుటకుఁబ్రయత్నించెను కాని యాతనికాళ్ళలోను చేతులలోను నిలిచినబలములేదు అతడతి కష్టముతో లేచికూర్చొన్నాడు ఈశ్రమమోర్చి మాలానా సాహేబునకు గుండెబిగిసినట్లుండెను,

"బేటా! నీవు 'ఉస్మా—' అన్నమాటలకు చాల వెల యిచ్చుకొనుచున్నావు వానిని నీవు లెక్క చేయవలసినది లేదు ఈ యింటి యజమానిని నేను నాయిచ్ఛకు విరుద్ధముగ నిన్నెవరును బయటికి పంపలేరు అంతపనియైనచో నేనే యీ యింటినుండి వెడలి పోయెదను"

"నాకొరకై మీరు కుమారులతో ద్వేషము కట్టుకొనుటయా? ఇది యెంతమాత్రమును దగనపని"

"బేటా! ఉస్మానును మెప్పించుటకై నేను నీకాశ్రయ మొసగలేదు వాని స్నేహితుల మెప్పునకుగాదు సమాజములో గౌరవము వచ్చుననియుగాదు అల్లాకు సేవకుడనై యిట్లు చేసితిని నాయాత్మ చూపిన మార్గములో నడచుచున్నాను నాకర్తవ్యమునుండె నన్నడ్డగించుటకు ఎవ్వరికిని శక్తి లేదు అది వేరువిషయము అంతటి సమయము రాదు నీకు ఉస్మాన్ స్వభావము తెలియదు వానిమాట కొంచము కఠినముగా నుండును కాని మనస్సు చాల మృదువైనది దానికే మనము భయపడవలసిన పనిలేదు ప్రపంచమెవ్వరినిగాని నిందింపక వదలదు తప్పు చేయనివారిని గూడ నిందించును దానికి ఎక్కువ వెల యిచ్చుకొన్నచో మానవు డెకర్తవ్యమును నెరవేర్పలేడు ప్రపంచ మెప్పుడును ద్వైకవృత్తి అందులో నెన్నియో యభిరుచులు ఒకనికి మంచిదైనది, మరియొక్కనికి గాదు ఇట్లున్న బాగుండునని యొకడన్న—కాదిట్లుండవలెనని మరి యొకడనును లోకమున ననేకులు ధర్మభీరువులు కాని, ధర్మ

మును నమ్మినట్లు నటింతురు వారియీ స్థితియే నింతే "ఉస్మాన్" మాటలకు నీవు భయపడ దు వానివలెనే నీవు గూడ నాకుమారుడవు వాడు నాకడుపున బుట్టెను నీవు నాకభిమాన పుత్రుడవు కనుక నీవు నాసమ్మతిలేనిదె యిక్కడ నుండి కదిలుటకు వీలులేదు"

ఈమాటలకు నారాయణశాస్త్రి బదులు పలుకలేదు కాని ఉస్మాన్ మాటలు-ఆతనిని బాధింపక పోలేదు అప్పటి నుండి నారాయణశాస్త్రి 'ఆయేషా'తో మాటలాడు చున్నపుడు చాల హెచ్చరికతో నుండెడివాడు

ఆమె యొంటరిగ నున్నపుడాతడు మాటలాడుటయె లేదు మౌలానా హెబుతో మాత్రము మనసు విప్పి మాటాడు చుండెను అతనింటవెనవుకు నారాయణశాస్త్రి కోటికె తాళము కాని యిల్లు ను నారాయణశాస్త్రి ఆయేషా వీరి గుము-ఏదోయొక యవిదితమైన మానసిక సంబంధము యెదిగి కొని పోవుచున్నది తండ్రిగారి ఎత్తాందములకు వారుసుడై నశాస్త్రిని, ఆమెయెంతో గౌరవము తో - అభిమానముతో జూచుచుండెను సమయము మానుకొలదియు నారాయణశాస్త్రి కారోగ్య మెక్కువచ్చుచుండెను తాను బోవుదునని మాతడన్నపుడంతయు మౌలానా, ఆయేషాల హృదయములో నేదో మోహబంధ మాకర్షించుచుండెను వాతావరణము గూడ నట్లేయుండెడిది

"ఉస్మాన్" . . రాత్రివేళలందు ఒక్క నిమెషము

గనుమూయుచు సులతాను రాజ్యరక్ష యంతయు దనచేతి లో నున్నట్లు వానిభావన పగలంతయు నింటిలో నిద్రించును సాయంకాలములలో స్నేహితులతోడి సంభాషణలు ఇది వాని దినచర్య మౌలానా తనపనికొరకు బయటికి వెళ్లివచ్చెడి వాడు మధ్యాహ్నమునకు తిరిగివచ్చును సాయంకాలము పెద్దమసీదునకు బోయినచో రాత్రి యెనిమిది గంటలవరకును ప్రార్థన చేసెడివాడు అప్పుడు నారాయణశాస్త్రి అయేషా యిద్దరే యింటిలో నుండెడివారు శాస్త్రి ఏదో పని మిష పెట్టి బయటికి బోవును మౌలానా యింటికివచ్చుసరికి ఆతడను వచ్చుచుండెను కాని యొకేరీతిగ నుండుటలేదు ఒక్కొక్క దినమున శరీర మనారోగ్యముగ నుండును అప్పుడాతడు విధిలేక యింటిలోనుండెడువాడు అప్పుడాతనికి "అయేషా" ప్రియ సాన్నిధ్యమున మాటలు, కథలు లభ్యమగును అట్టి సమయములలో అయేషా ముసల్మాను స్త్రీయైనను ఆమె ఎంతయో యందగత్తెయని గుణశాలియని నారాయణశాస్త్రి తలపోసెడి వాడు

"అయేషా"ను చూచినపుడు నారాయణశాస్త్రికి గత కాల స్మృతియొకటి పునరంకురితమగును అయేషా మాటలు పరివర్తన తన 'భారతి'ని జ్ఞాపకమునకు దెచ్చుచుండెడివి ఆమె బ్రతికున్నచో యౌవనము వచ్చినచో నామెగూడ నట్లే యుండెడిది అయేషాకిపుడు బాల్యము గడచినది యౌవనము కన్నులయందు, గల్లములందు—పెదవులయందు వక్షస్సునందు

గర్భితముగా దాంగియుండెను. బాల్యమున నామెకన్ను
లు నేరుగా మాటాడెడివి. ఇప్పుడవి వక్రోక్తిని నేర్చుకొన్నవి.
మాచుచుండగనే ముఖము వినయమునకొక యందమును సంత
రించి కొనుచుండెను. అదే చిరునవ్వు, అవే ముంగురులు, అవే
మితభాషణములు, మితమైన ప్రసన్నము. భారతి 'అయేషా'
వీరిద్దరి నొకే మూసపట్టులతో బ్రహ్మదేవుడు సృజించెనని
నారాయణశాస్త్రి తలచెను. "అయేషా" మాటలాడినపుడు,
మాచినపుడు, ఆమె ప్రేమసహవాసము తనకు లభించినపుడు—
అంతకుముందు నివురుగప్పిన నిప్పువలెనున్న భారతి స్మృతి
మరల వాని హృదయములో మెలవేసెడిది. ఆ మధుర స్వప్న
ములను తలచుకొని వాడు దుఃఖించుచుండెను. ఆగడచిన
కలల నొక్కొక్కటిని భావించుకొని క్రుంగిపోయెడి వాడు.
అప్పుడప్పుడు నిద్రలో "భారతీ" యని కలవరించు కొను స్థితికి
వచ్చినది వాని భావన.

ఒకనాడు "మౌలానా" నారాయణశాస్త్రితో మాటా
డుచు "బిడ్డా! భారతి యెవరు? ఆమె యొక దేవతయా? మీ
హిందువులలో ననేక దేవతలున్నారు. ఎందుకా మాటను
మాటిమాటికి కలవరింతువు? అని యడిగెను. శాస్త్రి తలవంచు
కొని యిట్లనెను.

"దాదా! తండ్రివలెనన్ను పెంచిన మీయెదుట నా
రహస్యమును విప్పి చెప్పుటకు సంకోచమెందుకు? అది నా
బ్రతుకునకు భాగ్యదేవత పేరు. అంతటి దేవిని పొంది నిర్గతికు

డుగ బ్రతికేయుండు దురదృష్ట వంతుడను నేను ”

భారతితో తనకు వివాహమైనది మొదలు ఆమె యదృశ్యమైనంతవఱకు శాస్త్రి దాదాఁక వినిపించెను

దాదా! ఆమెను గురించి ఇప్పటికేమియు దెలియదు బ్రదికినదో! మరణించినదో! ఆమె జీవించియుందునేమోయని సందేహము వచ్చెను కాని యామె బ్రతికియుండినచో- నేదో యొకరికోగా వర్తమానము నాకంది యుండెడిది భారతి బ్రతికి యున్నదను నాశ నాకు లేదు శత్రువులకు జిక్కి మరణించి యుండునని నాయనుమానము ఈసమాచారము స్థాపకమునకు వచ్చినచో బ్రదుకుపై అసహ్యము వేయును అది బ్రదుకుట చెడుమిగులు మన్నట్లు భావింతును,”

“బిడ్డా! నీదుఃఖమును నేనర్థము చేసికొన్నాను మన జీవితమున నిట్టి యగ్ని పరీక్షయు తప్పవు దైవము పరీక్షించుట కట్టి సన్నివేశములు గల్పించును ఇట్టి సమయములందే మనము ధైర్యముగ నుండవలెను హతాశులము గారాదు, గడచి పోయిన దానిని గూర్చి తలంపక రాబోవు దాని కెదురు చూచుటయే కర్తవ్యము భయపడిన లాభము లేదు

తన జీవితమున నడచిన యనేక సన్నివేశములను ‘మౌలానా’ యుదాహరించెను

నిజము దాదా! గడచిన సుఖములను గూర్చి తలపోసిన చో బ్రయోజనము లేదు కాని-యీజన్మమున భారతిని నేనెట్లు మఱతును మరచుటకు నశ్యమగునా!“అతడు మఱల నేడ్చుట

కారంభించినాఁడు

"బేటా! అన్ని రోగములకు కాలము దివ్యౌషధము అది మాయింపని గాయము లేదు, మఱచి పోనివ్వని సన్నివేశము లేదు జీవితమొక యనుభవముల సంపుటి మనుష్యుఁడనేక గుణ పాఠములను జీవితములో నేర్చుకొనును ఇందుకు తల్లి వంటిది కష్టసుఖముల నొసఁగి యది మనలో మానవత్వము ను జనింపఁజేయును జీవిత మొసఁగిన వానిని చిరునవ్వుతో గ్రహించిన నాడే జీవితమున కర్థము ఇదియే సౌఖ్యమునకు దారి ఒకదానిని గూర్చి నిరంతము దుఃఖించుచున్నచో-బ్రయోజనమే మున్నది చేతనున్న వర్తమానమును గూడ బాడు చేసికొందుము అదిమంచి పద్ధతిగాదు"

"దాదా! హృదయమున దీవ్రముగ జిచ్చు రేగినది మరి శాంతి యెట్లుదొరుకును?"

"దొరకింపకొనవలెను లోపలిచిచ్చును బలవంతముగ నార్పవలెను అప్పుడే మనస్సునకు నెమ్మది నీకింకను చిన్న వయస్సు జీవితము మహాత్త్వాకాంక్ష యున్నది గడచినది మరచి నూతన జీవితమున నడుగుపెట్టవలెను నీకు దగిన మరియొక కన్య దొరకవచ్చును మేఘములు కమ్మిన జీవితాకాశమున మరొక మెఱుపు మెఱువవచ్చును"

"దాదా! యీమాట యనుట సులభము జరుగుట మాత్రము కష్టము భారతిని మఱచి వేరొక్కరిని పెండ్లాడినచో-నామె కన్యాయము చేసినట్లుకాదా!" ఈ మాటకు

మహాలానా నవ్వెను

"బిడ్డా! నీవింకను బ్రదుకునకుఁ గన్ను దెరచుచున్న శిశువువు. జ్ఞాపకము క్షణభంగురమనుట నీవు గమనించినట్లు లేదు. అది గాఢముగఁ బెరుగును మఱలఁ దఱుగును గాయమెల్లప్పటికిని పచ్చిపుండుగా నుండదుగదా! దానినొప్పి క్రమక్రమముగా తగ్గిపోవును. భగవంతుఁడు మానవునకొసఁగిన గొప్పవరము మఱపు. నీవింకను విరహాముతో బాధపడుచున్నావు. నామాటలలోని సత్యము నీకిప్పుడే తోఁచదు. కాని—కాలముగడచుకొలఁదియు నీవు కూడ నందరివలెనే భారతీదేవిని మఱచి—బ్రతుకవలసివచ్చును. అంతవఱకును నీమనస్సు పక్వమగు వఱకును—శాంతి మెదలాడుచుండును. తరువాత నామె యొక సుఖమయస్మృతిగ గడచిన యొక మజిలి"

దాదాపు ఆ విషయము నక్కడకు ముగించినాఁడు, విరహియైన నారాయణశాస్త్రి మనసులో "అయేషా" తలంకరి మెఱుపువలె మెఱసినది. ఆమెగుణములు చూచిన శాస్త్రి తాను బ్రాహ్మణుఁడు ఆమె మహమ్మదీయురాలను సత్యమును గూడ మఱచి యామెలో లీనముగా జొచ్చెను. తనకు తెలియకనే యామెకు దనమనస్సున స్థానమిచ్చికొన్నాఁడు. ఇప్పుడాతని యాలోచనలు మరియొక దిక్కును బట్టుకొని పాఱుచున్నవి. తన హృదయమున స్థానమిచ్చుకొన్న సంగతి అయేషాకు దెలియునా? తెలిసినచో నామె ప్రతిక్రియయేదీ? "అయేషా" మాత్రము విషయము లెల్లను తెలియనిదాని

ఎలె యెప్పటివలెనే యీతనికి సేవలొనర్చుచుండెను. ఆతని విషయము నాగావధానశాస్త్రి కొక సమస్యయైనది. బహుశా తన ప్రతీకారమునకు పాత్రుడగానని తెలచునేమో! తన కరుణ కథను విని—సానుభూతిచూపించినను తాను విశ్వాసహీనుడన్న విషయము తలచి మౌనమువహించినదా యేమి? ఏవిషయ మును నాకికి స్పష్టముగ తెలియలేదు ఆమె ధ్యానము వనిక మేఘాంతరితమైన చంద్రరేఖవలెనున్నది నవకిసలయా చ్ఛాదితమైన పూగుత్తివలె నున్నది గాలివీచినపుడా దృశ్య ము తళుక్కున మెఱయును అంతలో నంతరితమగును ఈమె హృదయమును గనుగొనుట యెట్లు? యాని యాలోచన యిదియే యయ్యెను దాని పరిణామము శరీరమున గనపడినది మఱల వాడు నానాటికి దీసికట్టయి పోవుచున్నాడు

మాధవానందుని స్థితినిజూచి యధైర్యమయ్యెను ఏదో తనకు తెలియరాని చింతతో నాగావధానశాస్త్రి బాధపడు చున్నాడని యతడు పసికట్టెను అతని మనోవ్యథ యిట్టిదని తెలియుటకు మార్గమేది? ఒకదినము వాతడు శాస్త్రిని ప్రశ్నించినాడు

"బాబూ! ఏదేదియో తలపెట్టుకొని గాఢముగ దుఃఖించు చున్నావు నీయారోగ్యము నానాటికి క్షీణించి పోవుచున్నది ఆచింత ఏమిటో చెప్పరాదా!"

"దాదా! కన్నతండ్రివలె నిమించి నన్ను పెంచితివి నీవద్ద దాచుకొను విషయమేదియు లేదు నానుండి విధాన మనశ్శాంతి దూరమగుచున్నది ఈయూరికి నేను వచ్చినపని చేయు అది

నెరవేర్చలేదు ఈ రోగము దాపురించినది మీరాశాస్త్రియు మొసఁగితిరి అందులకు మీకు గలిగిన ఫలము యింతేగా ఎల జకీ ఈపరిణామము లెందుకాయని యాలోచించుచున్నాను' నారాయణశాస్త్రి బరువుగా నిట్టూర్చెను

"ఇందుకా నీచింత! ఇ ల చిన్న విషయము ఇట్టి యల్ప విచారములనన్నిటిని పెద్దచేసికొని శరీరారోగ్యమును జెడఁగొట్టుకొనకుము నీవలన మాకేమియు కష్టముగలుగుట లేదు ఇది నీయిల్లేయనుకొనుము నీవిట్టుల దేనికని సంకోచ పడనవసరములేదు నీవు వచ్చినపని కూడ తొందరలో సఫల మగునను నాశ నాకున్నది నాకొక స్నేహితుఁడున్నాఁడు అతని పేరు హబిబుల్లా అతను సుల్తానుగారికడ గొప్పయుద్యో గములో నున్నాఁడు అతనిమూలము శ్రీ టిప్పుగారి దర్శ నము చేయింతును కాని, అసలికన్నను నీ ఆరోగ్యము ముఖ్యమైన విషయము శరీరము భగవంతుని నివాసరథ ము వంటిది అది బలహీనమైనచో నీ కార్యమును సాధింప లేవు కనుక జాగ్రత్తగా నిశరీరమును కాపాడుకొమ్ము తక్కిన ఏర్పాటులు నేను జూచికొందును"

ఈమాటలు విశ్వాసపూర్వకముగ చాదా యున్నాఁడు నారాయణశాస్త్రి ముఖమునఁ గొంత కళ వచ్చినది ఆముఖ మును గమనించిన మాల నా సంతోషమే సంతోషము అతడు దనపనిపై వెడలిపోవుచు బిడ్డతో నిట్లన్నాఁడు

అమ్మాయీ! యీనాడు ఉన్నావే కొంతయాలస్య

ముగా వచ్చును శాస్త్రీ కాకలిస్తియైనచో గాచికొన నవసరము లేదు, నేనును తొందరగా వత్తును"

శాస్త్రీ మరల నాలోచనా ధీనుడయ్యెను సుల్తానుదర్శన ... తనయాలోచనలలోని యొక భాగమే,మరొక్క-చింత యతని బాధించుచున్నది

"ఆయేషా" వదనమున మాత్రము చిఱునవ్వు చిత్తడి పోయినది

ఆమె చాలదినములనుండి యెదురుచూచుచున్నసదవ కాశమిప్పుడు, శాస్త్రీ నేకాంతముగా జూచి-తనహృదయ భావములాతనితో జెప్పవలెనని యామెకోరిక కాని-దానుమహా [illegible] ఆతండు బ్రాహ్మణుడు ఈవిషయముజ్ఞాపకము నకికి-ఎదోసంకోచ మడ్డువచ్చుచుండెను ఎట్లయినను-తాహృదయమును బయటబెట్టుటకు నేడొక సన్నివేశ మేర్పడి నది

ఆమెకూడ దనకుఁదెలియకయే శాస్త్రీకి, దనమనస్సున [illegible] దయనీయమైన యాతనికథను-విని-తొలుత సానుభూతి కలిగెను ప్రీతికరములైన మాటలు-ఆతనిపవిత్రవర్తన ము క్రమముగా దాను నతని అనురాగముగా మార్చివేసినది కాని యీ భావమును బయటిక ప్రకటించుటకు నామెకు ధైర్య ము లేదు మొదటిది తన యజ్ఞానము భయము, రెండ వది తాము భిన్న జాతికి జెందినవారమన్న సంకోచము మరి తనప్రేమ యీ జన్మమున సఫలమగునా! దానికి తన తండ్రి,

అన్ని సమాజము సమ్మతించునా! నారాయణశాస్త్రి మనస్సులో నేభావమున్నదో! ఆమె యాతని చూపులను గమనించును అవి యొకప్పుడు దనపై ననురాగమును వెలార్చును ఆయింతలో మ్లానములగును వానికారణము శృంగారి కథ జ్ఞాపకమునకు వచ్చును లేక భ్రాంతి తలంపున మెదలును "అయేషా" స్థితి—

"అయేషా" తండ్రి నిజమైన యిస్లాము మతస్థుడు మహమ్మదీయులలో నాతనికి మంచిపేరుండెను ఆయూరిలో చాలమంది యాతని మాటను మన్నించుచుండిరి "అయేషా" అతని ఏకైక పుత్రిక చిన్ననాడే యామె తల్లి గతించెను తండ్రియే యామెను దల్లివలె బెంచినాడు ఆమెనతడు దన యెదపైననే పెంచెను ఆమె వానికి సర్వస్వమును ఉస్మాన్ అతని ఏకైక పుత్రుడు ఇద్దరాతని రెండుకన్నులు కుమారునిలో నాతడు భగవంతుని గాంభీర్యమును గాంచెను అయేషా పరాత్పరుని కరుణకు ప్రతీకము అతని ముఖర మందహాసము తనయింటి నాతడు రెండు దీపములతో వెల్గించికొనెను ఆసంతానమొక తల్లిబిడ్డలు కాని వారిగుణములలో నెంత భేదమున్నది? ఎందుకుండదు? దైవసృష్టియె విచిత్రమైనది! వైచిత్రియె వాని ప్రధాన లక్షణము దాదా సమర్థించికొనెడివాడు,

ఉస్మాన్ హరవాది కఠినముగ మాటలాడును అయేషా మృదుత్వమునకు గోమలత్వమునకు ప్రతిరూపు

— — తన ధర్మము నంధముగ (జేమించును దురభిమానము … చెక్కని … యేషా కితర ధర్మములపై నానుభూతి …ది అన్న వ్యవహారం చతురుడు అయేషా ముగ్ధ, వీరి … నాకయెడ … బంధము తండ్రి వారికాతండ్రిపై … అనురాగము అన్నాచెల్లెండ్రను—పరస్పరము … భావ …ముంచెను ఒకరికొరకై మరియొకరెం … త్యాగమునకైనను సిద్ధపడుచుండిరి

…యేషా సచ్ఛీలత్వమును జూచి ఉ…న్ ఆమెనొక …కొంది లెక్క…నన మహా…

“నీవు హరిణా” వని … జవాబు … చెను

… కష్టము … మొదలైన … తాక ‘అయెషా’ … తెలియదు … సంబంధము … ఆమె … వారి …

… హాయో…ము వచ్చినది తన … చెక్కడము … శీలములకు … మరియొక … “దాదా” … ‘ఉ…’ … కాలెను దిలావర్ ఖానునకచ్చి పెండ్లి … తన … బాంధవ్యము స్థిరముగ

- -

కునని "ఉస్మాన్" కోరిక కాని "దిలావర్" పై నయేషా
యుండేదు ఈవిషయమామె తనతండ్రితో రహస్యముగ
పెను కుమార్తె కిష్టములేదని తెలియునుగనుక — తండ్రి
ఎవా తోడి సంబంధమునకు సిద్ధపడలేదు ఒకనాడుస్మాన్
లితో దిలావర్ విషయమును ప్రస్తావించెను వానినిగూర్చి
మేమియో బొగడెను కాని యామె యుత్సుకతను ప్రద
ేదు ఆమెను నిర్బంధించు కారిన్యముగాని, ధైర్యము
, "ఉస్మా"నునకు లేదు వాడేమో సమయము వచ్చిన
ంతెయు వసమిత్రుని బొగడుచునే యుండెను వాడా
ఎరివర్తనమును కెదురు చూచుచున్నాడు ఇట్టి స్థితిలో
ాయణశాస్త్రి "అయేషా" హృదయము తొంగిచూచె
ఆమె కొంపరపడు స్వభావముగలదిగాదు ాలదినము
ం నిమ్మళముగ యోచించెను దిలావర్ ఖాను, శాస్త్రి,
వురి నామె హృదయమును తక్కెడలోనుంచి పలుమారు
సుకొన్నది, ఏ గుణమున జూచినను శాస్త్రితో దిలావరు
ోలికలేకుండెను శాస్త్రిని వివాహమాడిచో తాను
ుసుమనన్న నర్ధారణకామెవచ్చినది ఆమె హృదయము
ెన సర్వస్వమాతని కర్పించెను అతని యభిప్రాయమును
ెనుటకామె యాతురపడుచుండెను ఈ విషయమామె
ానుటెట్లు? నారాయణశాస్త్రితో నామె తనయభి
ముమును బహిర్గావింప వచ్చునా? అతడేమనుకొనునో!
ుద్యారివి వేలువేలు ధర్మములుగదా! తన తండ్రి తమ

వివాహమునకు సమ్మతింప వచ్చును అన్న సమ్మతింపకు అతని నొప్పించ టెట్లు? తమ యెదుట సమాజము పెద్దరాకాసి వలె నోరు తెరచికొని యున్నది దానిని ధ్వస్తపఱచు టెట్లు ఈ యాలోచనలతో నామె సతమతమై పోవు చున్నది ఆమెకు పరిష్కార మార్గము స్ఫురించుటలేదు

తండ్రి చెప్పినట్లు నారాయణశాస్త్రికి అయేషా భోజనము తెచ్చిపెట్టి వెడలిపోయినది కాని యాతడు దానిని ముట్టలేదు ఏదో యాలోచించుకొను చున్నాడు దానిని గమనించి అయేషా "భోజనము చల్లగా నైపోవును తామేదో యాలోచనలో మునిగినారు" ఆమె తిన్నగా నవ్వినది,

ఆ మందహాసము నానుభూతితో చేతోహారిగానుండెను

"అదిగాదు అయేషా! ఎన్నిదినములు మిమ్మిట్లు బాధించుటయని యాలోచన"

"మీరాతో మేమే బాధననుభవించుచున్నాము మీరు మాకు బాధయనుకొను చున్నది మా పాలిట సుఖముగా నున్నది" మరలనదే మందహాసము

"ఎట్లు"

"సరే కాని – ఆ గౌరవనిష్ఠులైన బ్రాహ్మణులు – మా యింట భుజించి కులము చెడిపోలేదా!"

"అంతేగదా! నారాయణశాస్త్రిగూడ నవ్వెను అది అర్థరహితమైన నవ్వు కొంతకాలము మౌనముగ నుండి మరల నిట్లనెను

"ఏనాడుమాహిందువులైన మహారాష్ట్రులుతమగురుపీఠముపై దాడివెడలి స్వామినవమానించి—తమవారేయైనహిందువులపైన నే యమానుషముగ నత్యాచారముల నడిపిరో—నాకే నామతాభిమానము దూదిపింజవలె నెగిరిపోయెను లోకములోని యేయుద్ధములకును ధర్మశ్రద్ధ కారణముగాదనియు స్వార్థమువారి దైవమనియు దెల్సికొన్నాను నాకేనాఁడేమతముపైనను అభిమానములేదు నేనీనాడు నమ్ముధర్మమొక్కటే, అదిమానవధర్మము విశాలసృష్టిలోని మానవకోటియంతయు ఏనవారని తెలిసికొను మానవధర్మము తక్కినవాగ్జాలకథ తెలుసా? ఈభావముకల్గివచ్చినాటి—మతము మొదలగునావర్ణములన్నియు—నపకారకములన్న తలపేనాడు నాహృదయమున తిష్ఠవేసికొన్నది ఈసముద్రముల కావలమనుష్యులున్నారో లేదో నేనెఱుగను ఉన్నచో వారేజాతీయులోనా కెఱుగదు ఒకవేళ ఈజన్మమున వారినిజూచుట దటస్థించినచో వారితోగాఢాలింగనముపొత్తుగలిపి భుజించటయే నేనాశించున్నావము ఇంకనీహిందూముస్లిం భేదములేమున్నవి ఈమహాధర్మమును బోధించిన వారు మీతండ్రిగారు అతడుతలవంచెను

"మీజీవితమున జాలకష్టములు పడినట్లున్నది మీరిక్కడికివచ్చినప్పటినుండియు మీపైనాకెందుకో విపరీతమైనసానుభూతి, కాని—నాసానుభూతితో మీకేమియు ప్రయోజనము లేదు నేనీజీవితమున మీవలెనే నిర్భాగ్యురాలను"

"అయేషా నీవు నిర్భాగ్యురాలవు గావు నావంటి వానికి స్ఫూర్తివి"

నేనంతటి భాగ్య శాలినా! ఆమె నారాయణశాస్త్రి ముఖము వైపు జూచినది

"ఎందుకు కాదు ఇంకను సందేహమా?"

"మీమాటలలోని యభిప్రాయము నేనెన్నడో గను గొన్నాను, నాకు భారతి కున్న యోగ్యత లేదు కాని యొక యాశ మాత్రమున్నది నాసేవ మీకిష్టమైనచో—నేనొక చంద్రబింబముగ బ్రకాశింప లేకున్నను చిన్న నక్షత్రము వలె"

"అయినచో నీవింతగాఢముగనన్ను ప్రేమించుచున్నా వన్నమాట" నారాయణశాస్త్రి హాస్యముగా నడిగెను"

ఈమాటకయేషా మౌనముగ నవ్వినది ఆమె తలవంచు కొని నేలవైపు జూచుచుండెను శాస్త్రియె పలుకరించెను

"అయేషా! ఎందుకీచింత"

"మనప్రేమ కైలాసము నరకముగా మారిపోవునేమో"

"మనము మానవ ధర్మముయొక్క విశాల ఛత్రము క్రింద నొక్కటైన ప్రేమికులము లోక సంఘ దృష్టులలో భిన్న ధర్మములకు జెందిన వారము ఈ విభిన్నతను మనము మఱచినను ప్రపంచము మరువదు"

మనసంబంధమునకు మీతండ్రి, అన్న సమ్మతించినచో లోకపు గొడవయె నాకక్కఱలేదు నీవు నాదానివైనచో

అనంతత్యాగము నాకొక క్రీడామాత్రము"

"మా తండ్రిగారి విషయ మెట్లున్నను-మాఅన్న అంగీక
రించునన్న ధైర్యము నాకులేదు"

"ఎందుకు?"

"అతని కిస్లాము ధర్మముపై గురిశ్రద్ధ, వానిధర్మాభి
మానము, ధర్మశ్రద్ధ, యీ వివాహమునకు సమ్మతింపవు
వాడు జీవించియుండువఱకు నేనొక సనాతన హిందువును
వరించుటకు సాధ్యముగాదు వాని ప్రాణము బోయినను దీని
కంగీకరింపడు నాకు తెలియును"

"అయినచో నీసమస్యకు బరిహారమే లేదా!"

"ఉన్నది కాని అది సాధ్యముకాదని నాయాలోచన"

"ఏమి? మతము మార్చుకొనుటనా"

"అవును"

"నీకొఱకై నేను మహమ్మదీయుడనగుటకు సిద్ధముగ
నున్నాను ఆచింత నీకక్కఱలేదు నీవు నాదానివైనచో సప్త
సాగరములనైన దాటివత్తును"

"ఆయవసరము వచ్చినప్పుడా యగ్నిపరీక్ష మనయిద్దరి
సంబంధము-భగవత్సమ్మతిమో గాదో నిర్ణయించుశక్తియు
నాకులేదు ఒక్కటిమాత్రము సత్యము నాకీవిషయమున
స్వాతంత్ర్యములేదు నా హృదయములోని ప్రణయమిట్లే
యింకి పోవలసినదే నానుండి మీకేయగ్నిపరీక్ష సంభవించి
నను నాహృదయమును గాల్చివేయును భగవంతునకు నే

నా ప్రార్థన యొక్కటే "అల్లా! ఇకమీదనైనను యీ
[illegible]ని జీవితమున క్రొత్త బాధలను సృష్టింపక శాంతినిమ్ము"

ఇంతలో ఉస్మాన్ లోనికివచ్చిన చప్పుడైనది అలికిడి
తోచినదే తడవు అయేషా చరచర వంటయింటిలోనికి నడచి
[illegible] శాస్త్రి నిదురించువానివలె నటించెను అప్పుడే నిద్ర
మేల్కొన్నట్లు—

"ఉస్మాన్‌గారూ! మీరు వచ్చినది తెలియనేలేదు"
[illegible]స్మాన్ ఆమాట కుత్తరమివ్వనేలేదు తిరస్కార పూర్వక
[illegible] శాస్త్రిపైపు జూచెను

"అయేషా! నాయనగారేరీ!" వాడు నిలుచున్న చోటు
[illegible]నే గర్జించెను

"వారు మసీదుకు వెళ్లిరి"

"యింటిలో నిన్నొక్కదానినే వదిలి వెళ్లినారా?" ఈ
మాటల [illegible] హాస్యమున్నది దానికామె బదులివ్వలేదు

"[illegible] వయస్సు వచ్చినను లోకము[illegible]ముగా లేదు
[illegible] బుద్ధి బాల్యమందేయున్నది
[illegible]ని నెవరో యొక మహాత్ముని వలె గౌరవిం
[illegible] మా నాదాకు వ్యవహార జ్ఞానము సున్న ఈసారి
[illegible] వచ్చిన నీవిషయమును స్పష్టముగ దెల్పి
[illegible] ఇట్టియనాచారములు సహింపలేను
[illegible] చేయుచున్నచో నేనే యిల్లువదలి
[illegible] ముఖమొక పెనము వలెనున్నది బట్టలైనను

మార్చుకొనక వాడట్లే చదికిల బడెను

"అన్నా! వంటయైనది వడ్డింతునా?"

"నీభోజన మెవరికి గావలెను ఈకాఫరు కొరకు అన్న సత్రిమేర్పాటు చేయండి వీడు భోజనము చేసిన యింటిలో నేను భుజింపను 'ఈమాటకు' అయేషా ఉత్తర మివ్వ లేదు కండ్ల నీరు గ్రుక్కు కొని వంటింటి లోనికి పోయినది

అంతలో మౌలానా సాహెబు యింటిలో బ్రవేశించుటతో పరిస్థితి కొంచెము శాంతించినది 'దాదా కుమారుని వైపు జూచెను, అతని ముఖము కోపరంజిత మైనది వెంటనే శాస్త్రి ముఖమును జూచెను

"బేటా! ఉస్మాన్!" వచ్చినావా! అని యనుచునే శాస్త్రితో "బిడ్డా! అన్నము తిన్నావా!" యన్నారు

"దాదా! నాకాకలి గాలేదు"

"ఈయుత్తరముతో నేదో రగడ జరిగినదని దాదా యూహించినారు నడచిన వృత్తాంత మేదో తెలిసి కొనవలె నని అయేషా యని పిలిచెను ఆమె ప్రత్యుత్తర మొసగ లేదు అతడు మరియొక సారి పిలచినాడు ఆపిలుపుతో నామె యెదుట వచ్చి నిలిచెను ఆకన్నులెర్రి వారి యుండెను తండ్రి పిలిచినంతనే—అయేషా బాష్ప క్లిన్నము లైన కన్నులను దుడుచుకొన్నది కాని యాతడి యింకను—ఆగిపోలేదు ఆదృశ్యము నకాతడు గళవళపడినాడు

"ఏమమ్మా! నేనంట లేనపుడేమైన రగడజరిగినదా?"

ఆమె తనయన్నవైపు జూచినది ఉస్మాన్ సంభాషణ నందికొనెను

"దాదా! మీకెంతవయస్సు వచ్చినను వ్యర్థము యౌవనములోనున్న బిడ్డ నింటిలో నొంటిగా వదలి పోగూడదని మీకు దెలియదా? ఆవిషయమును గూడ మేమె చెప్పవలెనా? బయట మనయింటిసంగతిని లోకము కోడియై కూయుచున్నది"

"ఏమనుకొనుచున్నారు?"

"ఏమనుకొందురు? "దాదా" తనబిడ్డను కాఫరునకు "నికా" చేయదలచినాడనుచున్నారు దానికై యొక్క పరదేశిని యింటిలో బెట్టి పోషించుకొనుచున్నారు వారి కంతయు మనకథ నవ్వులాటయైపోయినది నేనిక తలయెత్తుకొని తిరుగలేను"

"ఇంతేగదా! ఇంత చిన్నవిషయమునకై నీవు మనస్సు పాడుచేసుకొనవలసిన యవసరమున్నది? మొదలు ఆకలి కథ విచారించికొమ్ము తర్వాత నీవిషయములు నెమ్మదిగ చర్చింపవచ్చును' దాదా గడ్డము మార్చుకొనెను కాళ్లు కడిగికొని వచ్చెను ఇంతయైనను ఉస్మాన్ కూర్చున్నచోటు నుండి లేవలేదు శాస్త్రికూడ మంచమువిడిచి కదలిరాలేదు

"బిడ్డా నీకొక మంచిమాట చెప్పెదను అన్నము తినుము" అని దాదా శాస్త్రిని చిన్న శిశువువలె లాలించెను

"దాదా విషయమేమి?"

"నీవు భుజింతువన్నచోఁ జెప్పెదను"

"అట్లే కానిమ్ము"

"నీవిషయమంతయు మున్షితో చెప్పినాను రేపటి దినము వారు నిన్ను సుల్తానుకడకు తీసికొనిపోయెదరు"

"అయినచో నారొట్టె జారి నేతిలోపడినది"

"అందుకే నేయిదండిగా వేసికొని యన్నము దినుము," మౌలానా ఉస్మాన్ వైపుదిరిగెను వాడక్కడలేడు అటనుండి వెడలిపోయి చాలసేపయినది మౌలానా కన్నుల నీరు దిరిగెను ఎవ్వరు చూడకముందే మౌలానాతఁడు తుడిచివేసికొనెను

౧౧

మరుదినమున నిశ్చిత సమయమునకు సరిగా మౌలానా నారాయణశాస్త్రిని మున్షి అబ్దుల్లా కడకు గొంపోయి పరిచయమొనర్చెను నారాయణశాస్త్రినిగూర్చి మౌలానా యింతకుముందే, మున్షిసాహెబుతో వివరముగ జెప్పియుండెను అందుచే మున్షి శాస్త్రి నెక్కువ వివరము నడుగలేదు పైగా నాతఁడు మితభాషి మున్షికి మౌల్వీసాహెబుపై నెక్కువ గౌరవము అతనిమాటను దైవవాక్యముగ నెంచెడివాడు దాదాపు నారాయణశాస్త్రిపై నభిమానముతో మాటాడినప్పటికి సుల్తానుతో తప్పక భేటీ చేయించవలెననుకొన్నాఁడు

"మీరు సుల్తానుగారి దర్శనమునకు సిద్ధమైవచ్చినారా" అని యాతడు శాస్త్రి నడిగెను నారాయణశాస్త్రి యవునన్నా

డు మున్షీ రాజమందిరపుదారి బట్టెను శాస్త్రి యాతని వెంట నడచెను ఆతని మనస్సు నుల్లాసమే యుల్లాసము దానితో దూరమునుండి కనపడుచున్న రాజమందిరము ఎంతయో శోభా మయముగ నుండెను

శాస్త్రి ఖానుగారి మేడ చూచుటకై మొదలు అంత పురము చుట్టును నూర్గురు సైనికులు నిలిచియుండిరి వారిభుజ ములపై వ్యాఘ్రముద్రయుండెను హస్తములలో మృత్యుదే వత కటాక్షములవంటి నిశాత కరవాలములు లోన ప్రవేశిం చినదే విశాలమైన హజారా, అందులో రమణీయమైన యు ద్యానము ఆచెట్లు మరుద్వృధా జలవర్ధితములు, అందుచే నా తావులేవో క్రొత్తలు గోడలపైనున్న శిల్పములు సామాన్య ములేయైనను కూడ సుందరములై యుండెను ఆనేలలపై రత్నకంబళ్లను పరచియుండిరి అవి పర్షియా దేశమునుండి తెప్పించినవి గోడలపై నెక్కడెక్కడ 'ఖురాను'లోని వాక్య ములను చెక్కినారు వానిపై నిగనిగయను బంగారునీరు రాచవగరువ సుపదాంబెను సారళ్య గాంభీర్యము లెక్కువగా నగుపించుచుండెను

బయటి హజారమును దాటి లోపలికి బోయినచో రెం డువైపులను రెండు విహారశాలాలు దర్శనమునకు వచ్చినయతి థులు విశ్రమించుటండె, అక్కడి నేలపై గూడ వెలగల జము ఖానాములు పరువబడినవి, అటునటు దిండ్లమర్చబడి యుండెను వానియెదుట పుష్ప గుచ్ఛములుండిన కాచ పాత్రలు దివాన్

ఖానాల కిరువైపుల మారుతములతో మేలమాడు పొదలు అవి ఖురాన్ లోని యక్షరముల పోల్కి గత్తిరింప బడినవి ఆమంజు నికుంజములపై—సుగంధ ద్రవ్యములు—జిలుకరింప బడినవి సుల్తానునకు దనప్రజలపై విపరీత మైన యభిమానము వారి యను కూలముల నాతడు శ్రద్ధతో గమనించు చుండెను

ఆ ఖానాను దాటిపోయినచో—సుల్తాను విశ్రాంతి మందిరము దానినానుకొనియే వేరొకప్రక్క సభాభవనమున్నది సభాభాగమునకు పశ్చాద్భాగమున నంతఃపురము మరియొక దిక్కున వ్యాసంగమందిరము దానికానుకొనియున్న పుస్తక భాండాగారము అంతఃపురము వెనుకటి వైపున పరిచారికా గృహము లుండెను! వానికానుకొని పాకశాలలు, రాజభవనము ఏమంత రామణీయమైన కట్టడముగ లేనే యగుపించెడిది కాని సుల్తానుగారికి వలయునన్ని సౌకర్యములును అందులో నిమిడి యుండెను, టిప్పూ స్వభావతః మహాసాహసి సరళుడు అతడు రాజసుఖములకంటెను శ్రమమునకె యెక్కువ యలవాటు పడెను అందుచేనాతనికి భోగములపై లాలసతక్కువ, అతనికి రాజవైభవమున నారళ్యమే యెక్కువ గనిపించు చుండెడిది

స్వాభిమానియు, సాహసియు, వీరపక్షపాతియునగు టిప్పూసుల్తానునకు 'పులి' యన్నచో మహాప్రీతి వాని దృష్టిలో నది ధైర్యసాహసములకును, పౌరుషమునకును, సంకేతము ఈ గుణముల నెంతయో మెచ్చుకొనుచున్న యాతడు

తన్ను మైసూరు పులియని పిలిచికొనెను నాగరికమునకు
ప్రతివస్తువుపైనను పులినే చెక్కించుకొన్నాడు అంత పురపు
గోడలపై పులుల చిత్రములుండెను కంబముల బోదెలకు
పులులనే చెక్కించెను సైనికులు ధరించు వస్త్రములు పులి
శరీరమును బోలియుండెను "జనానా" రక్షణవాడు ఆరడు
గుల ఎత్తుగల వ్యాఘ్రములను సరిపెణలతో బంధించి యుం
డెను అవి పెంపుడు పులులు అతిస్వేచ్ఛగా దిరుగాడుచుండె
డివి వానికన్నుగప్పి యెవ్వరుగూడ నంత పురమున బ్రవేశించు
టకు వీలులేదు అంతమాత్రమేగాదు సభాభవనపు గోడలకు
గూడ పులిరంగే పూయబడి యుండెను సభాభవనమున నెత్తై
న చోట తానుగూర్చొనుటకొక వ్యాఘ్రాసనమమర్పబడి
యుండెను అదియెంత మనోహరముగ నుండెను ఆ
సింహాసనమున పురుష ప్రమాణమునున్న వ్యాఘ్రమొకటి
కాపికొని యుండెను దానికి బంగారు తగడులు ఆపులి
చారికల వలె మెరుపులపై బహుటరు సిద్ధముగనున్నదా! యని
పించు చుండెను వ్యాఘ్రాసన పీఠమున కష్టభుజములు అది
యు ఖడ్గముగల మెత్తె ఆ అష్టభుజములందును మట్టసముగ
చెక్క బడిన వ్యాఘ్ర శిరస్సులు అవి సువర్ణమయములు
వా కన్నుల నీలములు ముఖమున మరకతములు పాదముల
[illegible] శికములు ఉదరమున వైడూర్యములు, తెరచికొనియున్న
నోరులో బంగారు స్వర్ణాలంకృతములు రత్నములు నాల్కలోనుము త్తె
ములు ఆసనముపై నెక్కుటకు సోపానములున్నవి వానిపై ననుబం

గారు తగపులే వ్యాఘ్రాసనమునకు వెనుకల నొక యయిద డుగుల ఎత్తుగల స్థంభమున్నది అదియంతయు రత్నఖచిత స్వర్ణమయము దానిపై శ్వేతచ్ఛత్రిమున్నది అదివాయ నిర్మితము పైని బంగారు రేకులు దాని యంకాంము వ్యాంపతరముగానిది మరికెంపు కన్నులెరుపు దెచ్చికొనవలెను ఆశ్వేతచ్ఛత్రిమునిండ నిటనట జెక్కబడిన వ్యాఘ్రము శీర్షములు ఖురానులోని వాక్యములు ఆఛత్రిముపై సరిగా సుల్తాను తలపైనుండునట్లు 'ఖనా' అనునొకపక్షి చెక్కబడియున్నది ఆపక్షి స్వర్గమునుండి వచ్చిన సందేశమునకు గుఱుతు మహమ్మదీయులనది జవత్పక్షినే బోలియుండెను ఇది నాణెటకొక నాగావతము వలెనుండును బంగారుకైలతో తయారుచేసి యుండిరి కన్నులలో బొదుగబడిన వైడూర్యము నవలె కొన్ని లక్షలు

దర్బారు మందిరము చూపఱకొక వావ్యమందిరమువలె నున్నది దాని కప్పు దిక్కులను కమానులు ఆకుపసురు రంగు గొన్న పట్టెలు పర్షియనులిపిలో సుందరముగ వ్రాయబడిన ఖురాను వాక్యములు వానిలోనిది యొకటి

"సుల్తాను సింహపరాక్రమముకు అతని కటాక్ష మాత్రముతో శత్రువులు బెదురుదురు"

ఇంకొక వైపున "టిప్పు జ్ఞానియు పండితుడు నగుటచే—మహాశక్తి శాలి" యని చెక్కబడి యున్నది దర్బారు నకు వెనుకల అంతర్గృహములకు, ప్రక్క వాటుగా—సుల్తాను శయనా

గారము అతెడచ్చటసామాన్య సైనికుని వలెనే-యేవైభవమును లేక పవ్వళించుచుండెను నామందిరమున కినుప వాకిళ్లు" ఏప్రాణియు నందులో ప్రవేశించుటకు వీలు లేదు

మున్షీ నారాయణశాస్త్రిని పిలిచి కొని వచ్చినప్పుడు టిప్పు శస్త్రాగారము నుండెను

అదొక చిత్రమైన గది అందులో సుల్తానునకు ప్రియమైన శస్త్రాస్త్రము లుండెను స్వయముగా సుల్తానే నిర్మించిన యనేక యంత్రములుండెను చిఱు కత్తులు కొమ్ములు-చిత్ర విచిత్రములైన ఘటీకారములు అవియొక్కొక్కటి నలువైపు వాని వెడల్పు రెండఱచేతులంత మందము నాల్గఱచేతులేసి వానిపై నెటజూచినను పులి చిహ్నములే వానిలో సుల్తాను ధరించెడి ఖడ్గము మరియున్నది దానిపై 'వ్యాఘ్రపరాక్రమి' అని చెక్కఁబడినది ఆచెక్కడమున రత్నములు ఒక్కొక్క యక్షర మొక్కొక్క పులిని దలపించుచుండెను

శాస్త్రి సుల్తాను దర్శనమునకు వచ్చినపుడు అతడొక విచిత్రమైన వేడుకలో నుండెను

అక్కడనొక యంత్రమున్నది దానికీలుత్రిప్పిన వానిపైనున్న పురుష ప్రమాణ యంత్రము నోరు దెఱచును అప్పుడది ప్రాణమున్న దాని వలె వాసించును, ఆపులి క్రింద నొక బ్రిటిష్ [illegible]యుండెను ఆపులి తల ముందిటి పంజా లెత్తి-వాని మెడపై వైచెను వానియెద చీలును అప్పుడది గట్టిగా గర్జించును పులి పంజా వేసినప్పుడంతయు-క్రిందనున్న

సైనికుని బొమ్మ బాధతో మూల్గుచున్నట్లు లుండును ఈదృశ్యము జరిగి నపుడంతయు టిప్పూ హుంకరించి నవ్వుచుండెను తాను రణరంగమున సాధించ వలెనను కొన్న విజయమును వాడు తన ప్రయోగశాలలో కీలుబొమ్మతో సాధింపఁ జేసికొని గర్వపడు చున్నాడు అప్పుడప్పుడా వేడుకను చూపుటకు వాడు తన కుమారులను పిలిపించెడివాడు వారా వేడుకను జూచి నవ్వెదరు అప్పుడు వాని యానందమునకు మితి లేదు

కాని నేడా బిడ్డలు తన దగ్గర లేరు వారి ఇంగ్లీషువారికిఁ జెల్లించ వలసిన ధనమునకై కుదువగాఁ బోయినారు వారు లేని లోపమును వాడు వారి ప్రియమైన యా యంత్రము వద్దగడ్పుచు—తీర్చుకొనుచున్నాడు ఆయంత్రము మ్రోగినప్పుడంతయు—వానికి కుమారులు ఎదుట నిలచి నవ్వినట్లేయుండును వాడు నవ్వును వెంటనే వారి వియోగము స్ఫురించును అది యరుంతుదము వాడా బాధతో సుడి దిరుగును వాని రోషము ద్విగుణీకృత మగును ఇట్లా యంత్రము వాని పాలికి జవనాడి వాని రోషము సంజీవనౌషధము

'మున్షీ' లోనబ్రవేశించి—సుల్తానునకు సలామొనర్చి నిలుచుండెను, సుల్తాను కొంతవర కాతనిని గమనింప లేదు అతడనన్య మనస్కుడై కొంతవడి కాతడు క్రొత్తవారి యలికిడి గమనించి, తల యావైపునకు ద్రిప్పెను 'శాస్త్రి' తలను

నేలకువంచి "సలాము"చేసి నిలుచుండెను.

టిప్పూ యీ క్రొత్తవానినిజూచి "ఇతడెవరు?" అన్నట్లు మున్షీవైపు దిలకించెను.

"హుజూర్! నేనింతకుముందు తమకు మనవిచేసికొన్న శాస్త్రీ యితడే తమదర్శనముకై లదినములనుండి గాచికొని యున్నాడట."

"ఏమి విషయము?"

"హుజూర్! నేను స్వాములకడనుండి వచ్చితిని," ఈ మాటలకు టిప్పూ హఠాత్తుగ తెప్పరిల్లెను.

"ఏమీ? మీరు శృంగేరినుండి వచ్చినారా? స్వామిగారి కారోగ్యమేనా? వారు "కాళ్హళ్లి"నుండి తిరిగి వచ్చినారా? వారినుండి దోచికొన్న ధనము దుర్మార్గులైన మహారాష్ట్రులు వెనుకకిచ్చినారా? సందేశ మేమున్నది? శ్రీమఠములో పూజా కార్యముల కేలోటు లేదుగదా!" ఇత్యాది పది ప్రశ్నలడిగెను.

వానికి నారాయణశాస్త్రి యుత్తరమిచ్చులోపలనే అతనికొక యున్నతాసనమును జూపి గొప్ప యతిథివలె గౌరవించెను.

"టిప్పుసుల్తాను ప్రసన్నమనమున శాస్త్రికపూర్వాశ్చర్యముగలిగించెను. హిందూ ధర్మద్వేషియన ప్రసిద్ధుడైన టిప్పూ శృంగేరి పేరువిన్నంతనే తన్నీరీతి సత్కరించునని యతడు కలలో గూడ ననుకొనలేదు. ఇదంతయు సచ్చిదానందుల యను

గ్రహమున శాస్త్రి యూహించెను నారాయణశాస్త్రి తాను వచ్చినవిషయమంతయు సమగ్రముగ నివేదించికొన్నాడు కడకు

"హుజూర్ తమదగ్గర నొకమనవి యున్నది అనుగ్రహింప వలెను"

"ఏమది? సంకోచమెందుకు?"

"ప్రభూ తమకు శృంగేరి గురుపీఠముపైనున్న యాదరాభిమానములను, శ్రద్ధాగౌరవములను చూచి దిగ్భ్రాంతుడనైనాను మహారాష్ట్రులు నడపిన యత్యాచారము తమకు తెలిసియుండునని కలలోగూడ ననుకోలేదు స్వామి "కార్యశేషము" గో నున్నారని మీనుండి వినుచున్నాను నాకే తెలియదు వారందుండుట తమకెట్లు దెలిసినది"

"ఇందులో నాశ్చర్యమేమున్నది వారు జగద్గురువులు విశేషించి మాకు హితైషులు నేడేగాదు మాతండ్రిగారి కాలము నుండియు వారు మాహితమును గోరుచునే వచ్చుచున్నారు మాజనకులు వారి నెంతయో గౌరవముతో చూచిరి మేముకూడ నట్లే యింతవరకు నడపుకొని వచ్చినాము మరి యిప్పుడు వారి యోగక్షేమములను విచారించుకొనుట మాధర్మముగాదా? పైగా స్వామివారు మాకొక నిరూపమును గూడి వ్రాయించి యుండిరి అది మాకు ముట్టినది వెంటనే వేగులను శృంగేరికంపి అక్కడ మహారాష్ట్రులొనర్చిన హత్యాకాండలు, అత్యాచారములు తెలిసికొన్నాము స్వామి

శృంగేరి వదలిపోయిన విషయముకూడ మాచెవిని వచ్చినది అప్పుడు మాకెంతయో దుఖమైనది వారి పోలికలు వివరించుకొని రావలసినదని బాధ యిల పంపితిమి వారు మహారాష్ట్రుల కంటబడక రహస్యముగా "కాశ్మీర్"లో నివసించుచున్నారని వార్త తెలిసికొని వచ్చిరి వారు క్షేమముగా నున్నందులకు అల్లాకు మా కృతజ్ఞతలు తెలుపుకొన్నాము స్వాములను రాజమర్యాదలతో రాజధానికి దిసికొని వచ్చుటకు దూతలనంపినాము మీకుగూడ నీవిషయము దెలిసియుండ వచ్చుననుకొందుము మీరిప్పుడు వచ్చినపనియేమో తెలిపి ంనవచ్చునా?"

"హుజూర్! నేనిక్కడికి గొప్పయాశతో వచ్చినాను బ్రాహ్మణులను మహారాష్ట్రులు హింసించిరి అమానుషముగ మానభంగములో క్రూరంగా వారిపై పగదీర్చుకొనుటయే నా దాహము ఆవిషయము విమనావిమర్ధించి వచ్చితిని"

ఆకాలుని ఖత్తాను మౌనముగా నుండెను ఆమౌనము శాస్త్రి హృదయమున నిరాశను రేకెత్తించెను

"హుజూర్! తమరాలోచనలో మునిగియున్నది ఈ విషయమును నేనింతకుముందే పూర్ణయ్యగారికి మనవి చేసితిని వారు నాకను గాలముగ మాటాడలేదు ఇప్పుడీయువ ప్రాణములను మీకొప్పి యుంచవలెనని వారొసంగిన యుపదేశము మీయభిప్రాయముకూడ నదియేమైనచో నికనేమి చేయగలను ఈకావేరిలోబడి యాత్మహత్య యొనర్చుకొందు

కు ఖములకును మరణము మంగళప్రీతి"
నాటితో సుల్తానున కాత్మగౌరవము దెబ్బ తిన్న

ంటికి? ... గాయి—తము ఉపసంసిద్ధతను దెల

వ్రుసు ంత మాత్రమే గాదు తము వచ్చినము ...
ను వా గేమియు గమనింపలేదు కాని—నాపు ...ము
...హేమువంటి ... ... నాసము లభించి ...
...ట్టున్నదో—నేను నిగా...లో నాత్మ ... త్య యు
...యి ... కొన్ని దినములై యుం... "
మా... నిజమై ...దో—మా...నుం... మా... చాల ...
విచారింతుము గాక!" ...నే ...—...
...పు ...ను సు...ను ఆ...—మాతల ...లము...
...నే—ము ... ...) యున్న ... ...ట్ఫు కడ ...

... ! సన్నిధానము ... రావలసినదని ...

మాటలనుము ... ...ను దిల...చెను అతని
...యణశాస్త్రి ...నప్పుడు అతని ...

...మంత్రీ! తమరీ మానసముపై దయసేయుడు ...
...శాస్త్రి గారు ఎరిచితులే నను కొందును"

"నేను వీరినెక్కడనో చూచియున్నాను ఎక్కడ చూచినాననుట స్పష్టముగ జ్ఞాపకము వచ్చుట లేదు"

పూర్ణయ్య మఱపును నటించెను

"మంత్రిమణీ! ఆదినము తమ కృపావీక్షకై వచ్చి వట్టి చేతులతో తిరిగి వెళ్లిన నిర్భాగ్యుడు నారాయణశాస్త్రిని నేనే ఇప్పుడైనను జ్ఞాపకము వచ్చినదను కొందును"

ఆధ్వనిలో వ్యంగ్య హాస్యముండెను

"అవును హుజూర్! వీరు తమ దర్శనమునకై వచ్చియుండిరి"

శృంగేరిలో మహారాష్ట్రుల సైనికులు చేసిన దుర్మార్గములు మీరు వివరముగ విన్నారు గదా!

"విన్నాము"

ఆవిషయమున తమ యభిప్రాయమేమి?

"హుజూర్! నా యభిప్రాయము నపుడే స్పష్టముగ తెలిపినాను"

"దానిని మేముకూడ వినవలయునని మాకోరిక"

"మా స్పష్టమునైన యభిప్రాయములకు తమరు క్షమింపవలెను ఇప్పుడు మనము దైవోపహతులము రాజకీయ వాతావరణము కూడ ననుకూలముగ లేదు మనశత్రువులందరు ఏకగ్రీవముగ చేరినారు మొన్నగడచిన యుద్ధమునుండి పాఠమిప్పుడిప్పుడే కోలుకొనుచున్నాము ప్రజల నింతలో యుద్ధసన్నాహము లోనర్చుట మంచిదిగాదు"

"ఎందుకు?"

"సన్నిధానము నాపై గోపము చేసికొనగాదు ఆంగ్లే
యులతో మనము జేసికొన్న "శ్రీరంగపట్టణ" సంధివిషయము
గినదే! వారికి నాలుగుకోట్ల రూపాయలు మనమిచ్చు
చేసినది ఇప్పుడు రెండుకోట్లు జమగట్టినాము తక్కిన
సన్నిధానము యొక్క కుమారులను వారికడ నుంచి
వారినాంగ్లేయుల చెరనుండి విడిపించుకొనుటకుముందే
యుద్ధమున నుపక్రమించుట సర్వనాశము నాహ్వానించి
కు,"

"మనము మహారాష్ట్రులపై యుద్ధమునకు బోయినచో
కులు మనపై చేలవత్తురు?"

"ప్రభూ! ఈవిషయమును మఱికొంత జాగ్రత్తగ
చింపవలెను మఱియొక్క సహాయక మహారాష్ట్రులు
ఆంగ్లేయులకు మిత్రులైనారు మఱి హైదరింగ్లీషువారి శ
త్రువు, నైజాముదును వారితో పడినారనుట తమకు
విదితమే ఇప్పుడు మనము మహారాష్ట్రులపైకివచ్చిన
లకు తెచ్చిన్రి ఇంగ్లీషువారిని పిలిచింపగాదా? వారి
లైన యాంగ్లేయులు దమమిత్రుల నుపేక్షింతురా?"

సన్నిధానము దయతో నిదానముగ నాలోచింపవలెను
మనము యుద్ధమున వోడి దుర్బలులమైనాము మన
వాలోగూడ ముందటి యుత్సాహములేదు వారిమూలో
లు క్షీణించినవి సైన్యమునకై వెచ్చించుటకు ధాండా

గారమున ఫలములేదు ఇంతమాత్రమే యైనచో నెట్లో సరి చేసికొనవచ్చును తమ కుమారులు వారిదగ్గ ఉన్నారు మనము తొందరపడినచో సర్వనాశము తప్పదు ఈసారి యుద్ధమైనచో నింగ్లీషువారు మనలను జయించి మైసూరు రాజ్యమును తమలో లీనమొనర్తురు

"మరి శృంగేరి పీఠమునకైన యవమానము?"

"హుఁ! ఇప్పటి రాజకీయ పరిస్థితులలో మనమేమియును చేయలేము తొలుత యుద్ధఖర్చులను సంపాదింపవలెను దొరగారు చెరలోనున్న తమ కుమారులను విడిపించుకొనవలెను ఆపైని విజృంభించి శత్రువులకు బుద్ధినేర్ప వలెను కాలమును గాలప్రవర ననుసరించుకొని యుండుటలో దోషములేదు అది రాజనీతి యనుట మనకు తెలిసిన విషయము కొంతకాలము ఈ అవమానము మింగికొని మెలగుటయే సరియైన దారి"

"మా మనస్తత్వమున కది యసహ్యముగా నున్నది"

"అయినచో తమ యాజ్ఞ"

"శృంగేరి గురుపీఠము మైసూరులోని హిందువులకు మాత్రమే సంబంధించినది గాదు యావత్ దేశమందలి సమస్త హిందువులును దానిని గౌరవింపవలెను ఇంతవఱకెట్లు నడచినది శ్రీమఠమునకైన యీ యవమానము హిందూమాత్రులకు జరిగిన యవమానము హిందువులైన మహారాష్ట్రులు శృంగేరి శారదా పీఠముపైనను ఆజనులపైనను అత్యాచారము

లను నడిపించుచు యిక నీ యధర్మము చేసినదెవరో అర్థము గుటలేదు ఈపరిస్థితిలో మహమ్మారకు న్యాయముగా ధర్మసంహా సముంచి యేమి ప్రయోజనము? ప్రజల కష్టసుఖములను గమనించని రాజు వ్యర్థము ఈనాడు జరుగుచున్నదో మహారాష్ట్రీయు మన బలహీనత నాధారము చేసుకొని రేపు మహమ్మదీయులపై కూడ విజృంభింపవచ్చును, కనుక దీనిని మూలముతోడనే ఛేదింపవలెనని మాయూహ"

"హుజూర్! ఇది తొందరపడు విషయముగాదు మహారాష్ట్రీయులందరును దుష్టులనుటకు వీలులేదు వారిలో నెందరో శ్రీమరముపై గౌరవప్రపత్తులు గలవారున్నారు వారి సైన్యములోనున్న ధగ్గులు పిండారీలు మొదలగు తస్కరజాతులు మాత్రమే [illegible] దాడిపెట్టి [illegible] మొనర్చిరి అక్కడి వస్తువులను కొల్లగొట్టిరి అంతమాత్రముచే మహారాష్ట్రీయులందరును నీచులు దుష్టులు అనుట న్యాయము గాదు ఇపుడీ సమయమునందు తొందరపడినచో మనయునికే కష్టనష్టములు భయముగానున్నది నాసలహామీకు ఇష్టమైనచో మనకైన యన్యాయమును దీర్చుకొనుటకొక మార్గమున్నది"

"అదియేమి"

హుజూర్! ఇప్పుడు మహారాష్ట్రీయులవలన గుడిపేరమున కలుగవది లక్షల డబ్బునష్టమైనది, ఇంకను దుర్మార్గములెన్నియో జరిగిపోయినవి మనమీ విషయమై మహారాష్ట్రులతో

దూతల మూలమున సంపాదింప వచ్చును పీష్వాలు బ్రాహ్మణులు మాత్రమేగాదు దైవభక్తులు కూడ వారి సైన్యమందును ఆ [illegible] మందును నాస్తికులైన బ్రాహ్మణులెందరో యున్నారు మనము వారిమూలమున బ్రయత్నించినచో పీష్వాల మనస్సులను కోగొని యుద్ధము లేకయే గురుపీఠమునకైన నష్టము [illegible] కొనవచ్చును నిదానముగ నత్యాచార మొనర్చిన దుష్టులను శిక్షించి పగదీర్చికొనవచ్చును"

"నీ వాక్యములతో నీపని సాధింపగలిగినచో నది నాకు సమ్మతమే కాని, మన సామవాక్యములకు పీష్వాలు సమ్మతింతురా? ఆనమ్మకము నాకు లేదు"

"ప్రయత్నించుట మనవిధి ఫలము దైవాధీనము ఈ కార్యమున భారతీస్వాములవారిచే బంపినచో పని సులభముగా నెరవేరునని మాయాశ"

"స్వాములవారిప్పుడు మనకు లభ్యముగు దెట్లు?"

"నాకు "కార్యాశము"న నున్న విషయము మనమెఱిగినదే వారచట క్షేమముగ నున్నారని వార్తలు వచ్చినవి వారినిటకు రప్పించుటకు దముమ్మాజ్ఞ కావలెను వారు వచ్చువఱకును మన ప్రయత్నములు నాపేము"

స్వామి దయసేయునంతవరకును గాచికొనుటకు సాధ్యము కాదు పీఠమునకై నష్టమునకు బరిహారము వెంటనే చేయనర్హవలెనని మా సంకల్పము మహారాష్ట్రులకపకారాచారమంపులకు మనకీ స్త్రీనాశ గాలునమకొందును"

"ఇది యోగ్యమైనమాటయే శాస్త్రిగారిందు కంగీకరింపవలెను ఇంతకుముందు వారితో నేనాడిన మాటలలో నేదైన వారిమనస్సును నొప్పించిన విషయమున్నచో దానిని వారు మఱచిపోవలెను వారిని నొప్పింపవలెననుట నా యుద్దేశ్యము గాదు"

"గతించినవిషయములను మఱచిపోవలెనయేనాసలహా గూడ ... కార్యమునకు మానుగావలెను"

అనుచు నారాయణశాస్త్రి ప్రత్యు మాచెను

ఆమాటలతో నారాయణశాస్త్రి దిగ్భ్రాంతుడయ్యెను ... గా కార్యమునకు ... యోగంతిరిన మాతను ... లేదు దీని ... సమ్మతించి ... నీరెండను ... ముఖముగ నున్నారని తెలిసినది అంత మాత్రమే గాదు, శ్రీనరిమున్నగైన ... లభింపచూచుచు ...ంచుచున్నది

శాస్త్రి దాను శ్రీరంగపట్టణమునకు వచ్చిన ... మైనదని సంతోషముయ్యెను అతడు శ్రీనరముకు ... మహారాష్ట్రుల కడకు ... బోవుట సమ్మతించెను నారాయణశాస్త్రి ... తో "కార్య...ము" నని బయలుదేరెను అతని వెంట మతసరివారిముందును అతనికి నున్న నొక నిరూపమిచ్చెను కార్యశీఘ్రమునై ... (బరి) మదిలో నున్నది అదియొక మంచినమ్మైన గాత్రముము

కాలమునుండియు జైనులకు యాత్రాస్థలము "బాహుబలి" యొక్క దొడ్డవిగ్రహామట నున్నది తద్దర్శనమునకై వేలకొలది యాత్రికులకు కేతెంతురు అదివ్యాపారకేంద్రముగాడ మహారాష్ట్రులు శృంగేరపై కెత్తివప్పుడు స్వామి యచ్చటదల దాచుకొనెను ఆవచ్చుట భగవత్ప్రేరణయే

శృంగేరిపై మహారాష్ట్రులు దాడివచ్చుటకుముందు స్వామి, సర్వాధికారి నిర్బంధముతో నవసరముపచ్చినపు డట నుండి తప్పించికొని పోవుట కంగీకరించెను కాని నారంత త్వరగా శత్రువులు దాడివత్తురని భావింపలేదు హఠాత్తుగ దాడి జరిగినది స్వామిక సర్వాధికారి సలహాను పాటింపక తప్పలేదు అదేసమయమున స్వామి నవమానించుటకు పెండారీల సైన్య మొకటి మార్గముదైపు వెళ్లినదన్న వర్తమానము వచ్చినది స్వామిని రక్షించుటకై సర్వాధికారి పరుగెత్తికొని వచ్చెను

అతడు వచ్చిన యాపదను దెలిపి యచ్చటినుండి దప్పించి కొని పోవుట మంచిదన్నాడు స్వామి పూజావస్తువులను దేవీ విగ్రహాముచు జాగ్రత్తచేసికొని వెంటనే శిష్యులు ప్రయాణమైనారు సర్వాధికారియు స్వామియు నటనుండి రహస్య ముగ సాగిపోయినారు మొట్టమొదటి మజిలీ రామతీర్థము అచ్చటనున్నపుడు స్వామికొక కలవచ్చెను ఆకలలో జగన్మాత దర్శన మొసగిన

"బిడ్డా! అధైర్యపడవలదు ఇపెంతయు నాలిల ఇంక

మైనను జగత్తున ధర్మకైతవమున నడచుచున్న ద్వేషము వంచన తగ్గునని తలంచుచున్నాను ఇప్పుడు నావచనము నుండి కొనుము నీమనస్సునకు శాంతిచిక్కును నీవిప్పుడు గో స్తనములు చూచుచు అట "గోకర్ణేశ్వరుని" దరిసించి తిరిగిరమ్ము ఇంతలో నీపోయిన సంపదలు శ్రీమఠమునకు ప్రజల ప్రాప్తి యను నాపేరెల మొదలగునవి ధర్మశ్రద్ధ యుత్పన్నమగును నీవు సహాస్యముగ మెలగుము"

స్వామి గోకర్ణమునకు పోయెను అచ్చటనొక మాసము న్నావ గోకర్ణేశ్వరుని బూజించి పతిని పనుగ్రహము శృంగగిరి నవ్వుచుండను నమ్ము వారలో కార్యాళమున సరాసర్ని ఉద్భవించిన వారి చేమాము మజల మధ్యాహ్నకి పన్నుల చూ నాయరు నెలను వక్షసు "కార్యాళమున" జాల దినములను వెలు బరస్థితులేర్పడినవి ఇంతలో చెప్ప మాతలు నాటిన గుర్వంఘర్కర

ఇప్పుడు "శృంగేరి" పొంస్థతో స్వామిని శృంగేరికి దయ లించుటకు సాధ్యమైనలో రాజధానిలో నున్నపొప్పులు శాస్త్రి వచ్చెను అతడు స్వామికి జరిగినసంగతి నివేదించి మనస్సు సహాయమునందు చేసెను చాలలో నున్నది

శ్రీయుత్పరమహంస పరివ్రాజకాచార్యులైన శ్రీ శాంతి స్వాముల దివ్యపాద సన్నిధిని,

తమరింక పవిత్ర పాదములను సమస్త వస్తాంతము లును ఒప్పించి మహారాజశ్రీలదండు శృంగేరిపై బడినందున

చాల చింతించుచున్నాము, ఆసైన్యములక్కడి జనులను నవ
మానించి మానభంగములుచేసి వస్తువులను కొల్లగొట్టినందు
కుగాను మా మనస్సునకు చాల బాధకలిగినది ఆ యవమాన
ములు మాకు జరిగినట్లుగా భావించుచున్నాము తమరు నలు
గురు శిష్యులతో 'కార్యక్షేమము' చేరుకొంటిమని వ్రాసినారు
సంతోషము జగజ్జననియైన శారదాపీఠము పురాతనమైనది
అందుచే ఆ దేవతను ప్రతిష్ఠచేయుటలో చంద్రసూర్యులున్నం
తవరకు కీర్తి శాశ్వతముగానుండును ఆ దేవిని పున ప్రతిష్ఠిం
చుటలో నా సహాయ మవసరమగుట నా గొప్ప భాగ్యము అట్టి
మహత్తర స్థలమునకన్యాయమొనర్చిన మహారాష్ట్రులు దాని
ఫలమును తప్పక యనుభవించెదరు వారికి వంశనాశమగుటలో
సందేహములేదు ఈ ద్రోహులు ప్రజలకు కల్గించిన సంకటము
ను మీరు ప్రత్యక్షముగ చూచియేయున్నారు వారు మన
కొనర్చిన యీ యపకారమునకు తక్షణమె నాశమగునట్లు
తమరు నన్నాశీర్వాదింపవలెను ఇప్పుడు శారదాదేవిని పునః
ప్రతిష్ఠించుటకు నగదు యిన్నూరు వరహాలు పంపుచున్నాము
సర్కారు ఖజానానుండి యేవస్తువవసరమైనను యిప్పించునట్లు
నగరపు 'అసఫ్'నకు హుకుము 'ముహావాక్' పంపించి యు
న్నాము మా యాజ్ఞను నగరాధిపతి దగ్గరకంపి నగదురొక్క
మును తీసికొనవలెనని మా ప్రార్థన సర్కారువారు యినాము
గానిచ్చిన గ్రామమునుండి కావలసిన సరంజామా తెప్పించు
కొనవలెను సంతర్పణ చక్కగాచేయించి శారదాంబను

పునఃప్రతిష్ఠ చేసి దేవతాసేవకే బాధయు లేక నడచునట్లేర్పాట్లు చేయవలెను మాకు శ్రేయస్సు అభివృద్ధి చెందునట్లు తాము తపస్సు చేయుచుండవలెను

తారీఖు

5 వ మాహే జబరినాత్

విరోధికృతు సంవత్సరము

ఆషాడ శుద్ధ పంచమీలు

ఈ నిరూపమును జదివిన దేవ్యామి కన్నులలో నీరు స్రవించెను విధర్మియైనట్టి టిప్పూ తమకు వ్రాసిన పత్రికలలో నగాలంది యభిమానమును దలచి మహారాష్ట్రులకంటెను అతడె హిందూధర్మముపై నభిమానముగలవాడనియు స్నేహితుడనియు అతనిపై కృతజ్ఞత ఏర్పడెను వారు కొంతసేపు మౌనముగ నుండిరి

"గురుదేవా! సుల్తానుగారు మహారాష్ట్రుల మూలమున శ్రీమఠమునకు గలిగిన కష్టనష్టములపై యెంతయో బాధపడుచున్నారు మఠమునకు గళంకమును కల్గించినవారిని శిక్షింపవలెనని వారియభిప్రాయము కాని, యిప్పుడే తొందరపడరాదని పూర్ణయ్యగారు మనవిచేసినారు సకల రాజమర్యాదలతో తమ్ము రాజధానికి దీసికొని రావలెనని సుల్తానుగారి యాజ్ఞ"

తమరిని పేష్వాలదగ్గరకు రాయబారులుగా పంపి వారి మూలమున శ్రీమఠమునకైనయన్యాయమును సరిచేసికొనుటకు సుల్తాను యోచించుచున్నారు

"సుల్తానుల యభిమానములకు మా కృతజ్ఞత కాని, యిప్పటిలో మేమెక్కడికిని ప్రయాణింపలేము ఇంకను గొంత కాలమిక్కడేయుండి శృంగేరికి పోవలెనని మాతలంపు,"

"అయినచో సుల్తానుల కేమని విన్నవింపుమందురు"

"స్వామి యధ్యాత్మ సింహాసనమునకే యధికారులు గాని రాజకార్యములకుగాదు అన్యాయమును సరిదిద్దుకొనుటకు మేము పెద్దలకడకు పోవుట బొసగదు సుల్తానుగారే యెవరైన చతురులైన వానిని బంపవలెను, ఈ పనికి మా యాశీర్వాదమున్నదని తెల్పుము"

భారతీస్వాములు పై మాటతో నొక శ్రీముఖమును పొందించి సుల్తాను కివ్వవలెనని నారాయణశాస్త్రికిచ్చెను, అతడు రాజధానికివచ్చి జరిగిన వృత్తాంతమంతయు దెలిపి నాడు ఆపత్రిమును జదివి సుల్తానుకు గొంతనిరాశ గల్గినది కాని సుల్తానునకు స్వాములపై గొప్ప గౌరవము వారికిష్టములేని కార్యమునకు వారిని నిర్బంధించుట దగదనుకొన్నాడు వారి కరుణను సంపాదించుకొని కార్యమునుసాధించుటకై మరియొక పత్రమును వ్రాసెను

"శ్రీమత్పరమహంసాది బిరుదాంకితులైన భారతీ స్వాముల పాదపద్మములకు సుల్తాను పాదుషా సలాములు

"విద్యారణ్యమువారు శృంగేరిగో మహారాష్ట్రులు—అనేకులకు గురుద్రోహము దైవద్రోహముచేసి స్త్రీపురుషులకు ఉపద్రవము గల్గించి మీ మనస్సు నొప్పించిన రాయడు అర్హమై

...ది వారు రెండవసారి పంపిన శ్రీముఖములోని విషయము
ను చక్కగా గ్రహించినాను ఈశ్వర కోపముతో వారి
వంశము నశించును"

మీరు గొప్ప తపస్సులు లోక శ్రేయమును తలచుచు
రాసిగోష్ఠి ప్రహము చేయుచు ... నాశము కనుగాకని సదా ధ్యా
నింపవలెను

మీ యాశీర్వాదములో లోకమునకు గల్గిన ఉపద్ర
వము వెంటనే తీరిపోవును ... పెనుగు మొదవై
... వన్నియు గురుద్రోహులు కొల్లగొట్టుకొని పోయిన సమా
చారము సర్వాధికారికి తెలిసిన ... వలన తమకొక ఏనుగును
పంపుచున్నాము దయచేసి స్వీకరింపవలెను ఒక వాలంని
[illegible] చేసి పంపుచున్నాము శ్రీ శారదాదేవిని ప్రతిష్ఠించు
టకు ... 200 వరహాలు "పెష్" చేయవలెనని నగ
రము "అసఫ్వగ్యాన్"నకు ఆజ్ఞను పంపినాము ఆమేరకు
ధనము తీసికొని ప్రతిష్ఠ చేయించి తాము వివరములు వ్రా
యుచుండవలెను

ఈశ్వర ధ్యానము ఏకనిష్ఠతో చేయుసమయమందు
... సకలమనోరథ సిద్ధికలుగునట్లు నాశీర్వా
దము చేయవలెను దేవికి ధరించుటకు పెద్దచీర, రవిక, తమ
శాల్వల జోడు, పంపుకొన్నాను దాని వివరము వ్రాయింప
వలెను శ్రీమఠము విషయములో కావలసిన వస్తువులు తయా
రు చేయించుమని నగరస్వామికి పెట్టినాము ఆ పనులు

చేయించికొనవలెను 26 మాహేసమంనాల్ జమ్జత్ 1219
ముహాఫ్రన్ విరోధికృత్ సం॥ ఆషాఢబహుళ ౧౨ లు

టిప్పూ వ్రాలు

౧౨

టిప్పు సుల్తానుని పత్రము మెరకు శ్రీమఠ జీర్ణోద్ధార మాయెను మహారాష్ట్రులచే నపవిత్రముచేయబడిన శారదా దేవి విగ్రహ ప్రతిష్ఠాపనకై కావలసిన సంభారములన్నియు నేర్పాటు చేయుమని సర్వాధికారి కాజ్ఞయైనది అతడు నగర పాలుని వెంటనే యేర్పాటు గావించెను నగరపాలకుడు సుల్తానుల సూచన మెరకు శ్రీ స్వాముల ఘనతకు దగిన బంగారు పల్లకిని తయారు చేయించినాడు మఠముకొఱకు మరి యొక సుందర పల్యంకిక, ఒక ఏనుగును సుల్తాను గోపాలజో యను నామాంకితముల వెంబడి బంపెను సంప్రోక్షణము, దేవతార్చన మొదలైన క్రియా కలాపమునకు దగిన ధన ధాన్యాదులు నానాదిక్కులనుంచి వచ్చినవి సుల్తాను స్వామి సొంతఖర్చుకై హైదరీ నూరు మొహారీలను "అబరీ"-'చికరీ' నామములను బంపియుంచెను దేవాలయములో నడుపబడు శాస్త్రవిధులకు దేవతాకార్యములకు శారదా పునఃప్రతిష్ఠకు గావలసిన ఖర్చు మొత్తము నగర ఖజానానుంచి యివ్వవలెనని సులతానుల సూచన మహారాష్ట్రులు పెల్లగించివేసిన యత్తి నెట్టు విగ్రహము నడుమ నొరిగియున్నది దానిని స్వామి చాల

కష్టముతో వెదకించి బయటికి దెప్పించెను దురదృష్టవశమున ది విభగ్నమైనది అందుచే దానిని గర్భగుడిలో నూరక యుంచిరి అట్టిదే వేరొక విగ్రహమును ప్రతిష్ఠించిరి సుల్తానుని [illegible]మేలు దేశమున గ్రామక్షోభ రాజ్యక్షోభ తగ్గిపోవుటకై శాస్త్రి చండీహోమము విధ్యుక్తముగ నెరవేర్పబడెను టిప్పు శాస్త్రానుసరించి నగరము, కోశము, తాలూకా గ్రామ సంబంధించిన యధికారము స్వాములకు దానులవలెనున్న చేసి అన్నదానములు విరివిగా చేసెను దేవతా ప్రతిష్ఠా దినము నంగీకరించి స్వాతి స్వామి నారాయణశాస్త్రి శ్రీరంగ [illegible]స్వామి [illegible] పంపెను పంపిరి

గ్రామస్థులను స్వామి సంతోషము లేదు హిందువులే మైన ముసల్మానుల హిందూమతమును కొనసాగించు యవమానము వారిమనస్సులందు బాధగల్గించున్నది వారుదోచు కొన్న పదార్థములను మరల ఇచ్చినట్లను స్వామి మనస్సు ను సంబాధామితెగు వానిని సాధించుటకు స్వామిదయ ప్రసాదించెను ఎవ్వరి మొనరింపబడినట్లు అభిప్రాయము సుల్తానునకుండెను కాని, స్వామి శృంగేరి వదలుటలో నిశ్చయము లేదు తానుపోవుటకు ఇష్టము లేదనియు, చిరకాలముగా మఠ యొక్కగు గోయులో [illegible] సంఘారాము కుప్పుట సిద్ధమనియు, సుల్తానునకు ఉత్తరము నంపిరి పరశురాముభావు సేనలు దానిజతలో నొక కమ్మయున్నను "మహాస్వామి శ్రీమఠ మునుండి మురువదిలక్షల వెలసేయు సామానులు లూటీ చేసి

కొనిపోయిం దానిని వెనుక కిప్పింపవలెన"ని యీలేఖ సారాంశము ఈరేఖను వారు శాస్త్రి చేతికొసంగిరి ఈ లేఖను మహారాష్ట్రులు గౌరవించినచోసరి లేకున్న వెన్కకుఁ దెచ్చి దానిని సుల్తానునకు జూపవలెనని వారియీ దేశము

ఇంతలో పూనాకుబోయిన చారులు మరలవచ్చిరి అక్కడి సమాచారములను దెచ్చిరి శృంగేరినుండి వెడలినప్పుటినుండియు పరశురామభావే మంచము పట్టినాడు అతడు బ్రిదుకునట్లులేదు దైవశాపము స్వామిశాపము తీవ్రముగ గొట్టినవి ఈవిషయము సుల్తానునకు తెలిపినచో బాగుండునని స్వామి యిట్లు వ్రాసిరి స్వామికి తెలిసినచో బాగుండునని సులతానిట్లు వ్రాయించెను పరశురామభావే చనిపోయినాడని చారుడు తెలుపుచున్నాడు ఈ విషయము నమ్మవచ్చునా? మీరు తపస్వులు మనపైకి వచ్చిన ముగ్గురు శత్రువులు నాశమగునట్లు, సర్కారునకు క్షేమమగునట్లు త్రికాలమందును యీశ్వరుని ప్రార్థన సేయవలెను సర్కారు క్షేమము గోరవలెను

నారాయణశాస్త్రిని సుల్తానుపూనాకు బోవనియాదేశించెను అతఁడు మితపరివారముతో బయలుదేరెను భారతీ స్వాముల శ్రీముఖము సులతానులయుత్తరములను పేష్వాలకందజేసి శాస్త్రి వారిదర్శనమొసఁగెను కాని—లాభము లేక పోయెను పూనాలోని రాజకీయములుసంధికి సిద్ధముగాలేవు పరశురామబావే హఠపంతు వీరిద్దరును పేష్వాలయాస్థానము

లోఁ బ్రముఖులు పేష్వావీరితో విరోధముగట్టుకొను స్థితిలో లేరు
అట్లయినచో — దనయధికారమునకే భంగముగలుగునేమోయ
నిరాతనభయము అతఁడు సముచితమునకై గాచికొనియుండె
ను ఆకామటలోఁ గొన్ని నెలలు గడచినవి వచ్చినపనిసఫలము
గునట్లు నారాయణశాస్త్రికి గోచలేదు నడచినసమాచారము
నతఁడు సులతానులకెఱుకపఱచెను టిప్పు ఆగ్రహోదగ్రుఁడై
నాఁడు, వెంటనే తిరిగిరావలసినదని శాస్త్రికి పర్వమానము వ
లసి, సులతానుమంత్రులతో నిట్లు చింతనమాడెను "పూర్ణ
య్యగారూ! నా కార్యము సఫలమగునట్లు లేదు పేష్వా శా
స్త్రిమాటలను వలయోసఁగలేదు మరి—కార్యసాధనకు—స్వామి
యే నాకు బోవలసివచ్చునేమో?"

"వారంత మాత్రము చేయనేసిన చో — పనినాశింపఁబడిన
ట్లును కాని—వారందులకు సమ్మతించుటలేదు వారికిష్టముచే
యనట్లై — వారిని నిర్బంధించుట మనకును క్షేమకరముగాదు ఏ
మిచేయుటకును దోఁచుటలేదు"

"జరిగి విషయములన్నియు వారికిమనవి చేసికొన్నచో —
వారు ప్రాణపరిత్యాగమునకు సమ్మతింపవచ్చును, మనము మ
రియొకసారి వారిని బ్రార్థింతము వారొల్లనను సమ్మతింపకున్న
నో — వేరు దారి వెదకుదము"

సుల్తాను దేశక్షేమమునకై — ప్రజాక్షేమమునకై — పూ
నావరకును బోయిరావలెనని ప్రార్థించు చు నొకపత్రికను
వ్రాసెను

ఈ సారి స్వామికి సుల్తానుకోరికను తిరస్కరించుటకు మనస్సురాలేదు వారియారోగ్యము బాగలేదు కాని పూనావరకు బోయివచ్చుటకు సంకల్పించికొనిరి తమ సమ్మతి సుల్తానుకు తెలియజేసిరి అందుకుదగు సన్నాహము నొనర్చిరి పీష్వా స్వామిని భక్తిప్రపత్తులతో నాహ్వానించెను వారికి గావలసితమైన విడిది నేర్పాటు జేసెను పూజాదులకు తగిన వ్యవస్థలు గావించెను సకల గౌరవములును సరిగా నడపెను మహారాష్ట్రులు జరిపిన యత్యాచారముల కతను పశ్చాత్తాపమును వెల్లడించెను వారు గైకొన్న వస్తువులన్నియు వెనుక కిప్పింతునని స్వామికి మనవి యొనర్చెను మఠముపై నీరీతి యత్యాచారములు నడపినవారిని శిక్షింతుననియు మనవిచేసెను

ఇంతయైనను వారు నిరీక్షించిన ఫలమేమో రాలేదు వారు దమ పరివారముతో సుమారు మూడుమాసములు పూనాయందుండిరి అయినను, వారి దర్శనమునకు హరిపంతులు గాని, పరశురామభావుగాని రాలేదు వారిని నిర్బంధించి వస్తువులను స్వాధీనపరచుకొనుటకు "పేష్వా" కున్నట్లు స్వామికి అగపడెను కాలము గడచిపోవుచుండెను

"పేష్వా" నేడు, రేపు వారిని పిలిపించి బుద్ధి చెప్పునని శ్రీస్వామి వేచెను వారికి వేసరికయైనది తామే పీష్వాను గలిసికొని యీ విషయమును ప్రస్తావింప దలచిరి ప్రస్తావించినను "పేష్వా" యావిషయమును దాటించివేసెను, స్వామికి విసుక వచ్చెను తాము శృంగేరి మరలి పోవుచున్నామని

జగద్గురువు వస్తూ మంచివారును రాజంతిలో భయపడి వారి దర్శనమునకు వచ్చెను

"పీష్వాగారూ! మేమిక్కడికి వచ్చి చాలదినములైనది త్వరగా వెనుదిరుగవలెను మా విషయము నేదో తేల్చివేసి నచో బాగుండును"

"తాము మఠమునకొన్ని గ్రామములిచ్చుట నుండవలెనని మాకోరిక మా ప్రదేశమును ఎవరికీ కరింపవలెను తాము శృంగేరికి బోయిమాత్రము చేయునదేమున్నది? శిష్యోద్ధరణమే గదా! ఆపని యిక్కడనుండియే చేయవచ్చును" పీష్వా నవ్వెను అనగవు పరిహాస సత్యవచనములనుమిసీమ యంపించెను

"మేము శిష్యకోటి నుద్ధరించు కాలముగాదు, వారే మమ్ముద్ధరింపవలెను, శ్రీమఠముపై దాడి జరుపుటంత దుర్మార్గముగాదా? ఎవరో నీమలొచ్చించి గవేషకొన్నను వారి నింతవరకు శిక్షింపకుండుటలో మీ యభిప్రాయమేమి? మఠమునకు దాన పరిహారమైన నిప్పించు మన్నాగా ఆకార్యమును గూడ జాగొంచుచున్నారు ఇవన్నియు చూచినచో పరిహార మొసగుట మీకిష్టము లేనట్లుదోచుచున్నది దైవేచ్ఛ యెట్లున్నదో అట్లు జరుగుగాక మేము మాకర్తవ్యమును నెరవేర్చి కొంటిమి వట్టిచేతులతో వెళ్ళకేని బాధలేదు మేమిక్కడనుండి వెడలుట కనుమతించినచో చాలును అదేమాకుం బదివేలు

పీష్వా స్వామి పాదములు బట్టుకొనెను

"గురుదేవా! మానుండి యయిన యుపచారమును క్షమింప వలెను దయచేసి మీరు మఱియొక పదిరోజులున్నచో తమ వస్తువులను వెనుక కిప్పింతును ఆపని సాధ్యము గాకున్నచో మాఖజానా నుండి నైనను ధనము నిప్పింతును తమరు వట్టిచేతులతో వెళ్ళకుం బోరాదు"

'భారతీ' స్వామి యందుకు సమ్మతించెను వారమేమో గడచెను, పీష్వా వాగ్దానము చెల్లించుకొనలేదు ఇంతలో సులతానుల నుండి యొక పత్రిక వచ్చినది అది యిట్లుండెను

"తమరు వ్రాయించిన పత్రిక మూలమున నన్ని విషయములును దెలిసినవి తాము జగద్గురువులు సర్వలోకముల నుక్షేమము గోరుచు త్రికాలముల యందును దపము సల్పు మహానుభావులు మాకభివృద్ధి గల్గునట్లు దమరు తపస్సు సేయవలెను మీవంటి దొడ్డవారు మాదేశమందున్నచో వానలు సక్రమముగ కురియును తెలిదప్పక ఋతుక్రమము చెల్లును దేశము సుభిక్షముగ నుండును తమరిచ్చట చాలరోజులుండుట సాధ్యముకాదు దయచేసి తిరిగివచ్చి నట్లేర్పాటు చేయింపవలెను

తా॥ 29 మారిమాసె, పాజువాల్, పహంగ్ సన్, 1220 మహమ్మద్ పరిధావి సంవత్సర మాఘబహుళ పద్నాలుగు

ఈ పత్రికతో స్వామికి సులతానుల భావమర్థమైనది

్వాను మాండవలమకొనలేదు, ప్రయాణముకట్టి నుం
శృంగేరి జేరినారు తామూరు జేరుకొంటిమని
ం బత్రిమువ్రాసిరి వాడు తృప్తితో గట్టి యూర్పు

పూనా రాయబారము వ్యర్థమైనట్లే" పూర్ణయ్య
ుక ఫలించలేదు తర్వాత నేమి చేయవలెననుట
ము బోధపడలేదు అతడు పూర్ణయ్యగారినిబిల్పించెను
పూర్ణయ్యగారూ! మహారాష్ట్రులతో సంధి ఫలించ
రిని సరిచేయుటకు శస్త్రమొక్కటేదారి" దివానేమి
లేదు వారు గొంతతడవు మౌనముగ నుండిరి
హుజూర్! తొందరపడవలసిన విషయముగాదు
రాయబారము విఫలమైనది నిజమే దీనికి కారణము
ం మహారాష్ట్రులకున్న తిరస్కారదృష్టి ఇది స్పష్టము
శస్త్రములపైనను, మనసైన్యముపైనను, వారికి బరి
యున్నది లేకున్నచో న్యాయమని వట్టిచేతుల బంపి
కాని, మనము శక్తి సంచయ మొనర్చుకొననిది
ుట యుక్తముగాదు మనము యుద్ధములచే నలిగి
ందుచే గొంతకాల మోపిక పట్టవలెను అనుకూల
ము జూచి వారిపై బడవలెను"
అయినచో ప్రతీకారమున కింకను దగిన సమయము
తమరి యూహా"
జి మేహుజూర్! లేకున్న మనకెంతటి యవమానమేల

కలుగును? మనకనుకూలమగు సమయము వచ్చువరకును దైవ
మునునమ్మి యవమానమును మింగికొనవలెను ముండ్లపై
వస్త్రమును వేసినాము గట్టిగా నీడ్చినచో గుడ్డ చినిగిపోవును
ఉపాయముగ వస్త్రమును దీసికొని తరువాత కంటకోన్మూలన
మొనర్తము తొలుత శతృవుల కివ్వవలసిన ధనమును జెల్లిం
చి కుమారులను రప్పించికొందము తరువాత యుద్ధ ప్రయ
త్నము"

"అట్లైకాకుండు మనమిపుడు పరాజితులమైనామని
మహారాష్ట్రులు తోసికొని వచ్చుచున్నారు కాని కాలమిట్లే
యుండదు మైసూరుపులి సామాన్యమైనదిగాదు కాలము
వచ్చినపుడు గాండ్రించి మీదబడును మహారాష్ట్రులపై పగ
దీర్చికొను వఱకును నాకు మనశ్శాంతి లేదు, వారిని ముప్పు
తిప్పలు పెట్టకున్నచో నాపేరు టిప్పూగాదు"

సుల్తాను పరమానందమునంది మహానందితుడై దిగ్గున
లేచెను ఆకాలము "టిప్పు"న కంతయనుకూలముగ నుండ
లేదు అతడింగ్లీషువారితో యుద్ధమునోడిపోయి యుండెను.
వారితో సంధిచేసికొన్నాడు యుద్ధపు ఖర్చులు కట్టింపవలసి
నదిగా షరతు అంతియేగాక తన కుమారుల నాతడింగ్లీషువారి
కడ కుదువయుంచెను ఈ పరిస్థితిలో సుల్తాను ప్రతిష్ఠ ప్ర ల్లో
య్య చెవులలో భయంకరమై మారుమ్రోగెను సుల్తానిట్లనెను

"నేను నూఱు వర్షములు మేకగా బ్రతుకుట కంటె
రెండు క్షణములు 'పులి"గా జీవించుటకే యాశింతును.

చూడ ఫలము కన్న గొప్పధనము లేదు ఆత్మగౌరవమే రాజ కాంచనము అదిపోయినచో బ్రతికి యేమిలాభము? ఈనాడు నేను పరులచే పై చేయికావచ్చును కాని యంత మాత్ర మున సర్వదా వారే విజయలక్ష్మి నేలికొనలేరు ఆనాడు మాన స్వాతంత్ర్యమును రక్షించి కొనుటకై సంధికంగీకరించితిమి అంతే యాత్రము చేత గౌరవమును వారికి బలియిచ్చినట్లర్థము గాదు ఈ సారి పులివలె వారిపై బడెదను ఇంగ్లీషువారి విశ త్రువులను భారతభూమి నుండి తరిమి వేయుటయే నాజీవిత ధ్యేయము నేను వారిని యుద్ధమున నోడించు వరకును నాస మస్త సుఖభోగములను త్యజించు చున్నాను ఈక్షణమునుం డి నా తలముపై వ్యాళింపను” ఈప్రతిజ్ఞ టిప్పు కంఠవాణి వజ్రమును నెర నేర్చెను

తన ప్రతిజ్ఞ తీర్చికొను వలసిన సమయము మాసన్నమైనది శృంగేరి శ్రీమఠము కొల్లగొట్టిన ద్రోహమునకై మహారాష్ట్రు ల్పై దండెత్తి వచ్చెను అనగా నింగ్లీషు వారితో సమరమున్న మాట ఆంగ్లేయులకును మహారాష్ట్రులకును అంతటి గాఢమై తిరియుండెను ప్రతిజ్ఞ చేసిన నాటినుండియే టిప్పును యు ద్ధప్రయత్నము లారంభించెను సైనికులకు క్రొత్త తాంబూలములను కొసంగబడినవి, ఫిరంగి శస్త్రాస్త్రముల తయారు సేయుట మొదలయ్యెను

ఆంగ్లేయుల వశమునను నున్న తన కుమారులను విడిపించి కొనుటకు యత్నించెను కాని వారిని విడిపించి కొనుట

యునంగా రెండు కోట్ల రూప్యములను చెల్లించుట రాజ భం
డారమున ధనము లేదు దేశము చాలవఱకిప్పటికే శత్రు
వ్రుల పరమైనది జనులపై గ్రొత్త సుంకములను విధించుటకు
వీలులేదు వారిప్పటికే కష్టములలో సదమదమైనారు యు
ద్ధపు ఖర్చులు గూడ వారినెత్తిన వేసినచో వారు జీవించుట
యే గష్టమగును అప్పుడు జనులు తిరుగబడవచ్చును అం
దుచే ప్రార్ణ్వయ యెక్కువ పన్ను వేయుటకు సమ్మతింపలేదు
దేశ పరిస్థితులును భయంకరముగా నున్నవి ఎక్కడజూచి
నను క్షామము ముమ్మరమైనది యుద్ధకాలమున పైవారి పరా
క్రమములు తెక్కువగుటచే పాలెగాండ్రు నిరంకుశులై ప్రజలను
బాధించుచుండిరి వారంతకుముందుకంటె నెన్నియోరెట్లు శ్రీ
మంతులైనారు రాజకీయముగ ననుచితవాతావరణమున్నది
ఇవన్నీ చక్కబఱచనిదే పరిపాలన సుఖకరముగా సాగ
లేదు మరియిప్పుడు యుద్ధఖర్చులకై రెండుకోట్ల రూప్య
యల నెట్లు తేవలెను?

ప్రస్త్యాగా రీచిక్కునకు పరిహారము సూచించిరి

“ఇప్పుడు మనము ఖర్చులను దగ్గించి ధనముకూడ
బెట్టుకొనవలెను దీనితో మనకు కొంతసాయ ముండవచ్చును
రాజ విశ్వాసులలోనున్నవారు రాష్ట్రములోని ప్రతిపౌరుడును,
ధనమొప్పన రాజక్షేమమునకై వెచ్చింపవలెను ఇదిధర్మము.”

“ఇది యోగ్యమైన సలహా దీనినమలు జరుపుటెట్లు?”

“దానికికూడ మార్గమున్నది మనము నెమ్మదిగా

నున్నపుడు అధికారులకు గొప్ప జీతములిచ్చినాము వానితో కొందరు శ్రీమంతులైనారు మనకు గొంత ధనమును ఋణ మిచ్చినచో బాగుండును"

"చక్కని యూహ"

"ఇంతమాత్రమేగాదు యుద్ధములలో మునిగి యున్నపుడు పాలెగాండ్రు శ్రీమంతులైనారు ఆధనమంతయు ప్రజలది వారక్రమముగా సంపాదించినారు ఆధనములను మనము ఖజానాకు జేర్పింపవచ్చును"

"బాగున్నది"

"సైనులు యుద్ధకాలమున దోచిన దోపిడులను స్వాధీనపరచికొన్నచో మరికొంత ధనము వచ్చును"

"ఇదియును యుక్తమే"

ప్రజలపైబడి హింసించిన యధికారులు దుర్మార్గులు వారికి శిక్షవిధించవలెను దానికిబదులు వారినుండి యపరాధ సుంకములను వసూలు చేయవచ్చును కొందరు కప్పములను బాకీపడినారు వానిని వసూలు చేయింపవలెను ఈ మార్గములతో మనము రెండుకోట్ల రూపాయలను సులభముగా సంపాదింప వచ్చును

"గొప్ప సలహా! మీవంటి వారున్నచో మాకే యాపదయు నుండదు

ఈకార్యములన్నియు సక్రమముగా సాధించుటకధికారులకు నిరూపము లొసంగ బడెను, శరవేగమున పనులు సాగినవి

అనుకొన్న దానికంటె యెక్కువ ధనము సమకూర్చెను టిప్పూ యింగ్లీషు వారికి—ధనము చెల్లించి ఓ మాయిలను విడిపించు కొనెను, వారు శ్రీరంగ పట్టణమును చేరిన వెంటనే సుల్తాను సంతోషముతో

"ఈ గడియ నుండి నేనాంగ్లేయులకు పరమ శత్రువును వారి నాశమునకై నాసర్వస్వమును వినియోగించెను ఈద్రోహులను భారత దేశము నుండి తరిమి వేయకున్న నో నాపేరు మైసూరు 'పులి' టిప్పూగాదు" అని గాండ్రించెను

౧3

నారాయణశాస్త్రి కని—సుఖమునకును—పదియామడ లయ్యెను "భారతీదేవిని" బెండ్లాడుటతో నాతడు యావనసుఖ చింతాతంతువులతో క్రొత్తదుకాణమును వేసుకొనుచున్నప్పుడే మహారాష్ట్రుల దాడులు వచ్చిపడినవి వానికలలన్నియు చెదిరిన కలువ రేకులయ్యెను వాని సుఖస్వప్నములతో పాటు వాని జీవితముకూడ "సహానాప్రవృత్తి స్సహానానివృత్తిః" యను న్యాయమయ్యెను, కాని వానవాలి "యయేషా" యొక్క కాంతి స్తంభమైనది ఆమెను వాను రొలుత చూచిన దినమున దారి తెన్ను దెలియక బాధపడుచున్న వానిజీవితనౌకకామె ధ్రువ తారయైనది ఆనపుత్రము వాడుముతో వాడొకదరి జేరుకొనెను విధివాని 'నయేషా' యను నొకదీవికి దెచ్చినది బాహాదమ్మైన వానివాలికామె సంజీవనీలతయైనది శాస్త్రి కామెను జూమవరకును వాను జవితమును నాశలేదు తాను బ్రదు

కు జేపరిగోటకు? ఎందులకు? అను ప్రశ్నలను వాడెన్నిసారులో వేసికొన్నాడు. మహారాష్ట్రులపై కసిదీర్చుకొనవలెనను నొక వాంఛ వానియందెను. ఆపని యొనర్చినచో తనయన్నకు వది నెకు, పరలోకమున శాంతిచిక్కును. కాని, యిది పరార్థము మాత్రమునక స్వార్థము స్వార్థమంత ప్రియముగాదు. దీనితో వాని జీవితమున శాంతిలేదు.

"శాంతి"నిపోగొట్టుకొన్ననుక తాను పిశాచివలె జీవింపవలెనని యనుకొనెను. ఆ యశాంతి యీజీవితమున లేదు. నైరాశ్యముతో చక్రము గాఢాంధకారమువలె వానినావరించుకున్నది. అపుడయేషా వానికి దివ్యాప్సరసవలెగాన్పించినది. ఆమె వానిజీవితమున సుందర స్వప్నముల సృష్టించెను. పట్టిపోయిన జీవితపాత్రను మధువునింపెను. ప్రేమను కర్తృమున్నదని వానికి దెలిసినది, మరెవ్వరికొరకు గాకున్నను అయేషాకొరకు జీవితమును గడుప నిశ్చయించికొన్నాడు. ఆమె వానిహృదయమున శాశ్వత మణిప్రతిమ యైనది.

"మౌలానా శాస్త్రి బ్రదుకున దేవతవలె సాక్షాత్కరించి యాశ్రయము నొసగెను. ఆనాడా యాశ్రయము లభింపకున్నచో వాని బ్రతుకేమైయుండెడిదో! విధివాలగుచుండెను లేక ఏదీగర్భమున జేరియుండెడిది. విధి వానిపై గొంతకరుణ చూపెను. అది మౌలానా రూపమున సాక్షాత్కరించి వాని చేయి పట్టుకొన్నది. తాను హిందువు. వారు ముసల్మానులు. ఏలువంటి సంబంధము ఇచ్చుడయేషాకు దానిజీవిత భాగస్వా

మినిగా జేసి విధి మరియొక నాటకమాడ బోవుచున్నది తాను ప్రార్థించు ఆమె మహమ్మదీయస్త్రీ ఎంత చక్కని సంబంధము!”

'ఆ యేమా తనయందనురక్తురాలగుట తానామెయందు మనస్సు జొనుపుట ఈ విషయములు మౌలానాకు దెలియుటకు చాలకాలము పట్టలేదు ఆనాడు మౌలానా పరపురుషుడైన నా స్త్రీని నమ్మి వానినింటిలో నొంటిగా వదలిపోవుట మాని ఉస్మాన్ ఆగ్రహోదగ్రుడైనాడు తనతండ్రికి ముసలితనముతో మతి చెడిపోయినదని వానియూహ శాస్త్రి మౌలానా యింటికి వచ్చుచున్నట్టుయు ఊరంతయు వ్యాపించినది నల్గురు నాల్గు రకముల చెప్పుకొనుచున్నారు ఈ వార్త ఉస్మానునకు దలవంపులుగా నుండెను అన్నిటికంటెను వానిమనస్సు నెక్కువ బాధించిన విషయము వానిస్నేహితుడు దిలావర్ ఖాన్ తన్ను విశ్వాసముతో జూచుటలేదు దీనికి కారణము నారాయణశాస్త్రి తమ యింటియందుండుటయే యని ఉస్మాన్ యెఱింగెను దిలావర్ ఖా నొకనాడు యేమాను వివాహమాడ దలచెను గాని, వానిప్రేమ నామె తిరస్కరించినది వాని మనస్సునకది దెబ్బ గా తగిలినది పైగా నిప్పుడామె యొక నారాయణునకు సేవచేయుచున్న సంగతి వాని హృదయమునకు బాధించినది ఆమె తన్ను వరించక నా స్త్రీని ... ప్రేమపాత్రుని సహింపలేకపోవుటకు గూడ ... కష్టముగా నున్నది శాస్త్రి యింటినుండి బయటకెళ్ళ

పంపివేయుమని ఉస్మాన్‌తో చెప్పెను ధర్మము పేరుచెప్పి ఉస్మాన్‌ను బెదరించెను ఆయుపాయము విఫలమైనది సమాజమునుండి వచ్చు భయమును చూపి మరల బ్రయత్నించెను అదియును గలసిరాలేదు కడకు వాడు కాపురుతో సంబంధముంచికొన్న వారియింటికి దానుగావని పలికెను అంతమాత్రమేగాదు, బహుపనులం దనస్నేహము చాలకాలము సాగదన్నట్లు క్రమక్రమముగా వాడట్లు నడచుకొన నారంభించినాడు

"ఉస్మానున కప్పుడున్నవి రెండేమార్గములు ఒకటి—తన మిత్రునైనను వదలుకొనవలెను లేకసోదరీ ప్రేమనైనను—దగ్గించికొనవలెను వారి విషయములు—తండ్రికి పరోక్షముగ నెరిగించెను, నారాయణశాస్త్రిని—బయటి కంపుటకు—వాడు యత్నించెను వానికి సాధ్యముగాలేదు, 'మౌలానా' శాస్త్రిని వదలుట కంగీకరించిన వాడుగాడు

శాస్త్రి కొంటిగ నింటిలో విడచిపోయినాడు తండ్రితో "ఉస్మాన్" తీవ్రముగ వాదించెను ఇంటిలో దానైననుండవలెను లేక శాస్త్రియైన నుండవలెనని వానివాదన తండ్రి వానిమాటలు లెక్కింపలేదు పైగా శాస్త్రికి సుల్తానుతోడి పరిచయమును గల్గించినాడు మైసూరు రాజకీయములలో నాతడొక పాత్రను వహించుస్థితి నాతడు కల్పించెను శాస్త్రికి గలిగిన ఈ గౌరవముజూచి ఉస్మానునకు కన్నుకుట్టినది తానే యిల్లువీడవలెననుకొన్నాడు వాడాపని యొనర్చెను ఉస్మాన్ మనస్సునకు శాంతిగొసగి వానినిమరల యింటికివచ్చు

నెల్లొనరుటకు మౌలానా తనమిత్రుడైన మిర్జాఖాను సాయ
మును గోరెను కాని యంతకుముందే దిలావర్ ఖా నాత
నికి మౌలానా యింటిలో నడచుచున్న సంగతి జెప్పియుండెను
“అయేషా” శాస్త్రి యందనురక్తురాలగుట దిలావరునకెల్లో
తెలిసినది వాడావిషయమును ఉత్ప్రేక్షాలంకారములతో
మిర్జాఖానునకు వర్ణించిచెప్పెను తన యనుమానముతో నావిష
యమునకు వాడు చిత్రవిచిత్రములైన రంగులుదిద్దినాడు
వాని దృష్టిలో మౌలానాసాహెబు వర్తన ముస్లిం సమాజ
మున కంతయు నలవంపులుగా నుండెను మంచిమాటలతో
శాస్త్రిని బయటికి వేయకున్నచో ముస్లిములనుండి మౌలానాకు
బహిష్కారము తప్పదని వాడు చెప్పిపంపియుండెను కాఫరున
కాశ్రయ మొసగుట కారణముగా ఉస్మానునకు దనకుటుంబము
నకు నడుమనుగల సంబంధము గూడ తెగిపోవునని వాడు చెప్పి
పంపెను నదృష్టిలో మౌలానా యొక్క ధర్మద్రోహి

ఇంతటి రభస జరగిన తర్వాత మౌలానాగారీ విషయ
మును గూర్చి కొంత తీవ్రముగ నాలోచించినారు ముస్లిములు
తన్ను బహిష్కరించుటకు పూనుకొనుట, తాను శాస్త్రికింటి
లో నాశ్రయ మొసంగుటవలనగాదు అంతమాత్రమున కె
వారంతకుత్సుకులై యుండరు మరికోపమునకు కారణము?
అయేషా శాస్త్రి వీరి పరస్పరానురాగులై యుండును ఆ
వివాహమును తానుగాని సమాజముగాని యంగీకరింపలేదు
ఈవిషయము నాతడు ఇన్నాళ్లలోనే వాడికొనలేదు వారిద్ద

ముందు తనహృదయమును విప్పి చెప్పెను

దీనితో నారాయణశాస్త్రి ముఖము కళ తప్పినది భావోద్వేగముతో 'నయేషా' కన్నుల నిండ నీరునిలిచెను ఆమె తండ్రి యొడిలో దలనుంచి బావురుమని యేడ్వ మొదలు పెట్టెను నారాయణశాస్త్రిమాత్రము—చెదరిగి పోవుచున్న ధైర్యము గూడఁ గట్టుకొనుచుండెను నేను గాకున్న నేపైనను—ఈసంగతి బైటికి రావలసినదే, ఎన్నడో గావలసినది నేఁ గ్గాఁ వచ్చినది ఇదియు మంచిదే లెమ్మనుకొన్నాడు అతఁడు మాలానాతో నిట్లనెను

"బాబా! మీరు నాకొనర్చిన యుపకారము నీవిధమున తీర్చ వలసి వచ్చుటకు చాలదు క్షమించుచున్నాను నేను ఆయేషా నెప్పుడు కామదృష్టితో చూడ లేదు దేవతవలె చూచి పూజించితిని, ఆమె నాపాలిట స్త్రీగాదు ఎన్నుద్ధరించుటకు వచ్చిన ఒక్క దేవత నాజీవితము ను నిలిపిన యదృష్టము ఆమెవిషయమున నేమియైన నపచార మొనర్చిన క్షమింపవలెను మీచేనుపకార మొనర్పబడిన నేను మీంకెట్టి కళంకమును తేకయుండవలసినది కాని నాతప్పును గమనింపకయుండే చాల దూరము బ్రయాణించితిని ఇందులో నాయపరాధమును లేదను కొందును మీ పుత్రికయైన అయేషా పరిశుద్ధ పేమను చానుడనైతిని నాహృదయ పీఠమునొసగి పూజించితిని ఆమె నా పూజను తిరస్కరించియున్నచో నిరాశతో నేను మీయింటిని వదలియుందునేమో! నాదేవి నాచేయి వదలలేదు ఆమెనన్ను

ధరించుటకె వచ్చినది ఎట్లువదలును? నాకయణకధనాలిం
నానుభూతి నాపైవర్షించినది తనహృదయమున నాకు స్థ
మొసగినది బ్రతుకుట కిచ్ఛలేని నాజీవితమును వెలుగుదెచ్చి
నది ఆశను పొలమరింపజేసినది జీవితమున నొకయర్థము
గూర్చినది చేడామెను విడచి నాబ్రతుకులేదు ఈ మా
మయోగ్యమని నేను తెలిసికొను నంతలోనె మనస్సామె
పూర్తిగ వశమైనది ఇకనామెను వదలలేను ఒకవేళ నా
సుఖమునకై నేను నాప్రేమను త్యాగముచేయవలసి వచ్చినచొ
నాడె నాజీవిత పరిసమాప్తి"

"మీచేత నుపకృతుడనై మీకె యపకారిమొనరి
ఎందులకు నన్ను క్షమింపవలెను దాదా! మీరు క్షమింపకున్న
చో మీపాదములను వదలుటలేదు"

శాస్త్రి మౌలానా పాదములను గట్టిగాబట్టుకొ
యున్మత్తునివలె రోదించెను

మౌలానా ఇంతవరకు శిలాప్రతిమానముగనుండెను శాస్త్రి
పాదములంటుటతో నాతనిక నిల్వలేక పోయినాడు మౌలాన
శాస్త్రిని దిన్నగ పైకిలేవనెత్తెను కరుణారసభరితముగ
నాతడిట్లనెను

"బేటా! నీవొనర్చినదానిలో ననుచితమేమో నాక
తెలియదు ఇదంతయు నా అల్లా యిచ్ఛ ఆయిచ్ఛననుసరించి
నీవునడచితివి లేకున్నచో నేసంబంధము లేనివాడవు,నీకు
మాయింట నాశ్రయము దొరకుటయేమి? అయేసాకు నీవెవ

దెలియదు, ఆమె తనహృదయ మర్పించుటేమి? వివాహ
ంటకు సమ్మతించుట ఒక్కమాటతో జెప్పవలెనన్నచో
ంతయు చిద్విలాసుడగు భగవంతునలల "మౌలానా"
గా నన్నను ఆనప్పులలో నాపాదమూలము భక్తిని
స్నదమే యున్నది

"ఎక్కడనో యుండిన మిమ్మిద్దర నొకచోటచేర్చి విధి
డిచ్చను గొనసాగించుచున్నది దీనినపరాధముగ నేను
ంచుట లేదు కాని భగవంతుని విలాసములు చూచినపుడు
ంమే నాకాశ్చర్యమగుచుండును అయేషాను నిలావర
ం కొనగవలయునని నాకుమారుని మూశ నాకది యిష్ట
దు ఏరెవ్వరికైన గుణవంతుని వెదకి వివాహ మొనర్చి
యుంటిని కాని భగవంతుడే వరుని దెకకొని తెచ్చి
నాకుమార్తె నిన్ను వలచుటకు నీసద్గుణములే కారణము
న్నతాదర్శమే యామె యనురాగమును ప్రేరేచినది
మయమును జంతింపవలసినది లేదు పాలు పాలతో జేరక-
నెతో జేయునా ఏమి భగవంతుడు మీయిద్దరి సుఖము
కె మిమ్మిద్దరనొకచోట చేర్చినాడు, అట్లా తలచిన యీ
ంధమును తిరస్కరించుటకు నేనెవ్వడను"

మౌలానా వారిద్దర నాశీర్వదించెను

"ఇదొక్కటిమాత్రి మసాధ్యము "ఉస్మాన్" జీవించి
ను వఱకు అయేషా కాఫరునకు భార్యకాలేదు"

ఎవరో వెనుకగర్జించెను అందరును తలత్రిప్పి చూచి

నారు ఉస్మాన్ నిలబడియుండెను వానిని దైన్యమావరించి నట్లున్నది వాడు బైటనిలిచియె వారిసంభాషణ వినుచుండెను

“ఉస్మాన్! బయటెందుకు నిల్చికొన్నావు? లోపలికి రా నాయనా! అయేషా నాకుమార్తె మాత్రమేగాదు నీచెల్లెలు గూడ ఆమె భావిసుఖమునుగూర్చి యాలోచించుటలో నా కెంత యధికారమో నీకునంతేయున్నది అది నీబాధ్యతగూడ

“మౌలానా శాంతముగ వినెను”

“అదే నేనుగూడ ననుకున్నాను “శాస్త్రి” కాఫరు. వానిని బెండ్లాడినచో నామెజీవితమున శాంతి లవలేశముకూడ నుండదు అల్లాతోడు వానితో నామెవివాహము నడుపుటకు వీలులేదు”

“బిడ్డా! ఇదితొందర పడవలసిన విషయముగాదు నిదానముగ నాలోచింతము మనకుకావలసినది అయేషా సుఖము. ఆమె శాస్త్రిని వివాహమాడుట కంగీకరించినది వారిద్దరకును బరస్పరానురాగమున్నప్పుడు మనము వారిని విడదీయుట భగవంతునకు ప్రీతికరమైనపనియేనా అల్లా సమ్మతించిన వివాహమును మనము చెరుపుట మహాపాపము అట్లొనర్చినచో అయేషా జీవితము నాశముగుట తప్పదు ఆమె త్రికరణములతో నాతనిని ప్రేమించినది ఆమెహృదయమున ప్రతిష్ఠించుకొన్న మూర్తిని తీసివేసి మనము మరియొకరిని ప్రతిష్ఠించుట సాధ్యముగాదు అట్లొనర్చినచో నామెజీవితమున నిప్పుముట్టించినట్లగును నిదానముగ యోజింపుము”

'ఉస్మాన్' మాటలకు నొచ్చికొన్న భావము—అతని ముఖముపై స్పష్టముగ నగుపించు చున్నది

"దాదా! నీవు నూరు చెప్పినను—యీవివాహము జరుగుటకు వీలులేదు"

"ఎందువలన"

"అయేషా శ్రేష్ఠమైన యిస్లాం ధర్మమున బుట్టిన— ఆమె చాలానా ప్రతిరిక నాసహోదరి అట్టి దాని నొక కాఫరున కిచ్చి వివాహము చేయవచ్చునా? విరికన్నను నూఱురెట్లు యోగ్యతి గలమరియొక్కని వదలుదము ఆమె—ముస్లిములలో నెవరిని—వివాహమాడినను—నాయాక్షేపన లేదు"

"బిడ్డా! నారాయణశాస్త్రి హిందువైనంత మాత్రమున—అతని నెందుకు నీవు తిరస్కరించ వలెను? అతనిలో నెన్నియో—గొప్పగుణము లున్నవి ముస్లిములలో నీచగుణము కలవారెందరు లేరు? 'అయేషా' చేయి బట్టుట కాతడెంతయు నర్హుడు ఇట్టి సౌశీల్యము కలవాడల్లుడైనచో—మనమెంతయు సంతోషింపవలయును"

"దాదా! మీకు బుద్ధి పెడతల బట్టినట్లున్నది అందుకె యిట్లు ప్రలాపించు చున్నారు అయేషా శ్రేష్ఠమైనచో—దిల్ వర్ఖాను వంటి యువకులెందరో యీమెను వివాహమాడుటకు సిద్ధముగ నున్నారు, వారి నందఱిని నామె తృణీకరించినది ఈ కాఫరు వెంటబడినది వారిలో లేని గొప్పగుణములు శాస్త్రిలోనే మున్నవో—నాకుబోధపడుట లేదు ఆమె ఈపట్టుదలలో

మనవంశగౌరవము నాశమగు చున్నది చాలనందుకు మీరు కూడ అయేషాపై పేవాదించు చున్నారు మనలను జూచి యూరంతయు నవ్వుచున్నది."

జేబా! నీవు చెప్పు విషయము లన్నియు నేనును చక్కగా నాలోచించి యున్నాను పరస్పరము ప్రేమించుకొన్నవారిర్వురును వివాహ మొనర్చి కొన్నచో-ఆవివాహము మన కెట్లు తలవంపు లగునో నాకర్థమగుట లేదు ఈవివాహమును మన సమాజ మెందు కాక్షేపింపవలెను? అనేక హిందూ స్త్రీలను మనవారు వివాహమాడుట లేదా? వారి నెందుకు మనసమాజము తిరస్కరించుట లేదు? అప్పుడు మనకు విజయ గర్వము! పరాయి ఆడుదాని నెత్తుకొని వచ్చినామను లెమ్మని చంకలు గొట్టుకొందుము మనయాడువారిని పరులేలి కొనరాదు ఇదేనా నీవనుచున్నది?"

"ఇతరులకు మార్గదర్శకులుగా నుండవలసిన మనమే ఈ వర్ణసంకర వివాహమునకు సమ్మతింపవచ్చునా? అయేషాకు తగినవరుడు ముస్లిములలో దొరుకడా ఆమె దిలావర్ ఖాన్ వంటి వారి నేల వివాహమాడరాదు? మీరేమి చెప్పినను ఈ వివాహమునకు నేను సమ్మతించుట లేదు"

"బిడ్డా! నాకాయూశా స్త్రీ ముస్లిముకాడనికదా నీ యాక్షేపణ కాని హృదయమెట్టిది? దానికి నీ దేశకాలములకు తగినట్లు మతము, నీతి జాతిమొదలైన వన్నెలను బూసి కొను చున్నారు సత్యముగా హృదయమునకు రంగులు లేదు.

అది కేవల రసపిపాసి ప్రేమను మాత్రమే యది యాస్వాదించును అయేషా గుణవంతునే వరించినది అతఁడు మహమ్మదీయుఁడుగాకపోయినచో నేమి? ఆ యిరువురి వివాహమాదర్శప్రాయమైనది మనస్వార్థ సంకుచితదృష్టితో వారిని వేరుపరచుట మంచిదికాదు వారిసుఖమే యభిలషించు మనమీపని యొనర్చుట రాక్షసకృత్యము"

"దాదాజీ! మీరేమన్నను సరియే! అయేషా కాఫరును పెండ్లిచేసికొనుట మాత్రము నేను చూడలేను" ఆమెకు వివాహము గాకున్న నాకు దుఃఖము లేదు ఈవివాహము మాత్రము జరుగ నివ్వను"

"ఒకవేళ నామె మనమాటలను దిరస్కరించి యాతని పెండ్లి చేసికొన్నచో?"

"ఆమెదేహమును 'కాఫరు' స్పర్శతో కళంకితమైన శరీరమును నాఖడ్గముచే ముక్కలు చేయుదును"

"అన్నా! నావలన మీ సుఖసంతోషములకు కీర్తి గౌరవములకు ప్రతిబంధ మేర్పడుట నాకిష్టము లేదు నేను బ్రతికియున్నచో గదా! యిన్ని సమస్యలు! ఇదిగో యిప్పుడే నీ కత్తితో నాతలను నఱికివేయుము నా చావుతో మీకందఱకు శాంతి చేకూరుచున్నది"

లోపలనుండి యన్నమాటలను వినుచున్న 'అయేషా' గోడపై ములికికే వ్రేలాడుచున్న కత్తి తీసికొనివచ్చి ఉస్మానున కిచ్చినది ఆమె యితని యెదుట దలవంచికొని నిలిచెను

"వాదాఁ! అపరాధిని నేను అయేషా కాదు ఆమె నిరపరాధిని న్యాయముగా నాశిక్ష నాకుగావలెను"

నారాయణశాస్త్రి లేచినిల్చికొనెను

"ఉన్మాద అపరాధులు విరిద్యారునుగాదు నేనేదోషిని ఆయేషాను కన్నదే నా మొదటి యపరాధము దానిని పుట్టినప్పుడె చంపివేయక యింతవరకు పెంచినది రెండవ యపరాధము ఆమె తనకిష్టమున్నవారిని వివాహమాడుటకు ననువిచ్చినది మూడవ తప్పు ఈ యపరాధములకై శిక్ష కావలసినది నాకుకనుక నీచమైన యీతండ్రిని నీవు ఖండించివేయుము నేనువలదనుట లేదు నాకొఱకై నీవవమానము పొందుట నాకష్టము లేదు"

ముగ్గురును కుమారు నెదుట తలలువంచినిలిచికొన్నారు వానికేమి చేయుటకునుదోచలేదు మనస్సు పరిపరి విధములబోయినది ఈ ముగ్గురిలో నెవ్వరపరాధులో వానికి దెలియుట లేదు 'అయేషా' వైపొకసారి నారాయణశాస్త్రి వైపొకసారియు వాడు చురచుర జూచినాడు వాడుతండ్రితో నిట్లుపలికెను

"వాదా! ఈవివాహమును నేను సమ్మతింపను దైవసాక్షిగ సమ్మతింపను నేనుబ్రతికి యుండునంతవరకయేషా కాపురునకు పెండ్లాముగా లేదు అట్టిపరిస్థితియే వచ్చినచో నాయీకత్తికి కరుణ లేదు"

వాడు తుఫానుగాలివలె నింటినుండి బయటికి దూసికొనిపోయెను

ఆపోవుచున్న వానిని జూచుచు ముప్వురగల్లశిలావిగ్రహ ములవలె నిలచిరి వారికేమి చేయుటకును దోచలేదు కొడుకు తనకు ప్రాణసమానుడు వానినివదలుట మౌలానా కిష్టములేదు, బిడ్డవానికి రెండవప్రాణము ఆమెకోరికను త్రోసిరాజనలేడు 'మౌలానా' ముఖము చిత్రవేదన ననుభవించుచున్నది నారాయణశాస్త్రి ఆయేషాను వివాహమాడుట యీజన్మలో సాధ్యమా? ఈప్రశ్నకుత్తర మెవ్వరు చెప్పవలెను?

ఆయేషా తన పతిక్షేమమునకై తన స్వార్థమును బలి యొసగుటకు సిద్ధముగా నున్నది ఆమరణము కుమారిగా నుండుట కామె జంకుట లేదు శాస్త్రియు నామె సుఖమునకై తనప్రేమను త్యాగమొనర్చుటకు సిద్ధము కాని దాని పరిణామము దురంతముగ నుండును ఈరెండు చిత్తవృత్తులను మౌలానాకు స్పష్టముగ దెలియును అతడు వివాహమును దైవేచ్ఛయని నమ్మెను దీని నెదురించువారు దైవద్రోహులు పాపులు దైవమిచ్చించిన దానిని—దైవ శాసనమునున్న దానిని నడిపించుట కాతడే త్యాగమునకైన సిద్ధముగ నున్నాడు మరి యీచిక్కును విడదీయు టెట్లు? దీనికి పరిహారమేమి! ఎవ్వరికిని—యేమియు దోచుటలేదు జీవితములో నీనాడొక యగ్నిపరీక్ష

నారాయణశాస్త్రి తన త్యాగము నారబెట్టి నాటి కొను దినము నేడు వచ్చినది తాను బ్రతికి యుండు వఱకు ఈ వర్ణసంకర వివాహము జరుగుటకు వీలులేదని ఉగ్ర

దైవముపై నొట్టుబెట్టి చెప్పినాడు నాడు చండశాసనుడు
నానిసమ్మతిని సంపాదించుకొననిది అయేషా పెండ్లి జరిగినచో
నాడనుకొన్నంతపని చేసితీరును మౌలానా కేమి సామిష్ఠమె
అతడేమి సేయును? కుమారునివర్తనమునుగూర్చి హృదయమందె
నుసినుసియై పోవుచున్నాడు తనవార్ధక్యము, ఈస్థితిలో కుమా
రునితో జగడమాడనిక గొడ్డలిపెట్టు అంతమాత్రమేగాదు
దిలావర్ ఖాన్ ముస్లిములను తనపైకి త్రిప్పుచున్నాడు వాని
క దివారాత్రములు ఎవ్వారమేమైనది అందరితో నీతనపై
కక్షగట్టించుచుండుటకు వాడు నిద్రపోవుటలేదు వారు తన్నింక
నానారీతుల నవమానింతురు వానినన్నింటిని మ్రింగికొని జీవిం
పవలెను దీనినుండి యెవరికి సుఖము అయేషాకా? ఆమెకు
తండ్రి యున్నచో క్రిరిపాటు అన్నను విడిచి క్షణకాలము
జీవింపలేదు అన్న నెదురించుటకు బదులుగా నామె తనజీవిత
మునే బలియొసగుటకు సిద్ధముగనున్నది ఆమరణము కన్యగా
జీవించుటకామె దుఃఖించుటలేదు నారాయణశాస్త్రి యెక్క
డినుండియోవచ్చి శాంతములైనవారి జీవితములలోఁ గల్లో
లము లేపినాడు తనయునికి వారిజీవితములను నాశమొ
నర్చునని యతడెంచెను తానచ్చటనుండి కదలివెళ్లుట యుక్త
మని భావించినాడు మౌలానాసాహెబు తనను తండ్రివలె
పెంచినాడు. అయేషా తనజీవితమున భాగ్యదేవతవలె నిలిచి
నది వీరిర్వురి సంతోషమునకు దనప్రేమను త్యాగమొనర్చుట
యొక్కటె యోగ్యమైనదారి ఈ త్యాగమునుండి తాను

వెనుకంజ వేయరాదు నారాయణశాస్త్రి యొకనాడు హఠాత్తుగ నిల్లువదలిపోయెను మౌలానా కాసంగతి తెలియుటకు రెండుదినములు పట్టినది ఏదోపనిపై పోయియుండునని మొదటి దినమాత్ర మెంచెను రెండవనాడుగూడ శాస్త్రి గనుపింపలేదు మౌలానా హృదయమున గొంత కలత రేగినది అయేషా నారాయణశాస్త్రి పడకవిదలించెను అందులో నొకచిన్న జాబున్నది

"దాదా! నా యపరాధమును క్షమింపవలెను నేను మీ యింటికి బరదేశివలె వచ్చితిని పరదేశివలెనే పోవుచున్నాను కాని యింటనుండి పోవునపుడు మీ ప్రీతి, విశ్వాసములకు ఋణపడి పోవుచున్నాను చావక బ్రతికియున్నచో మీ ఋణమును దీర్చుకొందును నానుండి మీ కెంతయో మానసికవ్యధ గల్గినది దానికి నన్ను మన్నింపవలెను "అయేషా" నో హార్ద్రహారము నాది నేనుజన్మలో నామెను మఱువలేను ఆమె యొకానొక యపూర్వమైనపుష్పము ఆమెయెచ్చటనైనను—దన పరిమళములను సుగంధిలములో నర్చుచు బ్రతికినచో—నేను ధన్యుడను నేనిల్లువదలి పోవుచున్నాను "అల్లా" మిమ్మందరిని రక్షించుగాక

నాకై వెదకు ప్రయత్నములను చేయవలదని నామనవి

ఇట్లు,

నిర్భాగ్యుడు,

నారాయణశాస్త్రి

ఈ లేఖ చూచి "మౌలానా" సాహెబు" కండ్లు తిరిగెను శరీరమును పదిపాములు పీకినట్లయ్యెను హృదయమును నిప్పంటుకొన్నది

"బిడ్డా! ఇంతపని చేసినాడు నాతోనొక మాటైనను చెప్పియుండకూడదా?"

"మౌలానా యిట్లని పల్కెను అతడా పల్కులోనే మూర్ఛపోయినాడు అయేషా కన్నీటి చెరువైనది ఆమె తండ్రి తలను తొడపైనుంచుకొని శైత్యోపచారము లొనర్చుచున్నది కొంతసేపటికి మౌలానాకు తెలివివచ్చినది అతడు కన్నులు తెరచెను

"అయేషా! ఉస్మానింటికి రాలేదా?"

"ఇంకను రాలేదు"

"వానితో చెప్పుము ఇక వానికె భయమును లేదు సుఖముగ పాలు, చక్కెరలు త్రాగుమనుము"

మంచమునంటుకొన్న మౌలానా మూడుదినములు లేవలేదు ఈ విషమసమయమును అయేషా ధైర్యముతో ఓర్చుకొన్నది ఆమె ఏ ప్రతిక్రియయు ఒనర్పలేదు ఆమెపాలికి రాత్రియు, పగలును, రాత్రియే యైపోయినవి

ఈఘటనతో సంతోషపడిన వాడొక్కడే ఉస్మాన్ శాస్త్రి యిల్లువదలిన సంగతి వానికి తెలిసినది, ఇంటికివచ్చెను తండ్రిని చెల్లెలును పరిపరివిధములుగ నోదార్చినాడు వారు వానితో మాటాడుటె లేదు దినములు గడచుకొలదియు—

ము ఖమును మఱచి పోదురు లెమ్మని వారించుకొనెను దిలా
వర్ ఖాన్ ముందటి వలెనే యింటికి వచ్చి పోవుటకు మొదలు
పెట్టినాడు వానిరాక పోకలు అమీనాకు హృదయ నిర్భేద
ముగా నుండెను వాడెప్పుడెప్పుడామెతో మాటాడెడి వాడు
గాని పెరిమోదంతముల నామె విషమువలె మ్రింగుకొను
చున్నది, మౌలానాకు దిలావర్ వర్తనము నచ్చలేదు అతడొక
దినమున కుమారునితో కఠినముగ నిట్లనెను

నీయిష్టాను సారముగ శాస్త్రిని యింటికి తీసికొనిపోవు ఆ
ద్రోహి దిలావర్ ఖాన్ మనయింట అడుగు బెట్టినదో నేను
సహింపలేను మనయింటికి నాశమొనర్చిన ద్రోహి వాడు
మీ యుభయజన్మలో బెంగాలి కానున్నను చింతలేదు వానికి మాత్ర
స్థానమె నివ్వను"

మౌలానా గబగబ నడచి వెళ్లిపోయెను ఉస్మాన్
ఆగ్రహింతుడైనాడు? తనతండ్రికోపమును వానెప్పుడును జూడ
లేదు మౌలానా పరమ సాత్వికుడు అతని కోపము
గొన్న ముఖ ముద్రి వారికే తెలియదు నాడాతడంత
కఠినముగ భాషించుట కుమారునకు క్రొత్తగా నున్నది
దిలావర్' ప్రణయ ప్రసంగమున కిదియదను గాదనుకొన్నాడు
వానిని కొన్నిదినము లింటికి రావలదనియు జెప్పెను 'అ
మీనాకు శాంతి శూన్యమైనది శాస్త్రి కనుమరుగైనది మొ
దలు ఆమె కనులలోని తేజమింక పోవుచున్నది శాస్త్రియే
మై యుండును? ఆత్మహత్య చేసికొన్నాడా' అట్లైయుండును

లేకున్నచో నాతడు దన్ను వెదుకవలదని ఏలవ్రాయును? ఈ జన్మలో దానాతనిని మరల చూడలేనన్న నిరాశ యామె హృదయము నాక్రమించినది

"అయేషా మనస్సు కాలిన పెనమైనది కార్చిన కన్నీటికి మితిలేదు ప్రతి బాష్పబిందువునందును నారాయణశాస్త్రి రూపమే చిత్రితమైయున్నది ఆమె మంచము బట్టెను జ్వరము వచ్చినది, తలనొప్పి ప్రారంభమయ్యెను అయేషాకు పిచ్చి మెత్తి భ్రాంతులు గల్పించుచుండెను ఆహారమెన్నడో వదలినది ఒకదినము ఘోరోన్మాదముతో నామె "దాదా! వారిని నేనింక యీజన్మలో జూడగలనా" ఆమెగట్టిగా నేడ్చుటకు మొదలుపెట్టెను

"అయేషా! శాంతింపవమ్మా శాస్త్రి తప్పక బ్రతికి యుండును నీకురోగము జ్వరము తగ్గిన వెంటనే యెచ్చటనున్నను ఆతనిని వెదకి తెత్తును నీవు చింతింపకుము" తండ్రియామె నోదార్చెను

"లేదు దాదా! అతడు బ్రతికి యుండడు ఈయవమానమాతని నాత్మహత్యకు ప్రేరేపించియుండును నాకొరకై యాతడు మరణించెను మరణింపకున్నచో నీపాటికి వచ్చియుండెడివాడు, నీకాతని స్వభావము దెలియదు నాసుఖముకొరకై యాతడు తనజీవితమును బలియిచ్చుకొన్నాడు"

"బిడ్డా! ఆవేశపడకుము దేవుడు కరుణామయుడు నీ జీవనము సుఖమయమై తీరును"

"ఆ ఆశనాకు లేదు దాదా! నాకు జీవితాశకూడ లేదు మీయందరికి బరువై బ్రతుకుటకంటెను మరణమే నాకు శ్రేయము దేవా! మాపై నెందుకింత నిర్దయుడవైనావు? ఏమి యపరాధ మొనర్చితిమని యీశిక్ష?"

"అయేషా గట్టిగా నేల్పు ముసుగుపెట్టి పండుకొన్నది ఎంత ఓదార్చినను ఆమె ఏడ్పు నిలుపలేదు మౌలానాకు ఏమియు తోచలేదు అతడచ్చటనుండి లేచిపోయెను

దినములు గడచుకొలదియు నామెబ్రతుకు భారమగుచున్నది శాస్త్రి లేని దామెపాలికి బ్రతుకే లేనట్లైనది అతనిని తాను అన్యాయముగ అవమానించి బయటికి నెట్టితిమని యామె బాధ వానికి క్షమాపణ చెప్పవలెనని యామెకు శాంతిలేదు ఇదే యామె నిరంతర స్మరణ దీనితో నామెకు పిచ్చియెత్తి తీరును

"మౌలానాకు అయేషాయొక సమస్యయైనది ఆతడామెకు మందిప్పించెను ఆమందులామె తినదు అతడెదుట నుండి తినిపించును, మందామె యొంటికంటదు ఆమె రోగము శరీరమునకుగాదు మరి మనస్సునకు అయేషా యిక బ్రతుకదు ఆమె బ్రతుకవలెనన్న మందొక్కటే శాస్త్రిదర్శనము మౌలానా నారాయణశాస్త్రికొరకై నగరమంతయు శోధించెను ఎవ్వరును చెప్పువారు లేరు అతనికీనసుమ యూరిలో కొందరు మిత్రులేర్పడిరి వారిని విచారించినాడు వారి కతని పోకడయే తెలియదు అతడు కావేరిలో దూకెనా? ఏమో! వాని శవమునకై మౌలానా వెదకెను దొరకలేదు మరియాత

డేమైనట్లు? ఊరువిడిచి పోయెనా? మాలానా యడిగినవారినే అడుగును వెదకినచోటునే వెదకుచు వెదకినచోటునే వెదకి నవో శాస్త్రి కొట్టుకొని వచ్చునా యేమి? అయ్యో పాపం పిచ్చి వాలానా నా హే యనకుగూడ సంక్రమించుచున్నట్లుండెను "హకీములు" అయెషాకు మందొసగుట నిలిపివేసిరి ఆమెకు మందుపట్టదని వారు నిర్ణయించుకొన్నారు ఆమెబ్రతుకవలె నన్నచో భగవంతుడే దయయుంచవలెను మాలానాతలపై చేతులు పెట్టుకొని కూర్చున్నారు"

"నాగాయి శాస్త్రి యూరికేగినచో ఆయెషా యనారోగ్యప్రసంగతి అతనికి తెలిసియుండును ఆమెను బ్రతికించికొనుటకై యతడు పరువెత్తికొని వచ్చియుండును రాలేదు అతడు శ్రీరంగపట్టణమున వేడనియే వానియుద్ధము సుల్తానాతనికొక రహస్యపు రాయబారమప్పగించి యుండెను దానిని సాధించుట కాతడు వెళ్ళినాడు

శాస్త్రి' కార్యమును వ్రాసిపెట్టినయట్లు జరిగెను. దరనంటిమి అతడు నేరుగా ఫ్రాన్సువా యింటికి వచ్చినాడు వాని మనస్సు కల్లోలితమై యుండెను ముందేమి చేయవలెనని వాని యాలోచన తానిప్పుడు ముందటి వలెనే పరదేశి తనకెప్పుడా ప్రియ యెక్కడ దక్కును! ఏమి చేయవలెను? వాని కాత్మహత్య యొనర్చుకొనుటకు బుద్ధిపుట్టలేదు అది పిరికి తనము జీవితమును ధైర్యముతో ఎదిరించక ఆత్మహత్య యొనర్చుకొనుట తనవంటి మహాత్మాకాంక్ష గల వానికి తగదనిపించివి

నని తానొక ప్రతిజ్ఞను తీర్చుకొనుటకై బ్రతికినాడు దానిని తీర్చుకొనక ముందే మరణించుటలో నాతనికి సుఖము లేదు తనవదినె—అన్న వీరికైన యపకారమునకు ప్రతీకారము సేయవలయును ఆమేరకు దనయన్నకు ప్రతిజ్ఞకూడ చేసినాడు వానితప్పనిచో నాత్మహత్యయొక్కటే నామార్గము? మహాత్ములపై యుద్ధమునకు వెళ్లవచ్చును వారితో బోరి మరణించినచో—యిహపరములు రెండును సిద్ధించును ఈయాలోచన బలీయముగ నావేళనే నాకు పూర్ణయ్యయింటిదారి పట్టెను

అతడాయింటిలో బ్రవేశించినంతనే యెవరో "ఓహో సూర్యనారాయణ శాస్త్రిగారా!" యన్నట్లుండెను శాస్త్రికాశ్చర్యమైనది అతడు వెనుదిరిగి చూచెను నిలుచున్నవాడు పూర్ణయ్యగారి "బక్క"

శాస్త్రి నిదానముగా జ్ఞాపకము చేసికొనెను

"నమస్కారము పూర్ణయ్యగారు ఇంటిలో నున్నారా?"

"ఉన్నారు నేనిప్పుడే వారితో మాటాడి వచ్చితిని మిమ్ము వెదకికొనిపోవుటకై బయలుదేరినాను మీరు మహాలానాగారింటిలో నుందురని తెలిసినది అక్కడికే ప్రయాణమైనాను మీరిటే యెదురు పడినారు"

ఈమాటతో శాస్త్రికి మరింత యాశ్చర్యమయ్యెను

"ఏమి? పూర్ణయ్యగారు చెప్పి పంపినారా?" యని కుతూహలముతో నడిగెను

"అవును ఏదో తమతో రహస్యముగా మాటాడవలె
నట!"

"సంతోషము"

శాస్త్రి గారేవచ్చినారని పూర్ణయ్యకు వర్తమానము వెళ్లెను వారతనిని గౌరవించి—యాసనము జూపిరి వారివాలకము (జూడగా—అతనికొరకే కనిపెట్టు కొన్నట్లున్నది "శాస్త్రి" పూర్ణయ్యగారు చూపిన యాసనమున నుపవిష్టుడైనాడు దివాను సంభాషణ మారంభించెను

తమరు వెంటనే "పూనా"కు (బ్రయాణమై పోవలెనని సుల్తానుగారి యాజ్ఞ"

"కారణము?"

"స్వామి పూనాకుపోయి మూడుమాసము లైనది వారిసమాచార మేమియు (దెలియలేదు వారిరాయబార మేమైనదోయని సుల్తాను కలతపడు చున్నారు మహారాష్ట్రులు మనకుశత్రువులు వారిరాజ్యమున స్వామియిన్నిదినములుండుట—సుల్తానుగారి దృష్టికి క్షేమకరముగ (దోచుటలేదు వారికచట నేదైన విపత్తు సంభవించినచో! ఇదిసుల్తానునకు గొప్పచింతయై పోయినది మీరు వెంటనే బయలుదేరిపోయి—స్వామిని పిలిచి కొని రావలెను ఈపని చాలరహస్యముగ జరుగ వలెను మీరక్కడ చాలహెచ్చరికతో మెలగవలసి యున్నది మీకార్యము మహారాష్ట్ర గూఢచారులకు దెలిసినచో—వారు మిమ్మచ్చట నిర్బంధింప వచ్చును ఇప్పటి పరిస్థి

తులలో స్వామికి రాజకీయములలో సంబంధము కల్పించుట మాకిష్టము లేదు వారు లోక కల్యాణమునకై తపస్సు చేయుచు నిశ్చితముగా నుండవలెను

ఇట్లు పూనాయాత్రి శాస్త్రికి నిరీక్షితముగా వచ్చినది శాస్త్రి పూనాయందున్న స్వామిని రహస్యముగ సందర్శించి వారిని శృంగేరికి జేర్చెను ఈపనిని సాధించుటకు రెండు నెలలు పట్టినది నారాయణశాస్త్రి శ్రీరంగపట్టణమునకు మరలి వచ్చెను ఆతడు వచ్చువేళ కాతని కొరకై యొక యాశ్చర్యకరమైన విషయము కాచుకొని యున్నది శాస్త్రిని ప్రార్థించి ఇంటికి గొంపోవుటకు స్వయముగ ఉస్మానే వచ్చియుండెను ఉస్మానునకు తన ప్రవర్తన యింత తీవ్రఫలముగ బరిణమించునని తెలియదు శాస్త్రి కాఫర్ వానిని తన సోదరి పెండ్లియాడ గూడదని యాతడు తిరస్కరించి యుండెను తన తిరస్కారము చెల్లెలి ప్రాణములను బలిగొనుటకు సిద్ధపడునని యూతడెంచలేదు శాస్త్రి కనుమరుగైనచో—కాలక్రమమున నామె వానిని మఱచి వేరొకరినైన పెండ్లియాడునని వాని యూహ అదియట్లు జరుగలేదు ఆమె శాస్త్రిని త్రికరణశుద్ధిగా ప్రేమించినది వానిని దప్ప యామె మరొక్కరిని కన్నెత్తి చూడలేదు వానిచింతతో నామెపడక బట్టినది హాకీముల మందులు పట్టలేదు వారిది మనోరోగమనిరి చెల్లెలి కరుణాజనకమైన యాస్థితిలో తనహారమును పట్టిసాధించి కొనుటకు—వాని చేతగాలేదు

ఒకనాడు తండ్రిని సమీపించెను

"దాదా! తెలియక తప్పుచేసినాను నాతప్పును మన్నింపవలెను శాస్త్రి రాకున్నచో అయేషా బ్రతుకునట్లులేదు మొదలాతని వెదుకుటమంచిది ఆపుణ్యాత్ముడు కనబడినచోనైనను అయేషా బ్రతుకునేమో?"

ఈమాటలన్న హాలానా కెంత యాశ్చర్యమైనదో చెప్పుట కశక్యము అతడుత్తర మొసగలేదు కొంచముసేపు మౌనముగ నుండెను

"దాదా! నాయపరాధమునకు క్షమాపణలేదా ఏమి?" ఉస్మాన్ కంఠము గద్గదమైనది"

"బిడా! నీతప్పునెప్పుడో క్షమించినాను కాని ఆదినమున నీవు తొందరపడి ఒక ప్రతిజ్ఞ చేసినావు భగవంతుని సాక్షిగ ముస్లింకానివానికి నాచెల్లెలి నొసగనంటివి నీచెల్లెలి కొరకై ప్రతిజ్ఞను వదులుదువా ఏమి?" హాలానా దైన్యముగ ప్రశ్నించినాడు

"దాదా! ఆవిషయమును నేనుయోచించి యొకనిర్ధారణకు వచ్చినాను, ఆమెకు శాస్త్రితో వివాహవిషయమై నాయాక్షేపణలేదు నాయాక్షేపమొక్కటె మనది ముస్లిం మతము నారాయణశాస్త్రి హిందువు ఈ వివాహము హిందూ, ముస్లిం ధర్మములు రెంటికిని సమ్మతముగాదు. ఏశాస్త్రముగూడ దీనికంగీకరింపదు ఈచిక్కును విడదీయుటకొకటే మార్గము. శాస్త్రి ముస్లింమతమును స్వీకరించుట."

"బిడ్డా! ఎవరి ధర్మము వారికి గొప్పది. నా గారాబు నా శాస్త్రిని ముస్లింమతమును స్వీకరింపుమని నే నెట్లు నిర్బంధింతును?"

"ఇది నిర్బంధము గాదు శాస్త్రి అయేషాను తన ప్రాణముకన్న నెక్కువగా ప్రేమించుచున్నాడు గదా! ఆమె కొఱకై ఏ త్యాగము చేయుటకును సంసిద్ధుడుకదా! ఈ చిన్న త్యాగ మేల చేయలేడు? ఈ యగ్నిపరీక్షనుండి అయేషాను తప్పించుటకు యొకటే దారి వేఱుమార్గము లేదు"

"ఈ విషయమును నిర్ధరింపవలసినవాడు శాస్త్రి యొక్కడే. అతడు పురాణమును తిరుగగానిమ్ము తర్వాత నీ విషయమాలోచింతము. అతడు సంకోచింపక యిస్లాంధర్మమును స్వీకరించినచో నా యాక్షేపణ లేదు. ఒకరికిష్టము లేనిది మా ధర్మమును బలవంతముగా వారిపై రుద్దుట అల్లాకు సమ్మతముగాదు"

"శాస్త్రి ఊరికి వచ్చిన సంగతి ఉస్మానుకు దెలిసినది. వాడు పరుగెత్తికొని వచ్చి రాగానే తన విరహాముతో అయేషా పడకబట్టినదని విన్నపుడు శాస్త్రి మనస్సు నిప్పులమూటయైనది. అతడు వెంటనే యింటికి పరువెత్తెను. దూరమునుండియే అయేషాను గమనించినాడు. ఆమె పూర్తిగ బక్కచిక్కిపోయినది. ఈ స్థితిలోనే యామె మరికొన్ని దినములున్నచో మరణము తప్పదు. దైవమామె చావునిచ్ఛింపలేదు. వారిద్దరను గలిపి బ్రదుకవలెననియె విధి భావించెను.

శాస్త్రి కంఠము రుద్ధమైనది. అతడయేషా ముందు నిలచెను.

'అయేషా'

పైనమాటరాలేదు

ఆమె కండ్లువిచ్చిచూచినది అయేషా వెంటనే యీతనిని గుర్తుపట్టలేదు

'బిడ్డా! వచ్చినదెవరో చూడుము అతఁడు నీ భాగ్యదేవత శాస్త్రి' మౌలానా గట్టిగానన్నాడు

'ఎవరది?'

ఆమెలేచి కూర్చొనుటకుఁ బ్రయత్నించినది ఉస్మాన్ అయేషా పడిపోవునేమోయని తిన్నగా భుజమున కానించికొని శయ్యపైఁ బండుకొనబెట్టెను

"అవును నారాయణశాస్త్రి వచ్చినాఁడు"

ఉస్మాన్ ప్రీతితో అయేషా తలనిమిరెను

"అన్నా! నాస్వామికి నాపై కోపములేదా! నన్నుజూచుటకు వచ్చినాఁడా! నాసర్వాపరాధములు క్షమించి నాపై యనుగ్రహించినాఁడా?"

'అవునమ్మా నీవింక నిశ్చింతగా నుండుము నీయదృష్టద్వారములు తెఱచికొన్నవి"

శాస్త్రి మౌలానా కాళ్లపైఁ బడినాడు

"దాదా నాతప్పు క్షమించవలెను అయేషా యీస్థితికి వచ్చునని కలలోనైన నూహింపలేదు నావలన నామెజీవితము నశించినది మీయుపకారమునుబొంది నేను మీ కపకారమొనర్చితిని. మీరు నాతప్పును మన్నించవలెను"

'బేటా నీవపరాధివిగావు నిందింపదగినవాడవుగావు ఈ సమస్తజగత్తును వేయికండ్లతో జూచుచున్న యల్లా పర్వర్దిగార్ ఒక్కడే రక్షించుటకును శిక్షించుటకును సమర్థుడు అతనిని మనసార ప్రార్థింపుము వానికి దయగలిగినచో మనజీవితము సార్థకమగును" మౌలానా అల్లా నామస్మరణ జేయుట ప్రారంభించినాడు

"దాదా! మిమ్ముసరిగా నర్థము చేసికొనలేక పోయినాను నన్ను క్షమింపవలెను"

ఉస్మాను దీనముగ బ్రార్థించెను

"బిడ్డా శాస్త్రికిఁజెప్పిన యుత్తరమే మనకుగూడ ఇందులో నీతప్పులేదు అల్లా వీరిద్దరి ప్రేమలను బరీక్షించుటకొరకే యగ్నిపరీక్ష బెట్టినాడు అందులో వీరిద్దరును గెలిచినారు ఇంక వీరి వివాహమున కాలస్య మెందులకు"

"మరి, నేను పెద్దమసీదు 'ఖాజీ'గారిని పిలిచికొని వత్తునా,"

"మావివాహ మెన్నడో జరిగిపోయినది ఇప్పుడు జరుగవలసినది —సమాజ మేర్పఱచిన—సాంకేతిక వివాహము దానికి తయారు శాస్త్రి పలికెను

"బిడ్డా! ఇందులో నొక చిన్నసంగతి యున్నది నీవ న్యథా భావింపరాదు ఉస్మాను తొందరపడి యొకచిన్న ప్రతిజ్ఞ చేసినాడు దానిని నెఱవేర్చుటకు— నీవు ముస్లిం ధర్మమును స్వీకరింపవలెను అదికూడసమ్మతమైననే నానిర్బంధము లేదు

శాస్త్రి చకితుడయ్యెను అయేషాను పెండ్లి చేసి కొనుటకు నేను ముస్లింగావలెనన్నమాట

“బిడ్డా! నేనట్లనుటలేదు ఇది ఉన్మాను ఇచ్చు వాడు తొందరపడి భగవంతుని సాక్షిగా నీవు ప్రతిన పట్టెను ఆవిషయముమును దెలిపితినంతే నా యభిప్రాయము మరిగినదో నీవు ఇస్లాం మతస్థుడవైనను కాకున్నను నాకొక్కటే అయేషాకు నీవు భర్తవు”

శాస్త్రి నవ్వుచునన్నాడు “దాదా! నామాట మీరు తప్పుగా నర్థము చేసికొనకూడదు అయేషా కొఱకై నేను ముస్లిం నగుచున్నానని మీరూహింపరాదు ఆమె కొఱకై నేను నాధర్మమును వదలలేను, కాని, ఏనాడు హిందువులేయైన మహారాష్ట్రులు శృంగేరిపై బడిరో ఆనాడే మతమునకు వ్యాఖ్యానము మారిపోయినది అంతేగాదు ఒకానొకనాడు నిరాశ్రయుడనైన నన్ను మీ వారందఱికి ఆహుతి చేయనున్న సమయములో నుండి అయేషా నన్ను మరణింపనుండి రక్షించినది ఆమె యుపకారమునకై నేను హిందూధర్మమును వదలుచున్నాను అటువంటి పవిత్రమైన ముస్లింమతమును స్వీకరించుచున్నాను వాస్తవమునకు నా నా కేమతమును లేదు నా యీ పనిలో అయేషా ప్రేమముతో నిలిచిపోగలను నేనొకనాడు నా యభిప్రాయమును ఎటుల స్పష్టముగ జెప్పినాను మఱల నదే జెప్పుచున్నాను హిందూ ధర్మమే గొప్పదని నేనను ముస్లిం ధర్మమును తక్కువగాదు అన్నిమతము

లును ఉదాత్త ధర్మమునే బోధించినవి కాని—మానవుని మ
నస్సులో నరకమున్నది అందుచేతనే—హిందువునైనను—నలు
గురు హిందువులవలె బ్రదుకలేను మహమ్మదీయుడనైనను
నలుగురివలె జీవింపలేను నాదిమానవ ధర్మము హాలాహాగా
నీ ధర్మమునకు జేరినాడు అయేషాయనంతే ఇంక నేను
మతము మార్చుకొన్నానను ప్రశ్నయే లేదు మతమొక్క
జాతెల బాహ్యచరణము నాకేమతము పైనను మమత లేదు
మానవ ధర్మముపై నభిమాన యున్నది 'అయేషా'కు నాహ
స్తమునిచ్చి కొన్ననాడే—మానవ ధర్మమును స్వీకరించినాను
నాకే యితర ధర్మముల యావశ్యకతయు లేదు మీాసంతోష
మున్నకే మీాయిచ్ఛననుసరింతును"

శాస్త్రి ఉస్మాన్ వైపు అర్థగర్భితముగ జూచెను ఉ
స్మానేమియు బదులకలేదు అతడు తలవంచు కున్నాడు

ఆనాడే శాస్త్రి పెద్దమసీదునకు బోయి అక్కడి ఖాజీ
చే ఇస్లాం మతదీక్ష గైకొనెను ఖాజా జహీర్ ఖాన్ అనుకొత్త
పేరు పెట్టికొన్నాడు మరుదినము ఇస్లాం శాస్త్ర ప్రకారము
అయేషాకు శాస్త్రితో పెండ్లియైపోయినది

ఈసంగతి విని—యూరిలోని జనులు చకితులైరి కొం
దరు శాస్త్రిని నిందించి—వాడు కామాంధుడనిరి అయేషా—
రూపము వానికి బిచ్చెక్కించినదన్నారు ప్రేమకు కండ్లు లేవని
కొందరనిరి ఎన్నడో జరుగవలసిన పెండ్లి నేడు జరిగినదని
కొందరు చప్పరించిరి

వానికి గావలసిన పిల్ల హిందువులలో దొరుకలేదు అన్యాయముగా కులము మార్చుకొని—మాకందరికిని అపకీర్తి దెచ్చినాడు—నీచుడు అని సనాతనులు కండ్లెఱ్ఱజేసినారు ఇవేవియు శాస్త్రి మనస్సుపై బనిచేయలేదు మహారాజా హాబు నవ్వుకొన్నాడు

ప్రపంచములోని సర్వమతములు చెప్పు నుపదేశ మొక్కటే దేవుడొక్కడే ననుట మనమాతని సంతానము' కాలదేశములనను సరించి, యాత్మశోధన మార్గమున వేరు సంప్రదాయము పుట్టియుండ వచ్చును అంతమాత్రముతో మానవులు భిన్నులుగారు వారందరు నన్నదమ్ములు మేము "కరీం" అని పిలుచువానినే మీరు "కృష్ణు" డందురు ఇతరులు యేసుక్రీస్తని సంబోధింతురు కాని' చైతన్యస్థితి యొక్కటే దాని నేపేరిట బిలిచిననేమి? నదులన్నియు సముద్రమున జేరును, అట్లే మానవు డేభాషతో బ్రార్థించినను—ఆపిలుపు భగవంతునే యందుకొనును లోకమున బ్రతికియుండు నంతవరకు వీడు హిందువు వాడు ముసల్మాను ఇతడు క్రైస్తవుడు, మఱియొకడు బౌద్ధుడు ఈభేదభావమున సంకుచిత దృష్టి భగవంతునిదృష్టిలో నివిలేవు ఈదివ్యసత్యమును "మాలానా" గ్రహించి యుండెను

౧౪

"దివానుగారూ! ఈకావేరి మనకు మాతృదేవత జీవన ప్రదాయిని సందేహములేదు కాని, యీామెనే నమ్మియుం

కుంటు కష్టము కారణమేమన నీమెమతి చంచలము ఏసమయ మునుకు ఏమనలను చేయువదులునో చెప్పలేము ఈమెను నమ్మి మునము కోటకు వేరొక కందకమును నిర్మింపకున్నచో మూర్ఖులముగుదుము ఒకవేళ కోటగోడలు శత్రువుల ఫిరంగులతో బలిమినిడిపను దానిని వారెక్కి వచ్చుటకు సాధ్యముగానుండదు పెద్దకందకమడ్డముగా నుండవలెను"

ఈ మాటలన్నది సుల్తాను అతెడు బయటికోట మరమ్మత్తు చేయించుచుండెను ఈనారి శత్రువులు దాడిచేసినచో కోటలోని యొకరాయినిగూడ పెకలింపలేక పోవలెను ఇది సుల్తాని హృదయాభిప్రాయము యుద్ధఖర్చులక్రింద నివ్వవలసిన పరిహారద్రవ్యము వాతకు కానుమొదలుకొని తీర్చివేసి నాతడు కొడుకును వెనుకకు పిలిపించికొనెను తర్వాత కోట మరమ్మతులారంభమైనవి అతెడు కోటల రక్షణకై ఫిరంగులుంచెను. శస్త్రాస్త్రములు సమకూర్పబడినవి సైన్య సంగ్రహము వేగముగా సాగిపోవుచుండెను ఆహారములు సమకూర్పబడుచుండెను యుద్ధసామగ్రి సేకరణ మారంభమైనది ఈసమయమున సుల్తాను పదిచేతులతో పనిచేసినాడు వానిదేశమందున్న కమ్మరులు, కుమ్మరులు, కంసాలులు యుద్ధసామగ్రిని, పగలు రాత్రి కష్టించి తయారుచేయుచుండిరి దేశమునలుమూలలనుండియు సైన్యములు వచ్చుచుండెను ఈసారి ఫ్రెంచివారి సాయముతో నాంగ్లేయులను భారతదేశమునుండి పూర్తిగ తరిమి వేయవలెనని టిప్పునిర్ణయము వారిసాయముతో నాత

అనేక ప్రదేశములలో క్రొత్త యంత్ర పరికరములను దయారు చేయించెను కర్మాగారములు నియమించినాడు దుర్గరక్షణాను గొప్పకందకము త్రవ్వింపవలెనని యాతనియూహ ఈ యోచన తట్టినదే తడవు టిప్పూ మంత్రులతో నాలోచించి కందకమును విస్తరింపజేసి లోతుగ త్రవ్వుట కాజ్ఞయిచ్చినాడు ఈ పని సాఫీగా జరుగుచున్నదో లేదో తెలిసికొనుటకు తానే దినమున కొక్కసారి గుఱ్ఱముపై చుట్టి పోవుచుండెను

ఆదినము కోటకుత్తర దిశయందున్న కంపెకపుపని యెట్లున్నదో చూచుటకు సుల్తానరుదెంచినాడు అతనివెంట పూర్ణయ్య, ఆతరువాత మున్షీ హబిబుల్లాసాహేబును, నారాయణశాస్త్రియు నడచుచుండిరి ఇంతలో సుల్తానుదృష్టి, నదిలో తళతళ మెరయుచున్న ఏదో పదార్థముపై బడినది

“ఏమది హుజూర్? నదిలోనేమో వెదకుచున్నారు,”

సుల్తాను నదివైపు చూపించుచు నిల్చెను

“పూర్ణయ్యగారూ! అగుండ్లసందులో నేదో యొకవస్తువు తళతళ మెరయుచున్నది చూచినారా?”

పూర్ణయ్య యావైపు చూచెను టిప్పూ నిర్దేశించిన స్థలమున నేదో యొకవస్తువు నిగనిగలాడుచుండెను వారచటికేగి నదిలోనికి చూచిరి ఆశ్చర్యము! అదియొక స్ఫటికమయ శివలింగము అఱచేత బూజచేయుటకు తగినయాకారము గలయది ముద్దుగులికెడి పానవట్టము దానిపై సుందరమైన లింగము పూర్ణయ్య కండ్లకద్దుకొని యిట్లనెను

"హుజూర్ ఇదిస్ఫటికలింగము"

సుల్తాను కుతూహలముతో దానిని చేతికదీసికొన్నాడు

"నో అల్లాపరవర్దిగార ఏమినీమాయ? ఈ శివలింగమిక్కడికెట్లు వచ్చెను?"

"హుజూర్! ఎంతసుందరముగానున్నది ఇది యిచటికెట్లు వచ్చెనో! బహుశః యెవరో సాధువులు జాఱవిడచుకొని యుండుదురు నీటిలో నదికొట్టుకొనిపోక యింతవఱకిక్కడ నున్నదే యాశ్చర్యము"

"ఇది మంచిశకునము ఆరంభముననే పరమశివుడు దర్శనమొసంగి మనల నుద్ధరించినాడు ఈ యుద్ధమున మనకు విజయము తప్పదు దైవానుగ్రహము మనకున్నది మనము కావింపనెంచినపని సఫలమై తీరును" నారాయణశాస్త్రి పలికెను

"అల్లా యిచ్ఛ యెట్లున్నదో యట్లేజరుగును పవిత్రమైన యీ శివలింగము నేమిచేయవలెను?"

సుల్తాను పూర్ణయ్యవైపు చూచినాడు

"ఏదో దేవాలయమునకు లేక మఠమునకు బంపివేయుదము నంజనగూడులోని నంజుండేశ్వరుని సన్నిధికి బంపివేసిననో మూడువేళలందును పూజలు జరుగును" సుల్తాను కొంతసేపేమో యోచించుకొనుచుండెను

"మీరు పలికినది సత్యము దీనికి త్రికాలపూజ నడుపవలెను దీనితో మనకు క్షేమమగును దీనిని శృంగేరిలోని శ్రీ

సచ్చిదానంద భారతీస్వాములకు బంపివేయుదము వారికంటెను ఆచారనిష్ఠులు తపోధనులైన మహాత్ములు మనకుదొరకరు"

హుజూర్ ఇది యుక్తమైన యోచన స్వామి స్ఫటిక లింగమును దినవో ఁజాల నానందపడును దీనికి వారే యోగ్యులు"

"అట్లైనచో దీనిని రేపే శృంగేరికి ఁబంపివేయుదము సకల రాజమర్యాదలతో నీ శివలింగమును, యోగ్యులైన వారు స్వామిదగ్గరకు దీసికొని పోవుదురుగాక"

పూర్ణయ్య శాస్త్రివైపు ఁజూచుచు ఁబలికెను

"ఆజ్ఞ యైనచో నారాయణశాస్త్రి యీపనికి ఁదగినవాడు"

"ఔను! మీరే శివలింగమును శృంగేరిలోఁ జేర్చగా వలెను అట్లే స్వాముల తీర్థప్రసాదములను ఆశీర్వాదములను తీసికొని వెంటనే రావలెను"

"టిప్పూ—అనాడే స్వామికి నిరూపమును వ్రాసి శాస్త్రి చేతికిచ్చి—అతనిని శృంగేరికి ఁబంపివేసెను

నారాయణశాస్త్రి వెంట మితపరివారముండెను శాస్త్రి శృంగేరికేదారి బట్టుటకుముందు సుల్తానునుండి మరియొకసారి కబురు వచ్చినది శాస్త్రిని రాచి సుల్తాను పిల్చినాడు

"శాస్త్రిగారూ! స్వామిగారెందుకో మేముపంపిన గుఱ్ఱములను ఏనుగులను వెనుకకంపినారు, అందుచే మామనస్సు చాల వ్యాకులపడుచున్నదని తెలుపుడు అవసరమున్నదాని

కప్ప మొక్కవగా వారెన్నడును మమ్మడిగి యెఱుంగరు ఈ విషయము మాకు తెలియును కాని, స్వామి సంతోషముతో పంపిన ఏనుగు, గుఱ్ఱములు, వీనిని వెనుకకంపక తమయొద్దనే యుంచుకొనియున్నచో మాకు సంతోషముగ నుండెడిది వానిని నుత్సవములలో వాడుకొని యుండవచ్చును ఇప్పటికైనను వానిని వెనుకకు దెప్పించికొనవలసినదిగా మనవిసేయుడు"

"కొన్ని దినములకుముందు సుల్తాను స్వామిసేవకై ఏనుగులను, గుఱ్ఱములను గాన్కగా నంపియుండెను స్వామికట్టి వాహనములపైనంత యిష్టములేదు వారు వానిని వెనుక కంపియుండిరి.

శృంగేరిచేరిన శాస్త్రి స్వామినిజూచి నమస్కరించి సుల్తానొసగిన నిరూపము నొప్పించెను

దానిలో నిట్లు వ్రాయబడి యుండెను

(శ్రీ)మత్పరమహంసాది బిరుదాంకితులైన (శ్రీ) వాంతీ స్వాముల దివ్యపాద సన్నిధికి

టిప్పూ సుల్తాను పాదుషా సలాము తమరు పంపిన పత్రికతో అన్ని వివరములును తెలిసెను, స్వంతస్థలానికి వచ్చి చేరినవిషయముతో మాకుచాల సంతోషమయ్యెను మంచిదాయెను భగవంతునిముందు త్రికాలములు యేకనిష్ఠతో కూర్చొని ఈశ్వర ధ్యానముచేయునప్పుడుమాపై పరామరిక ఉంచుకొన్నారని మల్లా పండిత నరసింహశాస్త్రిలద్వారా వివరములుకృతములాయెను

మా మనస్సులో మూడుబలములపై అహంకారము న్నది అదేమంటే ఈశ్వరుడు దయాపూర్ణుడై యుండుట యొకటి గురువుల ఆశీర్వాదముండుట రెండవది మూడవది ఆయుధములుండుట ఈ మూటిలో ఈశ్వరుడు జయము నివ్వ వలెనంటే మీవంటి పెద్దవారి యాశీర్వాదముతోనే జయము కలుగును

మీరు పంపించిన గుఱ్ఱమును, ఏనుగును చూచి మనస్సు న్తోషిలతి చెందినది బహుళజనానికి అన్నం వేస్తున్నారు మూగి వాలకు యేమితక్కువ వచ్చిందికనుక! మరము గో నుంచుకోవలెననే అభిప్రాయముతో వెనక్కుపంపుతున్నాను స్వీకరింతురని నా యాశ

ఇప్పుడు తాము ధరించుటకు ఒక శాల్వాజోడీ పంపినాము తీసికొనెది స్వల్పదినాలలో "ఖాన్వారీ" ఆ ప్రాంతములకు వస్తాడున్నది వారిని కలుసుకొనెది పదమ వివరములన్నీ మీ పంక్తుల ద్వారా తెలిసికొన్నాము

తా॥ 24 మహేతర్
సనాల్ షాదాసన్ 1227
మహమ్మద్ రాక్షస సంవత్సర
జ్యేష్ఠ బహుళ ౮ లో

తానా కాలి

ఇప్పుడు సమీపములో నుంచుకొని పూజచేయుట కొక స్ఫటికలింగము పంపినాము ఇదిచాల యోగ్యమైనది

నాలు మమ్ములను సదా జ్ఞాపకముంచుటకు శివలింగమంపితిమి దీని చేసి మీరు దీనికి త్రికాలపూజ నడిపించేది

స్వామి శాస్త్రియిచ్చిన శివలింగమును దీసికొని కంఠ్లో కట్టుకొన్నారు వారికె తెలియకయే వారికన్నులనుండి ధారా పాతముగ నీరుగారినది విధర్మియైన టిప్పూ సుల్తాను తమ యెడ యెంత యాదరాభిమానములు వారాశ్చర్య పడినారు చాలసేపు వారు శాస్త్రితో రాష్ట్రములోని రాజ కీయములుగూర్చి చర్చించుచుండెరి సుల్తాను పంపిన గజ్జము, ఏనుగుల ప్రస్తావనకూడ వచ్చెను

“శాస్త్రి! మేము ఇప్పటికె సుల్తాను నుండి చాలయుప కారములను బొందినాము ఇంకను మా వైభవమునకై వారిచ్చిన కుట మాన్యము లేదు జంతువులు లేనిది మరియుందలి యుత్సవములు నడుచునా? ఉత్సవముల కేనుగులేగావలెనా? భగవంతునికి నివేదించవలసినది మహాపుష్పలత్వ మొక్కటే”

నారాయణశాస్త్రి వానిని దీసికొనవలెనని నిర్బంధిం చెను స్వామికి వేరుదారి తోచలేదు వాంగీకరించిరి

ఈసందర్భమున శృంగేరిలో మాటలు చిలువలు పలవ లుగా నల్లెను శాస్త్రి హిందూధర్మమునువదలి యిస్లాంధర్మ మును జేపట్టినాడని తెలిసెనని “ఖాస ఐహాన్ ఖాన్” అని పెరు మార్చుకొన్నది తెలిసెను ఆస్తికమహాశయులు దీనికి చాల యసహ్యించుకొన్నారు కొందరు శాస్త్రి గూఢమే యింత యనిరి శాస్త్రి శివలింగమును దీసికొనివచ్చుటయు గొందరి

ఇష్టము లేకపోయినది, కాని సుల్తానాలింగముచు దొంగనాడు గదా! దానినివారు “నావిష్ణు పృథవీపతి” అని సరిపెట్టుకొనిరి వారిదృష్టిలో టిప్పూ శివలింగమును స్పృశించుట తప్పుగాలేదు శాస్త్రి ముట్టుకొనుట తప్పైనది శాస్త్రి వృత్తాంతమును స్వామి కెఱిగింపనిది వారిక నిద్రపట్టలేదు నారాయణశాస్త్రి స్వామిగారి దగ్గరకు వచ్చినపుడు స్వామి యిట్లు ప్రస్తావించిరి

“నారాయణశాస్త్రీ నీవిచటను ముస్లింధర్మమును స్వీకరించినావని విన్నాము నిజమేనా?”

“అవును గురుదేవా”

“జరిగిన వృత్తాంతమంతయు శాస్త్రి విన్నవించెను స్వామి యిట్లనిరి “శాస్త్రీ! నీవుచేసినపని తప్పని చెప్పలేను సరియని యనలేను నీయాత్మ చెప్పినట్లు నీవునడిచికొన్నావు దీనిని నేనెట్లు దోషమందును? దైవము నేపేరిటపిల్చిన నొక్కటే అన్నిపేరులును ఆదేవునికే చెందును ఆత్మ తనకనురూపమైన దేహము నాశ్రయించునట్లు వ్యక్తికూడ తన యాత్మశ్రద్ధానమునకు అనుగుణమైన ధర్మమును చేపట్టును దీనిలోనే దోషములు లేదు వ్యక్తి యేధర్మమునకు జేరినను ఆధర్మమున సంపూర్ణ శ్రద్ధగలిగి బ్రతుకవలెను దాని తత్వములందు త్రికరణాత్మకమైన విశ్వాసముంచవలెను కేవలము ప్రలోభములకొరకై ధర్మములను మార్చుచు బోవుట శ్రేయస్కరముగాదు అట్టిధర్మాంతరము వ్యక్తినేగాదు-సమాజమును

గూడ నాశ మొనరించును నీవు స్వార్థలోభములకై యిస్లాం ధర్మమును చేపట్టలేదని విన్నాను ఆధర్మముతో నీమనస్సునకు శాంతి చిక్కినచో దానినే యనుసరింపుము ఈదాననే నీకుఁ గల్యాణమున్నది ”

ఐహికవిషయము ఒకవ్యక్తి ఒకవిశిష్టధర్మమునకు జేరి నంతమాత్రమున పరధర్మములను ద్వేషింపవలెనని లేదు అన్యమత సహిష్ణువుగా నుండవచ్చును దానికి సుల్తానే సాక్షి, అతనికి హిందూధర్మముపై నభిమానమున్నదనుటకు వారు మాకు శివలింగమంపుటయే సాక్ష్యము అట్టి హిందూధర్మమును నీవు చేపట్టినచో ధర్మముపేరిట జరుగు దురాచారములంత రించును జగత్తునకు శాంతి, కల్యాణము లేర్పడును ”

స్వామివాక్కులువిని శాస్త్రి హృదయము కరిగి నీరై నది వారింతటి యుదారులు గనుకనే విశ్వప్రేమికులు కను కనే సుల్తాను వారి యందు గురుభావ ముంచికొన్నాడను కొనెను

“శాస్త్రి స్వామికి వందనమాచరించెను వారిమాటలనే మాటిమాటికి మననము చేసికొనుచు నింటికివచ్చినాడు ఒక బ్రహ్మచారి యెదురుగావచ్చి “మిమ్ము సర్వాధికారులు పిలుచు చున్నారనెను ” శాస్త్రి వానివెంట సర్వాధికారి కడకు వెళ్ళినాడు నరసింహశాస్త్రి యాతనిని విశ్వాసముతో పలుక రించెను కుశలప్రశ్నలైనవి

“శాస్త్రి నీతో కొన్ని ముఖ్యవిషయములు మాటాడ

వలెను నావెంటవచ్చుట కాక్షేపణ లేదుగదా?"

శాస్త్రి సమ్మతించెను వారిరువురును ఎదిరెపు నడచినారు నరసింహశాస్త్రి యొక శిలామండపమున విశ్రమించెను

"నారాయణశా! నీవు మతముమారితివని విన్నాను నిజమేనా?"

"అవును"

"ఈపని యేల చేసితివని యడుగవచ్చునా? హిందూ ధర్మమున నీకేమి లోపము గుపించినది ఇస్లాం ధర్మమున నేమి గొప్పదనము గన్నావు?"

"హిందూమతముపై నాకు తిరస్కారము లేదు ఇస్లాం ధర్మము, హిందూ ధర్మమునకంటె గొప్పదియను భావనయు లేదు"

"మరి మతము నెందుకు మార్చితివి"

"దినికుత్తరము చెప్పుట కష్టము"

"మహమ్మదీయ స్త్రీయందలి మోహమే దీనికికారణమని మేమనవచ్చునా?" నరసింహశాస్త్రి వ్యంగ్యముగనవ్వెను

"మీకెట్లైనను భావింపవచ్చును జరిగినకథ యిది" నారాయణశాస్త్రి తాను మహమ్మదీయుడెందుకు గావలసివచ్చెనో వివరించినాడు ఇదివిని సర్వాధికారికి గోపము వచ్చినది

"ఈ వృత్తాంతమును జెప్పుటకు సిగ్గుగుట లేదా?"

"నేనట్టిపని నేమి జేసితిని?"

"నీకు స్త్రీపై వ్యామోహమున్నచో ఇస్లాం ధర్మము స్వీకరింపవలెనా? అంతటి రూపవతి హిందూధర్మమున లేక పోయెనా? ఒకస్త్రీకై నీతండ్రి తాతల ధర్మమును విడచి ఆర్షేయమైన సంప్రదాయమునువదలి, ధర్మాంతరమును స్వీకరించుటకు సిగ్గగుటలేదా?"

నారాయణశాస్త్రి నవ్వినాడు

"మీరు నన్ను తప్పుగా నర్థము చేసికొనుచున్నారు నేను అయేషాపై మోహముతో మతమును మార్చుకొనలేదు ఆమెలోని మాననీయమైన ప్రేమకు మానవధర్మమునకు అధ్వార్యముగా ఆమెను వరించినాను"

"నీకంతకుముందే వివాహమైన సంగతిని మఱచి మాటాడుచున్నావు"

"ఎట్లు మఱువఁగలను"

"ఈ రెండవ వివాహముచే నీ భారతి కన్యాయము జరుగలేదా"

"ఆమె బ్రతికినదో — చచ్చినదో దెలియదు ఆమె కేవలము నాస్వప్నములో మాత్రమే జీవించుచున్నది భారతికి నానుండి యేయపచారమును జరుగలేదు అట్లుచూచినచో— నా భారతి అయేషాలో పునర్జన్మ మెత్తినది"

"ఇప్పుడు 'భారతి' బ్రదికియున్నచో నీ వేమి చేయుదువు"

'సంతోషముగా స్వీకరింతును'

"నీకు పెండ్లియైనది జాతిచెడితివి మతాంతరము నొం

దినవాడు మగడుకాడని స్మృతిచెప్పినది ”

“స్మృతియేమైనను చెప్పనిండు భారతి బ్రతికియున్నచో ఆమె నావస్తువు ఆమె యెల్లున్నను నావస్తువే ”

“నీవుమాత్రము ముందటివాడవుగావు”

“అనగా”

“నీవు ముందటి నాగామహాశాస్త్రివి కావు మరి ఖాన్ జహాన్ ఖాన్ ”

“నేను లోకముపాలికి ముస్లిమునైనను భారతిపాలిక హిందువునే ఆదృష్టితో జూచినచో నేనేమతమునకును జెంద లేదు నాది మానవ మతము ఇంతకునామె బ్రతికియున్న గదా యీమాటలు”

“భారతి మరణించినదని నీకెట్లు తెలియును”

“ఆమె బ్రతికియున్నచో నెటులైనను నాచెంతకు వచ్చె డిది లేకున్న నామెవృత్తాంతమైనను నాకు దెలిసెడిది ఇన్ని సంవత్సరములైనను, ఆమె వృత్తాంతమె దెలియలేదు మీ రామె బ్రతికియున్నదనిన నేనెట్లు నమ్ముదును ఆవిశ్వాసము నాకులేదు నేనట్టి భాగ్యము నకు నోచుకొనలేదు ”

“నీభారతి బ్రతికేయున్నది ’

“ఈమాట నిజమా?”

“చంద్రమౌళీశ్వరునితోడు నిజము ”

‘ఆమె యెచ్చట నున్నది?”

“ఇచ్చటనే నీవుకోరినచో నెదుటికేవచ్చి నిలుచును

కాని యీయామెను నామాటకుముందు నీవునాకొక ప్రశ్నకు సమాధాన మివ్వవలెను”

“ఏమది?”

“నీకు భారతిపై ప్రేమయున్నదా?”

‘ఉన్నది’

“ఆమెను మరల భార్యగా స్వీకరింతువా?”

“చంద్రమౌళీశ్వరుని తోడు”

“అది యీజన్మమున సాధ్యముగాదు”

“నీవిప్పుడు హిందువుగావు మహమ్మదీయుడవు భారతి హిందూస్త్రీ హిందువైన శాస్త్రి సతి”

“అయిననేమి- భారతివాలికి హిందువైన నారాయణ శాస్త్రినే నేను వేఱుమతము చేపట్టినంత మాత్రమున ఆమె నాభార్య యెట్లు కాకపోవును-”

“దీనికి స్వామి, సమాజము నంగీకరింపవలెను”

‘సమాజపు గొడవ నాకక్కఱలేదు’

‘నీవు సమాజమును ధిక్కరించి బ్రతుకలేవు’

“వ్యక్తికొరకె సమాజము”

“వ్యక్తహితమును సమాజము సంరక్షించును కనుక సమాజమును వ్యక్తి గౌరవింపవలెను”

“నేను పెండ్లాడిన భారతిని స్వీకరించుటకు హిందూ సమాజమేల ధిక్కరింపవలెను?”

“నీవు సంపూర్ణముగ మహమ్మదీయుడవైననుగావలెను

లేక హిందువుగానైన నుండవలెను భ్రాంతినైన వదలవలెను లేక అయేషానైనను మఱువవలెను ఒకసారి నీవు రెండు ధర్మములు స్వీకరించినచో రెంటి యందును స్థానముదొరకదు ”

వింతలేదు నాకు మానవసమాజమున స్థానమున్నదో లేదో'

'నారాయణశాస్త్రీ! ఇదియిప్పుడు మఱచిపోవు విషయము గాదు సమస్య—అది జటిలమైన మతము దీనిని కూలంకషముగ చర్చించి తేల్చవలెను'

“నాకాత్మయెంతవఱకును చర్చించి తెల్సికొన్నాను విషయమెంత జటిలమో అంత సరళమైనది వ్యక్తిధర్మము వానిశ్రద్ధనుబట్టి యుండును వానిపుట్టుకనుబట్టిగాదు ఆత్మశోధకుడైనవానికి, జాతి, మత, బంధములు అడ్డువచ్చుటలు నేనాత్మశోధకుడను గాకపోవచ్చును నాకంతటి శ్రద్ధ లేకపోవచ్చును కాని నాయాత్మ చెప్పినట్లు నేను నడచికొన్నాను దీనితో నాకేగాదు లోకమునకును కల్యాణమున్నది నామతము సంకుచితమైన ధర్మముపై నిలువలేదు మానవీయ ధర్మముపై నిల్చినది నాది విశాలమైన హృదయ ధర్మము దానికి హెచ్చు తగ్గులు లేవు ఏద్వంద్వ భావమును లేదు, ఆధర్మముం కంటగొక్కటే ఈదృష్టితో నేను ముస్లిమునై అయేషాను వరించితిని ఈ దృష్టితోనే మరల శాంతిని గ్రహించుటకు సిద్ధముగ నున్నాను వారిద్దరును భిన్నమతములకు జేరినంత మాత్రమున నన్ను సమానముగ ప్రేమించుచు నేల బ్రతుకక

గూడదు? ఇది నా వైయక్తికప్రశ్న దీనితో సమాజ మవసర ముగా గల్పించికొనగూడదు వారికేపని శ్రేయస్కరము గాను జనసమాత్రమున అనగా కేవలము కులమునుబట్టి మానవుని యోగ్యతను నిర్ణయింపరాదు ఆస్తివాస్తులను బట్టియు గాదు గుణములతో నిర్ణయించవలెను ఆదృష్టియు విశాలమైనదిగావలెను అట్లుగానిచో సమాజముయొక్క యంతస్సత్వము నశించిపోవును సమాజము అది హిందూ సమాజమైనను ముస్లింసమాజమైనను మారము చేసినచో — రి నమ్ము లాభములేదు నన్ను వారు నిషేధించినచో వానితో నేను చచ్చినచో నామరణమునే పట్టివారికి పట్టింపను మా వంటివారిపై పగదీర్చుకొనుటయే సమాజము పనియైనచో, అట్టి సమాజ స్వభావము తప్పక నశింపగను ”

“అయినచో నీవనునదేమి?”

“నేను ఇస్లాం ధర్మమును స్వీకరించి ఖాజహాన్ ఖాన్ అయినను భారతిపారిక నారాయణశాస్త్రినే ఆమెను జూచుటకె నా మనస్సు తహతహలాడుచున్నది ఆమె బ్రదికియున్నచో నాకు దయచేసి చూపింపవలెను ”

“తప్పక చూపింతును కాని నిన్ను స్వీకరించుటయు వని లుటయు ఆమెయిష్టము ”

“అట్లేకానిమ్ము ఆమె నన్ను తప్పక స్వీకరింప వలెనను హఠము నాకులేదు ఆమె యెచ్చటనైనను సుఖముగ జీవించి నాలును ఇదే నాకోరిక నేను జగద్రక్షకునకొనర్చు ప్రార్థన యిదే “

ఈమాటవిని నరసింహశాస్త్రి క్షణకాలము మౌనముగ నుండెను వెంటనే పీటనుండి లేచుచు—

"శాస్త్రీ! ఇది నీవైయుక్తకప్రశ్న దీనిని నీవే నిర్ణయించుకొనవలెను మాపని భారతిని తిరిగి నీకప్పగించునంతవరకే మీలో ఎవరెవరి నుద్ధరింపవలెనను ప్రశ్న మీకు చేరినది"

నరసింహశాస్త్రి యొక్క బ్రహ్మచారిని పంపి భారతిని పిలిపించెను ఆమె నాతనికి జూపించి సర్వాధికారి వెడలిపోయెను

"భారతి యెదుట నిలిచినంతనే శాస్త్రి ప్రపంచమును మఱచెను అత్యున్మాదివలె నామెను కౌగలించుకొన్నాడు ఒకరి భుజముపై నొకరు తలలుంచుకొని చాలసేపేడ్చినారు వారి దీర్ఘకాల విరహవేదనను మాటలతో గాక మౌనముతో దెల్పుకొనుటయే వారికి ప్రియమైనదిగ నుండెను"

భావోన్మాదము తగ్గినతరువాత శాస్త్రి "భారతీ" యని యామె ముఖమును చేతితో నెత్తినాడు ఆమె తలను గన్నీటితో తడిపెను ఆమె తల నాతడు నిమిరెను"

"భారతి వెక్కి వెక్కి యేడ్చుచున్నది దుఃఖమును దెలుపుట కామెకు రోదనమునకంటె వేఱుమార్గము లేదు కొంతసేపటికి భారతీ! నాకొఱకెంత కష్టపడితివో! నీవిన్నాళ్లెక్కడ నున్నావు? మఱి యీజన్మమున నిన్ను జూచుట లేదనుకొన్నాను నావంటి భాగ్యశాలి లేడు"

ఆమెనతడు మరల దగ్గరకు దీసికొనెను దుఃఖ భారము

కొంత తెప్పరిల్లినమీఁద నామె తనకథ వచించెను అది కరుణా జనకమైన దేగాదు రోమాంచకారిగూడ

"కెగ్గ"ను మహారాష్ట్ర సైనికులు ముట్టడించినపు డూరిలోని వారందరు నిద్రించుచుండిరి. వెళ్లువారినదే తడవు సైనికులూరిలో జొరబడినారు ఎదురించినవారిని నఱికిరి చిక్కిన దానిని దోచిరి నారిధాటికి భారతీదేవి యిల్లు బలియైనది ఇంటిలోనివారు లేచి తెప్పరిల్లు నంతలో వారితలలెగిరి పడెను మహారాష్ట్రులు వారింటిలో నున్నదంతయు దోచిరి తండ్రిని నఱికిరి ఆతని పత్నిని మానభంగ మొనర్చి చంపివేసిరి భారతి భయమునొందినది ఆమె దానేమి చేయవలయునో తెలియదు తెలివిమఱచెనేమో యింటినుండి పరువెత్తినది ఒకరిరువురు సైనికులు దరిమిరి ఆమె ప్రాణములపై నాశవదలి చిక్కిన దిక్కునకుఁ బోయినది చాలదూరము పరువెత్తెను ఒక గ్రామమునకామె చేరినది గోకర్ణమునకు కొందరు యాత్రి పోవుచుండిరి వారితో నామె తనదీనగాథ సంకుచితముగఁ జెప్పి వారిలో జేరికొనెను ఆగుంపులో గొందరు స్త్రీలుండిరి వారికి భారతిపై గరుణగల్గినది ఆమెకీయులజడిలో శాస్త్రి జ్ఞాపకమునకు వచ్చినాడు తానొక్కతెయే శృంగేరి కెట్లు పోవును? ఆయాత్రికులానాడే ఆగ్రామమును వదలి గోకర్ణమునకు ప్రయాణమైరి భారతికి శృంగేరికి బోవలనుండ లేదు తనవృత్తాంతము జెప్పిపంపుటకు సాధ్యముగాలేదు

గోకర్ణమునకు వచ్చి సేవించి యాత్రికులు ధర్మస్థలము

నకు వచ్చెను ఒక శృంగేరి యాత్రికుడు వచ్చినాడు అతనిని
గూర్చి పల్కరించి నేను శృంగేరి మహాశాస్త్రులతో నాకైన
సంగతి వానికి చెప్పెను స్వామి తలదాచుకొన్న కథయు
నెరిగించినాడు వారెక్కడనుండునో తెలియలేదనెను శ్రీ
కంఠ శాస్త్రి ఋష్యంతియు మహాశాస్త్రులవారికి నాశనమైనదని
యు, శాస్త్రిగతియేమైనదో తెలియదనియు వచించెను

ఇక తాను శృంగేరం పోయుయాత్రయు లాభమేమి?
శాస్త్రి గారు తలచుకొన్నవలెనే మహాశాస్త్రుల చేతిం జిక్కి
మరణించియుండునని భావించెను ఆ మొగుండెవరుగు
నట్టేడ్చినది ఏమి చేయు లాభము? శాంతి గోకర్ణ యాత్రికుల
తోడనే వెళ్ళెను నారి యాత్ర శ్రాద్ధమైనది ఆగుంపు చెదరి
వారివారి గ్రామములకు పోయినది శాంతి మొదటినుండియు
తనపై ప్రేమవిశ్వాసములు చూపుచున్న "శంకరయ్య" యను
గృహస్థునితో పాటు ఆ యూరికేగెను వారియూరు తంజా
వూరి దగ్గరనున్న యొకచిన్న పల్లె ఒకటి రెండు సంవత్సరములు
గడచినవి శంకరయ్య పనిపోయెను అతనికొక కొడుకుండెను
వానికి పెండ్లి కావలసి యున్నది కాని, వాడు దుశ్శ్రేష్ఠులు మఱి
గాను విరాసజవనముకై ఇప్పుడు నాశమొందుటకు మొదలు
పెట్టెను తానిట్టియింటి కోనుండుట శాంతి కిష్టము లేదు శంక
రయ్య భార్యమాత్రము మామెను కన్నబిడ్డవలె చూచుకుండెను

ఒకనాడు శాంతి ఎత్రింగుచున్నది సాంబయ్య వచ్చి
వచ్చి మామెనిచ్చు దర్శినట్లుమ్మెను ఇక నా చెప్పటనున్నకో శీల

భంగ మగునని యామెభయపడి యింటిలో దెలుపక ప్రియా
ణామైనది నడచినడచి కొన్నాళ్ళకు బెంగుళూరికి వచ్చెను
అచట నెవరియింటనో పనిచేసికొనుచు రెండేండ్లు గడపినది
ఆమెప్రవర్తన మాకర్షముగా నుండెను, ఆమెతో మాటాడిన
వారెవ్వరైన నామెపై జాలిగానుండిరి కాని యామె రూప
యౌవనములే యామెపాలికి శత్రువులు ఎవడో యొక్కడు
చేయిజేసికొనుచుండెను ఆమెదినమునకొక గండముగా బ్రతు
కుచు కడకు "తీర్థహళ్ళికి" వచ్చినది నారాయణశాస్త్రి
బ్రతికియున్నసంగతి యామెకచ్చట దెలిసెను

అతికష్టములకోర్చి యామె శృంగేరికి నడచివచ్చినది
అక్కడ పిడుగువంటి యొకవార్త చెవినిబడెను నారాయణ
శాస్త్రి ముస్లింధర్మమునుస్వీకరించి యెవతెనో పెండ్లాడినాడని
చెప్పిరి అతనిపేరు ఖాజహాన్‌ఖాన్ అయినదట దీనితో
నామె యాశలన్నియు నిలువునకూలినవి ఇకనామె ఏమిసేయు
ను? సర్వదుఃఖములకును విశ్రాంతిభూమి తుంగభద్రయొక్క
యంకమేయని నిశ్చయించికొనినది ఆసమయమున స్నానము
నకుఁ బోయిన నరసింహశాస్త్రికంట నామెపడెను అతను
పుత్రికా ప్రేమతో నామెను దనయింట నుంచుకొనెను

భారతీదేవి విషాదకథవిని శాస్త్రిమనసు మలమల
మాడినది చాలసేపేడ్చెను అతడామె తలనిమురుచు భారతీ!
నీకు నేనర్హుడను కానన్నాడు

"నన్ను మీరు వదలుదురా యేమి?" భారతి కన్ని
టితో నడిడిగినది

"లేదు కాని "

"మరియింకేమి?"

"మరేమియు లేదు "

"మీహృదయమున నాకింకను స్థానమున్నదా"

"లేకేమి?"

"ఆహృదయము వేరొక్కరిదైనదని విన్నాను "

"చిన్నా! ఆహృదయ మెప్పటికైనను భారతీదేవిదే "ఆయేషా" భారతీదేవి రూపాంతరము "

"అట్లయిననో నేను భాగ్యశాలిని,"

"నేనంతకంటెను భాగ్యశాలి "

"ఏల?"

"నేను శ్రీదేవి భూదేవులతోఁ గూడిన నారాయణ మూర్తిని"

"కాదు ఖాజహాఖా "

భారతీదేవి అతని కంఠధ్వనితోఁ ధ్వనిచేర్చి పలుకుచు నాతని ముఖమువైపే చూచినది శాస్త్రిముఖమున మూఁడు లోకముల కీముడని సంతోషము తృప్తి మిలమిల మెఱసి పోవుచున్నవి

♦ సమాప్తము ♦

వాగ్భూషణ ప్రెస్, కర్నూల్